29-3Pg1exHMNWJQE 1 ONG_29-3Pg1exHMNWJQE.qxd 29/Mar/26 12:05 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఒంగోలు

fb.com/vaartha Digital




Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

29-3-2026 ఆదివారం సంపుటి: 32 సంచిక: 57 పేజీలు: 12 వెల: 8.00

# దేశం గర్వించేలా అమరావతి

- రైతులు భూములు కాదు.. రాష్ట్రానికి భవిష్యత్తు ఇచ్చారు..
- అమరావతి, హైదరాబాద్ 1, 2 స్థానాల్లో ఉండాలి: సిఎం చంద్రబాబు
- చట్టబద్ధత కల్పించే తీర్మానానికి అసెంబ్లీ ఏకగ్రీవ ఆమోదం
- ప్రత్యేక సమావేశంలో ఐదున్నర గంటలపాటు సాగిన చర్చ

**విజయవాడ, మార్చి28 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌కు ఒక్కటే రాజధాని. అది అమరావతి మాత్రమేనని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. రాజధానిని ఎవరూ టచ్ చేయలేరు, ఇంచ్ కూడా కదల దని తేల్చిచెప్పారు. అమరావతి ఆంధ్రప్రదేశ్ గుండె, ఆత్మ అని కొనియాడారు. అమరావతి అందరిదీ అనేలా దేశం గర్వించేలా నిర్మాణం చేస్తామని చంద్రబాబు తెలిపారు. అభివృద్ధి మాత్రం అన్ని ప్రాంతాలకూ విస్తరిస్తామ న్నారు. ప్రజలందరికీ మేలు జరుగుతుందనే ఉద్దేశంతోనే రాష్ట్రానికి నట్టనడుమ ఉన్న అమరావతి రాజధానిగా ఎంపిక చేసినట్లు వెల్లడించారు. అమరావతికి చట్టబద్ధత కల్పించాలని కేంద్రాన్ని కోరే తీర్మానంపై శాసనసభలో ఆయన మాట్లాడారు. అమరావతికి చట్టబద్ధత కల్పించాలని కేంద్రా న్ని కోరుతూ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. విభజన చట్టం సెక్షన్5(2)ను సవరించాలని కోరుతూ ఎట్ అమరావతి అనే పదాన్ని చేర్చాలని ఉదయం శాసనసభలో 11 గంటల 11 నిమిషాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. తెలుగువారు రాజధానులు కోల్పోవడంతో పాటు విమర్శలు, వివక్షత అవమానాలు దశాబ్దాలుగా భరిస్తూ వస్తున్న పరిణామాలను గుర్తు చేసిన సీఎం, భవిష్యత్తు నగరంగా అమరావతి ఎలా అభివృద్ధి చెందేదీ అసెంబ్లీ సాక్షి గా ప్రజలకు


అసెంబ్లీలో ప్రసంగిస్తున్న సిఎం చంద్రబాబు

ఊసరవెల్లి రాజకీయాలు చేశారని మండిపడ్డారు. మూడు రాజధాను లంటూ రాష్ట్రాన్ని సర్వనాశనం చేసే కుట్రకు తెర తీశారని దుయ్యబట్టారు. ఈ అనుభవం తో భవిష్యత్తులో ఇంకెవ్వరూ రాజ ధాని మార్చాలన్నఆలోచన చేయకుండా శాశ్వత రాజధానిగా అమరావతి >>2

**వైఎస్సార్సీ మళ్లీ పవర్‌లోకి రాదు: డి. సిఎం పవన్** 2


సౌదీలోని అమెరికా విమానస్థావరాలపై ఇరాన్ క్షిపణి దాడి దృశ్యం

# మరో జలసంధి మూసివేతకు వ్యూహం

- ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడులు ఉధృతం
- గల్ఫ్‌దేశాలపై మరింతగా ఇరాన్ దాడులు
- నెల రోజులుగా సాగుతున్న వార్

**టెహ్రాన్, టెల్ అవీవ్,మార్చి 28:** పశ్చిమాసియా యుద్ధం రోజురోజుకూ మరింత తీవ్రం అవుతోంది. ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడులు ఇప్పటికీ కొనసాగుతుంటే ఇరాన్ కూడా తానేమీ తక్కువ కాదన్నట్లు సౌదీ అరేబియా, కువైట్ స్థావరాలు, ఎయిర్‌బేస్‌లపై దాడులుచేసి వణు కుపుట్టిస్తోంది. వీటన్నింటికంటే ఇపుడు బాబ్ అల్ మాండెబ్ జలసంధిని హౌతీలసాయంతో >>2

# జిల్లాల సమగ్రాభివృద్ధే లక్ష్యం

## ప్రపంచం ఆశ్చర్యపడేలా రాజధాని నిర్మాణం

### 'జై అమరావతి' అంటూ సభలో మంత్రి లోకేష్ నినాదం

**విజయవాడ, మార్చి 28, ప్రభాతవార్త ప్రతినిధి:** భవిష్యత్తులో ఏ తుగ్లక్ లాంటి వ్యక్తి వచ్చినా రాజధానిగా అమరావతిని మార్చలేని విధంగా రక్షణ కల్పిస్తున్నామని మంత్రి లోకేశ్ అన్నారు. అమరావతి ఏకైక రాజధానిగా అన్ని జిల్లాల సమగ్రాభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని లోకేశ్ పునరుద్ఘాటించారు. అమరావతిపై నేటి తీర్మానం ఐదు కోట్ల ఆంధ్రుల భవిష్యత్తుకు శాశ్వత పునాది వేసి, వారి ఆశలకు రెక్కలు తొడు గుతోందని తెలిపారు. రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించాలని కేంద్రాన్ని కోరే తీర్మానం పై చర్చ సందర్భంగా లోకేశ్ మాట్లాడారు. చరిత్రలో నిలిచిపోయే సమావేశం అంటూ జై అమరావతి అని సభలో లోకేశ్ నినదించారు. ఎపికి, అమరావతికి జగన్ అనుకూలమో వ్యతిరే కమో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఏ రాష్ట్రంలోనైనా ప్రభుత్వాలు కొనసాగుతూ, అభి వృద్ధిని కూడా కొనసాగిస్తాయని కానీ వైఎస్సా ర్సీపీ మాత్రం రాష్ట్రాన్ని తీవ్రంగా విధ్వంసం చేసిందన్నారు. ఈ విషయాన్ని ప్రజలు, ముఖ్యం గా జెన్‌జీ తరం గుర్తించుకోవాలని సూచించారు. జగన్ ఉంటే ఏపీకి రామని పెట్టుబడిదారులు చెబుతున్న విషయాన్నీ యువత గమనించాల న్నారు. రాజధానిగా అమరాతిని అభివృద్ధి చేయడంతో పాటు అన్ని జిల్లాలను సమాన దృష్టితో ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. మళ్లీ జగన్ మాయలో పడవద్దని ప్రజలకు సూచించారు. రాజధాని అమరావతి వల్ల ఎంతోమంది జీవితాలు మారాయని మంత్రి నారా లోకేశ్ అన్నారు. రాజధాని భూముల ధరలు పెరిగాయన్నారు. ప్రపంచమే ఆశ్చర్యపోయేలా రాజధాని నిర్మించాలని సీఎం చంద్రబాబు ఆకాంక్షించారని తెలిపారు. రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించాలని కేంద్రాన్ని కోరే తీర్మానంపై చర్చ సందర్భంగా లోకేశ్ మాట్లాడా రు. అభివృద్ధిలో ఒకప్పుడు అనంతపురం చివరి స్థానంలో ఉండేదని, కియా పరిశ్రమ వచ్చాక, అనంతపురం 5వ స్థానంలోకి వచ్చిందని గుర్తు చేశారు. అమరావతి కోసం రైతులు పోరాడారు. ఎప్పుడూ గడప దాటని మహిళలు కూడా పోరాడా రు. రాజధానిలో తిరగాలంటే జగన్ పరదాలు కట్టుకుని తిరిగేవారు. తప్పు చేశానని జగన్ కు తెలుసు కాబట్టే, పరదాల చాటున తిరిగారు. ఆందోళన చేస్తున్న మహిళలను జుట్టుపట్టుకొని


అసెంబ్లీలో తీర్మానంపై చర్చ సందర్భంగా మాట్లాడుతున్న లోకేశ్

లాగారు. ఒకే రాష్ట్రం ఒకే రాజధాని అభివృద్ధి వికేంద్రీకరణే మా విధానం. రైతుల పోరాటాలను కవరేజ్ చేస్తున్న ఓ పాత్రికేయుడి పై రేప్ కేసు పెట్టారు. అమరావతి రైతులకు అండగా నిలబడిన మమ్మల్ని దూషించారు. వైఎస్సార్సీపీ హయాం లో చంద్రబాబుపై దాడి చేసేందుకు కూడా యత్నించారు అన్నారు. భూమిపై ఎవరూ శాశ్వతం కాదు. వ్యవస్థలే >>2

# ఆకివీడులో ఇంకా ఉద్రిక్తత

- కొనసాగుతున్న 144 సెక్షన్
- 57 మందిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

**మార్చి 28 పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** ఆకివీడు పెద్దపేటలో ఉద్రిక్తత పరిస్థితులు రెండో రోజు కొనసాగాయి. ఆకివీడు వీధుల నిండా అధిక సంఖ్యలో పోలీసులు మోహరించారు. ఈ ఘటనతో సంబంధం ఉందని భావించిన 57 మందిపై ఇప్పటికే పోలీసులు కేసులు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నట్టు సమాచారం. అయితే వారిని శనివారం, ఆదివారం సెలవు కారణంగా సోమవారం కోర్టుకు ప్రవేశపెట్టే అవకాశం ఉందని కొంతమంది అధికారులు చెబుతున్నారు. పశ్చిమ గోదావరి జిల్లా ఆకివీడు మండలంలోని పెదపేటలో ఉన్న రామాలయాన్ని శ్రీరామనవమి రోజున ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ కనుమూరు రఘురామకృష్ణంరాజు సంద ర్శించుకున్న సమయంలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు తెలిసినవే. అయితే ఈ సంఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, కేంద్ర >>2

# అమరావతి రైతులకు క్యాపిటల్ గెయిన్స్

## పన్ను మినహాయింపు గడువు పొడిగింపు

**విజయవాడ మార్చి 28 ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతి రాజధాని ప్రాంత రైతులకు కేంద్ర ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెబుతూ కీలక ఉపశమ నం కలిగించే నిర్ణయం తీసుకుంది. భూసమీ కరణలో భాగంగా తమ భూములను ఇచ్చిన రైతులకు ప్రయోజనం చేకూరేలా క్యాపిటల్ గెయిన్స్ పన్ను మినహాయింపు గడువును పొడిగించింది. ఈ నిర్ణయం ప్రకారం, క్యాపిట ల్ గెయిన్స్ టాక్స్ మినహాయింపు గడువును 2031 మార్చి 31 వరకు కొనసాగించనున్నా రు. ఈ సడలింపు అమరావతి ల్యాండ్ పూలిం గ్ స్కీమ్‌లో పాల్గొన్న రైతులకు వర్తించనుంది. కాగా, నవ్యాంధ్ర రాజధాని అమరావతి నిర్మా ణం కోసం రైతులు స్వచ్ఛందంగా తమ భూము లను ఇచ్చిన విషయం >>2

# ఆర్డీటీపై మాట నిలబెట్టుకున్నాం

## బిసి సంక్షేమ మంత్రి సవిత

**అనంతపురం, మార్చి 28 ప్రభాతవార్త బ్యూరో:** అనంతపురంలోని రూరల్ డవలప్ మెంట్ ట్రస్ట్ (ఆర్డీటీ) సంస్థకు నిధుల సమీకరణకు విదేశీ నిధుల రెన్యూవల్ (ఎఫ్.సి.ఆర్.ఎ)ను పునరుద్ధరిస్తూ మాట నిలబెట్టుకున్నామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఆర్డీటీ విదేశీ నిధుల రెన్యూవల్‌కు సహకరించిన సీఎం చంద్రబాబుకు, మంత్రి నారాలోకేశ్‌కు ఆమె ధన్యవాదాలు తెలియజేశారు. అసెంబ్లీ ఆవరణలో ఉన్న మీడియా పాయింట్ వద్ద ఎమ్మెల్యేలు ఎమ్మెస్ రాజు, పరిటాల సునీత, పల్లె సింధూర రెడ్డి, బంగారు శ్రావణితో కలిసి ఆమె మాట్లాడారు. 60 ఏళ్ల నుంచి ఆ సంస్థ ఉమ్మడి అనంతపురం జిల్లాలో బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఆపద్బాంధవిలా నిలుస్తూ, సామాజిక సేవలు అందిస్తోందన్నారు. స్పెయిన్ నుంచి


శనివారం సిఎంను కలిసి కృతజ్ఞతలు తెలిపిన మంత్రి, ఎమ్మెల్యేలు

వచ్చిన విన్సెంట్ ఫెర్రర్, ఆన్ ఫెర్రర్ దంపతులు అనంతపురంలోని వెనుకబడిన ప్రాంతాలను చూసి చలించిపోయారన్నారు. ఆర్డీటీ సంస్థను స్థాపించి పేదలకు విద్య, వైద్య సేవలు అందించారన్నారు. ఇళ్లు లేని వేలాది మందికి గృహ సదుపాయం కల్పించారని, మరికొందరు పేదలకు వ్యవసాయం >>2

# 300 హెడ్ కానిస్టేబుల్ పోస్టులు అప్‌గ్రేడ్

**విజయవాడ, మార్చి 28 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పోలీస్ (ఏపీఎస్పీ) విభా గంలో పనిచేస్తున్న హెడ్ కానిస్టేబుళ్లకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఏపీఎస్పీలోని 300 హెడ్ కానిస్టేబుల్ (హెచ్‌సీ) పోస్టులను అసిస్టెంట్ రిజర్వ్ సబ్‌ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ (ఏఆర్ఎస్ఐ) పోస్టులుగా అప్‌గ్రేడ్ చేస్తూ హోం శాఖ నిన్న ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేర కు జీవో ఎంఎస్ నెం. 62ను విడుదల చేసిం ది. ప్రభుత్వ నిర్ణయంతో 8 ఏపీఎస్పీ బెటాలి యన్ల పరిధిలో ఈ మార్పులు చోటుచేసుకోను న్నాయి. అప్‌గ్రేడ్ చేసిన 300 ఏఆర్ఎస్ఐ పోస్టులకు బదులుగా, అంతే సంఖ్యలో హెడ్ కానిస్టేబుల్ పోస్టులను రద్దు చేస్తున్నట్లు ప్రభు త్వం ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. కర్నూలు (2వ బెటాలియన్), >>2

# గుంటూరులో రిమాండ్ ఖైదీ పరార్



**గుంటూరు, మార్చి 28 ప్రభాత వార్త ప్రతినిధి :** గుంటూరు గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ నుండి రిమాండ్ ఖైదీ పరారయ్యాడు. తెనాలి వన్ టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలోని ఓ కేసులో భీముడు అజిత్ కుమార్ అనే వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశా రు. కోర్టు రిమాండ్ విధించడంతో రేపల్లె సబ్ జైలకు నిందితుడిని తరలించారు. అయితే అనారోగ్య కారణాలతో చికిత్స నిమిత్తం మూడ్రోజుల క్రితం గుంటూరు జిజి హెచ్‌కు పోలీసులు అజిత్ కుమార్ ను తీసుకువచ్చారు. ఈ క్రమంలో చికిత్స పొందుతూ పోలీసుల కళ్లు కప్పి నిందితుడు పరారయ్యాడు. అతడి కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. గతంలోనూ ఒంగోలులో పోలీసుల కళ్లుకప్పి అజిత్ కుమార్ తప్పించుకున్నట్లు చెబు తున్నారు. కాగా, ఈ ఘటన పై స్పందించిన గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ విధుల్లో నిరక్ష్యంగా వ్యవహరించిన ముగ్గురు ఆర్ముడు రిజర్వ్ పోలీస్ సిబ్బందిని సస్పెండ్ >>2



29-3Pg2exHMNWJQE 2_29-3Pg2exHMNWJQE.qxd 29/Mar/26 12:01 AM Page 1






మహాకవి పుట్టపర్తి నారాయణాచార్యులు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటిస్తున్న సిఎం చంద్రబాబు

## మరో జలసంధి మూసివేతకు వ్యూహం

>> ఇరాన్‌మూసివేయనున్నదన్న సమాచారంతో యూరోప్ దేశాలు తీవ్రస్థాయిలో ఆందోళన చెందుతున్నాయి. ఇప్పటికే హర్ముజ్ జలసంధినిమూసివేయడంతో ఆసియా, పసిఫిక్‌దేశాలు ఇంధనసంక్షోభంతో కొట్టుమిట్టాడుతున్న సంగతి తెలిసిందే. సూయజ్ కాలువ తెరిచినతర్వాత మాండెబ్‌జలసంధికి ప్రాముఖ్యం వచ్చింది. మధ్యదరా సముద్రం, హిందూ మహాసముద్రానికి కీలక లింకుగా మారింది. యెమెన్, జిబౌటి దేశాలమధ్య ఉన్న ఈ జలసంధిపై ఇపుడు యెమెన్ పట్టులో ఉంది. దీనికితోడు హౌతీలే ఎక్కువశాతం ఈ జలసంధిని పర్యవేక్షిస్తారు. ఇరాన్ మద్దతుదారులుగా ఉన్న హౌతీల మద్దతుతో బాబ్ ఎల్‌మండెబ్ జలసంధిని మూసివేస్తామని ఇరాన్ ఇప్పటికే ప్రకటించడంతో అటు అగ్రరాజ్యం ఇటు ఇజ్రాయెల్‌కుసైతం ప్రపంచదేశాలనుంచి ఒత్తిళ్లపెరుగుతున్నాయి. సముద్రజల వనరులపై శత్రులక్ష్యాలను ఇరాన్ హౌతీలసాయంతో దాడులుచేసి కట్టడిచేస్తోంది. గాజా యుద్ధకాలంలోనే 13ఇ నౌకలపై హౌతీలు దాడులుచేసారు. ఇపుడు ఇరాన్ మరింతగా మద్దతు ఇస్తుండటంతో ఈ దాడులు మరింతపెరుగుతాయని ప్రపంచదేశాలు కలవరపడుతున్నాయి. మాండెబ్ జలసంధిలో జిబౌటి వైపున అమెరికాకు సైనికస్థావరం ఉన్నందున ఇపుడు ఇరాన్‌ఫోకస్ అంతా ఈ స్థావరంపైనే పడింది. అదేవిధంగా అమెరికాకు అత్యంత ఆత్మీయ దేశంగా ఉన్న బహ్రెయిన్‌పైనా ఇరాన్‌దాడులు పెరిగాయి. ఈదేశంలోని సైనికస్థావరాలు, ఎయిర్ పోర్టులు మౌలికవనరులే లక్ష్యంగా దాడులుచేస్తోంది. అంతేకాకుండా తాజాగా ఆపరేషన్‌ట్రూ ప్రామిస్–4లోభాగంగా కువైట్‌లోని షువైఖ్ పోర్టులో ఆరు అమెరికా ల్యాండింగ్‌క్రాఫ్ట్‌యుటిలిటీలపై దాడులుచేసింది. పెద్దసంఖ్యలో అమెరికన్ బలగాలను హతమార్చినట్లు ఐఆర్‌జిసి వెల్లడించింది. వెయ్యికిలోమీటర్ల దూరశ్రేణి ఖాదర్ 380 క్రూయిజ్‌క్షిపణులను ఉపయోగించి దాడులుజరిపామని ప్రకటించింది.



శనివారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యేల క్రీడా పోటీలు ప్రారంభించిన సందర్భంగా ఫుట్ బాల్ ఆటలో పాల్గొన తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి

# వైఎస్సార్సీ మళ్లీ పవర్‌లోకి రాదు

## శాశ్వత రాజధాని అమరావతే: డి.సిఎం పవన్

**విజయవాడ,మార్చి 28,ప్రభాతవార్తప్రతినిధి:** భారతదేశ భౌగోళిక స్వరూపాన్ని మార్చిన తెలుగువారికి ఇప్పుడు శాశ్వత రాజధాని రూపం లేకపోవటం బాధాకరమని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. అమరావతి రాజధాని చట్టబద్ధత తీర్మానంపై మాట్లాడిన పవన్ కల్యాణ్, భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు కోసం పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం నుంచి అమరావతికి జగన్ చేసిన అన్యాయం వరకూ వివరించారు. ప్రభుత్వం మారిన తర్వాత అమరావతిపై కక్ష గట్టిన జగన్ మహిళల్ని రోడ్లపైకి ఈడ్చారని ఆరోపించారు. మహిళలకు మద్దతుగా అమరావతి వెళ్తే ముళ్ల కంచెలు వేసి అడ్డుకున్నారని తెలిపారు. అప్పట్లో అమరావతి చాలా ఆందోళనగా ఉండేదని గుర్తు చేశారు. చట్టసభలోని సభ్యులకే రక్షణ లేకపోతే బయటి ప్రజల పరిస్థితి గురించి ఏం చెబుతామని పవన్ ఆరోపించారు. జగన్ చేసిన అన్యాయాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. అమరావతి ఏపీకి ఏకైక రాజధానిగా ఉంటుందని చెప్పామని, ప్రజలు అర్థం చేసుకుని కూటమిని గెలిపించారని, ఇప్పుడు ఆ మాట నిలబెట్టుకునే క్రమంలో అడుగు పడిందని తెలిపారు. చట్టసభలో ఇచ్చేది కేవలం హామీ కాదని, చిత్తశుద్ధితో అమలు చేయాల్సిందేనని స్పష్టం చేశారు. ఒకటే నేల, ఒకటే రాష్ట్రం, ఒకటే జాతి : భూమి ఇచ్చిన చిన్న రైతులతో పాటు మిత్తల్ వంటి పారిశ్రామికవేత్తలు కూడా స్థిరత్వం అడుగుతున్నారని, మనం ఐక్యంగా ఉంటేనే ప్రభుత్వం సుస్థిరంగా ఉంటుందని పవన్ కల్యాణ్ గట్టిగా చెప్పారు. మనం ప్రాంతీయ భావనలు పక్కన పెట్టి ఆంధ్రా అని చెప్పుకుందామని, ఒకటే నేల, ఒకటే రాష్ట్రం, ఒకటే జాతి అని బలంగా చెప్పాలని పిలుపునిచ్చారు. ఇక్కడ ఎవరికి డబ్బులు ముఖ్యం కాదని, ఎవరి ఆదాయమార్గాలు వారికున్నాయని చెప్పారు. నేరమయ రాజకీయాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించేది లేదని, అప్పుడే ఏపీకి పెట్టుబడులు బలంగా వస్తాయని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. హైదరాబాద్ అభివృద్ధిని స్వయంగా చూశామని, చంద్రబాబుని అప్పుడు



కొందరు విమర్శించినా ఇప్పుటి తరం ఆనాటి పనుల ఫలితాన్ని అనుభవిస్తోందని వివరించారు. హైదరాబాద్, సికింద్రాబాద్ గతంలో ఉండేవని సైబరాబాద్ మాత్రం చంద్రబాబు సృష్టించిన నగరమని కొనియాడారు. ఇలాంటి నమ్మకంతోనే అమరావతి శాశ్వత రాజధాని అన్న తీర్మానానికి సంపూర్ణ మద్దతిస్తున్నట్లు చెప్పారు. పొట్టి శ్రీరాములు త్యాగ ఫలితం వల్ల ఆంధ్రరాష్ట్రం ఏర్పాటైంది. రాష్ట్రం ఏర్పడి ఇన్నేళ్లయినా ఇప్పటికీ రాజధాని కోసం కొట్టుకుంటున్నాం. ఇప్పటికీ రాజధాని, సరైన హైకోర్టు లేదని తలుచుకుంటే బాధేస్తోంది. రాజకీయ స్థిరత్వం చాలా ముఖ్యం. తెలంగాణ వేరు, ఆంధ్ర వేరు అనే భావన లేదు తెలుగునేల అనే భావన ఉండేది. రాష్ట్రాన్ని విభజించేటప్పుడు కాంగ్రెస్ బాధ్యతగా వ్యవహరించలేదు. రాష్ట్రం ఏర్పడే నాటికి సరైన కార్యాలయాలు లేవు. చంద్రబాబు బలమైన ఆశావాది కాబట్టి, కార్యాలయాలు లేకపోయినా పనిచేశారు. టెంట్ వేసుకొని అయినా పని చేద్దామని చంద్రబాబు ఆశించారు. ఏపీపై ఉన్న గౌరవం వల్లే 2014లో చంద్రబాబుకు మద్దతు ఇచ్చాను. చంద్రబాబు లాంటి వ్యక్తి చేతిలో ఏపీ ఉంటే బాగుంటుందని మద్దతు ఇచ్చాను. రాజధాని కోసం మెజార్టీ రైతులు ఇష్టపూర్వకంగానే భూములు ఇచ్చారు. ఎలాంటి గొడవలు లేకుండా 33 వేల ఎకరాలు రాజధాని కోసం సేకరించారు. 2019లో ప్రభుత్వం మారాక అమరావతిపై కక్ష కట్టారు. రాజధాని కోసం భూములిచ్చిన రైతులను వైఎస్సార్సీపీ హయాంలో హింసించారు అని పవన్ కల్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేసారు.

## పోలీసులను నిర్లక్ష్యం చేస్తున్నారని వాకౌట్ చేసిన బిఆర్ఎస్

**హైదరాబాద్,మార్చి 28,ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి వద్దనే పోలీసు శాఖ ఉన్నప్పటికీ ఇంత నిరక్ష ్యం చేస్తున్నారని బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావు ఆరోపించారు. శనివారం పోలీసులు, ఆర్టీసీ, బీసీ సంక్షేమంపై ప్రభుత్వ వైఖరికి నిరసనగా అసెంబ్లీ నుంచి బిఆర్ఎస్ సభ్యులు వాకౌట్ చేశారు. హరీష్‌రావు వాకౌట్ చేసే సందర్భంగా మాట్లాడుతూ పోలీసుల టిఎలు, డిఎలు, సరెండర్ లీవులు విడుదల చేయనందుకు నిరసనగా సభనుంచి బయటకు పోతున్నామని తెలిపారు, పోలీసుల ఆరోగ్య భద్రతా పథకంపై భరోసా ఇవ్వనందుకు నిరసనగా, పోలీసు శాఖలో ఉన్న 17వేల ఖాళీల భర్తీపై సమాధానం చెప్పనందుకు నిరసనగా, పోలీసులకు కొత్త వాహనాల విషయంలో సమాధానం చెప్పనందుకు నిరసనగా,బిసిల ఆత్మగౌరవ విషయంలో స్పష్టత ఇవ్వనందుకు నిరసనగా, బిసి సబ్ ప్లాన్ నిదుల కేటాయింపుపై వైఖరి చెప్పనందుకు నిరసనగా, ప్రభుత్వ ఉద్యోగులుగా ఆర్టీసీ ఉద్యోగుల అపాయింటెడ్ డేట్ చెప్పనందుకు నిరసనగా వాకౌట్ చేస్తున్నామని ప్రకటించారు. పోలీసు శాఖలో ప్రమోషన్లను పక్కనబెట్టారని హరీశ్‌రావు తెలిపారు. పోలీసులకు ఈహెచ్‌ఎస్‌ను ఇంప్లిమెంట్ చేస్తలేరని పేర్కొన్నారు.

## 300 హెడ్ కానిస్టేబుల్ పోస్టులు అప్‌గ్రేడ్

>> కాకినాడ (3వ), విజయనగరం (5వ), మంగళగిరి (6వ) బెటాలియన్లలో ఒక్కొక్కదానికి 42 చొప్పున పోస్టులను కేటాయించారు. అలాగే, 9, 11, 14, 16వ బెటాలియన్లకు తలా 33 పోస్టులను అప్‌గ్రేడ్ చేశారు. రాష్ట్ర డీజీపీ 2025 జనవరి 31న పంపిన ప్రతిపాదనల ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ ప్రతిపాదనకు 2026 మార్చి 14న రాష్ట్ర కేబినెట్, మార్చి 26న ఆర్థిక శాఖ ఆమోదం తెలిపాయి. తాజాగా హోం శాఖ తుది ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వులను అమలు చేసేందుకు అవసరమైన తదుపరి చర్యలు తీసుకోవాలని డీజీపీని ప్రభుత్వం ఆదేశించింది. ఈ నిర్ణయంతో ఏపీఎస్పీ హెడ్ కానిస్టేబుళ్లకు ప్రమోషన్ అవకాశాలు మెరుగుపడనున్నాయి.

## క్యాపిటల్ గెయిన్స్

>> తెలిసిందే. ఈ నేపథ్యంలో వారికి ఆర్థిక భారం తగ్గించేందుకు కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం ఎంతో కీలకంగాభావిస్తున్నారు . ముఖ్యంగా భూముల మార్పిడి, ప్లాట్ల కేటాయింపులో వచ్చే పన్ను భారాన్ని తగ్గించడంలో ఈ సడలింపు ఉపయుక్తంగా ఉంటుంది. ఈ చర్య ద్వారా అమరావతి రైతులకు పెద్ద ఊరటనిచ్చినట్లైంది. భవిష్యత్తులో కూడా రాజధాని అభివృద్ధిలో రైతుల భాగస్వామ్యాన్ని మరింత ప్రోత్సహించే దిశగా ఇది సహాయపడుతుంది నిపుణులు అభిప్రాయపడుతున్నారు. మొత్తానికి, ఈ నిర్ణయం అమరావతి రైతుల ఆర్థిక భద్రతకు తోడ్పడటమే కాకుండా, రాజధాని అభివృద్ధి ప్రక్రియను వేగవంతం చేసే దిశగా ఒక ముఖ్యమైన అడుగుగా భావిస్తున్నారు.

## ఆర్డీటీపై మాట నిలబెట్టుకున్నాం

>> కోసం భూములిచ్చారని, ఆధునిక పనిముట్లు అందిస్తూ రైతులకు తోడుగా నిలిచారని కొనియాడారు. ముఖ్యంగా, క్రీడల్లో ప్రత్యేక శిక్షణ అందజేశారని, ఎందరో అనంతపురం క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించిన సందర్భాలున్నాయన్నారు. ఆర్డీటీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటుతో ఎందరో పేద రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందుతున్నాయన్నారు. అత్యవసర చికిత్స కోసం బెంగళూరుకో, హైదరాబాద్‌కో వెళ్లాల్సిన అవసరం తప్పిందన్నారు. ముఖ్యంగా గర్భిణులకు ఈ ఆసుపత్రి ఓ వరమన్నారు. వేలాది మంది పేద బిడ్డలను చదివించి ఆ సంస్థ ప్రయోజకులను చేసిందని మంత్రి కొనియాడారు.

**మాటనిలబెట్టుకున్నాం:**

ఆర్డీటీ నిధుల సమీకరణలో సాంకేతిక అంశాల కారణంగా విదేశీ నిధుల రెన్యూవల్ (ఎఫ్.సి.ఆర్.ఎ) నిలిచిపోయిందని మంత్రి సవిత తెలిపారు. ఇదే విషయమై తనతో పాటు టీడీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, సీఎం చంద్రబాబుకు, మంత్రి నారాలోకేశ్ దృష్టికి తీసుకొచ్చామన్నారు. దీనిపై మంత్రి నారాలోకేశ్ వెంటనే స్పందించి, కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడారన్నారు. ప్రధాని నరేంద్రమోడి, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాను ఒప్పించి, ఆర్డీటీ సంస్థకు నిధుల సమీకరణకు విదేశీ నిధుల రెన్యూవల్ (ఎఫ్.సి.ఆర్.ఎ) పునరుద్ధరించేలా చర్యలు తీసుకున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం తరచూ మాట్లాడుతూ, ఆర్డీటీ సంస్థకు నిధుల సమీకరణకు విదేశీ నిధుల రెన్యూవల్‌కు అనుమతులు వచ్చేలా కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహననాయుడు కూడా కృషి చేశారన్నారు. ఎనిమిది నెలల కిందట ఇదే వేదిక మీద ఆర్టీడీ విదేశీ నిధుల రెన్యూవల్ ను పునరుద్ధరించి తీరుతామని తెలిపామని గుర్తుచేశారు. చెప్పిన మాటకు కట్టుబడుతూ ఆర్టీడీ విదేశీ నిధుల రెన్యూవల్‌ను పునరుద్ధరించామన్నారు.

# గన్నుంటే కాల్చేయాలనుకున్నా!

**చంద్రబాబుకు, నాకు జరిగిన అవమానాలు చూశాక అలా అనిపించింది: మంత్రి అచ్చెన్నాయుడు**

**విజయవాడ, మార్చి28 ప్రభాతవార్త ప్రతినిధి:** గత ప్రభుత్వ హయాంలో సభలో చంద్రబాబుకు, తమకు జరిగిన అవమానాలు చూశాక.. తన దగ్గర తీవ్రమైన ఆవేదన, కోపం కలిగాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా అమరావతిని ఖరారు చేస్తూ శాసనసభలో ప్రవేశపెట్టిన తీర్మానంపై జరిగిన చర్చలో ఆయన ప్రసంగించారు. వైసీపీ ప్రభుత్వంలో మూడు రాజధానుల బిల్లును మండలిలో అడ్డుకున్న సమయంలో చోటుచేసుకున్న పరిణామాలను గుర్తుచేసు కుంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆ తిట్లు పడటానికే రాజకీయాల్లోకి వచ్చా మా అని ఆ రోజు ఆవేదన చెందానని అన్నారు.

**గన్నుంటే కాల్చేయాలనిపించింది**

గత ప్రభుత్వంలో మూడు రాజధానుల బిల్లును శాసనమండలిలో ప్రవేశపెట్టిన రోజు జరిగిన ఘటనలను అచ్చెన్నా



యుడు పూసగుచ్చినట్టు వివరించారు. ఆ రోజు చంద్రబాబు గారిని, మమ్మల్ని అనరాని మాటలు అన్నారు. ఆ మాటలు వింటే నాలాంటోడికైతే గన్ను ఉంటే కాల్చేయాలి అనిపిస్తుంది. ఇంత దారుణమా? ఈ తిట్లు తినడానికేనా మనం రాజకీయాల్లో ఉన్నది? అనిపించింది. అయినా సరే, చంద్రబాబు గారు ఎంతో ఓపికతో నిలబడ్డారు. ఆయన ఓపికకు జోహార్లు. ఇది మన బాధ్యత అని మాకు ధైర్యం చెప్పారు అని అచ్చెన్నాయుడు అన్నారు. మూడు రాజధానుల బిల్లును శాసన మండలిలో ప్రవేశపెట్టిన 2020, జనవరి 21వ తేదీని ప్రజాస్వామ్యానికి చీకటి రోజని అచ్చెన్నాయుడు అభివర్ణించారు. "శాసన మండలిలో మాకు బలం ఉన్నా, వైఎస్సార్సీపీకి కేవలం 8 మంది సభ్యులే ఉన్నా.. బిల్లును అడ్డగోలుగా పాస్ చేయాలని చూశారు. మంత్రులు, ఎమ్మెల్యేలందరూ మండలిలోకి వచ్చేశారు. లైట్లు ఆపేశారు, టీవీ ప్రసారాలు నిలిపేశారు. చైర్మన్ షరీఫ్ గారి ఛాంబర్‌ను విజయసాయి రెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి వంటి వారు చుట్టుముట్టి తీవ్ర ఒత్తిడి తెచ్చారు. అలాంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ చైర్మన్ గారు ధైర్యంగా నిలబడి బిల్లును సెలెక్ట్ కమిటీకి పంపి రాష్ట్రాన్ని బతికించారు" అని ఆయన వివరించారు. 2019 ఎన్నికల్లో ప్రజలు చారిత్రక తప్పిదం చేశారని అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు. "2014–19 మధ్య చంద్రబాబు పాలన ఈ రాష్ట్రానికి ఒక స్వర్ణయుగం. అన్ని జిల్లాలను అభివృద్ధి చేస్తూ, సంక్షేమాన్ని అందిస్తూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లాం. అయినా ప్రజలు మమ్మల్ని ఎందుకు ఓడించారో అర్థం కాలేదు. ఎవరో కొత్తగా ఆకాశం నుంచి దిగివచ్చి పార్టీ పెడితే నమ్మి ఓటేస్తే ఫర్వాలేదు. కానీ తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకుని లక్ష కోట్లు దోచుకుని, 16 నెలలు జైల్లో ఉన్న ఒక దొంగకు ఓటు వేశారనేదే నా బాధ" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత ముఖ్యమంత్రి జగన్ మూడు రాజధానుల పేరుతో ప్రాంతాల మధ్య, కులాల మధ్య చిచ్చు పెట్టారని అచ్చెన్నాయుడు ఆరోపించారు. "విశాఖపట్నాన్ని రాజధాని చేస్తామని చెప్పి ఐదేళ్లలో ఏం ఉద్ధరించారు? ఒక్క ఇటుక కూడా వేశారా? కేవలం ఉత్తరాంధ్ర ప్రజల మనోభావాలతో ఆడుకున్నారు. మేము అమరావతే రాజధాని అని ఎన్నికలకు వెళ్లాం, ఆ మాటకు కట్టుబడి ఉన్నాం అన్నారు.

# డిఎన్ఏ పరీక్షల ఆధారంగా మృతదేహాలు గుర్తింపు

- **బంధువులకు మృతదేహాల అప్పగింత**
- **జాయింట్ కలెక్టర్ నేతృత్వంలో శవాల తరలింపు**

**మార్కాపురం, ప్రభాతవార్త:** మార్కాపురం సమీపంలోని రాయవరం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తుల మృతదేహాలను శనివారం స్వగ్రామాలకు తరలించారు.బస్సు దగ్ధంతో శవాలు గుర్తుపట్టని విధంగా ఉండడంతో కుటుంబ సభ్యుల రక్త నమూనాల ఆధారంగా డిఎన్ఏ పరీక్షలు నిర్వహించారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు గుంటూరు ప్రభుత్వ వైద్యశాలలో ఈ పరీక్షలు నిర్వహించారు. డీఎన్ఏ పరీక్షల ప్రక్రియ పూర్తి కావడంతో మార్కాపురం ప్రభుత్వ వైద్యశాలలో ఉన్న మృతదేహాలను బాధిత కుటుంబాలకు అప్పగించారు. మార్కాపురం జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ నేతృత్వంలో అధికారి యంత్రాంగం మృతదేహాలను



ఆయా గ్రామాలకు తరలించారు. జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు, డిఆర్ఓ ఓబులేసు, డిఎంహెచ్ వాణిశ్రీ, డీఎస్పీ నాగరాజుల ఆధ్వర్యంలో మృతదేహాలను పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతదేహాలను ప్రత్యేక వాహనంలో స్వగ్రామాలకు శనివారం ఉదయం తరలించారు. ఆయా గ్రామాల్లో రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో అంత్యక్రియలు ఏర్పాట్లు జరిగేలా జిల్లా అధికారుల ఆదేశాలు జారీ చేశారు. ఆయా ప్రాంతాల్లో ఎటువంటి పరిస్థితి ఉత్పన్నం కాకుండా ప్రశాంతంగా కార్యక్రమం జరిగేలా చూడాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. పోలీసు బందోబస్తు మధ్య మృతదేహాలను స్వగ్రామాలకు తరలించారు. బాధిత కుటుంబ సభ్యులకు అండగా నిలిచి కార్యక్రమ ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా ఆయా ప్రాంతాల్లోని అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా అధికారులు ఆదేశించారు. కుటుంబ సభ్యులు మృతదేహాలను ప్రత్యేక వాహనాల్లో తీసుకెళ్లారు. ఆయా ప్రాంతాల్లోని అధికారులు బాధ్యతగా బాధితులకు అవసరమైన సహాయక చర్యలు అందించాలని కూడా ఆదేశించారు. ఈ సంఘటనపై సమగ్ర విచారణ కూడా వేగవంతంగా సాగుతుందన్నారు. ఈ ప్రమాదానికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని డీఎస్పీ నాగరాజు స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికార యంత్రాంగం డిఎన్ఎ పరీక్షల ఆధారంగా గుర్తించిన మృతదేహాలను వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

## జిల్లాల సమగ్రాభివృద్ధే లక్ష్యం

>> శాశ్వతం. చంద్రబాబు తర్వాత వచ్చిన సీఎంలందరూ హైదరాబాద్ ను అభివృద్ధి చేశారు. 2019లో వచ్చిన జగన్ మాత్రం రాష్ట్రాన్ని విధ్వంసం చేశారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు చాలా సంస్థలు భయపడుతున్నాయి. మళ్లీ జగన్ వస్తే పరిస్థితి ఏంటని పారిశ్రామిక వేత్తలు అడుగుతున్నారు. ఏపీకి ప్రస్తుతం 25 శాతం పెట్టుబడులు వస్తున్నాయి. జగన్ రాకపోయి ఉంటే 50 శాతం వచ్చేవి. ఏపీకి ఇన్ని పెట్టుబడులు వస్తాయని జగన్ కూడా ఊహించలేదు. అందరూ గర్వపడేలా ఆర్సెలార్ మిత్తల్ స్టీల్‌ప్లాంట్‌ను తీసుకొస్తున్నాం అని మంత్రి నారా లోకేశ్ అన్నారు. జగన్ ఉంటే ఏపీకి రామని పెట్టుబడిదారులు చెబుతున్న విషయాన్నీ యువత గమనించాలన్నారు. రాజధానిగా అమరాతిని అభివృద్ధి చేయడంతో పాటు అన్ని జిల్లాలను సమాన దృష్టితో ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. మళ్లీ జగన్ మాయలో పడవద్దని ప్రజలకు సూచించారు. రాజధాని అమరావతి వల్ల ఎంతోమంది జీవితాలు మారాయని మంత్రి నారా లోకేశ్ అన్నారు. రాజధాని భూముల ధరలు పెరిగాయన్నారు.

## ఆకివీడులో ఇంకా ఉద్రిక్తత

>> సహాయ మంత్రి శ్రీనివాస వర్మ తో పాటు భీమవరం ఎమ్మెల్యే అంజిబాబు, ఉండి మాజీ ఎమ్మెల్యే రాంబాబు ఇంకా పలువురు నాయకులు పెదపేటను సందర్శించి వచ్చారు. ఇదిలా ఉండగా ఈ సంఘటనను స్వయంగా సమీక్షి ంచడానికి రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరో రెండు రోజుల్లో రానున్నారని విశ్వసనీయ సమాచారం.

**వివాద నేపథ్యం:**

ఈ ప్రాంతంలో రామాలయం 1920 లకు పూర్వమే ఉనికిలో ఉందని గుడి సరిహద్దు దారులు ఇళ్లపట్టాల్లో రామాలయంగా రికార్డు చేయబడిందని స్థానికులు చెబుతున్నారు. ఈ ఆలయానికి సంబంధించి గతంలో రెండు ఎకరాల వ్యవసాయ భూమి కూడా ఉండదని నివేదికలో ఉన్నాయన్నారు. కాలక్రమేణ సంతరించుకున్న సామాజిక మార్పులు కారణంగా ఆలయం శిథిలమైంది. ప్రస్తుతం ఈ ప్రాంతంలో దళిత సంఘాలు, క్రైస్తవులు నివసిస్తున్నారనీ ఇక్కడ రామాలయం నిర్మిస్తే తమ ప్రార్థనలకు ఆటంకం కలుగుతాయని స్థానికులు చెబుతున్నారు.

**రామాలయం పున: నిర్మాణం:**

శ్రీరామ నవమి సందర్భంగా ఆకివీడు పెద్దపేటలోని శిథిలమైన రామాలయాన్ని తిరిగి నిర్మించాలనే సంకల్పంతో పూజలు నిర్వహించిన రఘురాం కృష్ణంరాజు ఘటన అనంతరం మందిరం నిర్మాణంపై మరింత పట్టుదలతో ఉన్నారని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. దీనికి మద్దతుగా పలువురు ప్రజా ప్రతినిధులు నాయకులు మాట్లాడటంతో నిర్మాణం త్వరలోనే మందిరం నిర్మాణం ప్రారంభమవుతుందనే వార్తలు వస్తున్నాయి. ప్రస్తుతం మందిరంలోకి ఎవరిని పోలీసులు రానివ్వకుండా మందిరం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. చివరకు ఈ వివాదం సామరస్యంగా ముగియాలని స్థానికులు కోరుతున్నారు.

## దేశం గర్వించేలా అమరావతి

>> ఉండాలన్న సంకల్పంతో తీర్మానం తెచ్చామన్నారు.

**అమరావతిలో శాతవాహనుల పాలన**

అమరావతి, హైదరాబాద్‌లు దేశంలో ఒకటి, రెండు స్థానాల్లో ఉండాలన్నదే తన ఆకాంక్ష అని చంద్రబాబు తేల్చిచెప్పారు. ప్రజా రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పిస్తే ఇక ఇబ్బంది ఉండదనే తీర్మానించామని వెల్లడించారు. కృష్ణా గోదావరి నదుల మధ్య ప్రాంతాన్ని అమరావతిని రాజధానిగా చేసుకుని శాతవాహనులు పాలించారని సీఎం గుర్తు చేశారు. బ్రిటిష్ మ్యూజియంలోని అమరావతి గ్యాలరీలో ఆనాటి చరిత్రను భద్రపరిచారన్నారు. అంతటి ప్రాచీన, ఘన చరిత్ర కలిగి సంస్కృతీ సంప్రదాయాలతో విలసిల్లిన తెలుగునేల ఇది అని తేల్చిచెప్పారు. 200 ఏళ్ల పాటు మద్రాస్ ప్రెసిడెన్సీలో ప్రాభవం కోల్పోయామని సీఎం చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ అధికారంలోకి వచ్చాకే మద్రాసీల నుంచి ఆంధ్రులు అనే పేరు మనకు వచ్చిందని గుర్తు చేశారు. పొట్టిశ్రీరాములు ప్రాణ త్యాగంతో తొలి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఏపీ అవతరించిందని తేల్చిచెప్పారు. 1953లో ఆంధ్రరాష్ట్రం, 1956లో ఆంధ్రప్రదేశ్, 2014లో మరోమారు మన రాష్ట్ర అవతరణ తేదీలు మారాయన్నారు. 10 ఏళ్ల హైదరాబాద్ ఉమ్మడి రాజధాని అయినా, త్వరితగతిన సొంత రాజధాని నిర్మాణం చేయాలని ఇక్కడికి వచ్చామని చంద్రబాబు వెల్లడించారు. నాడు ప్రతిపక్షంలో ఉన్న జగన్ రాజధాని అమరావతికి బేషరతుగా మద్దతు ఇస్తానని రోజుకో ఊసరవెల్లి రాజకీయాలు చేశాడని ధ్వజమెత్తారు. అమరావతికి చట్టబద్ధత కల్పించాలని కేంద్రాన్ని కోరుతూ ప్రవేశపెట్టిన తీర్మానానికి శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. స్పీకర్ అయ్యన్నపాత్రుడు శాసనసభను నిరవధిక వాయిదా వేశారు. తీర్మానంపై శాసనసభ ఐదున్నర గంటల పాటు చర్చించింది. మొత్తం 23మంది సభ్యులు ప్రసంగించారు.

## గుంటూరులో రిమాండ్ ఖైదీ పరార్

>> చేశారు. ఘటనపై సమగ్ర విచారణకు ఆదేశించినట్లు తెలిపారు. పరారైన నిందితుడిని పట్టుకోవడానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టామని త్వరలోనే నిందితుడిని అదుపులోకి తీసుకుంటామని ఎస్పీ తెలిపారు.ప్రజలు ఎవరికైనా నిందితుడి గురించి సమాచారం తెలిసిన పక్షంలో సమీప పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని కోరారు. అయితే నిందితుడు అజిత్ కుమార్ దర్జాగా జిజిహెచ్ మెయిన్ గేటు నుండి నడుచుకుంటూ వెళుతున్న దృశ్యాలు సి సి కెమెరాల్లో నమోదయ్యాయి. గతంలోను ఇదే నిందితుడు ఒంగోలులో పోలీసుల కళ్లుగప్పి పారిపోయాడాని తెలిసింది. ఇటువంటి నిందితుడి భద్రత విషయంలో పోలీసులు పూర్తి నిర్లక్ష్యం వ్యవరించారని స్పష్టంగా అర్థమవుతుంది. గతంలోను చేబ్రోలు ప్రాంతంలో నమోదైన హత్య కేసులో నిందితుడిగా వున్న నాగుల్ మీరా అనే రిమాండ్ ఖైదీ కూడా గుంటూరు జిజిహెచ్ నుండి పరారయ్యాడు.ఇలా గుంటూరు జిజిహెచ్ నుండి రిమాండ్ ఖైదీలు పారిపోవడం పరిపాటిగా మారింది.జిజిహెచ్ రిమాండ్ ఖైదీల భద్రత విషయంలో పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా వుంది.

## వారం - వర్జ్యం

29-03-2026, ఆదివారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం
వసంత ఋతువు, శుక్లపక్షం, ఉత్తరాభాద్ర కార్తె
ఏకాదశి ఉ.7.47
ఆశ్లేష మ.2.40
వర్జ్యం : రా.2.45–తె.4.22
దు.సా.4.37–సా.5.26
శుభసమయం: ఉ.6.30–7.30
రాహుకాలం – సా.4.30–6.00

## వార్తాఫలం

**మేషం:** ఉద్యోగపరంగా వచ్చిన ఆరోపణలని సమర్థవంతంగా ఎదుర్కొంటారు. ఆర్థికంగా పరిపుష్టి సాధిస్తారు.సోదరుల కలయిక.

**వృషభం:** విద్యా, సాహిత్య సాంస్కృతిక రంగాలలో పేరు ప్రఖ్యాతులు సంప్రాప్తిస్తాయి. ప్రయాణాలు లభిస్తాయి.

**మిథునం:** సహోదర వర్గానికి సహాయం చేయవలసిన పరిస్థితులు ఏర్పడతాయి. దూరప్రాంతాల నుండి శుభవార్తలు.

**కర్కాటకం:** మీకు అత్యంత సన్నిహితులు అండగా నిలుస్తారు. బాధ్యతలను భరించడం కన్నా కొండను మోయడం తేలికని భావిస్తారు.

**సింహం:** ప్రభుత్వ పరంగా నిర్వహించే పోటీ పరీక్షలలో విజయంసాధిస్తారు. ఆత్మీయుల ప్రోత్సాహం వెన్నంటి ఉంటుంది. వస్త్రలాభం.

**కన్య:** మీ స్వయం కృషి వల్ల, శక్తిసామర్థ్యాల వల్ల ఓ ప్రతిష్ఠాత్మకమైన ఉద్యోగాన్ని సంపాదిస్తారు. కొత్త మిత్రులు పరిచయమవుతారు.

**తుల :** మీ పేరు మీద చేసే వ్యాపారాలు సాధారణంగా ఉంటాయి. ఆర్థికంగా కనీస అవసరాలకు లోటు ఉండదు.

**వృశ్చికం:** కొన్ని నైతిక బాధ్యతలను నెరవేరుస్తారు. గోప్యంగా ఋణాలను చేస్తారు. రాజకీయ పదవులు సంప్రాప్తిస్తాయి.

**ధనుస్సు:** సంతాన ప్రవర్తన కొంత ఆందోళనకరంగా అనిపిస్తుంది. వారి క్రమశిక్షణ పై ప్రత్యేకమై శ్రద్ధ తీసుకుంటారు.

**మకరం:** సహాయం చేసి కూడా సహాయం చేయనట్లుగానే మిన్నకుండవలసిన పరిస్థితి ఇబ్బంది కలిగిస్తుంది.సోదరుల కలయిక.

**కుంభం:** ముఖ్యమైన వ్యక్తులతో అంతర్గత విభేదాలు సంభవం. అనుకున్న చోట విద్య, ఉద్యోగం లభిస్తాయి. శుభవార్తలు.

**మీనం:** చిన్నచిన్న కారణాలవల్ల పెద్ద సమస్యలు ప్రక్కతోవపడతాయి. రొటీన్ సంతకాల పట్ల అప్రమత్తంగా ఉండండి.

– శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

29-03Pg3exHMNWJQEV 3_29-03Pg3exHMNWJQEV.qxd 28/Mar/26 11:42 PM Page 1



# ఒక ప్రాంతం కాదు.. ప్రజలందరికోసం



**అమరావతే ప్రజల ఏకైక రాజధాని: మంత్రి నాదెండ్ల**

**ఐదేళ్లలో 50 యేళ్ల విధ్వంసం సృష్టించిన గత ప్రభుత్వం : మంత్రి సత్యకుమార్**

**బిల్లుకు పూర్తి మద్దతు ఇచ్చిన ఎన్డీయే కూటమి**

**విజయవాడ,మార్చి28,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతికి చట్టబద్ధత కల్పించాలని కేంద్రాన్ని కోరే తీర్మానంపై బీజేపీ, జనసేన ప్రజాప్రతినిధులు వారి అభిప్రాయాలను సభలో తెలిపారు. ఖిఅమరావతే నవ్యాంధ్ర రాజధాని. అమరావతి రాజధానిగా ఉంటేనే రాష్ట్ర ప్రజలందరికీ న్యాయం జరుగుతుందిఖి అని మంత్రులు, ఎమ్మెల్యేల ముక్తకంఠంతో చెప్పారు. బిల్లుపై చర్చ సందర్భంలో మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ, "ఒక ప్రాంతం కోసం కాదు. రాష్ట్ర ప్రజలందరి కోసం రాజధాని నిర్మాణం జరుగుతుంది. వైఎస్సార్సీపీ చేసిన 3 రాజధానుల కుట్రను జనసేన తరపున వ్యతిరేకించాం. రైతులకు కౌలు ఇవ్వకుండా వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఇబ్బంది పెట్టింది. పవన్‌కల్యాణ్ రాజధానికి వస్తే ముళ్లకంచెలు వేసి అడ్డుకున్నారు. రైతులను పరామర్శించకుండా అపి ఇబ్బంది పెట్టారు. అమరావతి రాష్ట్ర ప్రజల మనోభావాలకు సంబంధించిన విషయం. రాష్ట్ర విభజనతో జరిగిన నష్టాన్ని పూడ్చేందుకు రైతులు అండగా నిలిచారు. జగన్, వైఎస్సార్సీపీ నేతలు చేసిన అరాచకం ప్రజలందరికీ తెలియజేయాలి. రాజ్యాంగ ప్రక్రియ, అసెంబ్లీ విధానాలు పాటించకుండా వైఎస్సార్సీపీ వ్యవహరించింది" అని విమర్శించారు. అభివృద్ధి విషయంలో రాజకీయ కోణంతో ఆలోచించి వైఎస్సార్సీపీ ఇబ్బంది పెట్టింది. అమరావతి ఏకైక రాజధానిగా ఉండాలని జనసేన నిర్ణయం తీసుకుంది. పవన్‌కల్యాణ్ కూడా ఇదే విషయాన్ని అన్నిచోట్లా స్పష్టంగా చెప్పారు. రాష్ట్ర విభజన సమయంలో ప్రజల అభిప్రాయాలకు భిన్నంగా నిర్ణయం జరిగింది. సభ అభిప్రాయం తెలుసుకోకుండా కేంద్రం నిర్ణయం తీసుకోవటంతో రాష్ట్రానికి నష్టం జరిగింది. రాష్ట్ర విభజన బిల్లును వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేశాం. మొదటి భాషాప్రయుక్త రాష్ట్రంగా ఏర్పడిన ఏపీని విడగొట్టవద్దని చెప్పాం.

చట్టంలో ఉన్న విధివిధానాలను కూడా పట్టించుకోకుండా చేశారు. రాష్ట్ర విభజన తర్వాత ఏపీకి మంచి రాజధాని ఉండాలని చంద్రబాబు భావించారు. ప్రధాని నరేంద్రమోదీ కూడా వచ్చి అమరావతిని ఆశీర్వ దించారు. ఏకైక రాజధాని అమరావతి కోసం జనసేన తీవ్రంగా ప్రయత్నించింది. కూటమి విజయం తర్వాత మన బాధ్యత మరింతగా పెరిగింది. అమరావతి తీర్మానం సాంకేతిక అంశం కాదు మనోభావాలకు సంబంధించింది" అని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. మంత్రి స త్య కు మా ర్ మాట్లాడుతూ, " 2019లో ఒక వైరస్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చింది. అనంతరం ఆ వైరస్ విధ్వంసం సృష్టించింది. ఐదేళ్లలో 50 ఏళ్ల విధ్వంసం చేశారు. వైఎస్సార్సీపీ హయాంలో అభివృద్ధి అటకెక్కింది. ప్రజల మధ్య వైషమ్యాలను వైఎస్సార్సీపీ రెచ్చగొట్టింది. ప్రస్తుతం అన్ని ప్రాంతాలకు సమన్యాయం చేసేలా పరిపాలిస్తున్నాం. పవన్‌కల్యాణ్ నటించిన ఒక సినిమాలో అబద్ధాలు మాట్లాడితే ఆకులు రాలుతాయి అనే డైలాగ్ ఉంది. ఒకవేళ జగన్ కూడా నల్లమలకు వెళ్లి మాట్లాడితే అక్కడి చెట్లన్నీ మోడుబారిపోతాయి" అని సత్యకుమార్ విమర్శించారు. జనసేన ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ, " రాజధాని విషయంలో మనం మొదటి నుంచి ఇబ్బందులు పడుతున్నాం. చంద్రబాబు, పవన్ నాయకత్వంలో కేంద్ర సహకారంతో ఏపీ అభివృద్ధి జరుగుతోంది. ప్రజాస్వామ్య విలువలు ఏమాత్రం గౌరవించలేని ప్రతిపక్షం ఇక్కడ ఉంది. అమరావతికి ఒప్పుకుని ఆ తర్వాత మాట మార్చిన చరిత్ర గత పాలకులది. చరిత్రలో ఎక్కడా రైతులు ఇంత భారీ స్థాయిలో భూములు ఇచ్చింది లేదు. రైతుల త్యాగాలకు శాసనసభ ధన్యవాదాలు తెలపాల్సి ఉంది" అని వెల్లడించారు. బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు మాట్లాడుతూ, "అమరావతి ప్రస్తావనలో భూములు ఇచ్చిన రైతులను తలచుకోవాలి. 201924 మధ్య రాష్ట్రంలో రాక్షస పరిపాలన జరిగింది. శ్రీలంకలో రావణాసురుడి పాలనలోనూ అంత దుర్మార్గం జరిగి ఉండదు. కేంద్ర సహకారంతో అమరావతిని చంద్రబాబు, కూటమి ప్రభుత్వం పునర్నిర్మిస్తోంది.

రాష్ట్రంలో అభివృద్ధిని వికేంద్రీకరించి పరిశ్రమలను, పెట్టుబడులను తీసుకొస్తున్నారు. ఉత్తరాంధ్రకు భోగాపురం, గూగుల్, కాగ్నిజెంట్, ఆర్సెలార్ మిత్తల్ లాంటి సంస్థలు వస్తున్నాయి. రైల్వే జోన్ కూడా ఏర్పాటవుతోంది, రోడ్లు, రైల్వే, పోర్టుల ద్వారా పెట్టుబడులు వస్తున్నాయి. అమరావతి ఓ గ్రీన్ ఫీల్డ్, నాలెడ్జి సిటీగా, ప్రపంచానికే క్వాంటం క్యాపిటల్‌గా తయారవుతుంది.

రాష్ట్రానికి కేంద్రం అన్నివిధాలుగా సహకారం అందిస్తోంది. ప్రజల అభిమానాన్ని చూరగొన్న వ్యక్తులు చంద్రబాబు, పవన్. జగన్ మాయమాటలు నమ్మే స్థితిలో ప్రజలు లేరు" అని ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు తెలిపారు.

# ఒంటిమిట్టలో వేణుగాన అలంకారంలో శ్రీరామ దర్శనం

**రాజంపేట, మార్చి28 ప్రభాతవార్త:** ఆంధ్ర అయోధ్య కడప జిల్లా ఒంటిమిట్టలోని కోదండ రామాలయం బ్రహ్మోత్సవాల శోభతో మురిసిపోతోంది .జగదభిరాముడు శ్రీరామచంద్రుడు శనివారం వేణుగాల అలంకరుడై భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం ప్రత్యేక పూజలు, స్నపన తిరుమంజన సేవ అనంతరం స్వామి పురవీధుల్లో విహరించారు. రాత్రి హంస వాహనం పై దాశరధి గ్రామోత్స వంలో భక్తులకు ముగ్ద మనోహరంగా దర్శనమిచ్చారు. గ్రామోత్స వం సంస్కృతిక కార్యక్రమాలు, కేరళ మంగళ వాయిద్యాలతో అనుక్షణం భక్తి పారవశంతో సాగింది. జైశ్రీరామ్ నినాదంతో గ్రామోత్స వం పులకించింది. త్రేతాయుగపు రాముడు, ద్వాపరయుగపు కృష్ణుడై వేణువును చేబూనితే.. ఆ దృశ్యం భక్తజనావళికి సాక్షాత్తు వైకుంఠ దర్శనమే అయింది. పిల్లనగ్రోవి ధరించి, చిరునవ్వులు చిందిస్తూ దర్శనమిచ్చిన స్వామివారిని చూసి భక్తులుపులకించిపోయారు. మంగళవాయిద్యాల సమ్మేళనం, వేదపండితుల మంత్రఘోషల నడుమ స్వామివారి ఊరేగింపు అత్యంత వైభవంగా సాగింది. సన్నాయి నాదాలు ఆకాశాన్ని తాకుతుంటే, భక్తుల ఖిగోవిందఖి నామస్మరణలతో ఏకశిలా నగరం ప్రతిధ్వనించింది. పురవీధుల గుండా స్వామివారు కదులుతుంటే, భక్తులు తమ ఇళ్ల ముందు ముగ్గులు వేసి, అగరుధూపాలతో నీరాజనాలు సమర్పించారు. కేరళ నుండి వచ్చిన కళాకారులు తమ సంప్రదాయ శైలిలో చేసిన వాయిద్య ప్రదర్శనలు, లయబద్ధమైన నృత్యాలు భక్తులలో ఉత్తేజాన్ని నింపాయి. భజన బృందాల కోలాహలంలో గజ్జెల సవ్వడితో, తాళాల హోరుతో భజన బృందాలు చేసిన సంకీర్తనలు పరిసర ప్రాంతాలను ఆధ్యాత్మికతతో నింపివేశాయి. వేణుగాన అలంకారంలో ఉన్న స్వామివారిని దర్శించుకోవడం వల్ల సకల పాపాలు హరించి, మనశ్శాంతి లభిస్తుందని, కైవల్య ప్రాప్తిగా భక్తుల భావనభక్తుల నమ్మకం. మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి కర్పూర హారతులు ఇచ్చారు. ఒంటిమిట్ట శ్రీ కోదండ రామ స్వామి వారికి కల్యాణోత్స వం సందర్భం గా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన ఖరారైంది. సీఎం పట్టు వస్త్రాలు సమర్పించనున్న నేపథ్యంలో కళ్యాణ వేదిక ను, హెలిప్యాడ్, ఆలయం వద్ద ఏర్పాట్లు ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి పరిశీలించారు. ఏప్రిల్ 01 న శ్రీ కోదండ రామ స్వామి వారి కళ్యాణం నకు సంబంధించి కళ్యాణ వేదిక వద్ద జరుగుతున్న ఏర్పాట్ల ను, హెలిప్యాడ్ ను పరిశీలించిన ముఖ్య మంత్రి పర్యటనల సమన్వయ కర్త పెందుర్తి వెంకటేష్, జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, టిటిడి అదనపు ఈఓ వెంకయ్య చౌదరి, జేఈఓ వి.వీరబ్రహ్మం, సి వి ఎస్ ఓ మురళీ కృష్ణ, ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, జేసి డా.నిధి మీనా, రాజంపేట సబ్ కలెక్టర్ భావన పరిశీలించారు.



ఒంటిమిట్ట రామాలయం నుంచి గ్రామోత్సవంగా వస్తున్న వేణుగాన అలంకారుడైన శ్రీరామచంద్రుడు

## ఎపి సిఆర్డీఎ కమీషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన వి.విజయ రామరాజు

**విజయవాడ,మార్చి28,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి రాయపూడిలోని ఏపీ సిఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో మార్చి 28, 2026వ తేదీ ఉదయం వి.విజయ రామరాజు ఐఏఎస్ గారు కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టారు. దిళిదీతి ప్రధాన కార్యాలయం 5వ ఫ్లోర్‌లో కమిషనర్ ఛాంబర్‌లో శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం వి.విజయ రామరాజు ఐఏఎస్ గారు.. సిఆర్డీఏ అదనపు కమిషనర్ ఏ.భార్గవతేజ ఐఏఎస్, ఆఫీస్ మేనేజ్‌మెంట్ డైరెక్టర్ వల్లభనేని శ్రీనివాసరావు, ఇతర ముఖ్య అధికారుల సమక్షంలో బాధ్యతలు చేపట్టారు. అనంతరం సిఆర్డీఏలోని వివిధ విభాగాల ప్రధాన అధికారులతో కమిషనర్ సమావేశమయ్యారు.



## ఎసిబి వలలో పంచాయతీరాజ్ ఎఇ

**విజయనగరం, మార్చి 28 ప్రభాతవార్త :** విజయనగరం జిల్లా మెంటాడ మండలానికి చెందిన సర్పంచ్ వద్ద 1.20 లక్షల రూపాయలు ఏఈ వర్క్ ఇన్‌స్పెక్టర్ లంచం తీసుకుంటుండగా పట్టుపడ్డారు. మెంటాడ మండలంకు చెందిన సర్పంచ్ రేగిడి రాంబాబు వద్ద ఐదు లక్షలు పాత బిల్లులకు లక్ష ఇరవై వేలు డిమాండ్ చేయడంతో ఆయన ఏసీబీని ఆశ్రయించారు. గజపతినగరం పంచాయతీరాజ్ సబ్ డివిజన్ కార్యాలయంలో రాంబాబు వద్ద నుంచి లంచం తీసుకుంటుండగా ఏఈ గౌతమ్ నాయుడు వర్క్ ఇన్‌స్పెక్టర్ సంతోష్‌లను ఏసీబీ అధికారులు ట్రాప్ చేసి పట్టుకున్నారు. పంచాయతీ రాజ్ రోడ్ల పనులకు ఐదు లక్షలు బిల్లు చెల్లించడానికి ఒకటి ఇరవై లక్షల రూపాయలు లంచం తీసుకున్నారని ఎసిబి డీఎస్పీ ఎన్.రమ్య ఇద్దరిని ఏసీబీ కోర్టుకు పంపిస్తామని తెలిపారు.

# ఆకివీడులో నెలకొన్న ఉద్రిక్తతలను నివారించండి - సిఎం చంద్రబాబుకు సిపిఎం లేఖ

**విజయవాడ,మార్చి 28,ప్రభాతవార్తప్రతినిధి:** పశ్చిమ గోదావరి జిల్లా ఆకివీడు పట్టణం పెదపేటలో ఉద్రిక్తతలు నివారించి, సామరస్యాన్ని కాపాడాలని కోరుతూ.. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబుకు లేఖను రాశారు. పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడు పట్టణంలో పెదపేట (దళితపేట)లో స్థానిక ప్రజల అభీష్టానికి విరుద్ధంగా శిధిలావస్థలో ఉన్న ఆలయం స్థానంలో రామాలయం నిర్మిస్తామని ఉండి ఎమ్మెల్యే, డిప్యూటీ స్పీకర్ కె.రఘురామకృష్ణ రాజు ఏకపక్షంగా పేటలోకి వెళ్ళి ప్రకటించడంతో వివాదం రాజుకుంది. ఆ పేటలోని దళితులు దీన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. ఇది పూర్వం నుండి సత్రం. ఇక్కడ గొంతేనమ్మ (నందెమ్మ)కు పూజలు నిర్వహించుకొనేవారు. ఇప్పుడు కూడా అలాగే కొనసాగుతుందని ఎమ్మెల్యే ఎదుటే తేల్చి చెప్పారు. అంతేస్థాయిలో ఎమ్మెల్యే కూడా ఈ స్థలంలో రామాలయాన్నే కట్టితీరతామని రెచ్చగొట్టే రీతిలో మాట్లాడారు. గత నెల రోజులుగా వివాదం నడుస్తుండగా దీన్ని సామరస్యంగా పరిష్కరించే ప్రయత్నం చేయకపోగా మార్చి 27 శ్రీరామనవమి సందర్భంగా రఘురామకృష్ణ రాజు, పెదపేటకు సంబంధంలేని బయట వాళ్ళతో, తన అనుచరులు, తన సెక్యూరిటీ, బౌన్సర్లతో భారీ ఎత్తున పోలీసు బలగాలతో పెదపేటలోని శిధిలావస్థలో ఉన్న ఆలయం వద్దకు ఉద్దేశపూర్వకంగా వెళ్ళి దండలు వేయడంతో ఉద్రిక్తత మరింత పెరిగింది. అతని అనుచరులు ఉద్దేశపూర్వకంగా రెచ్చగొట్టేవిధంగా వివాదాస్పద నినాదాలు చేయడంతో స్థానికులకు, బయటి నుండి రఘురామకృష్ణ రాజుతో వెళ్ళిన వారికి మధ్య ఘర్షణ జరిగింది. వివాదస్పదంగా ఉన్న ప్రాంతంలోకి ఎమ్మెల్యేని వెళ్ళకుండా పోలీసులు నివారించి ఉంటే ఈ ఘటన జరిగి ఉండేది కాదు. ఈ ఘర్షణ ఆకివీడు పట్టణంలో అశాంతికి కారణమైంది. ఈ మొత్తం వ్యవహారంలో ఉద్రిక్తతకు, ఘర్షణకు దారితీయడానికి ఎమ్మెల్యే, డిప్యూటీ స్పీకర్ కె.రఘురామకృష్ణ రాజు వైఖరే కారణంగా కనబడుతోంది. ప్రజాప్రతినిధిగా సమస్యను, వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించడానికి బదులు ఇరువర్గాలను రెచ్చగొడుతూ ఘర్షణకు మూలకారణం అవుతున్నారు. జరిగిందిది కాగా మీకు పొరపాటు సమాచారం అందినట్లుగా మీడియాలో మీ వ్యాఖ్యానాలను బట్టి అర్థమవుతున్నది. మీరు సమగ్రంగా విచారించి సమస్యను స్థానిక ప్రజల మనోభీష్టానికి అనుగుణంగా పరిష్కరించాలని కోరుతున్నాను. రఘురామకృష్ణ రాజు వైఖరిని నివారించి ఉద్రిక్తతలు పెరగకుండా ప్రజల మధ్య శాంతి, సామరస్యాన్ని కాపాడే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను." అని శ్రీనివాసరావు పేర్కొన్నారు.

# రేపు తిరుపతికి సిఎం చంద్రబాబురాక

**- పద్మావతి వర్సిటీలో పి 4 కార్యక్రమం**



**తిరుపతి,మార్చి 28ప్రభాత వార్తప్రతినిధి:** ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు రేపు సోమవారం తిరుపతి జిల్లాకు సందర్భంగా మందస్తు భద్రత ఏర్పాట్లను పట్టిష్టంగా ఏర్పాటు చేయాలని తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ సలిజామల వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు తెలిపారు. పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం లో పి 4 కార్యక్రమంలో పాల్గొన నున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. శనివారం ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పై ఎస్పీ సుబ్బరాయుడు, డి ఆర్ ఓ నరసింహులు, అదనపు ఎస్పీ రవిమనోహారాచారి, పిడిసి గీతాంజలి, శ్రీకాళహస్తి ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి, తిరుపతి ఆర్డిఓ రామ్మోహన్ తో కలిసి జిల్లా కలెక్టర్ ఏర్పాట్లపై సమీక్షి ంచారు. నాయుడుపేట టిడ్కో గృహాల ప్రారం భోత్స వ కార్యక్రమం అనంతరం పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం లో పి 4 కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్న సందర్భంగా పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. పర్యటన ఏర్పాటు లలో నిధులు కేటాయించిన అధికారులు ఆలస్యం లేకుండా విధులు నిర్వహించాలని తెలిపారు. ఎస్పీ సుబ్బరాయుడు మాట్లా డుతూ పోలీస్ శాఖ తరపున బందోబస్తు పక్కగా ఉండాలని తెలిపారు.

# హోంగార్డులను స్వరాష్ట్రాలకు బదలీ చేయాలి: సిపిఐఈశ్వరయ్య

**విజయవాడ,మార్చి28,ప్రభాతవార్తప్రతినిధి:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నియమించిన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల స్థానికత కలిగిన హోంగార్డులను స్వరాష్ట్రాలకు బదిలీ చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సీపీఐ రాష్ట్ర సమితి కార్యదర్శి జి.ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్)కు ఆయన ఒక లేఖ రాశారు. వాటి ప్రతులను సీఎం నారా చంద్రబాబుకు, హోంమంత్రి వంగలపూడి అనితకు పంపారు. 15 సంవత్సరాల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నియమితులైన దాదాపు 400 మంది హోంగార్డులు చాలీచాలని రోజు వారి వేతనాలతోను, కుటుంబాలకు దూరంగా ఉంటూ తెలంగాణలో విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. వారంతా ఆంధ్రప్రదేశ్ స్థానికతను కలిగి ఉన్నారని, ఇంటర్మీడియట్ వరకు వారి చదువు ఆంధ్రప్రదేశ్‌లోనే కొనసాగిందని, దీంతో వారు తెలంగాణలో నాన్ లోకల్‌గా పరిగణించబడుతున్నారని పేర్కొన్నారు. ఈ కారణాలతో తెలంగాణలోని కానిస్టేబుల్ ఎంపికలో హోంగార్డులకు ఇచ్చే వెసులుబాటును కోల్పోతున్నారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ కానిస్టేబుల్ ఎంపికలో దరఖాస్తు చేసుకోగా, వారి సర్వీసు తెలంగాణలో ఉండటంతో..వారికి ఆంధ్రప్రదేశ్ కోటా వర్తించబోదని చెబుతున్నారని, ఫలితంగా రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ హోంగార్డులు నష్టపోతున్నారన్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇచ్చే రేషన్‌కార్డులు, ఇళ్ల స్థలాలు, పక్కా గృహాలు తదితర అన్ని సంక్షేమ పథకాలనూ కోల్పోవడంతోపాటు, వారి పిల్లల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారుతోందన్నారు. తెలంగాణలో పనిచేస్తున్న హోంగార్డుల మనోవేదన్ని అర్థం చేసుకుని వారిని ఆంధ్రప్రదేశ్‌కు బదిలీ చేయాలని కోరారు. అలాగే తెలంగాణ రాష్ట్రం స్థానికత కలిగి..ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు 200 మంది హోంగార్డులు పనిచేస్తున్నారన్నారు. దీంతో తెలంగాణ స్థానికత కలిగిన 200 మంది హోంగార్డులను తెలంగాణకు బదిలీచేసి, ఆంధ్రప్రదేశ్ స్థానికత కలిగిన 200 మంది హోంగార్డులను ఆంధ్రప్రదేశ్‌కు బదిలీ చేయడం వల్ల ప్రభుత్వంపై ఎలాంటి బడ్జెట్ భారం ఉండబోదని ఆయన తెలిపారు. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల స్థానికత కలిగిన హోం గార్డులను వారి స్వరాష్ట్రాలకు బదిలీ చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆ లేఖలో ఈశ్వరయ్య విజ్ఞప్తి చేశారు.

# తిరుమల సమాచారం



## టిటిడికి విరాళాల వెల్లువ

**తిరుమల,మార్చి 28ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మిక సంస్థ తిరుమలతిరుపతిదేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు ట్రస్ట్‌లు, పథకాలకు భక్తులైన దాతలు తమవంతుగా విరాళాలందించి అవసరమైన వారికి సేవలందించేందుకు ముందుకు వస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం ఉదయం ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ ప్రసాద్ ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు 10 లక్షలు రూపాయలు విరాళం అందించారు. దాత ఈ విరాళం డిడిని టిటిడి ఇఒ ముద్దాడ రవిచంద్రకు అందజేశారు. - ఎస్వీ గో సంరక్షణకు: నార్త్ గోవాకు చెందిన కాంట్రాక్టర్ రమాకాంత్ శెట్టి శనివారం ఎస్వీ గో సంరక్షణ ట్రస్టుకు 20 లక్షలు రూపాయలు విరాళం అందించారు. దాత విరాళం డిడిని టిటిడి ఇఒ ముద్దాడ రవిచంద్రకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యుడు జి. భాను ప్రకాష్‌రెడ్డి పాల్గొన్నారు.

## టిటిడి ట్రస్ట్‌లకు రూ.20 లక్షలు విరాళం



**తిరుమల,మార్చి 28ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మిక సంస్థ టిటిడి నిర్వహిస్తున్న పలు పథకాలకు దాతలు విరాళాలందిస్తున్నారు. శనివారం బాలాజీ ఆరోగ్య వరప్రసాదిని పథకానికి చందన బ్రదర్స్ టెక్స్ టైల్స్ జ్యువెలర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ 10,01,116 లక్షలు విరాళంగా డిడిని అందించింది. అలాగే బెంగుళూరుకు చెందిన క్రెడ్వెస్ట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ 10,00,116 లక్షలు విరాళాలపు టిటిడి అదనపు ఇఒ వెంకయ్య చౌదరికి డీడీలను అందజేశారు.

## తిరుమలేశుని దర్శనంతో మనసు ఆనందం: ప్రముఖులు



**తిరుమల,మార్చి 28ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుని, ఆశీస్సులందుకుంటే మనసు ఎంతో ఆనందంగా ఉంటుందని ప్రముఖులు విశ్వాసం వ్యక్తం చేశారు. శ్రీరామనవమి పర్వదినం మరుసటిరోజు శనివారం ఉదయం ఏడుకొండల స్వామి దర్శనం అద్భుతంగా జరిగిందని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బాలాజీ, ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కె ఎస్ జవహర్ ,సీనియర్ నటి రమాప్రభ , తెదేపా ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ తెలిపారు. శనివారం ఉదయం విఐపి బ్రేక్‌లో వేర్వేరుగా స్వామి వారి ఆశీస్సులందుకున్నారు. రంగ నాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## భక్తజనసంద్రంగా తిరుమల

**- సర్వదర్శనానికి 20గంటలుపైనే**



**తిరుమల,మార్చి 28ప్రభాతవార్తప్రతినిధి:** వేసవిసెలవులకు ముందే తిరుమల కిటకిటలాడుతోంది. వారాంతం, వరుససెలవులతో ఏడుకొండలు భక్తజన సం ద్రంగా మారాయి. శనివారం ఉదయానికే తిరుమలలో అన్ని కంపార్టుమెంట్లు నిండి పోయి ఆలయం వెలుపల మూడు కిలోమీటర్లు భక్తుల క్యూలైన్లు చేరాయి. స్వామివారి దర్శనం కోసం భక్తులు భారీగా చేరుకుంటున్నారు. టోకెన్‌లేని భక్తులకు వెంకన్న దర్శనానికి 20గంటలపైగానే భక్తులు నిరీక్షించాల్సిన పరిస్థితి ఉంది. ఈ రద్దీ ఇలాగే జూన్ 15వరకు కొనసాగుతుందని టిటిడి వర్గాల అంచనా. ఇంటర్, డిగ్రీ పరీక్షలు పూర్తవడం, పది పరీక్షలు త్వరలోనే ముగియనుండటంతో దేవదేవుని దర్శనానికి భక్తులు తిరుమలకు చేరుకుంటున్నారు. శనివారం సాయంత్రానికి 39వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు. ఇంకా మరో 20వేలమంది భక్తులు అర్థరాత్రివరకు దర్శనం చేసుకునే వీలుందని టిటిడి వర్గాలు తెలిపాయి. సాధారణంగానే శని, ఆదివారాలు భక్తులు భారీగా తిరుమలకు వస్తారు.

# ఆన్‌లైన్‌లోనే మరింత సులభంగా శ్రీవాణి బ్రేక్ టిక్కెట్లు!

**- టిక్కెట్ బుకింగ్ లో నూతన మార్పులు**




**తిరుమల,మార్చి 28ప్రభాతవార్తప్రతినిధి:** అఖిలాండ కోటి బ్రహ్మాండనాయకుడు కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని మరింత దగ్గరగా కులశేఖరపడివద్దనుండి వీక్షించి దర్శించుకునే వెసలుబాటు ఉన్న శ్రీవాణి బ్రేక్ దర్శనాలు టిక్కెట్లు జారీని టిటిడి మరింత సులభతరం చేసింది. ఇప్పటికే ఈ దర్శన టిక్కెట్లను పూర్తిగా ఆన్‌లైన్‌లోనే కేటాయిస్తున్న విషయం విదితమే. ప్రతిరోజూ 1,500మంది వరకు భక్తులు ఈ శ్రీవాణి బ్రేక్ దర్శనాలు చేసుకుంటున్నారు. సాయంత్రం 4.30గంటల నుండి 6గంటల వరకు ఈ భక్తులకు ఆలయంలోపల కులశేఖరపడివద్ద దేవదేవుని దర్శనం చేసుకునే భాగ్యం కల్పిస్తున్నారు. ముందుగానే 500 టిక్కెట్లు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తున్నా రోజువారీగా 800 టిక్కెట్లు కరెంట్‌బుకింగ్‌లో ఆదేరోజు ఉదయం వేళ, 200 టిక్కెట్లు రేణిగుంట విమానాశ్రయంలో రోజుకు జారీచేస్తున్నారు. 10,500 రూపాయలు చెల్లించి ఈ టిక్కెట్లు పొందిన భక్తులు సాయంత్రం 4గంటలకు వైకుంఠమ్ 1వద్ద నుండి ఆలయంలోనికి ప్రవేశిస్తుంటారు. ఇప్పుడు ఈ టిక్కెట్ల బుకింగ్‌లో భక్తులకు మరింత సులభతరం చేస్తూ టిటిడి ఇఒ ముద్దాడ రవిచంద్ర, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి నిర్ణయం తీసుకున్నారు. భక్తుల నుండి అందిన విజ్ఞప్తులతో టిటిడి అధికారులు శ్రీవాణి ఆన్‌లైన్ కరెంట్ బుకింగ్ విధానంలో కీలక మార్పులు చేశారు. శ్రీవాణి ట్రస్టు దాతలు ఎదుర్కొంటున్న సమస్యలకు చెక్‌పెట్టేలా కీలక మార్పులు చేపట్టింది. ఒకేసారి విరాళం ఇవ్వడంతోపాటు టికెట్లకు పేమెంట్ చేసి బుక్ చేసుకునేలా నూతన విధానాన్ని శుక్రవారం నుంచి అందుబాటులోకి తీసుకొచ్చింది. కరెంట్ బుకింగ్ కోటా కింద ఉదయం 9 గంటలకు 800 టికెట్లను ఆన్‌లైన్‌లో జారీ చేస్తున్నారు. ఇదివరకు ఈ టిక్కెట్లు పొందడానికి విరాళంగా 10వేలు రూపాయలు చెల్లించడం ఒకసారి, మరోసారి టికెట్ కోసం 500 రూపాయలు చెల్లించేందుకు మళ్ళీ లాగిన్ అయ్యేలోపే పూర్తిగా టికెట్ల కోటా పూర్తవుతోంది. దీంతో ట్రస్టుకు విరాళం ఇచ్చిన దాతలు దర్శన టికెట్లు దొరక్క ఇబ్బంది పడుతున్నారు. ఈ సమస్యలను పరిష్కరించేలా టిటిడి అధికారులు సానుకూలంగా స్పందించారు. ఇందుకు యూనియన్ బ్యాంక్ సహకారంతో ఏకకాలంలో విరాళం కట్టడంతోపాటు టికెట్ ధరను చెల్లించి, టికెట్లు పొందేలా సాఫ్ట్‌వేర్‌ను మార్పుచేసి భక్తులకు అందుబాటులోకి తీసుకురావడంతో మరిత సలభంగా పొందే వెసలుబాటు కలిగింది. ఇప్పటికీ నలుగురు భక్తులకు వరకు ఈ టిక్కెట్లు బుక్‌చేసుకునే వీలుంది.

నలుగురి పేర్లను నమోదు చేస్తే విరాళం, టికెట్‌తో కలిపి 42 వేల రూపాయలకు చెల్లింపులు చేయాలి. ఇందుకుగాను భక్తులు క్రెడిట్, డెబిట్, యూపీఐ, నెట్‌బ్యాంకింగ్ ద్వారా చెల్లించి టికెట్లు పొందవచ్చు. ఒక ఆధార్‌కార్డు, గుర్తింపుకార్డుపై ఒకసారి టికెట్లు పొందితే మళ్ళీ వారం రోజుల వరకు వారికి బుకింగ్‌కు అవకాశం ఉండదు. ఇప్పటికే ట్రస్టుకు విరాళం ఇచ్చిన దాతల కోసం దర్శన టికెట్లు బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. భక్తుల నుండి వస్తున్న డిమాండ్, తిరుమలలో పరిస్థితులలతో ఈ ఏడాది జనవరి నుండి టిటిడి శ్రీవాణి ట్రస్ట్ టికెట్లను ఆన్‌లైన్‌లో జారీ చేస్తున్న విషయం తెలిసిందే. వీరికి ఒక లడ్డూ ఉచితంగా అందుకునే వీలుంది.

# ఆగని బస్సు ప్రమాదాలు

**డి.మురళీధర్ అమర్‌నాథ్**

దేశ వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలు ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయి. అతివేగం, డ్రైవర్ల నిర్లక్ష్యం, మైనర్లు వాహనాలు నడపడం, మద్యం మత్తులో వాహనాలను నడపడం, రోడ్డుపక్కన వాహనాలను ఇష్టారాజ్యంగా నిలిపి ఉంచడం, పోలీసు, రోడ్డుఇంజనీరింగ్ సవ్యంగా లేకపోవడం,ప్రమాదకర మలుపుల వద్ద హెచ్చరికల బోర్డులు లేకపోవడం వీటన్నింటిని పర్యవేక్షించాల్సి న సర్కారీ విభాగాల అధికారులు సక్రమంగా వ్యవహరించక పోవడం వంటి కారణాల వల్ల దేశంలో రోడ్డు ప్రమాదాలసంఖ్య ఏయేటికాయేడు పెరుగుతూనే వున్నాయి. జాతీయ నేర గణాంకాల రికార్డు ప్రకారం రోడ్డు ప్రమాదాల సంఖ్య తగ్గుతున్నట్లు కనిపిస్తున్నా వాస్తవంలో మాత్రం దీనికి భిన్నంగా వుండడం గమనార్హం. గత ఏడాది అంటే 2025లో దేశ వ్యాప్తంగా జరిగిన రోడ్డు ప్రమాదాలలో లక్షా 50మందికిపైగా వాహనదారులు, ప్రయాణీకులు మృత్యువాతపడగా సుమారు ఐదులక్షల మంది వరకు గాయపడ్డారు. అంతకుముందు ఏడాదితో పోలిస్తే ప్రమాదాల శాతం ఒకటిన్నర పెరిగింది. తెలంగాణలో రోడ్డు ప్రమాదాలలో మరణించిన వారి సంఖ్య ఆరున్నర వేల వరకు వుండగా ఎపిలో ఈ సంఖ్య ఐదున్నర వేల వరకు వుంది. తెలుగు రాష్ట్రాల్లో ఇటీవల కాలంలో వోల్వో బస్సులు అగ్ని ప్రమాదానికి గురవుతున్న ఘటనలు పెరుగుతున్నాయి. గత ఏడాది అక్టోబరులో కర్నూలులో, తాజాగా గురువారం నాడు మార్కాపురంలో జరిగిన రెండు దుర్ఘటనల్లో 34 మంది సజీవదహనం అయ్యారు. వాస్తవానికి నిపుణుల సూచనల ప్రకారం కొద్దిపాటి జాగ్రత్తలతో 80 నుంచి 90 శాతం రోడ్డు ప్రమాదాలను నివారించే వీలున్నా ఈ విషయంలో అటు సర్కారీ విభాగాలు కానీ ఇటు వాహనదారులు కానీక్రమశిక్షణతో మెలగక పోవడంవల్ల ప్రమాదాల నివారణ కాగితాలకే పరిమితమవుతోంది. ఆశ్చర్యకరమైన అంశం ఏమిటంటే ఆర్టీసీ బస్సులవల్ల కూడా ప్రమాదాలు పెరుగుతున్నాయి.దేశవ్యాప్తంగా జాతీయ రహదారులతో పాటు ఇతర మార్గాల్లో జరిగిన రోడ్డు ప్రమాదాలను పరిశీలిస్తే వాహనాలను నడుపుతున్న డ్రైవర్లు వాటిపై నియంత్రణ కోల్పోతుండడం ప్రమాదకర పరిణామంగా నిపుణులు అభివర్ణిస్తున్నారు. రోడ్డుప్రమాదాలలో మరణిస్తున్న వారికంటే ఆయాదేశాల్లో జరుగుతున్న యుద్ధాల్లో చనిపోతున్నవారిసంఖ్యే తక్కువగా వుండడం మరో ముఖ్యమైన విషయంగా చెప్పాలి. ఎపిలోని మార్కాపురం వద్ద తెలంగాణలోని జగిత్యాల నుంచి నెల్లూరుకు వెళుతున్న వోల్వోబస్సు టిప్పర్‌ను ఢీకొనగా మంటలు చెలరేగాయి. దీంతో బస్సులోని 14 మంది సజీవదహనమయ్యారు. మరో పదిమంది గాయపడ్డారు. ఇటువంటి దుర్ఘటన గత ఏడాది అక్టోబరు నెలలో కర్నూలులో జరిగింది.



హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళుతున్న వోల్వో బస్సు బైక్‌ను ఢీకొనడంతో మంటలు చెలరేగి బస్సును కమ్మేశాయి. ఈ ఘటనలో బస్సులో ప్రయాణిస్తున్న 19మంది మరణించగా 20మంది గాయపడ్డారు. ఈఘటన తరువాత తెలంగాణలోని చేవెళ్లలో ఆర్టీసీ బస్సు కంకరలోడ్‌తో వెళుతున్న ఓ టిప్పర్‌ను ఢీకొనడంతో బస్సులోని 19 మంది ప్రయాణీకులు మరణించారు. మరో పదిమంది గాయపడ్డారు. ఇందులో ఒకే కుటుంబంలోని ముగ్గురు అక్కాచెల్లెళ్లు వున్నారు. అంతకు ముందు హైదరాబాద్ శివార్లలోని ఖానాపూర్‌వద్ద రోడ్డుపక్కన ఆగివున్న లారిని వెనుక నుంచి వచ్చిన కారువేగంగా ఢీకొనడంతో ఇద్దరు అమ్మాయిలతోపాటు మరోముగ్గురు కుర్రాళ్లు దుర్మరణం చెందడం నాలుగు కుటుంబాల్లో విషాదం నింపింది. కేవలం ఏడుగురు మాత్రమే ప్రయాణించే వీలున్న కారులో 12 మంది కలిసి వెళ్లడంతోపాటు కారు నడిపిన 19 ఏళ్ల యువకుడు వంద కిలోమీటర్లకు పైగావేగంతో వెళుతూ ఆర్టీసీ బస్సును ఓవర్ టేక్ చేయబోయి రోడ్డు పక్కన ఆగివున్న లారీని ఢీకొనగా ఘటనా స్థలంలోనే నలుగురు, ఆ తరువాత ఆసుపత్రిలో మరొకరు మరణించారు. దేశవ్యాప్తంగా ఇటీవల కాలంలో రోడ్డు పక్కన ఆగివున్న లారీలు లేదా ఇతర వాహనాలను వెనకాల నుంచి వచ్చిన వాహనాలు ఢీకొంటున్న ఘటనలు పెరిగిపోసాగాయి. ఈ తరహా ఘటనలో నలుగురు లేదా అంతకు ఎక్కువ సంఖ్యలో మరణిస్తున్నారు.దేశవ్యాప్తంగా రహదారుల విస్తరణ చేబట్టడం, ఇందుకోసం భారీగా నిధులు వెచ్చిస్తుండడం తెలిసిందే. ఈ క్రమంలోనే రహదారుల వైశాల్యం, విస్తరణ పెరిగి వాహనాల రాకపోకలు మరింతగా పెరగడంతోపాటు వీటి వేగం కూడా పెరిగాయి. తెలంగాణ వరకు వస్తే 4714 కిలోమీటర్ల మేరకు జాతీయ రహదారులు వుండగా ఇందులో 2418 కిలోమీటర్ల మేరకు రహదారులను జాతీయ రహదారుల సంస్థ, 2422 కిలోమీటర్ల మేరకురాష్ట్ర పిడబ్ల్యుడి నిర్వహిస్తోంది. ఇదే సమయంలో రాష్ట్రంలో మరో 2712 కిలోమీటర్ల మేరకు రాష్ట్ర హైవేలు, 2301 కిలోమీటర్ల మేరకు జిల్లాల రహదారులున్నాయి. వీటిని సర్కారు నిర్వహిస్తోంది. రాష్ట్రంలో గతంతో పోలిస్తే జాతీయ రహదారులతో పాటు రాష్ట్ర, జిల్లాల రహదారులు భారీగా పెరిగాయి. ఇదే సమయంలో అనేక రహదారులు విమానాశ్రయాల రన్‌వేలను తలపించే విధంగా వున్నాయనడంలో అతిశయోక్తి లేదు. ఈ క్రమంలోనే వాహనాల సగటు వేగం ఎక్కువగా వుంటోంది. గతంలో జాతీయ రహదారులపై వాహనాల సగటు వేగం 40 నుంచి 50కిలో మీటర్లు వుండగా నేడు రమారమి వంద అంతకు ఎక్కువగా వుందంటే రహదారుల వైశాల్యం,విస్తరణ ఎంతగా పెరిగిందో ఊహించుకోవచ్చు. ఇతర ప్రాంతాల విషయం ఎలావున్నా తెలుగు రాష్ట్రాలలోని అనేక ప్రాంతాలు, ముఖ్యంగా హైదరాబాద్ శివార్లలో ఇటీవల అనేక రహదారులు గతంతో పోలిస్తే భారీగా అభివృద్ధి చెందాయి. ముఖ్యంగా అవుటర్ రింగ్‌రోడ్డు ఇందులో ముఖ్యమైనది గా చెప్పాలి. ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాలకు ఈ రహదారి వారధిగా మారడంతో నిత్యం ఈమార్గం వాహనాల రాకపోకలతో క్రిక్కిరిసిపోతోంది. ఇదే సమయంలో శివార్లలో అనేక విద్యాసంస్థలు,ఐటి కంపెనీలు,వ్యాపారసంస్థలు రావడంతో ఇక్కడకు రాకపోకలు సాగించే వారితో వాహనాల సంఖ్య మరింత పెరిగింది. ఇంతవరకు బాగానే వున్నా వాహనాలను నడిపే డ్రైవర్లలో చాలామందికి డ్రైవింగ్‌పై పూర్తిస్థాయిలో అవగాహన లేకపోవడం, వాహనాలపై నియంత్రణ కరవవడం, ఎంతసేపు వేగంగావెళ్లాలనే ఆతృత వుండడం, రహదారులపై ఆగివున్న వాహనాలను గమనించకపోవడం, ఓవర్ టేకింగ్ సమయంలో సరిగ్గా వ్యవహరించకపోవడంతో ప్రమాదాలసంఖ్య ఎక్కువగా వుంటోంది. శివార్లలో ఇటీవలకాలంలో ఆగివున్న లారీలు లేదా ట్రక్కులను కార్లు ఢీకొంటున్న ఘటనలు తరచుగా జరుగున్నాయి. ఇటువంటి ప్రమాదాలను నివారించేందుకు రోడ్డుపక్కన వాహనాలను ఆపకుండా చూడాలని అధికారులు లారీలు, ట్రక్కుల డ్రైవర్లను పదే పదే కోరుతున్నా ప్రయోజనం కలగడంలేదు. ఒక వేళ వాహనం చెడిపోతే వందమీటర్లదూరం నుంచే హెచ్చరిక బోర్డు వుంచేలా చూడాలని చెబుతున్నా ఎవరు ఖాతరు చేయడం లేదు. ఈవిషయంలో పోలీసులు కఠినంగా వ్యవహరిస్తే రోడ్డు పక్కన ఆగివున్న లారీలను వాహనాలను ఢీకొనేఘటనలు ఆగే వీలుంది. అవుటర్ రింగురోడ్డు సహా అన్ని రహదారులపై జరుగుతున్న ప్రమాదాలలో 90 శాతం ఈ తరహాలోనే వుంటున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా గత ఏడాది ఎనిమిదివేలకు పైగా ప్రమాదాలు చోటు చేసుకోగా ఇందులో 44శాతం ప్రమాదాలుహైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి కమిషనరేట్ల పరిధిలోనే జరగడం గమనార్హం. ఇదిలావుండగా రాష్ట్రంలో జరుగుతున్న మొత్తం రోడ్డు ప్రమాదాలలో 44 శాతం హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్లలోనే వుంటుం డడం గమనార్హం. ఇందులో హైదరాబాద్ కమిషనరేట్ వాటా 12 శాతం అయితే మల్కాజిగిరి, సైబరాబాద్ కమిషనరేట్ల వాటా 32 శాతంగా వుంది. ఇక ప్రమాదాల కారణంగా సంభవించే మరణాలలో మల్కాజిగిరి పరిధిలో 10 శాతం, సైబరాబాద్‌లో 12 శాతం, సంగారెడ్డి పరిధిలో ఆరు శాతంగా వున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా జరుగున్న రోడ్డు ప్రమాదాలలో మరణిస్తున్న వారి సంఖ్య ఈ మూడు ప్రాంతాలలోనే ఎక్కువగా వుంటున్నాయి. మొత్తం మరణాలలో 28 శాతం ఈ ప్రాంతాలలోనే వున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. ●

రోడ్డు ప్రమాదాల నివారణకు రవాణా రంగ నిపుణులు చెబుతున్న మార్గాలు ఇలావున్నాయి. ఎంత మంచి కండీషన్‌లో వున్న వాహనాలను కూడా ఎట్టి పరిస్థితులోనూ వంద కిలోమీటర్లకు మించిన వేగంతో వెళ్లనీయకూడదు. వాహనాలను గంట లేదా రెండు గంటలకు ఒకసారి ఆపి వాటిని తనిఖీ చేస్తూ అవి కండీషన్‌లో వున్నాయో? లేదో? చూడాల్సి వుంది. మలుపుల వద్ద, చౌరస్తాల వద్ద కచ్చితంగా ఒకటికి పదిమార్లు గమనించిన తరువాతే వాహనాలను ముందుకు తోలాలి.ఇక అని న్నంటికి మించి డ్రైవర్లు పాట లు వినడంలేదా, ఇతర ఆలోచనలో వుండ డం, సెల్‌ఫోన్లు మాట్లాడడం వంటివి చేయ డం మరింత ప్రమాదకరంగా చెప్పాలి. ఇక దీనికితోడు వాహనాలను నడిపే డ్రైవర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం సేవించరాదు. ఇదే సమయంలో నరాల బలహీనత వుండే వారు నిద్రవచ్చే మాత్రలను తీసుకోరాదు. వెనుకాల వచ్చే వాహనాలు సైడ్ ఇవ్వమని సిగ్నల్ ఇస్తే తగినంత సమయం తీసుకుని సైడ్ ఇవ్వాలి. ఇక అన్నింటికిమించి తగిన అర్హత లేనివారు వాహనాలను నడిపి ఇతరుల ప్రాణాలను ప్ర మాదంలో నెట్టడం ఎంత మాత్రం సరికాదు. ఇదే సమయంలో రహదారుల నిర్మాణంలో చాలా చోట్ల ఇంజనీరింగ్ లోపం వుంది. వీటి ని సరిచేయాల్సి న అవసరం వుంది. ఏవాహనాన్ని నడిపే డ్రైవర్‌అయినా అంతకుముందు కచ్చితంగా ఆరు గంటలపాటు విశ్రాంతి తీసుకోవాలనే నిబంధన వున్నా ఇదెక్కడా అమలవడం లేదు. ఇదే సమయంలో వాహనాన్ని నడిపే డ్రైవర్ పూర్తిగా ఆరోగ్యంగా వున్నపుడే వాహనాన్ని నడపాలి. దూరప్రాంతాలకు వెళుతున్న వాహనాలను నడిపే డ్రైవర్ కచ్చితంగా నాలుగైదు గంటల తర్వాత కొంతసేపువిశ్రాంతి తీసుకోవాలి . రెండవడ్రైవర్ అందుబాటులో వుండాలి. డ్రైవర్ పక్కన కూర్చునే వ్యక్తి ఎట్టి పరిస్థితుల్లోనూ

# మరో ముసలం!

మహారాష్ట్ర

**ఎ.వి.వి ప్రసాద్**

ఏ పార్టీలోనైనా ఒకసారి ముసలం తలెత్తితే అది అనేక మలుపులు తిరిగి పార్టీ మరింత దిగజారే పరిస్థితి తెస్తుందనడానికిమహారాష్ట్రలోని ఎన్సీపీయే తాజా ఉదాహరణ. రెండు నెలల క్రితం విమాన ప్రమాదంలో అజిత్ పవార్ హఠాన్మరణం చెందిన తర్వాత నుంచి పార్టీలో లుకలుకలు అధికమయ్యాయి. అజిత్ సతీమణి సునేత్ర పవార్‌కు డిప్యూటీ సిఎం పదవి ఇచ్చి ప్రభుత్వంలో సమస్యలు రాకుండా ముఖ్యమంత్రి ఫడ్నవిస్ చర్యలు తీసుకొన్నప్పటికి, ఎన్సీపీలో మాత్రం సంక్షోభం కొనసాగుతూనే ఉంది. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్న ప్రఫుల్ పటేల్ కొద్ది రోజుల క్రితం ఎలక్షన్ కమిషన్‌కు ఓ లేఖరాస్తూ పార్టీలో అన్ని ముఖ్య నిర్ణయాలు తానే తీసుకొంటాననీ, ఇతరుల నిర్ణయాలు పరిగణనలోకి తీసుకోవద్దనీ పేర్కొన్నట్లుగా వెలుగులోకి వచ్చిన ఉదంతం ప్రస్తుతం సంచలనం సృష్టిస్తోంది. ఆ విషయం తెలియగానే సునేత్ర పవార్ కూడా ఇసికి మరో లేఖ రాస్తూ పార్టీకి జాతీయ అధ్యక్షురాలు తానేననీ, తన మాటే చెల్లుబాటు కావాలనీ, ఇతరుల నిర్ణయాలు పరిగణనలోకి తీసుకోవద్దనీ పేర్కొనడంతో పార్టీలో విభేదాలు తారస్థాయికి చేరినట్లుగా తెలుస్తోంది. దీనిని బట్టి చూస్తే ప్రఫుల్‌పటేల్ 'ఆధిక్యత'ను తగ్గించడానికి ఆమె ప్రయత్నిస్తున్నా రనే విషయం స్పష్టమవుతుంది. అజిత్ పవార్ మరణం తర్వాత పార్టీపై నియంత్రణ కోసం పలువురు నేతల మధ్య నిజంగానే పోటీ ఏర్ప డింది. పటేల్‌తో పాటు సునీల్ తత్కరే, ఛగన్ భుజ్‌బల్, నర్‌హరి జిల్వాల్ వంటి కొందరు నేతలు తమ ఆధిక్యతను నిరూపించుకొనేందుకు అప్పటినుంచి ప్రయత్నిస్తూనే ఉన్నారు. 2023లో అజిత్ పవార్ తన మామయ్య అయిన శరద్ పవార్‌తో విభేదించి ఎన్సీపీలో చీలిక తెచ్చిన తర్వాత ఎన్నికల కమిషన్ కూడా అజిత్ వర్గాన్నే అసలైన ఎన్సీపీగా గుర్తించడంతో శరద్ వర్గం దాదాపు ఖాళీ అయింది. కొద్ది మంది నేతలు మాత్రమే ఆ గ్రూపులో మిగిలారు. చాలా మంది కీలక నేతలు అజిత్ వర్గంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వంలో వారికి కీలక పదవులు కూడా లభించాయి. అయితే మొదటి నుంచి అజిత్‌కు చాలా సన్నిహితంగా ఉన్న ప్రఫుల్ పావులు కదిపినప్పటికి సునేత్ర పవార్‌కు డిప్యూటీ సిఎం పదవి ఇవ్వడంతో అప్పటినుంచి ఆయన తన ఆధిక్యతను నిరూపించుకొనే ప్రయత్నాలు ఆరంభించారు. దాని కొనసాగింపే ఇసికి రాసిన లేఖ. అజిత్ మరణం తర్వాత పార్టీని హైజాక్ చేయడానికి ప్రఫుల్ యత్నించారని ఎన్సీపీ శరద్ వర్గం నాయకుడైన రోహిత్ పవార్ చేసిన ఆరోపణ కూడా ప్రస్తుతం సంచలనం సృష్టిస్తోంది.



ప్రఫుల్ పటేల్

అజిత్ మరణం అనంతరం కేంద్రమంత్రిపీయూష్ గోయల్ ఒక ప్రకటన చేస్తూప్రఫుల్ పటేల్ ఎన్సీపీ అధ్యక్షుడయ్యారనడం పార్టీని ఒకుదుపు కుదిపింది.దాని వెనుక ప్రఫుల్ వ్యూహమే పని చేసి ఉంటుంది. అయితే ముఖ్యమంత్రి ఫడ్నవిస్ వేగంగా పావులు కదిపి సునేత్రకు పార్టీపగ్గాలు అప్పగించడంలో కృతకృత్యులు కావడంతో అప్పటికి అంతా సర్దుమణిగినా మళ్లీ అవే ప్రయత్నాలు మొదల య్యాయని తాజాపరిణామాలను బట్టి అనుకో వలసి వస్తోంది. అజిత్ ఉండగానే శరద్ వర్గంతో విలీనం చేసే చర్చలు జరిగాయి కానీ అవి పూర్తికాకుండానే ఊహించని ప్రమాదం ఎదురైంది. తర్వాత కూడా ఆ ప్రయత్నాలు కొనసాగడానికి సునేత్ర ప్రయత్నించినా,ప్రఫుల్ సహకరించలేదనీ, విలీనంవల్ల తన ప్రాధాన్యం తరిగిపోతుందని ఆయన భావించడమే అందుకు కారణమని అంటున్నారు.అజిత్ ఎన్సీపీని బిజెపిలో విలీనం చేసేందుకు కూడా ప్రయత్నాలు జరిగినట్లు తెలుస్తోంది. ఆ కారణం వల్లే ఫడ్నవిస్ కూడా సానుకూల వైఖరి ప్రదర్శించి ఉంటారు. 'మహాయుతి' కూటమిలోకి శరద్ పవార్ వర్గాన్ని కూడా ఆహ్వానించాలని ఫడ్నవిస్ తొలుత భావించినా, అజిత్ మరణానంతరం ఆ ఆలోచన విరమించారు.ఎన్సీ పీ రెండువర్గాలు విలీనమైతే బిజెపికి సవాల్‌గా మారే అవకాశం ఏర్పడుతుంది. అందువల్ల అజిత్‌వర్గం ఎన్డీయే కూటమిలోనే కొనసాగడానికి ఫడ్నవిస్ పక్కావ్యూహం రూపొందించి సునేత్ర పవార్‌కు డిప్యూటీ సిఎం పదవి వెంటనే ఇచ్చేశారు.తర్వాత ఆమె ఎన్సీపీజాతీయ అధ్య క్షురాలు కావడంలో కూడా ఫడ్నవిస్ కీలక పాత్ర పోషించారు.అజిత్ గ్రూపులోని 41 మంది ఎమ్మెల్యేలలో దాదాపు 36 మంది సునేత్రకు మద్దతు ఇచ్చేలా ఆయన వ్యూహం రూపొందించారు. ఆ గ్రూపులోని చాలా మందికి ప్రభుత్వ రంగ పదవులు పంచిపెట్టి వారు ఫిరాయించకుండా జాగ్రత్తపడ్డారు. అసెంబ్లీలోని 288 సీట్లలో బిజెపికి 132 సీట్ల బలంఉండగా, ఎన్సీపీకి 41 సీట్లు ఉన్నాయి. శరద్ పవార్ వర్గానికి 10 సీట్లు మాత్రమే ఉండడంతో ఆవర్గం ఎన్డీయేలోకి రాకపోయినా నష్టంలేదనే అభిప్రాయంతో ఫడ్నవిస్ ఉండడం వల్లనే ఎన్సీపీ వర్గాల విలీనానికి ఆయన అడ్డుకట్ట వేసినట్లుగా భావిస్తున్నారు.జనవరిలో జరిగిన మునిసిపల్ ఎన్నికల సమయంలో శరద్, అజిత్ వర్గాల విలీనం తథ్యమనే అభిప్రాయం వినిపించింది. కొన్ని మునిసిపాలిటీలలో రెండు వర్గాలు కలిసి పోటీచేసి విజయం సాధించాయికూడా. అదే కొనసాగితే మహాయుతి చిక్కుల్లో పడవచ్చని ఫడ్నవిస్ అప్పుడే వ్యూహరచన మొదలు పెట్టారు. అయితే అనుకోని విధంగా అజిత్ మరణించడంతో ఎన్సీపీలోకూడా కొత్త కథ మొదలయింది. అజిత్ విమాన ప్రమాదంపై దర్యాప్తు తొలుత వేగంగా సాగినా,తర్వాత నత్తనడకగా సాగుతోంది. ప్రమాదం వెనుక కుట్ర ఏదైనా ఉన్నదా? అనే అంశంపై కూడా దర్యాప్తు జరుగుతోంది. రెండు వర్గాల విలీనం జరిగి ఉంటే దర్యాప్తు ప్రక్రియ మరోలా ఉండేదని కూడా పరిశీలకులు భావిస్తున్నారు. తాజాగా ప్రఫుల్ సృష్టించిన వివాదంతో ఫడ్నవిస్ కూడా కొత్త వ్యూహ రచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా చివరికి ఎన్సీపీని బిజెపి లో విలీనం చేయవచ్చనే అభిప్రాయమే ఎక్కువగా వినిపిస్తోంది. ఏంజరుగుతుందో చూడాలి. ●

# నియంతృత్వానికి కటకటాలు!

నేపాల్

**గన్ని మోహన్**

జెన్‌జడ్ ఉద్యమాలతో పాలన మార్పు కోరిన నేపాల్ యువత కోరుకున్న విధంగానే ర్యాపర్,మాజీ మేయర్ బాలేన్‌షా అధికార పగ్గాలు చేపట్టడం తన వంతు కార్యాచరణను షురూ చేయడం చకచకా జరిగిపోయాయి. జెన్‌జడ్ ఉద్యమాల కాలంలో ఆందోళనకారులపై ఉక్కుపాదం మోపి అణిచివేతకు గురిచేసేందుకు దోహదంచేసిన తన ప్రత్యర్థి తన చేతిలోనే ఘోరపరాజయం చవిచూసిన మాజీ ప్రధాని ఖడ్గ ప్రసాద్ శర్మ ఓలిని కటకటాల్లోకి నెట్టివేసారు. రాజకీయ శతృత్వం మిగిలి ఉండకూడదనుకున్నారో ఏమోకానీ, ఆనాటి ఉద్యమాలపై నియమించిన కమిషన్‌సిఫారసుల్లో ఎక్కడా శర్మను అరెస్టుచేయాలని సూచించలేదు. బాధ్యులపైన చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని మాత్రమే ఉంది. అయినా కూడా కెపిశర్మ ఓలి ఆనాడు మరింత కర్కశంగా వ్యవహరించడంతో ఆయన అరెస్టు అనివార్యం అయింది. మాజీ ప్రధానితోపాటే ఆనాటి హోంమంత్రి రమేష్ లేఖక్‌ను కూడా అరెస్టుచేసినట్లు ప్రభుత్వం ప్రకటించింది. నేపాల్‌లోని భక్తాపూర్ గుండులో ఉన్న ఆయన నివాసంనుంచే మాజీ ప్రధానిని అరెస్టుచేసారు. ఆయన అరెస్టు వెనుక కారణాలు కూడా అంత ఆషామాషీగా ఏమీ లేవు. ఉద్యమాలపై ఉక్కుపాదం మోపడం,ఇంటర్నెట్ బంద్ చేసి సోషల్‌మీడియాను యువతకు అందుబాటులోకి రాకుండాచేయడంతోపాటు నిరసనకారుల్లో నాయకత్వ లక్షణాలున్నవారిని అరెస్టులు చేసి జైళ్లపాలు చేయడం వంటివి అనేకం జరిగాయి. వీటితోపాటు 77మంది యువకులు ఈ ఆందోళనలో ప్రభుత్వ దాష్టీకానికి బలైపోయారు. వీరిద్దరిపైనా ప్రస్తుత హోంశాఖ విచారణకు ఆదేశాలు జారీకావడం,వెనువెంటనే అరెస్టు వారంట్లు జారీ చేయడంతో వీరిని అరెస్టుచేసి కోర్టుకు తరలించారు. ప్రత్యేకకోర్టు మాజీన్యాయమూర్తి గౌరి బహదుర్‌కర్కి అందచేసిన నివేదిక సిఫారసులు ఆధారంగా చర్యలు తీసుకున్నట్లు ప్రభుత్వం చెపుతోంది. దేశంలో నిరుద్యోగం ప్రబలిపోయిందని, పాలక ప్రభుత్వంలో అవినీతిపేరుకుని పోయిందని, యువత వలసలే ఆధారంగా జీవిస్తుంటే పాలకులు వారి సంతానం మాత్రం విదేశాల్లో విలాసాలు చేస్తున్నారంటూ నేపాల్ యువత ఉద్యమించిన సంగతి తెలిసిందే. ఈ ఉద్యమ ఆగ్రహాన్ని చవిచూసిన నాటిప్రధాని కెపిశర్మ ఓలి తన రాజీనామా అందచేసి పదవినుంచి సైతం దిగిపోవాల్సి వచ్చింది. తదనంతర పరిణామాల్లో ఆనాటి సుప్రీంకోర్టు మాజీ చీఫ్‌జస్టిస్ సుశీలా కర్కి కేర్‌టేకర్ చీఫ్‌గా వ్యవహరించి ఎన్నికలు నిర్వహించారు. రాష్ట్రీయస్వతంత్ర పార్టీ నుంచి పోటీచేసిన బాలేన్‌షా మాజీ ప్రధానిని 50 వేల ఓట్ల తేడాతో ఓటమి పాలుచేయడంతోపాటు



కెపిశర్మ ఓలి

మూడొంతుల మెజార్టీ స్థానాలు దక్కించుకుని ప్రభుత్వం ఏర్పాటు చేయడం,ప్రధాని పగ్గాలుచేపట్టడం చకచకా జరిగిపోయాయి. పాలనలో సంస్కరణలు తెస్తానని, ప్రజా సంక్షేమమమే తమ లక్ష్యమని చెపుతున్న ఈ ర్యాపర్, సింగర్ మాజీ మేయర్ ముందుగా అవినీతిపైనే అస్త్రం ప్రయోగించినట్లు కెపిశర్మ ఓలి అరెస్టు స్పష్టం చేస్తోంది. ప్రత్యేక న్యాయమూర్తి చేసిన సిఫారసుల్లో మాజీ ప్రధాని ఓలి, హోంమంత్రి లేఖక్, అప్పటి ఐజి చంద్రకుబేర్ ఖంపుగ్‌లపై నేపాల్ నేషనల్ పీనల్‌కోడ్ పరిధిలోని సెక్షన్ 181, 182 కింద చర్యలు తీసుకోవాలని, నేరపూరిత నిర్లక్ష్యం ప్రదర్శించారని ఆయన నివేదికలో సూచించారు.విచారణలో నిగ్గుతేలితేవీరందరికి పదేళ్లపాటు జైలుశిక్షకూడా తప్పదు. వీరితోపాటే హోంశాఖ కార్యదర్శిగోకర్న మణి దావాది, సాయుధ పోలీస్‌ఫోర్స్ చీఫ్‌రాజు ఆర్యాల్,మాజీ ఎన్‌ఐడి హెడ్ హుతరాజ్ థాపా, ఖాట్మండు ప్రధాన జిల్లా అధికారి ఛాబిరిజాల్‌లపైనా చర్యలు తీసుకోవాల్సిందేనని కమిషన్ చేసిన సిఫారసులు వెనువెంటనే అమలుచేసారు ప్రస్తుత ప్రధాని బాలేన్‌షా. స్వామికార్యంతోపాటు స్వకార్యం కూడా ముగిసిందన్నట్లుగా భవిష్యత్తులో తనకు పోటీయే లేకుండాప్రజల్లో మరింత అప్రతిష్టపాలయ్యే విధంగా కెపిశర్మ ఓలిని నిలబెట్టారనే చెప్పుకోవచ్చు. నాటి పాలకుల అహంకార ధోరణి, నేరపూరిత నిర్లక్ష్యంవల్లనే పలువురి మరణాలకు కారణం అయిందని ప్రభుత్వ ఆస్తులు విధ్వంసం అయ్యాయని,కోట్లాదిరూపాయలు నష్టానికి పాలకులదే ప్రధాన బాధ్యత అని కమిషన్ తేటతెల్లంచేసింది. వీటికితోడు కెపిశర్మ ఓలి ముందునుంచి భారత్ వ్యతిరేక వైఖరితోనే కొనసాగారు.చైనాకు దగ్గరవ్వాలన్న దురాశతోఆయన భారత్ పరిధిలోని కాలాపానీ, లింపియా దుర్రై, లిపులేఖ్ ప్రాంతాలు తమవేనంటూ పేర్కొనడం, నేపాల్ చిత్రపటాన్ని సైతం మార్చివేసి పార్లమెంటులో ఏకపక్షంగా ఆమోదింప చేసుకోవడం వంటి చర్యలకు దిగారు. అంతేకాకుండా భారత్ కంటే తమకు చైనాయే మెరుగు అని పేర్కొంటూ చైనా స్థావరాలకు సైతం ఆస్కారం ఇచ్చారు. దీనితో సరిహద్దుల్లో కొత్త గ్రామాలనే ఏర్పాటు చేసి చైనా క్రమేపీ దురాక్రమణకు దిగిందన్న భావన నేపాల్ ప్రజల్లో బలంగా నాటుకుపోయింది. దీనితోడు దశాబ్దాల పాటు నియంతృత్వ పాలనను చవిచూసిన హిమాలయ దేశం ప్రజలు మార్పు అనివార్యమనే భావించారు. మొత్తం 275 స్థానాల పార్లమెంటులో బాలేన్‌షా పార్టీ ఆర్ఎస్‌పికి 182 స్థానాలు విజయం చేకూర్చి ఏకైకఅతిపెద్ద పార్టీగా నిలిపారు. సుదీర్ఘకాలంగా ఉన్న నేపాలి కాంగ్రెస్, సిపిఎన్‌యుఎంఎల్ పార్టీలను సైతం వెనక్కి నెట్టి నేపాల్ ప్రజలు బాలేన్‌షాను నిలబెట్టారు.నేపాల్‌లో మొత్తంగా నిరసనలు తెలిపేందుకు సిద్ధంఅవుతోంది. విచారణ పారదర్శ కంగా జరగాలని, ప్రభుత్వ విధానాలను పాటిం చాలని కోరుతున్న సిపిఎన్‌యుఎంఎల్ ఆ దిశ గానే నిరసనలు చేపట్టేందుకు సిద్ధం అవుతున్నా పాలక ప్రభుత్వం చేపట్టే కార్యాచరణ ముందు ఏ చర్య అయినా దిగదుడుపే అవుతుందని నిస్సందేహంగా భావించవచ్చు. మొత్తం మీద సుదీర్ఘకాలంగా నేపాల్‌ను ఏలిన వృద్ధతరం రాజకీయ నేతకు ఇపుడు స్వదేశంలోనే జైలుజీవితం ఎదురయింది. ●

# మంచి, మానవత్వానికే మరో 'దొర'!



**రావులపాటి సీతారాంరావు**

'పేరులోన పెన్నిది' అని అంటారు. కానీ పేరులో పెన్నిది వుండటం కొందరి పేర్లకే సాధ్యపడుతుంది! ఆ అదృష్టం అందరినీ వరించదు! అలాంటి కొందరి పేర్లలో శ్రీ హెచ్.జె.దొర పేరు ఒకటి! ఆయన ఈ మధ్యనే ఎందరో అభిమానులను, ప్రియమైన కుటుంబాన్ని ఉన్నత పదవిలో అంటే పోలీసులకే నాయకుడిగా, డి.జి.పి.గా అత్యంత ప్రతిభావంతంగా పనిచేసి కీర్తిశిఖరాలను అధిరోహించి కన్నుమూసారు! రెండు తెలుగు రాష్ట్రాలలోనే కాదు, దేశంలో పోలీసులుగా పనిచేసిన వారికీ, చేస్తున్న వారికీ ఆయన పేరు సుపరిచితమే! శ్రీ హెచ్.జె. దొర పేరును విశ్లేషిస్తే కొన్ని విషయాలు అనుకోకుండానే ఎరుక లోకి వస్తాయి! హెచ్ అంటే హనుమంతు జె అంటే జగన్నాయకులు పూర్తి పేరు ఈ అక్షరాలతో కలిపి చదువుతే హెచ్.జె. దొర! హనుమంతుడు శక్తికి బలానికీ నిష్టతో, అంకిత భావంతో కొలిచే గుణాలకు ప్రతీక! జగన్నాయకులు జగానికి నాయకులుగా వున్న బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు! ఆయన తల్లిదండ్రులు నామకరణం చేసినప్పుడు ఈ రెండింటితో యింటిపేరు 'దొర' కలిపినప్పుడు అత్యంత సామర్థ్యం కలిగిన నాయకుడికి ప్రాణప్రతిష్ట చేసినట్లయింది! ఈ కాలంలో, దొరతనం, ఫ్యూడల్ రాజ్యం పోయిన తర్వాత 'దొర'గా మరొకరిని సంభోదించటానికి యిష్టపడరు కానీ పోలీసు శాఖలో అడుగిడిన ఈ దొరను ఆవిధంగా అత్యంత సహజంగా గౌరవంగా ఆప్యాయతను రంగరించి పిలవటానికి ఎంతోమంది యిష్టపడేవారు! అజాత శత్రువుగా పేరు పొందిన ఆయనను కొందరైనా యిష్టపడకపోవటం లోక సహజం! కానీ వారైనా తప్పనిసరిగా యిష్టం లేకున్నా, 'దొర'గా పిలవటం తప్పనిసరి! పేరులో 'పెన్నిధి' వుండటం అంటే యిదే! ఆవిధంగా ఆలోచిస్తే 'పేరు' అనేది వ్యక్తిత్వాన్ని, గుణాలను ఎంతగా రాణింపచేస్తుందో అర్థం అవుతుంది! అనంతపూర్ (అవిభక్త రాష్ట్రంలో) నేను డి.యస్.పిగా ట్రయినింగ్లో వున్నప్పుడు, శ్రీ దొర ఆ జిల్లా యస్.పి. ఆ విధంగా మొదటి పరిచయం లభ్యపడింది! పాసింగ్ అవుట్ పరేడ్ సందర్భంగా జరిగిన ఒక కార్యక్రమానికి నేను కామెంట్రీ యిచ్చినప్పుడు, ప్రత్యేకంగా దగ్గరకు వచ్చి అభినందించటంతో నాపట్ల చూపిన వాత్సల్యానికి సహజంగానే ఆయన అంటే గౌరవం ఏర్పడింది! ఒక ట్రయినీని జిల్లా యస్.పి దగ్గరకు వచ్చి చిన్న విషయానికి అభినందించటం కొత్తగా పోలీసు శాఖలో అడుగుపెట్టిన నాకు ఎంతో సంతోషాన్ని కలిగించింది! ప్రొబేషనరీ డి.యస్.పి గా వున్నప్పుడు కూడా ఏదో పనిమీద గుంటూరు వచ్చినప్పుడు, ప్రత్యేకంగా పలకరించినప్పుడు, శ్రీ దొర అంటే గౌరవంతో పాటు మరింతగా అభిమానం పెరిగింది! తర తమ భేదం లేకుండా వుండటం శ్రీ దొర నైజం అని తర్వాత తర్వాత తెలిసింది! నేను విజయవాడ రూరల్ డియస్పిగా చార్జి తీసుకొని కృష్ణాజిల్లా యస్.పీగా వారిని కలిసినప్పుడు పోలీసుగా పనిచేస్తున్నప్పుడు పిల్లల బాగోగులూ, ఆరోగ్యం, మనం పట్టించుకోము! అందుకనే నేను ఒక పిల్లల డాక్టర్ను పరిచయం చేస్తాను! ఆ డాక్టర్ టెలిఫోన్ నెంబర్ మీ యింట్లో వారికి యిచ్చి, అవసరమొచ్చినప్పుడు ఆయన సహాయం యిబ్బంది లేకుండా తీసుకుంటే పిల్లలకు ఆరోగ్య భద్రత వుంటుంది' అని చెప్పటం అప్పట్లో నాకు నా కుటుంబానికీ వ్యక్తిగత సహాయంగా భావించాను కానీ, ఆ గొప్ప మానవీయత ఆయన డిజిపిగా ప్రవేశపెట్టిన 'భద్రత' స్కీమ్లో ప్రతిబింబించి పోలీసు వారందరికీ అరమరికలు లేకుండా ఆరోగ్యకరమైన జీవితాన్ని అందిస్తున్నప్పుడు, ఆ ముందు చూపు వల్ల ఆయన నాయకుడిగా ఎంతగా ఎదిగాడో అవగతమయింది! శ్రీ దొర నిబద్ధతకు నిజాయితీకీ నిర్ణ యాల ఆచరణకు మారుపేరుగా పోలీసు శాఖలో కలకాలం నిలిచిపోతారు. పోలీసులకు ఆరోగ్యశాఖ ఆచరిస్తున్న 'భద్రత' పాటిస్తున్నంత కాలం వుండటం అంటే 'చిరంజీవి'గా వున్నట్లే! అంతెందు కు అప్పటి ఎ.పి. లో ఒక రేంజిలో డి.ఐ.జీగా పనిచేస్తున్న ప్పుడు శ్రీ దొరకు ఒక యువ జర్నలి స్టుతో సాన్నిహిత్యం పెరి గింది! ఆ జర్న లిస్టుతో శ్రీ దొర ఒక సంఘటన దర్యా ప్తు చేసే సందర్భంగా కలిసి వెళ్తున్నప్పుడు సడెన్‌గా 'మాకు' ఉదయం లేవగానే రెండు మూడు సార్లు కాఫీ టీ త్రాగే అలవాటు వున్నట్లుగానే మీకు ఉదయం నుంచే మందు తీసుకొనే అలవాటు వుంటుందా? అని సూటిగా అడగటం తో ఆ జర్నలిస్టు మత్తు దిగిపోయింది! ఒక్క క్షణంలోనే తాను అలవర్చుకున్న ఆ అలవాటు జీవితానికి ఎంత నష్టం కలిగిస్తుందో అర్థమయింది! అప్పటి నుంచీ ఆ అలవాటు మానేసి ఎడిటర్‌గా ఎదిగిన ఆ జర్నలిస్టు దొర యిచ్చిన హెచ్చరికతో ప్రభావితుడై జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగగలిగారు! శ్రీ దొర ఎంతగా తన సన్నిహితులైన వారిని ప్రభావితం చేస్తారో ఈ ఉదాహరణ చెప్పకనే చెబుతుంది! మానవీయ విలువలకు ప్రాధాన్యం యిచ్చే విషయంలో శ్రీ దొర ముందరి వరుసలో మున్ముందుగా వుంటారు. ఇంట లిజెన్స్ శాఖలో నేను యస్.పిగా పనిచేస్తున్నప్పుడు అత్యం త క్లిష్టమైన పరిస్థితులలో విజయవాడలో దాదాపు ఒక నెల రోజులు అక్కడి పరిస్థితుల ప్రభావాలను, ఇంటలిజెన్స్ ఐజిగా వున్న శ్రీ దొరకూ ప్రభుత్వానికీ అందజేసే పనిలో వుండాల్సి వచ్చింది! శ్రీ దొర ఆ సందర్భంగా వారి శ్రీమతి తో సహా హైద్రాబాద్లో మా యింటికి వెళ్ళి "అమ్మా అను కోకుండా కొద్దిరోజులే అనుకుంటే ఇన్ని రోజులు వుండాల్సి వచ్చింది! పండుగలూ పబ్బాలూ వచ్చి వెళ్తున్నాయి! మీకు ఎంతగా యిబ్బంది వుంటుందో నాకు తెలుసుకానీ మా వృత్తి అలాంటిది! ఇక్కడ ఏ అవసరం వున్నా మొహమాట పడకండి మేము వున్నాం! మాకు తెలియజేయండి" అని చెప్పివెళ్ళారని విజయవాడలో వున్న నాకు తెలిసినప్పుడు నేను పడ్డ శ్రమ అంతా ఒక్కక్షణంలోనే తుడిచేసినట్లయింది! శ్రమకు తగ్గ ఫలం అంటే 'గుర్తింపే! ఆ గుర్తింపు దొరికినప్పుడు వృత్తిలో ఇంకేం కావాలి? ఈ అనుభవాలను ప్రక్కన పెట్టే శ్రీ దొర ఎన్ని జాగ్రత్తలు వృత్తిపరంగా సంయమనంతో దీర్ఘాలోచనతో తీసుకోగలరో ఒరిస్సా రాష్ట్రంలో ఎ.పి. పోలీసులు కొప్ప డంగి' అనేచోట నక్సలైట్లతో ఎదుర్కొన్న 'ఎన్కౌంటర్' విషయం చెప్పక తప్పదు! నేను వైజాగ్ డి.ఐ.జిగా వున్నప్పుడు లోకల్ పోలీసు, గ్రేహౌండ్స్ నక్సల్స్‌కు సంబంధించిన అత్యంత విలువైన సమాచారాన్ని రాబట్టారు! కార్యాచరణలో ఆ సమాచారంతో ఎపి ప్రాంతం నుంచి ఎ.పి. పోలీసు దళాలు వారిని వెంటాడుతూ ఒరిస్సా ప్రాంతంలో వున్న ఆ ప్రదేశానికి వెళ్ళాల్సి వచ్చింది! అక్కడ పోలీసు వారిలో ముగ్గురు కానిస్టేబుల్స్ తోపాటు నక్సల్స్ పెద్ద సంఖ్యలో ప్రాణాలు కోల్పోయారు! హైద్రాబాద్లో వున్న డి.జి.పికి విషయం చేరగానే ఫోన్ చేసారు 'ఉన్నది ఉన్నట్లు, జరిగింది జరిగినట్లు నేను ప్రభుత్వానికీ మీడియాకు చెప్పాలి! రెండు రాష్ట్రాల మధ్య జరిగిన సంఘటన ఇది! ఈ ఎన్‌కౌంటర్లో పోలీసులతో పాటు మావోయిస్టులకూ ప్రాణనష్టం జరిగింది! అందుకనే నిజాలను అందరికీ తెలియజేయటంతో పాటు రికార్డుల్లో గూడా పొందుపర్చాలి! మన బలగాలు అందించిన సమాచారం ప్రకారం ఏవిధంగా మన రాష్ట్ర సరిహద్దుల నుంచి ఒరిస్సాలోకి, వారిని వెంటాడుతూ వెళ్ళారో స్పష్టంగా చెప్పండి నాకు కావల్సింది సమాచార వివరాలు మన రాష్ట్ర బార్డర్లోని చివరి గ్రామం పోలీసులు గ్రేహౌండ్స్ వెళ్ళిన దిశా ఒరిస్సాలో ఎన్ని కిలోమీటర్ల దూరంలో సంఘటన జరిగిన ప్రాంతం అన్నీ పొల్లుబోకుండా చెప్పండి పొరబాటు ఏదైనా దొర్లుతే మీదే బాధ్యత' అన్నారు. టెలిఫోన్లో చూడకపోయినా బాధ్యత గుర్తు చేసేటప్పుడు ఆయన వదనం మీద వెలిగే చిరునవ్వు నాకు చూసినట్లే అన్పించింది! ఆ తర్వాత ఆ సంఘటనలో పాల్గొన్న వారికి ప్రత్యేకంగా గిఫ్టు యిస్తూ నన్ను గూడా పిలిచి ఒక గిఫ్ట్ చిరునవ్వుతో అందించి 'పొరబాటు దొర్లకుండా చెప్పారు. అందుకే ఈ గిఫ్ట్" అన్నారు చిరునవ్వుతో! శ్రీ దొరకు నివాళులు సమర్పిస్తూ ఆ ఫొటో చూసాను. అదే చిరునవ్వుతో నన్ను చూసినట్లు అన్పించి గుండె బరువెక్కింది! కండ్లుమసకలయ్యాయి! శ్రీ దొర మనందరి కోసం మరోసారి వస్తే బాగు! ●



శ్రీ హెచ్. జె. దొర

ong-5_ong-5.qxd 3/28/2026 11:08 PM Page 1



ప్రకాశం
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## అన్నా క్యాంటీన్‌ను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**ఒంగోలు, ప్రభాతవార్త**



పేద వారు భోజనం చేసే అన్నా క్యాంటీన్ ప్రదేశం, పరిసరాలు పరిశుభ్రంగా ఉండటంతో పాటు ఆహార పదార్థాలు పూర్తి నాణ్యతతో ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు నిర్వాహకులను ఆదేశించారు. స్థానిక కొత్తపట్నం బస్టాండ్ వద్ద ఉన్న అన్నా క్యాంటీన్‌ను శనివారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు ఆకస్మికంగా తనిఖీ చేసి, ఆహార నాణ్యత, అన్నా క్యాంటీన్లో అందిస్తున్న భోజనం పట్ల ప్రజల సంతృప్తిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిరుపేద ప్రజలకు తక్కువ ధరకే నాణ్యమైన ఆహారం అందించాలని, రాష్ట్ర ప్రభుత్వం అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేసిందని, ప్రజల ఆకాంక్షల మేరకు అన్నా క్యాంటీన్లలో ఆహార పదార్థాలు రుచి, నాణ్యత ఉండేలా అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. అన్నా క్యాంటీన్లలో భోజనం చేస్తున్న ప్రజలను భోజన నాణ్యత, సిబ్బంది ప్రవర్తన, క్యాంటీన్ పరిసాలలో పరిశుభ్రత, భోజనం వడ్డించే పాత్రల పరిశుభ్రతను అడిగి తెలుసుకున్నారు. అన్నా క్యాంటీన్లకు వచ్చే ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా భోజనం అందించాలని, అల్పాహారం, భోజనం నిమిత్తం అన్నా క్యాంటీన్లకు వచ్చే ప్రజలకు మెరుగైన సేవలందించడంతో పాటు, వారి పట్ల గౌరవంగా ప్రవర్తించాలని క్యాంటీన్ సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వరరావుతో కలిసి అన్నా క్యాంటీన్లో భోజనం చేశారు. కలెక్టర్ వెంట నగర పాలక సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 26 మంది క్విస్ ఫార్మసీ కళాశాల విద్యార్థులకు ఉద్యోగాలు

- ప్రాంగణ ఎంపికల్లో సత్తాచాటిన విద్యార్థులు

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**



ఒంగోలులోని క్విస్ ఫార్మసీ కళాశాలలో నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో 26 మంది విద్యార్థులు సత్తాచాటారు. హైదరాబాద్ కు చెందిన కుహన్స్ కంపెనీ వారు నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో వాళ్లంతా ఉద్యోగాలు సాధించినట్లు కళాశాల యాజమాన్యం తెలియజేసింది. టెక్నికల్, హెచ్ ఆర్ రౌండ్లు నిర్వహించి ప్రతిభ కనబరచిన విద్యార్థులను ఎంపిక చేసుకున్నట్లు కంపెనీ ప్రతినిధులు తెలియజేశారు. ఉద్యోగాలు సాధించిన వాళ్లంతా క్వాలిటీ కంట్రోల్ మరియు క్వాలిటీ ఎస్యూరన్స్ విభాగాల్లో పనిచేయనున్నట్లు చెప్పారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులకు విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి శ్రీ గాయత్రి దేవి శుభాకాంక్షలు తెలియజేశారు. కళాశాలలో అందిస్తున్న అత్యుత్తమ విద్యకు, ప్లేస్ మెంట్ ట్రైనింగ్ కి నిదర్శనం ఇది అని వారు అన్నారు. కార్యక్రమంలో క్విస్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కిశోర్ బాబు, ట్రైనింగ్ అండ్ ప్లేస్ మెంట్ డీన్ జగదీశ్, కో ఆర్డినేటర్ దేవదాసు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు సాధించిన విద్యార్థులు మాట్లాడుతూ.. ఎంపిక అవ్వడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. కళాశాల వారు అందిస్తున్న ప్రత్యేక శిక్షణ, ఇక్కడ ఉన్న ల్యాబ్ లు, సౌకర్యాల వల్లే ఇది సాధ్యమైందని వారు సంతోషం వ్యక్తం చేశారు.

## యూనివర్సిటీ ఖోఖో టీంలో రైజ్ విద్యార్థిని ఎంపిక

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**



స్థానిక వల్లూరు సమీపములోని రైజ్ కృష్ణసాయి ప్రకాశం గ్రూప్ విద్యార్థిని యూనివర్సిటీ ఖోఖో టీంలో ఆడేందుకు ఎంపిక అయినట్లు కళాశాలల సెక్రటరీ శిద్దా హనుమంత రావు తెలియచేసారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ భాస్కరరావు మాట్లడుతూ జెయన్‌టియు యూనివర్సిటీ తరుపున ఖో ఖో టోర్నమెంట్ లో ఆడేందుకు రైజ్ కళాశాల విద్యార్థిని ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇటీవల గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాలలో జెయన్‌టియు నిర్వహించిన యూనివర్సిటీ టీం సెలెక్షన్స్‌లో భాగముగా మహిళా ఖోఖో విభాగములో రైజ్ కృష్ణసాయి ప్రకాశం గ్రూప్‌కు చెందిన విద్యార్థిని బండి మంజు ఎంపిక అయిందని, దావంగిరి యూనివర్సిటీ కర్ణాటకలో ఏప్రిల్ 2 నుండి 6 వ తేదీలలో జరిగే సౌత్ జోన్ మహిళా ఖోఖో పోటీలలో జెయన్‌టియు కాకినాడ టీం తరుపున ఆడుతుందని, .తెలియచేస్తూ ఎంపిక అయినా విద్యార్థినిని రాగ చీఫ్ అడ్వైజర్ శిద్దా ప్రవల్లిక అభినందించారు. ఈ కార్యక్రమములో ఎంపిక అయిన విద్యార్థినిని కళాశాల ఛైర్మన్ ఇస్కాల చిన రంగమన్నార్, గాంధీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుబ్రహ్మణ్యం, ఫీజికల్ డైరెక్టర్స్ హిమచంద్ర బాబు, వెంకటేశ్వర్లు అభినందించారు.

## గ్రామ సచివాలయానికి వాటర్ ఫ్రీజర్ బహుకరణ

**ఉలవపాడు, మార్చి 28, ప్రభాతవార్త**



మండలంలోని బద్దిపూడి గ్రామ సచివాలయానికి స్థానికుడైన రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ బిఆర్ శ్రీనివాసులు, సోదరుడు డి ఆర్ డి ఏ ఏపిఎం బి గోపీనాథ్ వారి తల్లిదండ్రులు మాజీ సర్పంచ్ బల్లికూర రమణయ్య భార్య సీతారావ మ్మజ్ఞాపకార్థం వాటర్ ఫ్రీజర్ ను బహుకరించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ, వేసవి కాలములో సచివాలయానికి పనుల నిమిత్తం వచ్చే గ్రామ ప్రజలకు, సచివాలయ అధికారులకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని సచివాలయ అభివృద్ధి అధికారి కోరడంతోఈ కార్యక్రమం చేసినట్లు తెలిపారు. ఇదే విధముగా తమ కుటుంబం తరుపున గతములో కూడా గ్రామం లో ఉన్న రెండు ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు పలు సందర్భాల్లో విద్యకు అవసరమైన పలు రకాల స్టడీ మెటీరియల్స్ ను అందించినట్లు తెలిపారు.దాతలకు గ్రామ అభివృద్ధి అధికారి తిరుపతమ్మ ధన్యవాదాలు తెలుపుతూ శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది రామకోటయ్య , శశిధర్, రసూల్, నాగరాణి మరియు గ్రామస్తులు దమ్ము వెంకయ్య, తుమ్మల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యుల జయంతి ఘన నివాళులు అర్పించిన ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు

**ఒంగోలు క్రైమ్, ప్రభాతవార్త**




తెలుగు సాహిత్యానికి విశిష్ట సేవలు అందించిన మహానుభావుడు, బహుభాషా కోవిదుడు పద్మశ్రీ పుట్టపర్తి నారాయణాచార్యుల జయంతిని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు మరియు పోలీస్ అధికారులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యులు 1914 మార్చి 28న అనంతపురం మండలంలోని చియ్యేడు గ్రామంలో జన్మించినట్లు, చిన్న వయసులోనే భారతం, భాగవతం, పురాణాలతో పాటు సంగీతం, వ్యాకరణం, ఛందస్సు, భరతనాట్యం వంటి విభిన్న విద్యలను అభ్యసించిన మహానుభావుడన్నారు. సంగీతం, సాహిత్యం, నాట్యం ఆయనలో త్రివేణి సంగమంలా మిళితమై ఉన్నాయని కొనియాడారు. తెలుగు భాషా అభివృద్ధికి చేసిన కృషి అమోఘ మని, ఆయన రచనలు సాహిత్యానికి విలువైన సంపదగా నిలిచాయని, ఆధునిక మహాకావ్యంగా పలువురు పండితులు అభివర్ణించే శివతాండవ కావ్యం సృష్టికర్త, తెలుగు సాహితీకారులలో అగ్రగణ్యుడు, బహుబాషా కోవిదుడు పుట్టపర్తి నారాయణాచార్యులు అని కొనియాడుతూ, ఆయన పధ్నాలుగు సంవత్సరాల వయసులోనే పెనుగొండ లక్ష్మి అనే గేయ కావ్యం రచించారని, ఈ కావ్యం విద్వాన్ పరీక్షకు సైతం ప్రభుత్వం వారిచే పాఠ్యగ్రంథంగా ఎన్నిక కాబడటం విశేషమ న్నారు. ఆయన ఆలోచనలను ఆదర్శంగా తీసుకొని జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ప్రజాసేవలో మరింత అంకితభావంతో పనిచేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, ఆర్ఐ సీతారామిరెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## వైద్య ఖర్చులకు నిమిత్తం ఆర్థిక సహాయం

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**



గుడ్లూరు మండలం చిమిడిత పాలెం గ్రామ నివాసి విశ్వబ్రాహ్మణ కులానికి చెందిన అల్లూరు సుమంత్ ఇటీవల యాక్సిడెంట్లో అనారోగ్యానికి గురై వెంకట రమణలో చికిత్స పొందుతున్నాడు ఈ నేపథ్యంలో జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో దాతల సహకారంతో విశ్వబ్రాహ్మణ చెందిన అల్లూరు సుమంత్‌కు తమ వంతు వైద్య ఖర్చులు నిమిత్తం సహాయం చేసేందుకు ముందుకు వచ్చారు. జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం తరఫున 40 వేల రూపాయలు,గుడ్లూరు యశ్వంత్ సాయి తేజ ట్రస్ట్ తరఫున 65 వేల రూపాయలు మొత్తం లక్షా ఐదు వేల రూపాయలు హైదరాబాద్ సిటీ పోలీస్ అసిస్టెంట్ కమిషనర్ కమ్మరపల్లి కిరణ్ కుమార్ పిడిసిసి చైర్మన్ కామేపల్లి సీతారామయ్య చేతుల మీదగా రూ.లక్షా ఐదువేలు పేషెంట్ కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా విశ్వబ్రాహ్మణ అధ్యక్షుడు చెన్ను పల్లి శ్రీనివాసరావు, విశ్వబ్రాహ్మణ సంఘ నాయకులు పాల్గొన్నారు.

# క్రికెట్ రణం.. పందెలకు రుణం..!

- అప్పుల పాలై గతంలో కొందరు బలవన్మరణం
- నిన్నటి నుంచే ఐపీఎల్ మ్యాచ్‌లు

**ఒంగోలు, ప్రభాతవార్త**



నిన్నటి నుంచి ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపీఎల్) ప్రారంభమయ్యాయి. బెట్టింగ్ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. క్రికెట్ పేరుతో లక్షలు దండుకునేందుకు పందెం రాయుళ్లు సన్నాహాలు చేసుకున్నారు. ప్రస్తుతం బెట్టింగ్ వలలో అన్ని వర్గాల వారు పడుతున్నారు. ముఖ్యంగా సామాన్యులు, యువత, విద్యార్థులు అప్పులు పాలవుతున్నారు. అప్పుల పాలై తీర్చే దారి కనిపించక చివరకు ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. గత మూడు సంవత్సరాల నుంచి జిల్లాలో పదుల సంఖ్యలో క్రికెట్ బెట్టింగ్ పెట్టి కోట్లాది రూపాయలు అప్పుల పాలై కొందరు రైళ్ల కింద పడగా ,మరికొందరు ఇంట్లో ఆత్మహత్యలు చేసుకోగా, మరికొంద మంది పురుగుల మందు తాగి మరణించిన సంఘటనలు ఈ జిల్లాలో నెలకొన్నాయి. డబ్బులు పోయిన అంతటితో ఆగడం లేదు. పోగొట్టుకున్న డబ్బు రాబట్టుకోవాలని అప్పు చేస్తున్నారు. రుణ యాప్‌ల ద్వారా అధిక వడ్డీలకు తీసుకుని చెల్లించకలేక బలవన్మరణానికి పాల్పడుతు న్నారు. ఐపీఎల్ ప్రారంభమైన నేపథ్యంలో బెట్టింగ్‌లకు ఏర్పాట్లు చేసుకున్నట్లు సమాచారం. పోలీసులు అప్రమత్తమై నిఘా బలోపేతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వివిధ పేర్లతో బెట్టింగ్ మాఫియా యాప్‌లు రూపొందించి వాటి ద్వారా నెట్‌వర్క్‌ను విస్తరిస్తున్నారు. ఐపీఎల్ జరిగే కాలమంతా యాప్ ప్రధాన సూత్రదారులు పోలీసుల నుంచి తప్పించుకునేందుకు విదేశాల్లో ఉంటున్నారు. అక్కడ నుంచి బుకీలను నియమించుకుంటున్నారు. వారి ద్వారా ఆన్‌లైన్‌లోబెట్టింగ్ దందా సాగిస్తున్నారు. సీజన్ అయ్యే వరకు అందరూ సిమ్‌లు మారుస్తున్నారు. పోలీసులకు చిక్కకుండా బెట్టింగ్ యాప్ రూపొందించినప్పుడే జాగ్రత్తలు తీసుకుంటున్నారు. విదేశాల్లో ఉండే నిర్వాహకులు యాప్ సూపర్ అడ్మిన్ బెట్టింగ్‌లో అనుభవజ్ఞులైన అడ్మిన్‌గా ఉంటారు. యాప్ అడ్మిన్‌లు తమకింద బుకీలు సబ్ బుకీలను నియమించుకుంటారు. బెట్టింగ్ ద్వారా వచ్చిన నగదును పర్సంటేజీల ప్రకారం తీసుకుంటారు. ఒక వేళ పోలీసులకు బుకీలు దొరికితే అడ్మిన్, సూపర్ అడ్మిన్‌లకు సమాచారం అందేలా యాప్‌లోనే అత్యవసర బటన్ ఏర్పాటు చేయడం గమనార్హం. పోలీసులకు ఒకరు దొరికితే మిగిలిన వారి సమాచారం తెలియకుండా కిల్ అయ్యే యాప్‌లు కూడా ఉన్నాయి.

# డిఎన్ఏ పరీక్షల ఆధారంగా మృతదేహాలు గుర్తింపు

- బంధువులకు మృతదేహాల అప్పగింత...
- జాయింట్ కలెక్టర్ నేతృత్వంలో శవాల తరలింపు....

**మార్కాపురం, ప్రభాతవార్త**



మార్కాపురం సమీపంలోని రాయవరం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తుల మృతదేహాలను శనివారం స్వగ్రామాలకు తరలించారు.బస్సు దగ్ధంతో శవాలు గుర్తుపట్టని విధంగా ఉండడంతో కుటుంబ సభ్యుల రక్త నమూనా ల ఆధారంగా డిఎన్ఏ పరీక్షలు నిర్వహించారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు గుంటూరు ప్రభుత్వ వైద్యశాలలో ఈ పరీక్షలు నిర్వహించారు. డీఎన్ఏ పరీక్షల ప్రక్రియ పూర్తి కావడం తో మార్కాపురం ప్రభుత్వ వైద్యశాలలో ఉన్న మృతదేహాలను బాధిత కుటుంబాలకు అప్పగించారు. మార్కాపురం జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ నేతృత్వంలో అధికారి యంత్రాంగం మృతదేహాలను ఆయా గ్రామాలకు తరలించారు. జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు, డిఆర్ఓ ఓబులేసు, డిఎంహెచ్ వాణిశ్రీ,,డీఎస్పీ నాగరాజు ల ఆధ్వర్యంలో మృతదేహాలను పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతదేహాలను ప్రత్యేక వాహనంలో స్వగ్రామాలకు శనివారం ఉదయం తరలించారు. ఆయా గ్రామాల్లో రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో అంత్యక్రియలు ఏర్పాట్లు జరిగేలా జిల్లా అధికారుల ఆదేశాలు జారీ చేశారు. ఆయా ప్రాంతాల్లో ఎటువంటి పరిస్థితి ఉత్పన్నం కాకుండా ప్రశాంతంగా కార్యక్రమం జరిగేలా చూడాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. పోలీసు బందోబస్తు మధ్య మృతదేహాలను స్వగ్రామాలకు తరలించారు. బాధిత కుటుంబ సభ్యులకు అండగా నిలిచి కార్యక్రమ ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా ఆయా ప్రాంతాల్లోని అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా అధికారులు ఆదేశించారు. కుటుంబ సభ్యులు మృతదేహాలను ప్రత్యేక వాహనాల్లో తీసుకెళ్లారు. ఆయా ప్రాంతాల్లోని అధికారులు బాధ్యతగా బాధితులకు అవసరమైన సహాయక చర్యలు అందించాలని కూడా ఆదేశించారు. ఈ సంఘటనపై సమగ్ర విచారణ కూడా వేగవంతంగా సాగుతుందన్నారు.ఈ ప్రమాదానికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని డీఎస్పీ నాగరాజు స్పష్టం చేశారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికార యంత్రాంగం డిఎన్ఎ పరీక్షల ఆధారంగా గుర్తించిన మృతదేహాలను వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు. పోలీసు సిబ్బంది ఆధ్వర్యంలో మృతదేహాలు ఆయా గ్రామాలకు తరలించారు.

## క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు: ఎస్పీ

**ఒంగోలు క్రైమ్, ప్రభాతవార్త**



అమాయక ప్రజలను, యువతను లక్ష్యంగా చేసుకుని ఎక్కువగా డబ్బు సంపాదించవచ్చని ప్రలోభపెడుతూ క్రికెట్ బెట్టింగ్ నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో హెచ్చరించారు. ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌లు ప్రారంభమవుతున్న నేపథ్యం లో, జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక పోలీస్ బృందా లను ఏర్పాటు చేసి విస్తృతంగా తనిఖీలు నిర్వ హిస్తూ నిఘాఉంచినట్లు తెలిపారు. యువత, విద్యార్థులు బెట్టింగ్ జోలికి వెళ్లకుండా అవగా హన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. క్రికెట్ బెట్టింగ్ చట్టవిరుద్ధమని, ఇది ఆర్థికంగా మరియు సామాజికంగా జీవితాలను నాశనం చేస్తుందని, ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల పట్ల జాగ్రత్తగా ఉండాలని, అవి మోసపూరితంగా ఉండే అవకాశం ఉందని జిల్లా ఎస్పీ హెచ్చరిం చారు. క్రికెట్ బెట్టింగ్ వల్ల కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయని పేర్కొన్నారు. వినోదం కోసం మాత్రమే క్రికెట్ మ్యాచ్‌లు చూడాలని, బెట్టింగ్ వైపు మొగ్గ చూపకూడదని సూచించారు. బెట్టింగ్ యాప్‌లలో బాల్‌టుబాల్ పందేలు వేసే అవకాశం ఉండటంతో, ఆకర్షణీయమైన ప్రకటనలను నమ్మి అత్యాశకు పోకుండా యువత జాగ్రత్తగా ఉండాలని, శ్రమించకుండా వచ్చే డబ్బు వెనుక అనేక నష్టాలు దాగి ఉంటాయని గుర్తుంచుకోవాలని సూచిం చారు. పిల్లలపై తల్లిదండ్రులు ప్రత్యేక నిఘా ఉంచాలని, యువత చదువుపై దృష్టి పెట్టాలని, తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చేలా ఉన్నతంగా జీవించాలని సూచించారు. బెట్టింగ్ కేసుల్లో ఇరుక్కొని జీవితాలను నాశనం చేసుకోకూడదని హెచ్చరించారు. అమాయకులను ఆసరాగా చేసు కుని ఎవరైనా డబ్బు ఆశ చూపించి క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడినా, నిర్వహించినా, ప్రోత్స హించినా ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. బెట్టింగ్ వెబ్‌సైట్లు, యాప్‌లపై నిఘా ఏర్పాటు చేసి, ఏపీ జూద చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.జిల్లాలో ఎక్కడైనా క్రికెట్ బెట్టింగ్ జరుగుతున్నట్లు తెలిసినా వెంటనే స్థానిక పోలీ సులకు, డయల్ 112కు లేదా పోలీస్ వాట్సాప్ నెంబర్ 9121102266కు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

# ఒంగోలు నగరాన్ని క్లీన్ సిటీగా మార్చడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

- జిల్లా కలెక్టర్ రాజాబాబు



**ఒంగోలు, ప్రభాతవార్త**

ఒంగోలు నగరాన్ని క్లీన్ సిటీగా మార్చడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు పిలుపు నిచ్చారు. శనివారం ఒంగోలు నగరంలోని డీఆర్ఆర్ఎం హైస్కూల్‌లో జరిగిన స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఒంగోలు నగరాన్ని క్లీన్ సిటీగా మార్చడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ప్రతి ఒక్కరూ శుభ్రత పాటిస్తూ, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నట్లయితే ఆరోగ్యంతో పాటు ఆత్మ గౌరవంతో జీవనం సాగించవచ్చన్నారు. ప్రభుత్వం ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛత మీద ఒక కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నట్లు తెలి పారు. ప్రజల్లో శుభ్రత గురించి అవగాహన కల్పించడంతో పాటు పరిసాలు పరిశుభ్రంగా ఉంచడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. ఒక వ్యక్తి పరిశుభ్రంగా ఉంటే వారి కుటుంబం పరిశుభ్రంగా ఉంటుందని , తద్వారా సమాజమంతా పరిశుభ్రంగా, ఆరోగ్యంగా ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థి దశ నుండే పరిసరాల పరిశుభ్రతపై అవగాహన పెంపొందించుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, విద్యార్థులకు సూచించారు. చెత్తను ఎక్కడ పడితే అక్కడ పడేయడం వలన దోమలు, ఈగలు పెరిగి వ్యాధులు కలిగిస్తాయని, తడి, పొడి చెత్తలను వేరు చేసి డస్ట్‌బిన్స్‌లో వేయాలని తెలిపారు. వేసవి కాలం నేపథ్యంలో పక్షులకు తాగునీరు అందించేలా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఉట్టేలను జిల్లా కలెక్టర్ ప్రారంభించి వాటిలో నీటిని పోయడం జరిగింది. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలను నాటడం జరిగింది. స్వచ్ఛతపై 9వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు, జిల్లా కలెక్టర్ బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వరరావు, ఐటీసీ డబ్ల్యుఓడబ్ల్యు సంస్థ ప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది, ప్రజలు, పాఠశాల విద్యార్థులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్రలతోనే గ్రామాలు అభివృద్ధి

- జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి

**జె.పంగులూరు మార్చి 28 ప్రభాతవార్త**

గ్రామాల అభివృద్ధితో పాటు ప్రజా ఆరోగ్యాన్ని సంరక్షించడానికే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని జాయింట్ కలెక్టర్ కల్పనకుమారి అన్నారు. తొలుత ఎస్సీ కాలనీలో ఉన్న ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు ఆటలు, పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచేలా కృషి చేయాలని తద్వారా మంచి ఆరోగ్యవంతంగా ఉంటారన్నారు. అనంతరం స్థానిక గ్రామపంచాయతీ లో జాయింట్ కలెక్టర్ కల్పన కుమారి స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని శనివారం ప్రారంభిం చారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లా డుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిశుభ్రతకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ ప్రతి నెలా మూడవ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని రాష్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజల ఆరోగ్యంపై వ్యక్తిగత మరియు గ్రామం పరిశుభ్రత పైనే ఆధారపడి ఉందన్నారు. జిల్లా అధికారి బి. చిరంజీవి మాట్లాడుతూ ఇండ్లలో నుంచి వచ్చే చెత్తను శాస్త్రీయంగా వేరు చేసి పంచా యతీ సిబ్బందికీ అందించి వ్యక్తిగతంగా మరియు గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు కృషిచేయాలని సూచించారు. డిపిఓ ఎం.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పరిశుభ్రత విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్నటువంటి నిర్ణయాలకు అనుగుణంగా ప్రజలందరూ పారిశుద్ధం విషయంలో పంచాయతీ సిబ్బందికి సహకరించాలన్నారు. అనంతరం అందరుకలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా హరిత రాయబారులకు వారు చేస్తున్న సేవలకు వారిని గుర్తించి సన్మానించడం జరిగినది. కార్యక్రమంలో ఆర్‌డిఓ జాన్సన్, యంపిడిఓ కె. స్వరూప రాణి, తాసిల్దార్ పి. సింగారావు,డి.వై ఎంపీడీవో సుమంత్, మండల ఉపాధ్యక్షుడు ఎర్ర. శ్రీనివాసరావు, వీఆర్వో చింపిదయ్య,



సెక్రెటరీ శిరీష, గ్రామ సర్పంచ్ జి.నాగేంద్రమ్మ, టిడిపి నాయకులు, మాజీ జెడ్పిటిసి సభ్యులు కుక్క పల్లి పద్మ ఏడుకొండలు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రావూరి. రమేష్ బాబు, వ్యవసాయ అధికారి డి.సుబ్బారెడ్డి, ఎం.ఈ.ఓ. గోగుల. వీరాంజనేయులు, ఎస్సై బి.వినోద్ బాబు, వెలుగు ఏ.పీ.ఎం. సి.హెచ్. కోటేశ్వరరావు అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎల్ఈడి లైట్లు పై స్పెషల్ డ్రైవ్

**ఉలవపాడు, మార్చి 28, ప్రభాతవార్త**

జిల్లా అధికారుల ఆదేశాల మేరకు వాహనాల ఎల్ఈడి లైట్లు పై ఉలవపాడు పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. శనివారం సౌత్ బైపాస్ వద్ద వాహనాలను తనిఖీ చేసి వాహ నాలకు బిగించిన ఎల్ఈడి లైట్ల ను తొలగిం చారు. ఎల్ఈడి లైట్ల వల్ల ఎదుటి వాహనాల డ్రైవర్లకు కళ్ళు సరిగా కనిపించక వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలు జరుగుతున్నాయని, నిబంధనలకు విరుద్ధంగా ఎల్ఈడీ బల్బులు బిగించిన వాహనదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ సుబ్బారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



6_6.qxd 3/28/2026 11:45 PM Page 1



## అశోక్ కుమార్‌ను కలిసిన బల్లికురవ నేతలు




**బల్లికురవ, మార్చి 28, ప్రభాతవార్త**
మండల కేంద్రమైన బల్లికురవకు చెందిన వైఎస్సార్‌సీపీ నేతలు శనివారం పిడుగురాళ్లలో అద్దంకి ఇన్‌చార్జి అశోక్‌కుమార్‌ను కలిశారు.ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలతో మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా కష్టపడాలన్నారు. బల్లికురవ, కొండాయపాలెం గ్రామాల నియోజకవర్గంలో పార్టీని క్షేత్ర స్థాయి నుంచి బలోపేతం చేసేందుకు కార్యకర్తలు సమిష్టిగా ముందుకు సాగాలని సూచించారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడంలో కార్యకర్తల పాత్ర కీలకమని ఆయన స్పష్టం చేశారు. అశోక్ కుమార్ నాయకత్వంలో అద్దంకి నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేయడానికి శాయశక్తులా కృషి చేస్తామని బల్లికురవ నాయకులు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు చల్లగుండ్ల కోటి స్వామి, షేక్ ఖాదర్ సాహెబ్, షేక్ శ్రీను వలి, పావులూరి చంద్రరావు, పెంట్యాల కాంతారావు, గుంటుపల్లి సర్పంచ్ మాతాల శ్రీమన్నారాయణ, దూళిపాళ్ల విజయేందర్, పెంట్యాల ఆంజనేయులు, కొండలు, చిలక సుబ్బారావు, కిరణ్, మహా లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.

## పశువైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోండి



**బల్లికురవ, మార్చి 28, ప్రభాతవార్త**
సంతమాగులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే పశు వైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ దేవినేని నరేంద్ర అన్నారు. శనివారం మండలంలోని ఉప్పుమాగులూరు గ్రామంలో ఏర్పాటు చేసిన వైద్యశిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పశువులలో వ్యాప్తి చెందే గాలికుంటు వ్యాధి, ఇతర సీజనల్ వ్యాధుల గురించి పశువైద్యాధికారులు మహేశ్వరరావు, పావనిలు అవగాహన కల్పించారు. ఈ శిబిరంలో 42 గేదెలకు గర్భకోశ వ్యాధుల పరీక్షలు నిర్వహించారు.పశుపోషకులకు మినరల్ మిక్చర్,మందులను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత నేత చిడిపోతు నరేంద్ర, నీటి సంఘం అధ్యక్షులు కక్కెర సుబ్బారావు, మార్కెట్ కమిటీ కార్యదర్శి సూర్య ప్రకాష్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ శాంతి, గ్రామ పార్టీ అధ్యక్షులు అమరనేని వినోద్, నాగ బాల, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉప్పుమాగులూరు లేగదూడల ప్రదర్శన




**బల్లికురవ, మార్చి 28, ప్రభాతవార్త**
ఆంధ్రప్రదేశ్ పశుగణాభివృద్ధి, పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో శనివారం లేగదూడల ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శనను డాక్టర్ ఆశా ప్రారంభించారు. పెయ్య దూడల ఉత్పత్తి పెంపుపై అన్నదాతలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మహేశ్వరరావు మాట్లాడుతూ రైతులకు పశువుల యొక్కలింగ నిర్ధారిత వీర్యం అందజేయడం వల్ల పెయ్యదూడలు మాత్రమే పుడతాయన్నారు. ఈ ఇంజక్షన్ 150 రూపాయలకు ప్రభుత్వం అందజేస్తుందని,ఈఅవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతులకు మినరల్ మిక్చర్, నట్టల నివారణ మందు, లివర్ టానిక్ ఉచితంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ దేవినేని నరేంద్ర,నీటి సంఘం అధ్యక్షులు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## కుర్రా వారి నూతన గృహ ప్రవేశ వేడుకకు హాజరైన దద్దాల



**పామూరు, మార్చి 28, ప్రభాతవార్త**
పామూరుమండలం గోపులపురంలో వైఎస్సార్‌సీపీ పట్టణ పంచాయతీ రాజ్ వింగ్ అధ్యక్షులు కుర్రా నాగరాజు యాదవ్ నూతన గృహ ప్రవేశ వేడుకకు శనివారం మండల పార్టీ నాయకులతో కలిసి కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు కుర్రా చిన్న కాశయ్య, నాగేశ్వరమ్మ, కుర్రా నాగూరు- జ్యోతిలకు ఆయన నూతన గృహ ప్రవేశం శుభాకాంక్షలు తెలియజేశారు. మీ సొంత ఇంట్లో ఆనందం, ఆరోగ్యం అష్టైశ్వర్యాలు వెల్లివిరియాలని కోరుకుంటూ, నూతన గృహంలో తలపెట్టిన అన్ని పనులలో విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గంగసాని హుస్సేన్‌రెడ్డి, చప్పిడి సుబ్బయ్య, కల్లూరి రామిరెడ్డి, మెడబలిమి గురవయ్య, గట్ల విజయభాస్కర్‌రెడ్డి, షేక్ చాంద్ భాషా, అంచూరి సత్యంరెడ్డి, కటికల వెంకటరత్నం, ఇరి కృష్ణారెడ్డి, షేక్ బారా షరీఫ్, చెనికల శ్రీనివాసులు, షేక్ నాయబ్ రసూల్, భూమిరెడ్డి వెంకటరెడ్డి, జొన్నలగడ్డ గోవిందయ్య, శ్రీరామ శ్రీనివాసులు, తుపాకు ఆంజనేయరెడ్డి, మిరియం రామారావు చౌదరి, మిరియం పరమేశ్వర చౌదరి, దిబ్బమడుగు శ్రీనివాసులు, గంగిరెడ్డి వెంకట్‌రెడ్డి, కోడూరి రామ సుబ్బారెడ్డి, ఎలిక అచ్చయ్య, దాసరి సత్యం, టైలర్ రసూల్, ఉడుముల మధుసూదన్‌రెడ్డి, మితికాల బాలకృష్ణ, పాలగుల్ల వెంకటరెడ్డి, తాతపూడి రాము, పోతుల రమేష్, జొన్నలగడ్డ ప్రహల్లాద, నాగి రసూల్, లక్ష్మణ్, కుర్ర చిరంజీవి, పాలేటి ప్రేమ్, రాచకొండ మహేంద్ర, చల్ల నారాయణ, పోలు మల్లికార్జున రెడ్డి, పాలపర్తి రమణయ్య, పాలపర్తి శీనయ్య, చన్నిబోయిన నాగరాజు, మెట్టెం నాగరాజు, దేగ పెద్ద మాలకొండయ్య, చల్లగొలుసు వెంకటేశ్వర్లు, బత్తుల మస్తాన్‌రెడ్డి, రాచకొండ మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## రవణమ్మ జ్ఞాపకార్థం అన్నదానం



**పామూరు, మార్చి 28, ప్రభాతవార్త**
పామూరు పట్టణంలో పోలీసు స్టేషన్ సమీపంలో రవణమ్మ మెమోరియల్ మల్లికార్జునరెడ్డి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో డాక్టర్ పి.మల్లికార్జునరెడ్డి తండ్రి జయరామిరెడ్డి,తన స్వర్గీయ భార్య రవణమ్మ జ్ఞాపకార్థం 14వ వారం శనివారం అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జయరామిరెడ్డి మాట్లాడుతూ తన భార్య రవణమ్మ సేవాభావాన్ని స్మరించుకుంటూ ప్రతి శనివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తోందన్నారు. తన కుమారుడు డాక్టర్‌గా సమాజానికి వైద్య సేవలు అందించడం గర్వకారణమని పేర్కొన్నారు. డాక్టర్ పి.మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ మాకు జీవితం ఇచ్చిన తల్లి రమణమ్మ పేరు సమాజంలో చిరస్థాయిగా నిలవాలంటే సేవా కార్యక్రమాలే మార్గం అన్నారు. వైద్య సేవలతో పాటు ఆకలితో ఉన్న వారికి అన్నం పెట్టడం గొప్ప పుణ్యం అన్నారు. ప్రతి శనివారం ఈ అన్నదానాన్ని నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు.

## క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడినా, నిర్వహించినా, ప్రోత్సహించినా కఠిన చర్యలు తప్పవు

**- జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు**



**ఒంగోలు, మార్చి 28, ప్రభాతవార్త ప్రతినిధి**
అమాయక ప్రజలను, యువతను లక్ష్యంగా చేసుకుని ఎక్కువగా డబ్బు సంపాదించవచ్చని ప్రలోభపెడుతూ క్రికెట్ బెట్టింగ్ నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు శనివారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. ఈరోజు నుంచి ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌లు ప్రారంభమవుతున్న నేపథ్యంలో, జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేసి విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తూ నిఘా ఉంచినట్లు తెలిపారు. యువత, విద్యార్థులు బెట్టింగ్ జోలికి వెళ్లకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. క్రికెట్ బెట్టింగ్ చట్టవిరుద్ధమని, ఇది ఆర్థికంగా మరియు సామాజికంగా జీవితాలను నాశనం చేస్తుందని, ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల పట్ల జాగ్రత్తగా ఉండాలని, అవి మోసపూరితంగా ఉండే అవకాశం ఉందని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. క్రికెట్ బెట్టింగ్ వల్ల కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయని పేర్కొన్నారు. వినోదం కోసం మాత్రమే క్రికెట్ మ్యాచ్‌లు చూడాలని, బెట్టింగ్ వైపు మొగ్గు చూపకూడదని సూచించారు. బెట్టింగ్ యాప్‌లలో బాల్‌టుబాల్ పందేలు వేసే అవకాశం ఉండటంతో, ఆకర్షణీయమైన ప్రకటనలను నమ్మి అత్యాశకు పోకుండా యువత జాగ్రత్తగా ఉండాలని, శ్రమించకుండా వచ్చే డబ్బు వెనుక అనేక నష్టాలు దాగి ఉంటాయని గుర్తుంచుకోవాలని సూచించారు. పిల్లలపై తల్లిదండ్రులు ప్రత్యేక నిఘా ఉంచాలని, యువత చదువుపై దృష్టి పెట్టాలని, తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చేలా ఉన్నతంగా జీవించాలని సూచించారు. బెట్టింగ్ కేసుల్లో ఇరుక్కొని జీవితాలను నాశనం చేసుకోకూడదని హెచ్చరించారు. అమాయకులను ఆసరాగా చేసుకుని ఎవరైనా డబ్బు ఆశ చూపించి క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడినా, నిర్వహించినా, ప్రోత్సహించినా ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. బెట్టింగ్ వెబ్‌సైట్లు, యాప్‌లపై నిఘా ఏర్పాటు చేసి, ఏపీ జూద చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.జిల్లాలో ఎక్కడైనా క్రికెట్ బెట్టింగ్ జరుగుతున్నట్లు తెలిసినా వెంటనే స్థానిక పోలీసులకు, డయల్ 112కు లేదా పోలీస్ వాట్సాప్ నెంబర్ 9121102266కు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

## ఘనంగా శ్రీరామ పట్టాభిషేకం.. చందనోత్సవం




**బల్లికురవ, మార్చి 28, ప్రభాతవార్త**
శ్రీరామనవమి పర్వదినం అనంతరం, చైత్రశుద్ధదశమినాడు,శనివారం పట్టాభిషేకం కార్యక్రమం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు.సీతారాముల కళ్యాణం అనంతరం రామయ్య అయోధ్యకు రాజై, పట్టాభిషేకం జరిగిన ఘట్టాన్ని స్మరించు కుంటూ మండలంలోని కొండాయపాలెం కోదండ రామాలయంలో, ఈ శుభ కార్యక్రాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు మారుతి నరేష్ మాట్లాడుతూ శ్రీరాముడి పరిపాలన దక్షతను, ధర్మసంస్థాపన గురించి భక్తులకు వివరించారు. 14 సంవత్సరాల అరణ్య వాసం, రావణాసురుడి వధ అనంతరం, అయోధ్యకు తిరిగి వచ్చి పట్టాభిషిక్తుడై, సింహాసనాన్ని అధిష్టించిన శుభదినం,ఈ పట్టాభిషేకాన్ని నిర్వహిస్తామన్నారు. పట్టాభిషేక ఘట్టంలోని ముఖ్య అంశాలను భక్తులకు వివరించారు. సీతారామ లక్ష్మణ సమేత కోదండ రామస్వామికి ఘనంగా చందనోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ పవిత్రమైన శుభదినాన్ని ధర్మరాజు దశమి అని కూడా పిలుస్తారని, ఈ వేడుకలను కనులారా చూసిన, విన్నా అఖండ ఐశ్వర్యం, శ్రీరాముని ఆశీస్సులు అందుతాయని వివరించారు. ఆలయ శాశ్వత ధర్మకర్త, ప్రముఖ పారిశ్రామిక వేత్త కక్కెర ఆంజనేయులు పర్యవేక్షణలో గ్రామస్తుల సహకారంతో, ఈ అపురూప ఘట్టం పరిపూర్ణమైంది.

## స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

**-రాయవరం స్వర్ణ గ్రామంలో విజయవంతం -జాయింట్ కలెక్టర్, ఆర్డీఓ సమక్షంలో ర్యాలీ**

**- చెత్త వర్గీకరణపై అవగాహన**



**మార్కాపురం, మార్చి 28,ప్రభాతవార్త**
మార్కాపురం రూరల్ మండలం రాయవరం స్వర్ణ గ్రామం పరిధిలో ఈరోజు స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్వర్ణ గ్రామం స్వర్ణ వార్డు అధికారిగా గౌలు బాలు నాయక్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మార్కాపురం జిల్లా జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు, రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీఓ)హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించి, ప్రతి ఇంటి వద్ద తడి చెత్త-పొడి చెత్త వేరు చేసి సేకరించే విధానంపై ప్రజలకు వివరించారు. అదనంగా, స్వచ్ఛత, పారిశుధ్యం, పర్యావరణ పరిరక్షణలో ప్రజల పాత్ర ఎంతో ముఖ్యమని అధికారులు వివరించారు. కార్యక్రమం ముగింపులో గ్రామ ప్రజలతో స్వచ్ఛ ఆంధ్ర లక్ష్య సాధనకు ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ బాలచెన్నయ్య, డిప్యూటీ ఎంపిడిఓ స్వర్ణలత, ఖాజా, సచివాలయం సిబ్బంది, అధికారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మార్కాపురం జిల్లా అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ

**- నూతన కలెక్టర్ విజయ సునీత వెల్లడి**




**మార్కాపురం,మార్చి 28,ప్రభాతవార్త**
నూతనంగా ఏర్పడిన మార్కాపురం జిల్లా అభివృద్ధికి సమగ్ర ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తామని నూతన కలెక్టర్ ఎం విజయ సునీత తెలిపారు. శనివారం మార్కాపురం కలెక్టరేట్‌లో ఆమె అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో అత్యంత ప్రాధాన్యమైన వెలుగొండ ప్రాజెక్టు పనులను వేగవంతం చేసి రైతులకు నీరు అందించే దిశగా ప్రత్యేక చర్యలు చేపడతామని చెప్పారు. మార్కాపురం ప్రాంతాన్ని హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని వెల్లడించారు. జిల్లాలో ఉన్న రెవెన్యూ సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని వాటి పరిష్కారానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అన్ని శాఖల సమన్వయంతో ప్రజలకు అందుబాటులో ఉంటూ జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. అంతకుముందు ఆమె మార్కాపురంలోని చెన్నకేశవ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్‌కు వచ్చిన ఆమెకు జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు స్వాగతం పలికారు. జిల్లాలోని వివిధ శాఖల అధికారులు పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. తరువాత జాయింట్ కలెక్టర్‌తో కలిసి నూతన కలెక్టరేట్ భవనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గనుల శాఖ ఏడి రవికుమార్, డిఎంహెచ్ఓ వాణిశ్రీ, వ్యవసాయ శాఖ ఇన్‌చార్జి జేడీ బాలాజీ నాయక్, మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు డైరెక్టర్ జన్నెమ్మ, సాంఘిక సంక్షేమ శాఖ డిడి లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బస్సు ప్రమాద బాధితులను పరామర్శించిన కలెక్టర్ విజయ సునీత

**- జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారికి భరోసా**

**- పూర్తి కోలుకున్న తరువాతే డిశ్చార్జ్ అవ్వాలని సూచన**




**మార్కాపురం, మార్చి 28,ప్రభాతవార్త**
రాయవరం వద్ద జరిగిన బస్సు ప్రమాదంలో గాయపడిన బాధితులను జిల్లా నూతన కలెక్టర్ ఎం. విజయ సునీత శనివారం రాత్రి పరామర్శించారు. మార్కాపురం జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను కలిసి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వైద్యం అందుతున్న తీరును రోగులను అడిగి తెలుసుకున్న కలెక్టర్, ధైర్యంగా ఉండాలని, పూర్తిగా కోలుకున్న తరువాతే ఆస్పత్రి నుంచి వెళ్లాలని వారికి భరోసా కల్పించారు. చిన్న చిన్న గాయాలతో ఇప్పటికే డిశ్చార్జ్ అయిన వారి యోగక్షేమాలను కూడా తెలుసుకోవాలని వైద్యాధికారులను ఆదేశించారు.అలాగే, ఇంటికి వెళ్లిన బాధితులకు కూడా అవసరమైన వైద్య సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు,డిఎంహెచ్వో వాణిశ్రీ, జిల్లా మలేరియా అధికారి రాహుల్ మరియు ఇతర ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## విశ్వభారతి పాఠశాలలో ఘనంగా స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం




**గిద్దలూరు, మార్చి 28 ,ప్రభాతవార్త**
గిద్దలూరు పట్టణంలోని స్థానిక విశ్వభారతి పాఠశాలలో స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ రమణబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం విద్యార్థుల్లో పరిశుభ్రతపై చైతన్యం పెంపొందించే లక్ష్యంతో ఏర్పాటు చేయబడింది. ఉదయం పాఠశాల అసెంబ్లీలో కమిషనర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మన ఇల్లు ఎంత జాగ్రత్తగా, పరిశుభ్రంగా ఉంచుకుంటామో, అదే విధంగా మన గ్రామం, పట్టణం మరియు పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. తడి చెత్త మరియు పొడి చెత్తను వేరు చేయడం ద్వారా రీసైక్లింగ్ ప్రక్రియ సులభమవుతుందని వివరించారు. ప్రతిరోజూ చెత్త బండికి ఇంటి వద్ద నుంచే సరైన విధంగా చెత్త అందజేయాలని సూచించారు. పరిశుభ్రతపై అవగాహన చిన్నప్పటి నుంచే అలవాటు అయితే భవిష్యత్తులో స్వచ్ఛమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని కమిషనర్ తెలిపారు. విద్యార్థులు తమ కుటుంబ సభ్యులకు మరియు పొరుగువారికి కూడా ఈ సందేశాన్ని చేర్చాలని కోరారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బండారు ఆదిలక్ష్మి గారు మాట్లాడుతూ ఇలాంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థుల్లో సామాజిక బాధ్యతను పెంపొందిస్తాయని అన్నారు. క్లీన్ గిద్దలూరు – గ్రీన్ గిద్దలూరు" సాధనలో ప్రతి విద్యార్థి చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. పాఠశాల స్థాయి నుంచే చెత్త వర్గీకరణపై ప్రత్యేక అవగాహన తరగతులు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమం చివరగా కమిషనర్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బందితో కలిసి స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ సానిటరీ సిబ్బంది, మున్సిపల్ వర్కర్లు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళా భక్తులకు ఘన సన్మానం

**మార్కాపురం టౌన్, మార్చి 28, ప్రభాతవార్త**
శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ఆమలక లక్ష్మీనారాయణ స్వామి దేవాలయం జవహర్ నగర్ కాలనీ మార్కాపురం నందు చైత్ర శుద్ధ పాడ్యమి నుండి నవమి వరకు తొమ్మిది రోజులు ప్రబంధ పారాయణం నిర్వహించిన 50 మంది మహిళా భక్తులకు ముగింపు రోజైన శనివారం బహుమతులు అందజేసి ఘనంగా సత్కరించినట్లు ఆలయ కమిటీ సభ్యులు గౌరవ అధ్యక్షులు డాక్టర్ డివి కృష్ణారెడ్డి అధ్యక్షురాలు గోళ్ళ వరలక్ష్మి ప్రధాన కార్యదర్శి గంగిరెడ్డి వెంకట్రెడ్డి గౌరవ సలహాదారు ఏరువ సత్యనారాయణ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ శాంతి సంకల్పంగా ఈ పారాయణం నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం తీర్థప్రసాదాలు పంచిపెట్టారు.




## బ్రహ్మోత్సవాల విజయవంతానికి సమిష్టిగా కృషి చేయాలి

**- భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చూడాలి**

**- డాక్యుమెంటరీ, పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో దేవాదాయ శాఖ మంత్రి ఆనం**




**రాచర్ల, మార్చి 28, ప్రభాతవార్త :**
శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి వారి బ్రహ్మోత్సవాలు విజయవంతం చేసేందుకు నాయకులు, అన్ని శాఖల అధికారులు సమిష్టిగా కషిచేయాలని రాష్ట్ర దేవదాయ ధర్మదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. ఏప్రిల్ 2నుండి ప్రారంభమయ్యే శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి, మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, దేవదాయ ధర్మదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ పానకాలరావు, కార్యనిర్వాహణాధికారి మల్లవరపు నాగయ్యలు శనివారం తాడేపల్లిలోని మంత్రి క్యాంపు కార్యాలయం లో మంత్రిని కలిసి బ్రహ్మోత్సవాలకు రావాలని ఆహ్వానం పలికారు. ముందుగా ఆలయ చరిత్ర విశిష్టత ప్రతిబింబించే డాక్యుమెంటరీ, పోస్టర్‌ను వారు మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, గొట్టిపాటి రవికుమార్‌చే ఆవిష్కరింపజేశారు. ఈ సందర్భంగా మంత్రి రామ నారాయణ రెడ్డి మాట్లాడుతూ రంగస్వామి ఆలయం అత్యంత విశిష్టత కలిగి ఉందని రంగస్వామి అక్కడ స్వయంభుగా వెలిసి భక్తులకు విశేషమైన అనుగ్రహాన్ని కల్పిస్తున్నారన్నారు. ప్రతి శనివారం మాత్రమే భక్తులకు దర్శనమిచ్చే స్వామి రంగస్వామి అని అలాంటి పుణ్యక్షేత్రం రంగస్వామి క్షేత్రం అన్నారు ఆలయ వైభవం సంప్రదాయాలు విశేషాలు ప్రజలకు విస్తృతంగా తెలిసే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఎమ్మెల్యేలు దేవస్థానం అధికారుల కోరిక మేరకు బ్రహ్మోత్సవాలకు హాజరయ్యేందుకు ప్రయత్నిస్తానని, అదేవిధంగా ఆలయ అభివృద్ధికి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వపరంగా సంపూర్ణ సహకారం అందిస్తామని ఈ సందర్భంగా ఆయన వారికి తెలిపారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి



**రాచర్ల, మార్చి 28 ప్రభాతవార్త**
పాఠశాలల్లో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం మంచి రుచికరంగా ఉండేలా చూడాలని మండల ఎంపీడీవో ఎస్ వెంకటరామిరెడ్డి అన్నారు. రాచర్ల పేట పాఠశాలలో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనాన్ని ఆయన తనిఖీ చేశారు.మెనూ ప్రకారం భోజనాన్ని తప్పకుండా అందించాలన్నారు. తనిఖీ అనంతరం సిబ్బంది సహకారంతో పారిశుద్ధ్య కార్యక్రమాలు పరిశీలించి పారిశుధ్యం పై సిబ్బందికి పలు సూచనలు చేసి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పన్నుల వసూలు విషయంలో పాలకవీడు అనంపల్లి, చోళ్లవీడు, ఆకవీడు పంచాయతీలు ఆశించిన స్థాయిలో ప్రగతి లేదని తక్షణమే సిబ్బంది స్పందించి ప్రగతి సాధించాలన్నారు. ఆయన వెంట డిప్యూటీ ఎంపీడీవోలు వెంకటేష్ ఓవికేఎస్ కుమార్, పిఎస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో బోల్తా - ఇరువురికి గాయాలు

**రాచర్ల, మార్చి 28 ,ప్రభాతవార్త**
కూలీల ఆటో బోల్తా పడి ఇరువురికి గాయాలైన సంఘటన మండలంలోని అనుమలవీడు ఎస్సీ పాలెం వద్ద శనివారం జరిగింది. గ్రామానికి చెందిన దాదాపు 20 మంది కూలీలు మొక్కజొన్న కండెలు కోసేందుకు అనుములవీడు నుండి అనుములపల్లి గ్రామానికి వెళ్లి పని ముగించుకుని తిరిగి వస్తున్న క్రమంలో అనుమలవీడు ఎస్సీ పాలెం వద్ద ఆటో ప్రమాదవశాత్తు బోల్తాపడడంతో బొద్దు రాజశేఖర్ బొద్దు సన్నీ అను ఇరువురికి గాయాలయ్యాయి. శేఖర్ చెయ్యి ఫ్రాక్చర్ కాగా సన్నీ ముఖానికి స్వల్ప గాయాలయ్యాయి. మిగతా కూలీలకు ఎలాంటి ప్రమాదం వాటిల్ల లేదు.

## డిఎన్ఏ ప్రకారం మృతదేహాల అప్పగింత



**మార్కాపురం, మార్చి 28, ప్రభాతవార్త**
మార్కాపురం మండలం రాయవరం పలకల క్వారీ వద్ద జరిగిన ఘోర బస్సు-టిప్పర్ ప్రమాదంలో మృతిచెందిన వారి మృతదేహాలను అధికారులు డిఎన్ఏ రిపోర్టు ఆధారంగా వారి బంధువులకు అప్పగించారు.డిఎన్ఏ పరీక్షల ద్వారా మృతుల గుర్తింపును నిర్ధారించిన అనంతరం, జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు, డిఆర్ఓ ఓబులేసు, డిఎంహెచ్వో వాణిశ్రీ, డి.ఎస్.పి నాగరాజు ఆధ్వర్యంలో ఈ ప్రక్రియ నిర్వహించారు.ప్రమాద తీవ్రత కారణంగా మృతదేహాలు గుర్తుపట్టలేని స్థితిలో ఉండడంతో, డిఎన్ఏ పరీక్షలు నిర్వహించి, సరైన బంధువులను గుర్తించి మృతదేహాలను అప్పగించినట్లు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. అధికారులు వారికి అవసరమైన సహాయాన్ని అందిస్తున్నట్లు వెల్లడించారు.

## సీఆర్పీ యూసప్ మృతికి నివాళి



**మార్టూరు, మార్చి 28, ప్రభాతవార్త**
యద్దనపూడి మండలంలో సమగ్ర శిక్షలో గత 12 సంవత్సరాల నుండి సీఆర్పీగా పని చేస్తున్న ఎస్‌కే యూసఫ్ గత రాత్రి అనారోగ్యంతో మరణించడం జరిగింది. గత కొంత కాలం నుండి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ అనారోగ్యం పాలైనటువంటి యూసఫ్ అంత్యక్రియలు శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా సమగ్ర శిక్ష కార్యాలయం నుండి మట్టి ఖర్చుల నిమిత్తం రూ.15వేలు, యూనియన్ తరుపు నుంచి రూ.10వేలు, టీచర్స్ విభాగం నుండి కొంత తక్షణ సాయం కింద అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సమగ్ర శిక్ష కార్యాలయ ప్రతినిధులు ఎఫ్ఏఓ సైదావలి, ఏఎంఓ మోజెస్, సీఆర్పీ యూనియన్ జిల్లా అధ్యక్షులు గద్దె రమేష్, ఉపాసి సాయి కుమార్, డిప్యూటీ డీఈఓ జి.గంగాధర్ ఎంఈఓ సుబ్రహ్మణ్యం, మండలంలోని పలువురు ఉపాధ్యాయులు పాల్గొని నివాళులర్పించారు.

## ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల తనిఖీలు



**కంభం, మార్చి 28 ప్రభాతవార్త**
మార్కాపురం జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు మార్కాపురం డిఎస్పి నాగరాజు ఆధ్వర్యంలో కంభం సిఐ మల్లికార్జున, ఎస్ఐ శివ కృష్ణారెడ్డిలు గురువారం రాత్రి 11 గంటల నుంచి ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులను తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విజయవాడ, హైదరాబాద్ వెళ్లే 20 పైగా ప్రైవేటు బస్సులను తనిఖీ చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించడమే కాకుండా బస్సుల్లో రక్షణ పరికరాలను తనిఖీ చేశారు. ఎమర్జెన్సీ విండోస్ సకాలంలో తెర్చుకునే విధంగా ఉండాలని బస్సు డ్రైవర్లకు సిఐ తెలిపారు. అలాగే బస్సులో ఫైర్ సేఫ్టీ,ఫిట్నెస్ తదితర అంశాలపై డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు.

## రంగనాయకస్వామివారి దర్శనానికి పోటెత్తిన భక్తులు



**రాచర్ల, మార్చి 28, ప్రభాతవార్త**
మండలంలోని జె పి చెరువు గ్రామ సమీపం అటవీ ప్రాంతంలో గల శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి దేవస్థానంలో శనివారం ప్రత్యేక పూజల సందర్భంగా స్వామివారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. ఆలయంలో ప్రతి శనివారం ప్రత్యేక పూజలు జరుగుతాయి అందులో భాగంగా ఈ శనివారం కూడా పూజ కార్యక్రమాలు జరిగాయి భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ఇన్స్పెక్టర్ చైతన్య, చైర్మన్ నరసింహులు దర్శనానికి అవసరమైన వసతులు భక్తులకు కల్పించారు. ఈ సందర్భంగా ఆలయంలోని శ్రీ కృష్ణదేవరాయ కాపు బలిజ, శ్రీ గోపాలకృష్ణ యాదవ సత్రాల్లో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు ఆయాసత్రాల నిర్వాహకులు కన్నసాని గోపాల్ రావు, తోట చంద్రయ్య, బొల్లవరం ఆదినారాయణ మేకల తిరుపాల్ యాదవ్ తెలిపారు.

## పశువుల యజమానులకు చెక్కుల అందజేత



**మార్కాపురం టౌన్, మార్చి 28, ప్రభాతవార్త**
డిప్యూటీ డైరెక్టర్,ప్రాజెక్టటైగర్, మార్కపురం వారి ఆదేశాల ప్రకారం,అటవీశాఖ ఆధ్వర్యం లో అడవి జంతువుల దాడిలో చనిపోయిన పశువుల తాలూకు యజమానులకు నష్టపరిహారం కింద చెక్కులు పంపిణీ చేసినట్లు ఎఫ్ఆర్ఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కాపుర్, డిడి ఆఫీస్ ఏఓ, మార్కపురం రేంజ్ సిబ్బంది, గొట్టిపడియ మరియు మాగుటూరు తండా గ్రామస్థులు పాల్గొనడమైనది.

7_7.qxd 3/28/2026 11:46 PM Page 1



# ఎల్‌ఈడీ దీపాలు ప్రమాదకరం

**- ఆటోలకు ఏర్పాటు చేసిన ఎల్‌ఈడీ దీపాలను తొలగిస్తున్న ఎస్సై మాధవరావు**



**హనుమంతునిపాడు, మార్చి 28, ప్రభాతవార్త**

వాహనాలకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఎల్‌ఈడీ దీపాలతో ప్రమాదకరమని హనుమంతునిపాడు ఎస్సై కే.మాధవరావు తెలిపారు.శనివారం విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా ఉన్నత అధికారుల సూచనల మేరకు వేములపాడు రోడ్డులో వాహన తనిఖీలు నిర్వహించి ఆటోలకు ఏర్పాటు చేసిన ఎల్‌ఈడీ దీపాలను తొలగించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎల్‌ఈడీ దీపాల వలన, ఎదురు వచ్చే వాహనాలు ఇబ్బందులకు గురికావడమే కాకుండా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. వాహనాలు కొనుగోలు చేసే సమయంలో వచ్చే దీపాలు తప్ప,తదనంగా ఏర్పాటు చేసుకోవడం నిబంధనలకు విరుద్ధమన్నారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎలక్ట్రికల్ స్కూటర్ షోరూమ్ ప్రారంభించిన ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్





**యర్రగొండపాలెం, మార్చి 28, ప్రభాతవార్త**

యర్రగొండపాలెం పట్టణంలోని వినుకొండ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ బాలాజీమోటార్స్ వారి నూతన ఎలక్ట్రికల్ షోరూమ్‌ను ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించారు. ముందుగా యర్రగొండపాలెం ముస్లిం మైనార్టీ నాయకులు జబివుల్లా ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆ షోరూమ్‌లో మొదటిగా ఎల్కక్ట్రికల్ బైకును కొనుగోలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ షోరూం వారికి శుభాకాంక్షలు తెలిపారు. అక్కడి నుంచి పుల్లలచెరువు మండలం కవలకుంట్లకు చెందిన వైసీపీ గ్రామ స్థాయి నాయకుడు నరాల రమణారెడ్డిని పరామర్శించారు. ఇటీవల ఆయన ప్రమాదవశాత్తు పాము కాటుకి గురై యర్రగొండపాలెం పట్టణంలోని రవీంద్ర ఉదయ్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. ఆయనతో పాటు మండల పార్టీ అధ్యక్షులు ఏకుల ముసాలారెడ్డి, జిల్లా పార్టీ నాయకులు ఒంగోలు మూర్తిరెడ్డి, చెన్నంపల్లి సర్పంచ్ తమ్మినేని సత్యనారాయణరెడ్డి, ఎస్టీ నాయకులు, ఆముల్ నాయక్ ఉన్నారు.

# అప్పుడో ఇప్పుడో ఎప్పుడో బిగించిన పరివర్తికాలు




**యర్రగొండపాలెం, మార్చి 28, ప్రభాతవార్త**

భారత వాతావరణ శాఖకు సంబంధించిన పరివర్తికాలు యర్రగొండపాలెం తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేయబడిన విషయం తెలిసిందే. భారత ప్రభుత్వ భూ విజ్ఞాన మంత్రిత్వ శాఖ పరిధిలో ఉండే ఓ విభాగపు పరివర్తక సూచిక ఇది వాతావరణ సూచనలు, తుఫాన్ హెచ్చరికలు, భూకంప అంచనాలు, వ్యవసాయ- వాతావరణ సేవలను అందించేందుకు ఏర్పాటు చేయబడినట్లు తెలుస్తుంది. అయితే ఇక్కడి ఈ వాతావరణ సూచిక పరిసరాలు ఉండే ప్రదేశం భయానకంగా తయారయ్యాయి. వాతావరణ సూచిక ఫెన్సింగ్ చుట్టు చిలకంప అల్లుకుని అక్కడ ఓ వాతావరణ సూచిక యంత్ర పరికరాలకు సంబంధించిన గది ఉంది అనే విషయమే ఎవరికి తెలియని పరిస్థితి ఉంది. అయితే తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఉన్నప్పటికి ఆలనా పాలనా చూసే వారు లేక కంచె చుట్టు చిల్లకంప అల్లుకు పోయి దట్టమైన చిల్లచెట్ల పొదల మధ్య వాతావరణ సూచిక యంత్రం మిగిలిపోయింది. అక్కడి పరిస్థితులను గమనిస్తే సంబంధిత అధికారుల పర్యవేక్షణ కొరవడిన కారణంగా వాతావరణ పరికర యంత్రాలు మూలన పడి పోయినట్లుగా కనపడుతున్నాయి. అక్కడ ఓ వాతావరణ పరీక్ష కేంద్రం ఉందనే సంగతి మూత్రవిసర్జనకు వెళ్ళిన వారికి మాత్రమే లభిస్తుంది. ఇది వాడకంలో ఉందా లేదా అనే సంగతి కూడా ఎవరు చెప్పలేకపోతున్నారు. కాలానుగుణంగా వాతావరణాన్ని అంచనాలు వేసే ఇలాంటి యంత్ర పరికరాలను వదిలేయకుండగా వాడకంలోకి తెచ్చి వాతావరణం అంచనాలను ప్రజలకు తెలియపరిచే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

# చిన్నారులు విద్యాబుద్ధులతో అభివృద్ధి చెందాలి

**- అంగన్‌వాడీ కార్యకర్త హెప్సీబా**



**పుల్లలచెరువు, మార్చి 28, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన పుల్లలచెరువులో ఎస్సీ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారుల విద్యాభివృద్ధి ప్రధాన లక్ష్యంగా అంగన్‌వాడీ కేంద్రం ఎస్సీ-2 ఆధ్వర్యంలో ఈసీసీఈడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం గ్రామంలో విద్య పట్ల అవగాహన పెంపొందించడంలో కీలక పాత్ర పోషించింది. 3 నుంచి 5 సంవత్సరాల వయస్సు గల చిన్నారులు విద్యా సంవత్సరాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రత్యేకంగా ఈ వేడుకలను నిర్వహించారు. చిన్నారుల మానసిక, శారీరక అభివృద్ధికి ప్రాథమిక విద్య ఎంత ముఖ్యమో తెలియజేస్తూ గ్రామస్తుల సమక్షంలో ఉత్సాహభరిత వాతావరణంలో కార్యక్రమాలు కొనసాగాయి. చిన్నారులు పాటలు, ఆటలు, వినోదాత్మక కార్యక్రమాలతో సందడి చేసి అందరిని ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పుల్లలచెరువు ఆదర్శ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు వేముల కోటేశ్వరరావును ముఖ్య అతిథిగా ఆహ్వానించారు. ఆయన చేతుల మీదుగా 5 సంవత్సరాలు పూర్తయిన చిన్నారుల నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న చిన్నారుల తల్లిదండ్రులను ప్రత్యేకంగా ఆహ్వానించి,తమ పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాల్లో నమోదు చేయించుకోవాలని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కార్యకర్త హెప్సిబా మాట్లాడుతూ గ్రామంలో విద్యాభివృద్ధి సాధనకు ఇది ముఖ్యమైన అడుగని ఆమె అన్నారు. ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్‌ను భాగంగా తీసుకొని, ప్రతి చిన్నారికి ప్రాథమిక విద్య అందేలా చర్యలు తీసుకోవాలని అంగన్‌వాడీ సిబ్బంది కృషి చేశారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులకు పిల్లల పోషణ, ఆరోగ్య సంరక్షణ, విద్యా పట్ల బాధ్యతలపై అవగాహన కల్పించారు. చిన్నారుల భవిష్యత్తు బాగుండాలంటే ప్రారంభ దశ నుంచే సరైన దిశలో విద్య అందించాల్సిన అవసరం ఉందని వివరించారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామంలోని తల్లిదండ్రులు పాల్గొని తమ పిల్లల విద్యపై ఆసక్తి చూపించారు. చిన్నారుల భవిష్యత్తు కోసం ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని గ్రామ పెద్దలు అభిప్రాయపడ్డారు.

# చిత్తూరు ఎమ్మెల్యేతో ఆకుపాటి



**పామూరు, మార్చి 28, ప్రభాతవార్త**

చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్‌తో ఉమ్మడి ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు డాక్టర్ ఆకుపాటి వెంకటేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. గత ఎన్నికల సమయంలో కాపు జేఏసీ తరుపున చిత్తూరు జిల్లాలో ప్రచారం నిర్వహించిన విషయాలను సుదీర్ఘంగా చర్చించుకున్నారు. రానున్న ఎన్నికల్లో ఘన విజయం సాధించి మంత్రి పదవి సాధించాలని ఆకుపాటి ఆకాంక్షించారు.

# ప్రతి నెల ప్రభుత్వం నిర్ధేశించిన మద్యం అమ్మకాలను దుకాణదారులు భారీగా పెంచాలి




**యర్రగొండపాలెం, మార్చి 28, ప్రభాతవార్త**

లైసెన్సు మద్యం దుకాణ దారులు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ కమీషనర్ కే.విజయ అన్నారు. యర్రగొండపాలెం పట్టణం చెంచు పాముల కాలనీలోని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని త్రిపురాంతకం, పుల్లలచెరువు, యర్రగొండపాలెం మండలాల ప్రభుత్వ లైసెన్సు మద్యం దుకాణాల యజమానులతో శనివారం ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి నెల ప్రభుత్వం నిర్ధేశించిన మద్యం విక్రయాలు జరిగేలా దుకాణాల యజమానులు దృష్టి పెట్టాలని సూచించారు. మద్యం విక్రయాలలో పారదర్శకత పాటించాలని అన్నారు. మద్యం అక్రమంగా విక్రమించిన, అధిక ధరలకు అమ్మిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం స్టేషన్ పరిధిలో నమోదైన వివిధ రకాల కేసుల పురోగతిపై సమీక్షించారు. కేసులు పెండింగ్ లేకుండా చూడాలని సూచించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ సూపరింటెండెంట్ జనార్ధన్, సీఐ సీహెచ్ శ్రీనివాసులు, ఎస్సై, సిబ్బంది, లైసెన్సు మద్యం దుకాణాల యజమానులు పాల్గొన్నారు.

# ప్రకృతి శిక్షణ శిబిరం ద్వారా విద్యార్థుల్లో పర్యావరణ చైతన్యం పెంపు




**పెద్దదోర్నాల, మార్చి 28 ప్రభాతవార్త**

పెద్దదోర్నాల జంగిల్ పార్కులో నిర్వహించిన క్రమశిక్షణ శిబిరంలో విద్యార్థుల్లో అవగాహన పెంచడంలో కీలక పాత్ర పోషించింది. విద్యార్థుల్లో పర్యావరణంపై ప్రేమ, బాధ్యతలు పెంపొందించేందుకు నేషనల్ గ్రీన్ కోర్(ఎన్జీసీ) ఆధ్వర్యంలో ప్రకృతి శిక్షణా శిబిరం విజయవంతంగా నిర్వహించారు. పెద్ద దోర్నాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల, నేషనల్ గ్రీన్ కోర్ రాష్ట్ర సంచాలకులు పి.స్రవంతి, జిల్లా విద్యాశాఖ అధికారిణి సీవీ రేణుకల ఆదేశాల మేరకు జంగిల్ పార్కులో ప్రకృతి శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ, జీవ వైవిధ్యం అడవుల సంరక్షణ, నీటి వనరుల పరిరక్షణ వంటి అంశాలపై విద్యార్థులకు వివరించారు. ప్లాస్టిక్ వలన జరిగే నష్టాలను తెలియజేస్తూ పర్యావరణానికి అనుకూలమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. విద్యార్థులకు చెట్లు నాటడం, వృక్ష సంరక్షణ, పర్యావరణ శుభ్రతపై ప్రాక్టికల్ శిక్షణ కూడా అందించారు. ప్రకృతితో మమేకమై జీవించడం వలన కలిగే ప్రయోజనాలను వివరిస్తూ ప్రతి విద్యార్థి ఒక చెట్టు నాటాలని పిలుపునిచ్చారు. ప్రకృతిలోని వైవిధ్యాన్ని ప్రత్యక్షంగా పరిశీలించడం ద్వారా కొత్త విషయాలను సులభంగా నేర్చుకుంటారని జిల్లా నేషనల్ ్రీన్ కోర్ సమన్వయకర్త పవని భాను చంద్రముఖి తెలిపారు. ప్రకృతి సంరక్షణపై తమ బాధ్యతను విద్యార్థులు గుర్తించారని క్లస్టర్ కోఆర్డినేటర్ ఒద్దుల రాజశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి హెడ్‌మాస్టర్ సురభి, అనసూయదేవి, ఉపాధ్యాయులు వి.నాగమూర్తి, షేక్ రహమత్, వ్యాయామ ఉపాధ్యాయులు హెచ్ రామ నాయక్, కే.ఆవులయ్య, కే.మీర నాయక్, ఎనిమిదవ తరగతి విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సంద్భంగా నిర్వహించిన పోటీలలో విజేత విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు.

# కొనకనమిట్లలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర



**కొనకనమిట్ల, మార్చి 28, ప్రభాతవార్త**

కొనకనమిట్ల మండల పరిషత్ కార్యాలయం నందు మండల పరిషత్ అభివృద్ధి అధికారి డి.ఈశ్వరమ్మ ఆధ్వర్యంలో స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిశుభ్రతకు మొదటి ప్రాధాన్యత ఉంటుందని, ప్రజల ఆరోగ్యం వ్యక్తిగత, గ్రామ పరిశుభ్రతపైనే ఆధారపడి ఉందన్నారు. ఇండ్లలో నుంచి వచ్చే చెత్తను శాస్త్రీయంగా వేరు చేసి పంచాయతీ సిబ్బందికి అందించి వ్యక్తిగతంగా, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం మన అందరి బాధ్యత అని సూచించారు. వ్యర్థాలను నూరు శాతం మూలంలోనే వేరు చేయాలి. చెత్త వేయడం, మిక్స్ చేసిన వ్యర్థాల పారవేయడం పూర్తిగా నిలిపివేయాలని, పర్యావరణానికి అనుకూలమైన ప్రత్యామ్నాయాలు ఉపయోగించడం, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ తగ్గించడం, గ్రామ పంచాయతీ పరిధిలో పరిశుభ్రత, ప్రజా రోగ్యం, ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో పారిశుధ్య పనులు,గ్రామంలోని అన్ని వీధులను పరిశుభ్రంగా ఉంచాలని, ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించాలని, గుడ్డ సంచులను వాడాలని, ప్రజలకు విధిగా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మురళికృష్ణ, ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.శ్రీదేవి, ఎంపీటీసీ సభ్యులు మండల ప్రజా పరిషత్ పరిపాణాధికారి కే.శ్రీనివాస్‌రెడ్డి, ఏపీవో కే.బుల్లైనరావు, ఎంవీబీ రామ్‌జీ, సిబ్బంది వెలుగు ఏపీఎం బి.సుధాకరరావు, వెలుగు ఆఫీసు సిబ్బంది మండల అధికారులు పాల్గొన్నారు.

# సచివాలయ సిబ్బందికి మెమోలు

**కందుకూరు మార్చి 28, ప్రభాతవార్త**

కందుకూరు మండలంలోని ఓగూరు సచివాలయంలోని పలువురు సిబ్బంది విధినిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలతో ఇటీవల పలువురు గ్రామస్తులు సచివాలయంకు తాళాలు వేసిన విషయం పాఠకులకు విధితమే. ఈ విషయమై సచివాలయ సిబ్బంది మహిళాపోలీస్, వెల్ఫేర్ అసిస్టెంటులకు మెమోలు జారీచేశారు.తమపై క్రమశిక్షణాచర్యలు ఎందుకు తీసుకోకూడదో తెలియచేయాలని అధికారులు మెమోలో పేర్కొన్నారు. ఈ విషయమై తనను కలిసిన పాత్రికేయులతో ఎంపీడీవో రత్నజ్యోతి మాట్లాడుతూ సంబందిత సిబ్బందికి మెమోలు జారీ చేశామన్నారు.

# టీఆర్‌ఆర్‌కాలేజీలో స్వచ్ఛాంధ్ర కార్యక్రమం



**కందుకూరు మార్చి 26, ప్రభాతవార్త**

జీరో వేస్ట్ క్యాంపస్ దిశగా కళాశాల అడుగులు

టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు.ఇందులో బాగంగా ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రవి కుమార్ విద్యార్థులకు జీరో వేస్ట్ క్యాంపస్ అనే అంశంపై అవగాహన నిమిత్తం పలు సూచనలు అందించారు.వ్యర్థాలను కలపకుండా తడి,పొడి చెత్తను వేరువేరుగా ఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి స్టీల్ బాటిల్స్ వాడడం, గుడ్డ సంచులు వినియోగించాలని సూచించారు.క్యాంటీన్,హాస్టల్‌కు చెందిన ఆహార వ్యర్థాలను వర్మీ కంపోస్ట్ యూనిట్‌లో వేయాలన్నారు. తద్వారా తయారయ్యే కంపోస్టును కళాశాల తోటలు మరియు మొక్కల పెంపకం కోసం వినియోగించాలన్నారు.అనంతరం కశాశాల ఆవరణలో జాతీయసేవాపథకం విద్యార్థులు క్లీన్ అండ్ గ్రీన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నరేంద్ర ఏడుకొండలు ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ పి.రాజగోపాల్‌బాబు, అకడమిక్ కో ఆర్డినేటర్ డాక్టర్ ఎన్ వి శ్రీహరి, వృక్ష శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ ఎన్.తిరుపతి స్వామి తెలుగు అధ్యాపకులు డాక్టర్ కె.సుజాత, కంప్యూటర్ సైన్స్ అధ్యాపకులు డాక్టర్ జె .హనుమంతరావు చరిత్ర అధ్యాపకులు డాక్టర్ డి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్గీయ కంపరాజు మృతి తీరనిలోటు

**- వైసీపీ అధికార ప్రతినిధి లాయర్ కిషోర్**



**కందుకూరు మార్చి 28, ప్రభాతవార్త**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కల్చరల్ వింగ్ జిల్లా అధ్యక్షులు స్వర్గీయ కంపరాజు సాంబశివరాజు మృతి తమకు తీరని లోటని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి అడ్వకేట్ ముప్పవరపు కిషోర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఆయన అకాలమరణం పట్ల తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు.గుడ్లూరు మండలంలో సీనియర్ నాయకుడుగా పార్టీ కార్యక్రమాల్లో మృతుడు కంపరాజు చురుకుగా పనిచేసే వారన్నారు.పొట్లూరు గ్రామంలో, గుడ్లూరు మండలంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మృతుడు ఉన్నతమైన సేవలు అందించినట్లు లాయర్ కిషోర్ పేర్కొన్నారు.ఆయన మరణం కుటుంబంతోపాటుగా వైఎస్సార్ కుటుంబాన్నికి కూడా ఎంతో బాధను మిగిలించిందన్నారు.

# మాలకొండ ఆదాయం రూ.7.7 లక్షలు



**కందుకూరు మార్చి 28, ప్రభాతవార్త**

వలేటివారిపాలెం మండలంలోని మాలకొండ నందలి శ్రీమాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామివారిని శనివారం పలువురు భక్తులు దర్శించి పూజాకార్యక్రమాలు నిర్వహించారు. మొక్కుబడులు చెల్లించారు.పొంగళ్లు పొంగించారు. తలనీలాలు తీయించు కున్నారు.వీరందరికి ఉచిత అన్నప్రసాదాలు అందించారు.ఆలయ కమీషనర్ చంద్రశేఖర్,ఆలయ సూపరింటెండెంటు కె.ప్రసాద్‌లు పర్యవేక్షించారు. తద్వారా స్వామివారికి రూ.7,73,716లమేర ఆదాయం సమకూరింది.ఆలయ ప్రధాన అర్చకులు గౌరీభక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు.భక్తుల సందర్శనతో స్వామివారికి అష్టోత్తర పూజల వలన రూ.9,000లు,కుంకుమార్చన పూజల ద్వారా రూ.21,040లు,వివాహాల నిర్వహణ వలన రూ.2,000లు,తలనీలాలు టిక్కెట్లు వలన రూ.28,,900లు,వాహనపూజలవలన రూ.4,360లు, ప్రత్యేకదర్శనం రూ.2,79,800లు, స్థలపురాణం పుస్తకముల అమ్మకం వలన రూ.500లు, రూముల అద్దెలురూ.20,860లు,కవర్లు అమ్మకంవలన రూ.7,500లు,అన్నదాం నిమిత్తం రూ.1,83,956లు, లడ్డుప్రసాదం అమ్మకాలవలన రూ.2,15,800లు చొప్పున స్వామి వారికి భక్తులు సమర్పించినట్లు కమీషనర్ చంద్రశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయసిబ్బంది మధు,మోహన్‌రావు, సుబ్బారావుతోపాటు పలువురు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటిపై తెదేపా జెండా ఎగరాలి



**కందుకూరు మార్చి 26, ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ 44వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఆదివారం నియోజకవర్గంలో ప్రతి తెదేపా కార్యకర్త ఇంటిపై టీడీపీ జెండా ఆవిష్కరించాలని స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు టీడీపీ నాయకులుకు కార్యకర్తలకు, అభిమానులకు శనివారం ఓ ప్రకటనలో సూచించారు.ఇందులో బాగంగా కందుకూరు పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు పార్టీ జెండాను ఆవిష్కరించనున్నారు.అనంతరం పట్టణంలోని పలు వార్డులలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఏర్పాటుచేశారు.ఈ సందర్భంగా జరిగే కార్యక్రమంలో సీనియర్ కార్యకర్తలకు సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నారు. కావున అందరూ హాజరుకావాలని పార్టీవర్గాలు పేర్కొన్నాయి.

# అనధికారిక LED లైట్లపై చర్యలు



**సింగరాయకొండ,మార్చి 28,ప్రభాతవార్త**

సింగరాయకొండలో వాహనాలకు అనుమతి లేకుండా LED, డ్రాగన్ లైట్లు అమర్చి రోడ్డుపై సంచరిస్తున్న వారిపై ఎస్ఐ బి. మహేంద్ర కఠిన చర్యలు చేపట్టారు. శనివారం నిర్వహించిన తనిఖీల్లో అనుమతి లేకుండా ఎల్ఈడి,డ్రాగన్ లైట్లు అమర్చిన వాహనాలను పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఈ తనిఖీల సందర్భంగా అలాంటి వాహనాలను ఆపి, అదనంగా అమర్చిన లైట్లను తొలగించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మాట్లాడుతూ వాహనదారులు కంపెనీ అమర్చిన ప్రామాణిక లైట్లనే వినియోగించాలని సూచించారు. అధిక కాంతి కోసం అనధికారికంగా లినిదీ లేదా డ్రాగన్ లైట్లు అమర్చడం వల్ల ఇతర వాహనదారులకు ఇబ్బందులు కలుగుతాయని తెలిపారు.నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తులకు త్రాగునీటి సౌకర్యం అభినందనీయం - చైర్మన్ సన్నెబోయిన శ్రీనువాసులు నాయుడు



**సింగరాయకొండ, మార్చి 28, ప్రభాతవార్త**

భక్తులకు త్రాగునీటి సౌకర్యం కల్పించేందుకు కూలింగ్ డిస్పెన్సర్ యంత్రం అందించడం అభినందనీయమని ధర్మకర్తల మండలి చైర్మన్ సన్నెబోయిన శ్రీనివాసులు నాయుడు తెలిపారు. మండలంలోని పాత సింగరాయకొండ గ్రామంలోని శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామివారి దేవస్థానానికి శనివారం త్రాగునీటి డిస్పెన్సర్‌ను బహుకరించారు. గుండాల సుబ్బారెడ్డి జ్ఞాపకార్థంగా ఆయన కుమారుడు నారాయణరెడ్డి దీనిని సమర్పించారు.ఈ సందర్భంగా చైర్మన్ సన్నెబోయిన శ్రీనివాసులు నాయుడు డిస్పెన్సర్‌ను ప్రారంభించారు. దేవస్థానం అభివృద్ధికి భక్తులు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈఓ కృష్ణ వేణి, అర్చకులు ఉదయగిరి వెంకట శేష లక్ష్మీనరసింహ చార్యులు, ఉదయగిరి లక్ష్మీనరసింహ చార్యులు పాల్గొన్నారు.

# వడదెబ్బ నివారణకు జాగ్రత్తలు పాటించాలి



**సింగరాయకొండ, మార్చి 28, ప్రభాతవార్త**

మండలంలోని మూలగుంటపాడు ఐటీఐ సెంటర్‌లో శనివారంవడదెబ్బపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ ఆయేషా ఆధ్వర్యంలో ఆరోగ్య పర్యవేక్షకుడు సయ్యద్ మసూద్ అలీ మాట్లాడుతూ ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో వృద్ధులు, చిన్నపిల్లలు, గర్భిణీలు, బాలింతలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వడదెబ్బతో శరీర ఉష్ణోగ్రత పెరగడం,తలనొప్పి, జ్వరం, అలసట వంటి లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు. నిర్జలీకరణను నివారించేందుకు కొబ్బరి నీరు, మజ్జిగ, ఓఆర్ఎస్ ద్రావణం తీసుకోవాలని సూచించారు.లక్షణాలు కనిపించినవారు సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందాలని తెలిపారు. అనంతరం ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది సుభాకర్, ఏఎన్ఎం రాధిక, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముప్పాళ్లలో స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమం



**పొన్నలూరు ,మార్చి 28 ,ప్రభాతవార్త**

మండలంలోని ముప్పాళ్ల గ్రామ పంచాయతీలో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో డాక్టర్ పి. సుజాత మాట్లాడుతూ పరిశుభ్రత, ఇంధన పొదుపు , జల సంరక్షణ, వ్యర్థాల వర్గీకరణ,ప్రజా చైతన్యం, ప్లాస్టిక్ వినియోగం తగ్గింపు వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు వంటి సంస్థలు జీరో వేస్ట్ విధానాలను అనుసరించాలని సూచించారు.గ్రామాన్ని పరిశుభ్రంగా, పర్యావరణ హితంగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా సహకరించాలని సంబంధిత అధికారులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ బి.సతీష్‌బాబు, పీడీఓ సుబ్బారావు,పంచాయతీ సెక్రటరీలు,స్వర్ణ గ్రామం సిబ్బంది,అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలు





**సంతనూతలపాడు, మార్చి 28, ప్రభాతవార్త**

సంతనూతలపాడులోని పెద్ద బజారు నందు గల సీతారాముల వారి దేవస్థానం ఆవరణలో శుక్రవారం రాత్రి వైభవంగా శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవ వేడుకలు జరిగాయి. వేద పండితులు పరాంకుశం చక్రవర్తి ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం నిర్వహించారు. అర్చకులు పరాంకుశం చక్రాచార్యులు, పి.హనుమత్ ప్రసాద్‌లు స్వామివాళ్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా 12 మంది దంపతులు పూజలలో కూర్చున్నారు. ఎండోమెంట్, దాతలు ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలు జరిగాయి. ఎండోమెంట్ ఈవో ఎన్.నారాయణరెడ్డి పర్యవేక్షణలో సీతారాములు స్వాములు ఆలయం అభివృద్ధి కమిటీ ఈ వేడుకలను పర్యవేక్షించారు. అనంతరం వేలాది మందికి అన్నదాన వేడుకలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో ఈ వేడుకల్లో పాల్గొన్నారు. భారీ లైటింగ్‌లతో ప్రత్యేక అలంకరణలతో సీతారాముల వారి కళ్యాణం మహోత్సవ వేడుకలు జరిగాయి. శ్రీరామనవమి పురష్కరించుకుని ఈ వేడుకలు సంతనూతలపాడు కేంద్రంలో ఒక పండుగ వాతావరణంలో జరిగాయి.

# మంగమూరులో శూన్యవ్యర్థ సంస్థలపై అవగాహన



**సంతనూతలపాడు, మార్చి 28, ప్రభాతవార్త**

సంతనూతలపాడు మండలం మంగమూరు హైస్కూల్లో శనివారం నాడు జీరో వేస్ట్ ఇనిస్టిట్యూషన్స్(శూన్య వ్యవర్థ సంస్థలు)పై అధికారులు బృందం ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఎంపీడీవో డి.సురేష్‌బాబు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. జిల్లా కలెక్టర్ రాజాబాబు ఆదేశాల మేరకు జీరో వేస్ట్ ఇనిస్టిట్యూషన్స్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా పాఠశాల ఆవరణలో వ్యర్థాలను తొలగించి సిబ్బంది ద్వారా పూర్తి స్థాయిలో శుభ్రపరిచి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఈ సందర్భంగా అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ గ్రామాలు పరిశుభ్రతకు నడుం బిగించాలని ఎంపీడీవో సురేష్‌బాబు కోరారు. గ్రామాల పరిశుభ్రత ద్వారా సంపూర్ణ ఆరోగ్యం అందరికి కలుగునని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ పరిశుభ్రతకు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో పి.రవికుమార్, మండల టీడీపీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు, మండల టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్బూరి శ్రీనివాసరావు, ఒంగోలు ఎన్ఎస్పీ డిస్ట్రిబ్యూటర్ కమిటీ అధ్యక్షులు నల్లూరి కృష్ణారావు, నీటి సంఘం అధ్యక్షులు అబ్బూరి శ్రీను, ఎన్ఆర్ఈజీఎస్ మండల ఏపీవో వాసంతి, హైస్కూల్ హెచ్ఎం పి.బిక్షాలు రెడ్డి, మంగమూరు పంచాయతీ అభివృద్ధి అధికారి ఎన్.ప్రతాప్ కుమార్, మండల ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ బి.మధుసూదన్‌రావు, వెలుగు సీసీ చెంచులక్ష్మీ, ఉపాధ్యాయులు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కోదండరామస్వామి మూడవ వార్షికోత్సవ వేడుకలు



**సంతనూతలపాడు, మార్చి 28, ప్రభాతవార్త**

సంతనూతలపాడు మండలం పి.తిక్కెళ్ళపాడు గ్రామంలో శనివారం నాడు కోదండరామస్వామి 3వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. తక్కెళ్ళపాడు యువత ఆధ్వర్యంలో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేద పండితులు మద్దిపాడు మండలం పెద్ద కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని నర్సాయ పాలెం గ్రామానికి చెందిన దివి వెంకట శేషాచార్యులు బృందం ఆధ్వర్యంలో కోదండ రాములు వారికి కళ్యాణం నిర్వహించారు. అనంతరం అన్నదాన వేడుకలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఉదయగిరి వెంకట శేషాచార్యులు ఆధ్వర్యంలో స్వామివాళ్లకు ప్రత్యేక పూజలు జరిగాయి. భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో ఈ వేడుకల్లో పాల్గొన్నారు.


CLASSIFIED

**డాక్యుమెంట్లు పోయినది**

నాగులుప్పలపాడు మండలం నాగులప్పలపాడు గ్రామానికి చెందిన ఉప్పుటూరి రాజశేఖర్బ్ తండ్రి సింగయ్య అనువారికి సంబంధించి అమ్మనబ్రోలు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్టర్ కాబడిన 33/2025 నెంబర్ గల ఒరిజినల్ డాక్యుమెంట్ అమ్మనబ్రోలు నుండి నాగులప్పలపాడు బైక్పై వస్తుండగా మార్గమధ్యంలో పోయినవి దొరికినవారు ఈ క్రింది అడ్రస్‌కు తెలపగలరు ఉప్పుటూరి రాజశేఖర్ నాగులుప్పలపాడు సెల్:9849685305

8_8.qxd 3/28/2026 11:48 PM Page 1



# రోడ్లపై చెత్త వేస్తే భారీ జరిమానా చెల్లించక తప్పదు

## - కమీషనర్ పర్వతనేని శ్రీధర్



**కనిగిరి, మార్చి 28, ప్రభాతవార్త**
కనిగిరి పట్టణంలో రోడ్లపై చెత్త పారవేతను అరికట్టేందుకు పురపాలక సంఘం కఠిన చర్యలు ప్రారంభించింది. మున్సిపల్ కమీషనర్ పర్వతనేని శ్రీధర్ ఆదేశాల మేరకు పట్టణ పరిధిలో పరిశుభ్రతను కాపాడేందుకు ప్రత్యేక చర్యలు అమలు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో రోడ్ల ఇరువైపులా, ఊరి బయట, చెరువుల వద్ద, బైపాస్ రోడ్లలో, అలాగే ఖాళీ ప్రదేశాల్లో ఇండ్లు, షాపుల నుండి వచ్చే చెత్తను, మట్టి కుప్పలను వేస్తున్న ఘటనలు గమనించబడినట్లు పేర్కొన్నారు. ఈ చర్యలు ప్రజారోగ్యానికి హానికరమని అధికారులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో రోడ్లపై చెత్త వేస్తున్న వారిపై రూ.10వేల నుండి రూ.50వేల వరకు జరిమానా విధించనున్నట్లు కమీషనర్ పర్వతనేని శ్రీధర్ హెచ్చరించారు. అదే విధంగా నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు కూడా తీసుకుంటామని స్పష్టం చేశారు. పట్టణ ప్రజలు తమ చెత్తను నిర్దేశిత ప్రదేశాల్లో మాత్రమే వేయాలని, పురపాలక సంస్థకు సహకరించి కనిగిరిని పరిశుభ్రంగా, శుభ్రతతో ఉంచాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# శ్రమదానం శక్తి.. స్వచ్ఛ కనిగిరి లక్ష్యం సాధ్యం







**కనిగిరి, మార్చి 28, ప్రభాతవార్త**
సామూహిక శ్రమదానం ద్వారా పరిశుభ్రత సాధ్యమనే సందేశంతో కనిగిరిలో నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం విజయవంతంగా జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రతి నెల మూడవ శనివారం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో భాగంగా కనిగిరి పురపాలక సంఘం పరిధిలో విస్తృతంగా శుభ్రత చర్యలు చేపట్టారు. కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సూచనల మేరకు మున్సిపల్ కమీషనర్ పి.శ్రీధర్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో జీరో వేస్ట్ ఇనిస్టిట్యూషన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యాలయం పరిసరాలను శుభ్రపరిచి చెత్తను పూర్తిగా తొలగించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం నుంచి పొదిలి రోడ్డులోని బైపాస్ వరకు ర్యాలీ నిర్వహించి పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. శ్రమదానం ద్వారా రహదారి ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలు, మట్టి కుప్పలు, చెత్తను జేసీబీ యంత్రాల సహాయంతో తొలగించారు. తదనంతరం అధికారులు స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించి, పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటించారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించవచ్చని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి డివిజన్ రెవెన్యూ అధికారి మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ ఎం.వెంకట రామిరెడ్డి, మున్సిపల్ కమీషనర్ పి.శ్రీధర్, మేనేజర్ ప్రసాద్, ఎస్సై సందీప్, ఏఎస్సై శ్రీనివాసులురెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ షేక్ నాయబ్ రసూల్, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్, తెలుగు యువత అధ్యక్షుడు అచ్చాల రవి, బుల్లా బాలబాబు, షేక్ ఖాజా రెహ్మాన్, పిల్లి వెంకట కిరణ్ కుమార్‌రెడ్డి, తమ్మినేని సురేంద్ర రెడ్డి, నజముద్దిన్, కామిశెట్టి నరసయ్య నాయుడు, జకరయ్య, చింతం కిరణ్, షేక్ అబ్దుల్, పాతూరు నాగ, గుడిపాటి ఖాదర్, ఇస్మాయిల్ తదితరులు తెలుగుదేశం పార్టీ వార్డు అధ్యక్షులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కదిరి బాబురావు



**కనిగిరి, మార్చి 28, ప్రభాతవార్త**
కనిగిరి మండలం ఏరువారిపల్లి మాజీ ఎంపీటీసీ సభ్యులు వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి కుమార్తె మౌనికరెడ్డి, చేతన్ కుమార్‌రెడ్డి వివాహ వేడుక ఈ నెల 20వ తేదీన ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా శనివారం కనిగిరి మాజీ ఎమ్మెల్యే, విశాఖపట్నం పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు కనిగిరిలోని బ్రహ్మారెడ్డి నివాస గృహాన్ని సందర్శించి నూతన వధూవరులను ఆశీర్వదించారు. వధూవరులకు వివాహ శుభాకాంక్షలు తెలియజేసిన కదిరి బాబురావు, వారు సుఖసంతోషాలతో కూడిన దాంపత్య జీవితం గడపాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా మాట్లాడి వివాహ వేడుకపై ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ షేక్ జిలాని, మాజీ కౌన్సిలర్లు షేక్ ఫయాజ్, తమ్మినేని సుజాత, సర్పంచ్ షేక్ బుజ్జి, గోను చంద్రశేఖర్‌రెడ్డి, ఎం.శ్రీహరిరెడ్డి, బొట్టు శ్రీను, మార్తల రాముురెడ్డి, ముత్యాల ప్రతాప్, షేక్ షరీఫ్, షేక్ ఖాదర్, ఖాశీం సాహెబ్, కరీముల్లా, అంజుమన్ కమిటీ మాజీ అధ్యక్షులు అబ్దుల్ లతీఫ్, మాజీ టౌన్ అధ్యక్షులు నాగూర్ వలి, వెంకట్రావు, రమణారెడ్డి, అమర్నాథ్‌రెడ్డి, శ్రీనాథ్, అంజి తదితరులు పాల్గొన్నారు.

# 44 ఏళ్ల ప్రస్థానం.. ప్రజల హృదయంలో నిలిచిన తెలుగుదేశం



**కనిగిరి, మార్చి 28, ప్రభాతవార్త**
పేద ప్రజల అభ్యున్నతికి పుట్టిన పార్టీగా పేరుగాంచిన తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నాయకులు, కార్యకర్తలకు కనిగిరి నియోజకవర్గం సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు షేక్ గయాజ్ శుభాకాంక్షలు తెలిపారు. 1982 మార్చి 29న పార్టీని స్థాపించిన తెలుగు ప్రజల ఆరాధ్య దైవం నందమూరి తారక రామారావు ఆశయాలను కొనసాగిస్తూ పార్టీ ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. పార్టీ స్థాపన అనంతరం తక్కువ కాలంలోనే ప్రజాభిమానాన్ని సంపాదించి విజయాన్ని సాధించడం ఎన్టీఆర్ దూరదృష్టికి నిదర్శనమని నాయకులు కొనియాడారు. ముఖ్యంగా మండల వ్యవస్థ అమలు చేసి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు పేద, బడుగు, బలహీన వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు అందించిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కిందన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ ఆలోచనలతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లే దిశగా పార్టీ కృషి చేస్తోందని తెలిపారు. కార్యకర్తే అధినేత అనే భావాన్ని నరనరాన పునికిపుచ్చుకున్న తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతం అవుతోందని అన్నారు. 44వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక డీపీ విడుదల చేసిన పార్టీ, ప్రతి కార్యకర్త తమ వాట్సప్ గ్రూపులు, డీపీలు, ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్, ఇతర సోషల్ మీడియా వేదికల్లో వాటిని ఉపయోగించి ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## చీరాల పురపాలక సంఘంను సందర్శించిన స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభి రామ్



**చీరాల, మార్చి 28, ప్రభాతవార్త**
స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా చీరాల పురపాలక సంఘంను స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి రామ్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా విద్యాసంస్థలు, ఇతర సంస్థలు వ్యర్థాలను తగ్గిస్తూ పునర్వినియోగం, రీసైక్లింగ్ విధానాలు ఆచరిస్తూ పరిశుభ్రతను పెంపొందించుకోవాల్సిన విషయంపై చర్చించారు. స్వచ్ఛ సర్వేక్షన్ -2026 నందు చీరాల పురపాలక సంఘంనకు ఫైవ్ స్టార్ రేటింగ్ తీసుకురావాల్సిందిగా సూచించారు. చీరాల పురపాలక సంఘంకు రూ.3.50 కోట్ల రూపాయలతో సాలిడ్ వేస్ట్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు, రోజువారి పారిశుధ్య నిర్వహణ కొరకు 25 ఈ ఆటోలు మంజూరు చేయుచూ జీరో వేస్ట్ విధి విధానాలపై శానిటరీ సెక్రటరీలు, పారిశుధ్య కార్మికులు అలసత్వం లేకుండా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చీరాల పురపాలక సంఘం కమీషనర్ డానియల్ జోసఫ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, శానిటరీ సెక్రటరీలు ,మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ కే.రవికుమార్, పట్టణ మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# వాలీబాల్, కబడ్డీ పోటీలలో సత్తా చాటిన సెయింట్ ఆన్స్ విద్యార్థులు



**వేటపాలెం, మార్చి 28, ప్రభాతవార్త**
స్థానిక సెయింట్ ఆన్స్ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, వాలీబాల్ కబడ్డీ జట్లు ఆర్‌వీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, చేబ్రోలు వారిచే నిర్వహించ బడిన జాతీయ స్థాయి యూత్ ఫెస్టివల్‌లో మెన్స్ వాలీబాల్ పోటీలలో విన్నర్స్‌గా, కబడ్డీ పోటీలలో మహిళల జట్టు విన్నర్స్‌గా గెలుపొందినట్లు కళాశాల కార్యదర్శి వనమా రామకృష్ణారావు, కళాశాల కరస్పాండెంట్ ఎస్.లక్ష్మణరావు తెలిపారు. వాలీబాల్ పోటీలలో 16 జట్లు పాల్గొనగా ఫైనల్స్‌లో విజ్ఞాన్ యూనివర్సిటీ జట్లతో తలపడి విజయం సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ జగదీష్‌బాబు తెలిపారు. ఈ జట్టులో ఆర్.రమణ, జీవీఆర్ తేజారెడ్డి, కే.ఆండ్రూస్, జి.మైకేల్, కే.డాని, కే.సాయి కుమార్, ఎం.రేవంత్ వెంకట మణి కుమార్‌ల జట్టు పాల్గొన్నట్లు కళాశాల వ్యాయామ అధ్యాపకులు అన్నం శ్రీనివాసరావు తెలిపారు. మహిళలతో కబడ్డీ పోటీలలో 15 జట్లు పాల్గొనగా ఫైనల్స్‌లో సెయింట్ మారీస్ ఇంజనీరింగ్ కళాశాల జట్టుతో పోటీపడి ఫైనల్స్‌లో విన్నర్స్‌గా నిలిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. వి.మానస, కే.అనిత, బి.ప్రవల్లిక, బి.శృతి పావని, పి.హరిణి, టి.శ్రీవిద్య, డి.రమ్య, ఎం.శ్రావణి, ఎం.సోనాలి, జి.శ్రీపూజిత, ఎం.అనిత, సి.సంజనల జట్టు పాల్గొన్నట్లు కళాశాల వ్యాయామ అధ్యాపకులు అన్నం శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన అభినందన సభలో కళాశాల అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ఆర్‌వి రమణమూర్తి, డాక్టర్ సి.సుబ్బారావు, డైరక్టర్(అక్రిడిటేషన్స్) వనమా దొర నాగ సాయినాథ్, డైరక్టర్(అడ్మినిస్ట్రేషన్) వివిధ విభాగాధిపతులు, విద్యార్థులు పాల్గొని వాలీబాల్ జట్టు, మహిళల కబడ్డీ జట్టుకు అభినందనలు తెలియజేశారు.

# ఘనంగా శ్రీసాయిబాబా దేవస్థానంలో శ్రీ సీతారాముల కళ్యాణం





**కనిగిరి, మార్చి 28, ప్రభాతవార్త**
కనిగిరి పట్టణంలోని గార్లపేట రోడ్డులో గల శ్రీ సాయిబాబా దేవస్థానంలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవం శుక్రవారంరాత్రి అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులు హాజరై భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు వేదమంత్రోచ్చరణల మధ్య సంప్రదాయబద్ధంగా కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. దేవస్థానం అధ్యక్షులు కొప్పువు సత్యనారాయణ, దేవకి సుబ్రహ్మణ్యం దంపతులు కళ్యాణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరామ నవమి వేడుకలలో భాగంగా సాయంత్రం గంధ మహోత్సవాన్ని మేళతాళాలతో వైభవంగా నిర్వహించారు. దేవస్థానం కమిటీ కోశాధికారి ముచ్చర్ల ధర్మారావు గృహం నుండి ప్రారంభమైన ఈ గంధమహోత్సవం ఆలయం వరకు శోభాయాత్రగా కొనసాగింది. కార్యక్రమంలో దేవస్థానం గౌరవ అధ్యక్షులు కుందురు తిరుపతిరెడ్డి, అధ్యక్షులు కొప్పరపు సత్యాలు, కార్యదర్శి బాబు ఓబుల్‌రెడ్డి, సుద్గురు సాయి సేవా సమితి అధ్యక్షుడు దేవకి సుబ్రహ్మణ్యం తదితరులు, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న సాగులో మెలుకువలు చేపట్టాలి

## - వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త పి.సంధ్యారాణి



**దర్శి, మార్చి 28, ప్రభాతవార్త**
ప్రస్తుతం సాగు చేస్తున్న మొక్కజొన్న సాగులో రైతులు మెలుకువలు చేపట్టాలని వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త, హెడ్ డాక్టర్ పి.సంధ్యారాణి సూచించారు. స్థానిక వ్యవసాయ పరిశోధన స్థానం, దర్శిలో మార్చి మాసానికి గాను ఏర్పాటు చేసిన శిక్షణ, సందర్శన కార్యక్రమానికి అధ్యక్షత వహించి వ్యవసాయ శాఖను ఉద్దేశించి మాట్లాడారు. కార్యక్రమానికి విచ్చేసిన ప్రకాశం జిల్లా సంయుక్త వ్యవసాయ సంచాలకులు ఎస్.శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతులు మొక్కజొన్న, మినుముతో చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యల గురించి వివరించారు. కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త, హెడ్ డాక్టర్ రమేష్ మాట్లాడుతూ పొగాకులో మల్లె నివారణ, మినుము పెసర పంటల్లో ముఖ్యమైన రకాల గురించి వివరించారు. వ్యవసాయ పరిశోధన స్థానం, ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ వరప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుతం వరి పంటను ఆశిస్తున్న మెడ విరుపు, కాటుక తెగుళ్ళను వివరించారు.

# డ్రగ్స్ అంటే మత్తు అనుకుంటివా కాదు డేంజర్

## - వాహనాలపై అనధికారిక ఎల్ఈడీ లైట్ల తొలగింపు

## - ప్రమాదాల నివారణకు ప్రత్యేక డ్రైవ్ - దర్శి సీఐ వై.రామారావు





**దర్శి, మార్చి 28, ప్రభాతవార్త**
ఇటీవల కాలంలో బైకులు, ఆటోలు, ఇతర వాహనాలపై అనధికారికంగా ఏర్పాటు చేస్తున్న అధిక వెలుతురు కలిగిన ఎల్ఈడీ లైట్ల వలన రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశాలు ఉన్నాయి. ఈ ఎల్ఈడీ లైట్లు ఎదురుగా వచ్చే వాహన దారులకు స్పష్టంగా రోడ్డు కనిపించకుండా చేసి ప్రమాదాలకు దారి తీస్తున్నాయి. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రకాశం జిల్లా ఎస్పీ ఆదేశాలతో దర్శి సర్కిల్ పరిధిలో ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుంది. వాహనాలపై అనధికారికంగా ఏర్పాటు చేసిన ఎల్ఈడీ లైట్లపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించబడుతుందని దర్శి సీఐ వై.రామారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శివ, సిబ్బంది పాల్గొన్నారు.

# భూసార పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోండి



**దర్శి, మార్చి 28, ప్రభాతవార్త**
శనివారం మండలంలోని బొట్లపాలెం గ్రామంలో నేల ఆరోగ్యం, పోషకాల ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ప్రతి రైతు తన పొలంలో భూసార పరీక్ష చేయించుకుని దాని ఫలితాలను ఆధారంగా ఎరువులను వాడినట్లయితే తక్కువ ఖర్చుతోటి నాణ్యమైన అధిక దిగుబడి పొందడంతో పాటు నేల ఆరోగ్యాన్ని కూడా కాపాడవచ్చునని కేవీకే శాస్త్రవేత్త టి.వెంకటేశ్వరరెడ్డి, మండల వ్యవసాయాధికారి దర్శి, పశుసంవర్ధకశాఖ అధికారి, బొట్లపాలెం రాధ, బసవయ్యలు తెలిపారు. ఆత్మ వారి ఆధ్వర్యంలో నేల ఆరోగ్యం, పోషకాల యాజమాన్యం మీద రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్త టి.వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ రైతు పంట వేసే ముందు భూమి ఆరోగ్యం గురించి కూడా తప్పనిసరిగా తెలుసుకోవాలని తెలిపారు. మండల వ్యవసాయాధికారి కే.రాధ మాట్లాడుతూ రైతులు ప్రతి సంవత్సరం ఒకే పంట ఒకే పొలంలో సాగు చేయడం వలన నేలలోని పోషకాలను సమర్ధవంతంగా వినియోగించుకోలేం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీటీఎం నాగ భూషణం, మండలంలోని గ్రామ వ్యవసాయ సహాయకులు, గ్రామంలోని రైతులు పాల్గొన్నారు.

# దళిత కాలనీకి స్మశాన స్థలం కేటాయించాలి



**ముండ్లమూరు, మార్చి 28, ప్రభాతవార్త**
ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మండలం లోని వేముల పంచాయతీలోని కమ్మవారిపాలెం ఎస్సీ కాలనీ లో సమస్యలు పరిశీలన చేయడం జరిగింది.కాలనీ 30 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి ఏర్పాటు చేసి 30 సంవత్సరాలు పైగా అవుతున్న నేటికీ స్మశాన స్థలం కేటాయించలేదని ఎన్నిసార్లు అడిగినా పట్టించుకోవడంలేదని బృందం ముందు కాలనీవాసులు వాపోయారు. చనిపోయిన వారిని గౌరవంగా అంత్యక్రియలు చేసే అవకాశం లేకుండా పోతుందని రెండు మూడు కిలోమీటర్ల దూరం నడిచి ఎక్కడో రోడ్ల వెంబడి శవాలని పాతిపెట్టాల్సిన దుస్థితి ఏర్పడుతుందని అన్నారు. వెంటనే దళితులకు స్మశాన స్థలాన్ని కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో వృత్తి సంఘాల జిల్లా కన్వీనర్ తోట తిరుపతిరావు, రైతు సంఘం మండల కార్యదర్శి పంట ఏడుకొండలు కాలనీ పెద్దలు వరగాని అబ్బురం వరగాని వీరయ్యవరగానీజేమ్స్ తదితరులు పాల్గొన్నారు.

## గౌతమ్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన వైఎస్సార్‌సీపీ ట్రేడ్ యూనియన్

### - రాష్ట్ర కార్యదర్శి మేకల వెంకటేశ్వరరెడ్డి



**ముండ్లమూరు, మార్చి 28, ప్రభాతవార్త**
వైఎస్సార్‌సీపీ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు పూనూరు గౌతంరెడ్డికి పుట్టిన రోజు సందర్భంగా శనివారం విజయవాడలోని ఆయన నివాసంలో ఘనంగా సన్మానించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన వైఎస్సార్‌సీపీ ట్రేడ్ యూనియర్ రాష్ట్ర కార్యదర్శి మేకల వెంకటేశ్వరరెడ్డి. ఈ సందర్భంగా ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ట్రేడ్ యూనియన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రికెట్ బెట్టింగ్ కేసులో మరో ఇద్దరు అరెస్టు



**దర్శి, మార్చి 28, ప్రభాతవార్త**
దర్శి పోలీసు స్టేషన్ పరిధిలో క్రికెట్ బెట్టింగ్‌కు సంబంధించి కేసులో మరో ఇద్దరు ముద్దాయిలను శనివారం అరెస్టు చేయడం జరిగిందని సీఐ వై.రామారావు తెలిపారు. షేక్ నాగుల మీరా, నరసరావుపేట వాస్తవ్యుడు, ఇతను క్రికెట్ బెట్టింగ్‌నకు సంబంధించినటువంటి కమ్యూనికేటర్ బోర్డును ఆపరేట్ చేసే వ్యక్తి, షేక్ సిద్దయ్య, జరుగుమల్లికి చెందిన వ్యక్తులను అరెస్టు చేసి అదుపులోకి తీసుకున్నారు. కోర్టు వారిపై రిమాండ్ విధించినట్లు సీఐ తెలియజేశారు.

# నేడు విద్యుత్ బిల్లులు చెల్లించేందుకు అవకాశం

## - విద్యుత్ ఈఈ పాలగిరి శ్రీనివాసులు

**దర్శి,మార్చి 28, ప్రభాతవార్త**
దర్శిలోని వినియోగదారుల కోసం ఆదివారం సెలవు దినమైన విద్యుత్ బిల్లులు చెల్లింపు నిమిత్తం దర్శిలోని అన్ని బిల్లు చెల్లింపు కౌంటర్లు తెరిచే ఉంటాయని విద్యుత్‌శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.శ్రీనివాసులు తెలిపారు. ఈ మేరకు వినియోగదారులు సదరు అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు.

# లక్ష్మీనరసింహా స్వామి ఆలయానికి వంట పాత్రల బహుకరణ



**అద్దంకి , మార్చి 28, ప్రభాతవార్త**
సింగరకొండపై వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానమునకు అన్న ప్రసాద వితరణకు అవసరమైన రు. 40,000/ విలువ గల వంట పాత్రలు 7 దస్తా గిన్నెలు శ్రీరామా జీవన సంఘం, ఆరికట్లవారిపాలెం తరుపున కార్యనిర్వాహకసభ్యులునాతాని సురేష్ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానము కార్య నిర్వహణాధికారి మద్దినేని శ్రీనివాసరావు, ధర్మ కర్తల మండలి అధ్యక్షులు గుంజి శ్రీనివాసరావులకు అందచేసినారు.

# నేడు టిడిపి 44వ అవిర్భావ దినోత్సవం

## - కాకాని పాలెం సర్కిల్‌లో ప్రత్యేక కార్యక్రమాలు



**అద్దంకి, మార్చి 28,ప్రభాతవార్త**
తెలుగుదేశం పార్టీ 44వ అవిర్భావ దినోత్సవం సందర్భంగా అదివారం పట్టణంలోని కాకానిపాలెం సర్కిల్‌లోని ఎన్టిఆర్ విగ్రహం వద్ద పార్టీ జెండా అవిష్కరణ కార్యక్రమం జరుగుతుందని, పార్టీ నాయకులు ఒక ప్రకటనతో తెలిపారు. ఈ సందర్భంగా 10 మంది పార్టీకి చెందిన సీనియర్ నేతలను సత్కరించనున్నట్లు కూడ పేర్కొన్నారు.

**నర్రావారిపాలెంలో :**
పార్టీ అవిర్భావ దినోత్సవం సందర్భంగా 8వ వార్డు పరిధిలోని నర్రావారిపాలెంలో ఉదయం 9గంటలకు పార్టీ జెండా అవిష్కరణ కార్యక్రమం జరుగుతుందని నర్రావారిపాలెం తెలుగుదేశం పార్టీ, గొట్టిపాటి యూత్ ఒక ప్రకటనలో తెలిపారు.

# క్షతగాత్రునికి విశ్వబ్రహ్మణ సంఘ ఆర్థిక సహాయం



**అద్దంకి , మార్చి 28, ప్రభాతవార్త**
గుడ్లూరు మండలం చిమిడిత పాలెంకు చెందిన అల్లూరు సుమంత్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి ఒంగోలులోని వెంకట రమణ వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు. ఈయన విశ్వబ్రహ్మణ సామాజిక వర్గానికి చెందిన వారు అయిన నేపద్యంలో ప్రకాశం జిల్లా విశ్వబ్రహ్మణ సంఘం అధ్వర్యంలో హైదరాబాద్ సిటీ పోలీస్ అసిస్టెంట్ కమీషనర్ కమ్మరపల్లి కిరణ్‌కుమార్ చేతుల మీదగా క్షతగాత్రుని కుటుంబసభ్యులకు 40వేలరూపాయలు, యశ్వంత్‌సాయితేజ ట్రస్టునుండి 65వేల రూపాయలు మొత్తం 1లక్ష ఐదువేల రూపాయలు, పిడిసిసి బ్యాంకు చైర్మన్ వెంకటరమణ హాస్పటల్ అధినేత డాక్టర్ కామేపల్లి సీతారామయ్య చేతులమీదగా వైద్య ఖర్చుల నిమిత్తం బాధితుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రహ్మణ అధ్యక్షులు చెన్నుపల్లి శ్రీనివాసాచారి, కుందుర్తి సీతారామాంజనేయులు, ట్రస్టు చైర్మన్ అద్దంకి అజయ్, నరసరావుపేట సి.ఐ. ముళ్ళపూడి రాజ, ఎల్. బోగేనాగేశ్వరరావు, బిజెపి నాయకులు నాగార్జునాచారి, నెల్లూరు జిల్లా సంఘం అధ్యక్షులు సుబ్రమణ్యచారి తదితరులు పాల్గొన్నారు.

# సీతారాముల వారి నగరోత్సవం



**అద్దంకి , మార్చి 28,ప్రభాతవార్త**
పట్టణంలోని గానుగపాలెంలో నిర్వహించిన సీతారాముల వారి కళ్యాణ మహోత్సవం అనంతరం శనివారం స్వామి వారి నగరోత్సవ కార్యక్రమం మేళతాళాలు, కోలాటాలతో అత్యంత వైభవంగా నగరోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బచ్చల వాసు, రవి, మురళి, శ్రీను, సాయి, అంజి, రామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# గొప్ప నటి బి.సరోజదేవి



**అద్దంకి , మార్చి 28, ప్రభాతవార్త**
తొలి పాన్ ఇండియా మహిళా సూపర్‌స్టార్ లైఫ్ టైం అచివ్మేమెంట్ అవార్డును అనాటి రాష్ట్రపతి చేతులమీదగా బి.సరోజాదేవి గొప్ప నటి అని మరణానంతరం కర్ణాటక ప్రభుత్వం ఆమె పేరు మీద అభినయ సరస్వతి బి.సరోజదేవి అవార్డు ఏర్పాటు చేశారని విశ్రాంత ప్రధానోపాధ్యాయురాలు కోట అంజమ్మ అన్నారు. శనివారం అద్దంకిలోని చిన్న శాంతయ్య పిచ్చిమ్మగార్ల సేవా సదన్‌లో విభిన్న ప్రతిభామూర్తుల మధురస్మృతుల సభ జరిగింది. ఈసభకు వరలక్ష్మి అధ్యక్షత వహించగా, ప్రసన్నాంజనేయస్వామి దేవస్థాన పాలకమండలి అధ్యక్షులు చుండూరి మురళీ సుధాకరరావు జ్యోతి ప్రజ్వలన చేశారు. 53వ స్మృతుల సభకు పట్టణ వైసిపి అధ్యక్షులు కాకాని రాధాకృష్ణమూర్తి ఆర్థికసహకారంతో కార్యక్రమాన్ని నిర్వహించారు. కవయిత్రి మొల్లమాంబ స్మారక కళావేదికలో సభ జరిగింది. ఈ సభలో విశ్రాంతఉద్యోగుల సంఘం అధ్యక్షులు పిసిహెచ్ కోటయ్య, కాకాని రాధా కృష్ణమూర్తి,అన్నమనేని వెంకటరావు, నిమ్మరాజు నాగేశ్వరరావు,డాక్టర్ దేవ పాలన,చెన్నుపాటి రామాంజనేయులు, ఆర్.వి.రాఘవరావు,చప్పిడి వీరయ్య, కొల్లా భువనేశ్వరి, షేక్ మస్తాన్, మక్కెన వెంకటేశ్వర్లు, అద్దంకి లేవి ప్రసాద్,పాటిబండ్ల శ్రీమన్నారాయణ, యోగేశ్వరావు, వట్యం సీతారామ శాస్త్రి,లక్కరాజు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అసిస్టెంట్ పోలీస్ కమిషనర్‌కు ఘన సత్కారం



**అద్దంకి ,మార్చి 28, ప్రభాతవార్త**
హైదరాబాద్ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ కమ్మరపల్లి కిరణ్ కుమార్ సింగరకొండ విచ్చేసిన సందర్భంగా అద్దంకిలోని ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు చెన్ను పల్లి శ్రీనివాసచారి నివాసంలో ఘనంగా సత్కరించారు.ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం చేస్తున్న సేవా కార్యక్రమాలును ఆయన అభినందించారు. ఒంగోలు హాస్పిటల్ లో ఉన్న అల్లూరి సుమంత్ ఆర్థిక సహాయంగా 25 వేలు రూపాయలు అందిస్తామని అన్నారు, అలాగే విద్య వైద్యానికి ఇబ్బంది లేకుండా సంఘం పరంగా విశ్వబ్రాహ్మణులకు అందరికీ చేయూతనివ్వాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘ అధ్యక్షులు చెన్నుపల్లి శ్రీనివాసచారి, ప్రధాన కార్యదర్శి కుందుర్తి సీతారామాంజనేయులు, జనార్ధన చారి, చెన్నుపల్లి మల్లికార్జునచారి,చోడ వెంకట సుబ్బారావు, వెంకటాపురం ఆచారి, పొన్నపాలు బ్రహ్మానందం, తక్కెళ్ళపాటి రామకృష్ణ ఈశ్వరచారి స్థానిక సంఘ నాయకులు పాల్గొన్నారు.

# సర్పంచ్‌ను సత్కరించిన గ్రామస్తులు



**కొరిసపాడు,మార్చి 28,ప్రభాతవార్త**
మండలంలోని తిమ్మన పాలెం గ్రామ సర్పంచ్ దంపతులను వార్డు మెంబర్లు గ్రామ ప్రజలు శనివారం నాడు ఘనంగా సత్కరించారు. గత సర్పంచ్ ఎన్నికలలో గ్రామ సర్పంచ్ పదవి మహిళా రిజర్వేషన్ కు కేటాయించడం అయినది. ఆ ఎన్నికలలో సాధినేని లక్ష్మీకుమారి మంచి మెజార్టీతో సర్పంచ్‌గా ఎన్నికైనది. శనివారం నాడు గ్రామపంచాయతీ చివరి సమావేశం నిర్వహించారు. గ్రామ సభను కూడా నిర్వహించడం జరిగింది. కొద్ది రోజులలోనే పంచాయతీ కార్యవర్గ పదవీకాలం ముగియనుంది. ఈఐదు సంవత్సరాల పదవి కాలంలో ఎటువంటి అవినీతికి, బంధుప్రీతికి పాల్పడకుండా పారదర్శక పాలన ఈ కార్యవర్గం గ్రామస్తులకు అందించింది. అందుకు ప్రతిగా శనివారం నాడు పంచాయతీ సమావేశం గ్రామ సభ అనంతరం గ్రామ ప్రజలు సర్పంచ్ సాదినేని లక్ష్మీ కుమారి శ్రీనివాసరావు దంపతులను ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో ఏడుగురు వార్డు సభ్యులతో పాటు ,గ్రామ టిడిపి ప్రెసిడెంట్ అన్నా బత్తిన రమేష్ ,తిమ్మన పాలెం సొసైటీ మాజీ అధ్యక్షులు ముసులూరు వెంకట్రావు రఘుబాబు, దేవసహాయంలతోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నేడు కామేపల్లిలో మంత్రి పర్యటన



**సంతమాగులూరు ,మార్చి 28,ప్రభాతవార్త**
రాష్ట్ర విద్యుత్‌శాఖమంత్రి గొట్టిపాటి రవికుమార్ అదివారం మండలంలోని కామేపల్లిలో పర్యటించనున్నారు. గ్రామంలో తెలుగుదేశం పార్టీ 44వ అవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించనున్న నేపద్యంలో మంత్రి ఆయా కార్యక్రమాలలో పాల్గొననున్నట్లు క్యాంపు కార్యాలయ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

# నేడు అశోక్ కుమార్ పర్యటన



**అద్దంకి ,మార్చి 28,ప్రభాతవార్త**
మండలంలోని శంఖవరప్పాడు గ్రామంలో అదివారం మధ్యాహ్నం కొప్పరపు చిన్న వన్నూర్ సాహెబ్ కుమారుని వివాహానికి అద్దంకి నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ హజరు అవుతారని పార్టీ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

# నేడు సృజన సాహిత్య సమావేశం

**అద్దంకి , మార్చి 28, ప్రభాతవార్త**
సృజన సాహిత్య సమావేశం ఆదివారం సాయంత్రం 600 గంటలకు శ్రీ కాళికా సమేత కమఠేశ్వర స్వామి ఆలయ అవరణలో జరుగుతుంది. ఈ సందర్భంగా పోతన కవితా వైభవం గురించి పాటిబండ్ల శ్రీమన్నారాయణ ఉపన్యసిస్తారు. అనంతరం సృజన కవి మిత్రుల స్పందనలు లఘు ప్రసంగాలు వుంటాయని ఈ సభకు లక్కరాజు శ్రీనివాసరావు అధ్యక్షత వహిస్తారని అందరూ ఆహ్వానితులే అని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

29-3Pg 9_29-3Pg5.qxd 28/Mar/26 11:30 PM Page 1



### టిఎంసి దుష్పరిపాలన

# 15 యేళ్లుగా అవినీతిమయం

### మమత పాలనపై అమిత్‌షా చార్జిషీట్



**న్యూఢిల్లీ, మార్చి 28:** పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల వేళ టిఎంసి ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతూ కేంద్రమంత్రి అమిత్ షా చార్జిషీట్ విడుదల చేశారు. 15 ఏళ్ల టిఎంసి దుష్పరిపాలన, బెంగాల్‌ను ఆ పార్టీ అవినీతిమయంగా ఎలా మార్చిందనే విషయాలను ఆ చార్జిషీట్‌లో పేర్కొన్నారు. గత 15 ఏళ్లుగా బెంగాల్‌లో అవినీతి, బుజ్జగింపు రాజకీయాలు నడుస్తున్నాయని, శాంతి భద్రతలు పూర్తిగా దెబ్బతిన్నాయని అన్నారు. టిఎంసి ఓటు బ్యాంకు రాజకీయాల వల్ల సిలిగురి కారిడార్ భద్రతకు ముప్పు వాటిల్లిందని ఆరోపించారు. గతంలో అస్సాంలోనూ చొరబాటుదారులు ప్రవేశించేవారని బిజెపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అక్కడ చొరబాటు ఆగిపోయాయని అమిత్ షా అన్నారు. ప్రస్తుతం కేవలం బెంగాల్ నుంచే భారత్‌లోకి చొరబాటుదారులు ప్రవేశిస్తున్నారని ఆరోపించారు. దేశ భద్రతకు ఇది ఆందోళనకరంగా మారిందన్నారు. కోర్టు ఆదేశాల తర్వాత కూడా బార్డర్ ఫెన్సింగ్ కోసం బిఎస్ఎఫ్‌కు టిఎంసి ప్రభుత్వం భూమిని కేటాయించడంలేదని ఆరోపించారు. రాష్ట్ర పోలీసులు, అధికారులు అక్రమ వలసలను అడ్డుకోకపోవడం వల్ల వారు నకిలీ పత్రాలతో బెంగాల్ ద్వారా దేశంలోని అన్ని రాష్ట్రాల్లోకి వస్తున్నారన్నారు. వారిని అడ్డుకోవడానికి బదులుగా చొరబాటుదారుల ఓట్లు పోతాయనే భయంతో మమత 'సర్' ప్రక్రియపై, ఎన్నికల కమిషన్‌పై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. బెంగాల్‌లో తాము అధికారంలోకి వచ్చిన వెంటనే చొరబాట్లను అరికట్టడానికి కఠిన చర్యలు తీసుకుంటామని సరిహద్దు కంచె వేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు.

# యుద్ధం సవాళ్లను ఎదుర్కొంటున్నాం!

### నోయిడాలో అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభించిన ప్రధాని మోడీ

### పశ్చిమాసియా పరిస్థితి ప్రపంచం గమనిస్తోంది...



**నోయిడా, మార్చి 28:** పశ్చిమాసియాలో ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దేశాలు చేస్తున్న యుద్ధంతో ప్రపంచ దేశాలు సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. పలుదేశాలను ఇంధన కొరత ఇబ్బందులకు గురిచేస్తున్నది. ఈ క్రమంలో యుద్ధం విసురుతున్న సవాళ్లను భారత్ పూర్తి శక్తితో సమర్థంగా ఎదుర్కొంటోందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. శనివారం నోయిడా లో అంతర్జాతీయ విమానాశ్రయం తొలి దశను ప్రధాని ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో ఆయన ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. పశ్చిమాసియాలోని పరిస్థితిని ప్రపంచమంతా గమనిస్తోందని ప్రధాని అన్నారు. అక్కడ నెల రోజులుగా భీకర యుద్ధం కొనసాగుతోందని చెప్పారు. ఈ సంఘర్షణ కారణంగా ఆహారం, ఇంధనం, గ్యాస్ సరఫరాపై తీవ్ర ప్రభావం పడిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అనేక దేశాల్లో నిత్యావసర సరకుల కొరత ఏర్పడిందని తెలిపారు. ప్రతి దేశం ఈ సంక్షోభాన్ని అధిగమించేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తోందని చెప్పారు. ఈ సంక్షోభం నుంచి దేశాన్ని రక్షించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. ప్రజలు, రైతులపై యుద్ధ భారం పడకుండా ఉండేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ప్రధాని మోడీ వెల్లడించారు. సంక్షోభ సమయంలో కూడా ఎలాంటి అంతరాయం లేకుండా దేశంలో అభివృద్ధి కొనసాగుతోందని అన్నారు. ఇలాంటి సమయాల్లో ప్రజలు ఐక్యతతో ఉండాలని, ప్రశాంతతను పాటించాలని పిలుపునిచ్చారు. ఇంధన సంక్షోభాన్ని ప్రస్తావిస్తూ ఈ విషయంలో ప్రజలను భయాందోళనకు గురిచేసే తప్పుడు ప్రచారాలు చేయవద్దని ప్రత్యర్థి రాజకీయ పార్టీలను కోరారు. తమ ప్రభుత్వ విధానాలు దేశ ప్రయోజనాలకు, దేశ ప్రజల ప్రయోజనాలకు అనుగుణంగానే ఉంటాయని ప్రధాని చెప్పారు.

## ఏడు నగరాలకు లబ్ధిచేకూరుస్తున్న నోయిడా కొత్త ఎయిర్‌పోర్టు



**నోయిడా, మార్చి 28:** దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా, అధునాతనంగా నిర్మించిన ఉత్తర ప్రదేశ్, నోయిడాలోని నూతన ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌ను ప్రధాని మోడీశనివారం ప్రారంభించారు. ఈ ఎయిర్‌పోర్ట్ ద్వారా రైతులు, వ్యాపారులకు మేలు జరగడంతోపాటు యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో యూపీ సీఎం ఆదిత్యయోగినాథ్, సివిల్ ఏవియేషన్ మినిస్టర్ రామ్ మోహన్ నాయుడు, అతిథులు పాల్గొన్నారు. నోయిడాలోని జెవార్‌లో ఈ ఎయిర్‌పోర్ట్ నిర్మితమైంది. దీని ప్రారంభోత్సవం సందర్భంగా మోడీ మాట్లాడారు. ఈ ఎయిర్‌పోర్ట్ భారతీయ స్ఫూర్తికి నిదర్శనం. ఇది యూపీలో ఆర్థిక ప్రగతికి సహకరిస్తుంది. సమీప ప్రాంతాలు కూడా అభివృద్ధి చెందుతాయి. యూపీ పశ్చిమ ప్రాంతంలోని రైతులు, యువతకు మరిన్ని అవకాశాలు తెచ్చిపెడుతుంది. అలీగఢ్, ఆగ్రా, మధుర, ఘజియాబాద్, మీరట్, ఎటావా, బులంద్‌షహర్ ప్రాంతాలకు లబ్ధి కలుగుతుంది. ఈ ఎయిర్‌పోర్ట్ నుంచి ప్రతి రెండు నిమిషాలకో విమానం ఎగురుతుంది. ప్రపంచం అంతటికీ చేరుకోవచ్చు అని మోదీ వ్యాఖ్యానించారు. ఇప్పుడు ప్రారంభమైంది ఈ ఎయిర్‌పోర్ట్‌లోని ఫేజ్ 1 మాత్రమే. గ్లోబల్ కనెక్టివిటీని పెంచేందుకు ఇది ఉపయోగపడనుంది. దీనికోసం రూ.11,200 కోట్లు ఖర్చయ్యాయి. ఇది మల్టీ మోడల్ హబ్ ఎయిర్‌పోర్ట్‌గా చెప్పుకోవచ్చు. ఇటు ప్యాసింజర్లకు, అటు కార్గో సేవలకు కూడా ఉపయోగపడుతుంది. సంవత్సరానికి 12 మిలియన్ల మంది ప్యాసింజర్లు అంటే ఒక కోటి 20 లక్షల మంది ప్రయాణికులు ఇక్కడ్నుంచి వెళ్లేందుకు వీలుగా దీన్ని నిర్మించారు. ఇందులో హైటెక్ నావిగేషన్ సిస్టమ్ ఏర్పాటు చేశారు. ఇక్కడ 3,900 మీటర్ల రన్‌వే ఉంది. ఇంటర్నేషనల్ కనెక్టివిటీతోపాటు రీజనల్ కనెక్టివిటీ కూడా పెరగనుంది. ఇది ఇప్పటికే సమీపంలోనే ఉన్న ఢిల్లీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌తో కలిపి సేవలు అందిస్తుంది. 45 రోజుల్లోగా ఇక్కడ్నుంచి విమానయాన సేవలు ప్రారంభమవుతాయి. ముందుగా ప్రాంతీయ విమానాల్ని మాత్రమే నడుపుతారు. ఈ ఏడాది చివరి నుంచి అంతర్జాతీయ విమానాలు నడుపుతారు. త్వరలో డొమెస్టిక్ సేవలే నడుస్తాయి కాబట్టి, ఇండిగో, ఆకాశ ఎయిర్, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ వంటి సంస్థలు ముందుగా విమానాల్ని నడుపుతాయి.



### 164 స్థానాల్లో డిఎంకె పోటీ...

## కాంగ్రెస్‌కు 28 సీట్లు

**చెన్నై, మార్చి 28:** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ కోసం అధికార డీఎంకే తొలి జాబితా విడుదల చేసింది. మొత్తం 234 స్థానాలకు గాను 164 స్థానాల్లో డీఎంకే పోటీ చేయనున్నది. మిగతా 70 స్థానాలను మిత్రపక్షాలకు కేటాయించింది. అసెంబ్లీ ఎన్నికల్లో సీట్ల పంపిణీ గురించి సీఎం ఎంకే స్టాలిన్ శనివారం వెల్లడించారు. 164 స్థానాల్లో తమ పార్టీ పోటీ చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్‌కు 28 సీట్లు, డీఎండీకేకు 10, వీసీకేకు 8 స్థానాలు, సీపీఐ, సీపీఎం పార్టీలకు చెరో 5 సీట్లు, ఎండీఎంకేకు 4, మిగతా సీట్లను చిన్న పార్టీలకు కేటాయించినట్లు వివరించారు. సీఎం ఎంకే స్టాలిన్ తన కొలత్తూరు నియోజకవర్గం నుంచే తిరిగి పోటీ చేయనున్నారు. ఆయన కుమారుడు, డి.సిఎం ఉదయనిధి చెపాక్ ట్రిప్లికేన్ నుంచి బరిలోకి దిగుతున్నారు. ఇటీవల డీఎంకేలో చేరిన మాజీ సీఎం ఓ పన్నీర్‌సెల్వంకు కూడా తొలి జాబితాలో చోటుదక్కింది. బోడినాయకనూరు స్థానం నుంచి ఆయన పోటీ చేయనున్నారు. కోయంబత్తూరు సౌత్ స్థానం నుంచి మాజీ మంత్రి సెంథిల్ బాలాజీ బరిలోకి దిగుతున్నారు.

### తమిళనాడు ఎన్నికల్లో ఖుష్బూ భర్తపోటీ!

**చెన్నై, మార్చి 28:** ప్రముఖ సినీ దర్శకుడు, నటుడు సుందర్ తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. మధురై సెంట్రల్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఆయన పుతియ నీతి కట్చి (పీఎన్‌కే) పార్టీ నుంచి పోటీ చేస్తున్నారు. ఇది అన్నాడీఎంకే కూటమిలోని పార్టీ. ఈ నియోజకవర్గం బరిలో అధికార డీఎంకే పార్టీ నుంచి ఐటీ శాఖ మంత్రి పళనివేల్ త్యాగరాజన్ పోటీ చేసే అవకాశం ఉంది. మధురై సెంట్రల్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పార్టీ తరఫున చిదంబరం పిళ్లై కుమారుడు సుందర్ పోటీ చేస్తున్నారని ప్రకటించారు. సుందర్ అన్నాడీఎంకే పార్టీ గుర్తు మీదే పోటీ చేయనున్నట్లు షణ్ముగం వెల్లడించారు. తన భర్త పోటీ చేయడంపై ఖుష్బూ స్పందిస్తూ, ఆయన సినిమా కెరీర్‌లో మూడు దశాబ్దాలకు పైగా ప్రజలు మద్దతుగా నిలిచారని అన్నారు. అందుకే ఇప్పుడు ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో ఆయన పోటీ చేస్తున్నారని, ఆయన నిర్ణయానికి సుందర్ భార్యగా గర్వపడుతున్నానన్నారు.

### ఎన్నికల్లో గెలిచిన వెంటనే

# ఢిల్లీని స్వాధీనం చేసుకొంటా

### రాణిగంజ్ ఎన్నికల ర్యాలీలో సిఎం మమత



**కోల్‌కతా, మార్చి 28:** పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ బిజెపిపై తీవ్ర విమర్శలు చేశారు. ముర్షిదాబాద్‌లో శుక్రవారం రామనవమి శోభాయాత్ర జరుగుతున్న సమయంలో ఘర్షణలు చోటుచేసుకోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పశ్చిమబెంగాల్‌ను ధ్వంసం చేయాలని చూస్తే బిజెపి దేశంలో అధికారాన్ని కోల్పోవడం ఖాయమని అన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో విజయం సాధించిన అనంతరం ఢిల్లీని స్వాధీనం చేసుకోవడానికి అన్ని రాజకీయ పార్టీలతో కలిసి ముందుకు వెళ్తానన్నారు. బెంగాల్‌లోని రాణిగంజ్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో ఆమె మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తే ఇళ్లపైకి బుల్డోజర్లను ప్రయోగించి ప్రజలందరినీ బయటకు గెంటేస్తారని మమత ఆరోపించారు. తమ గెలుపుకోసం దర్యాప్తు సంస్థలను ఉపయోగించుకుంటూ బిజెపి నేతలు అన్ని హద్దులను దాటుతున్నారని మండిపడ్డారు. ఆ పార్టీ ఆదేశాల మేరకు ఎన్నికల సంఘం రాష్ట్రంలో ఎలక్షన్స్‌కు ముందు హడావిడిగా సర్ ప్రక్రియ చేపట్టిందని ఆరోపించారు. ఓటరు జాబితా నుంచి బెంగాలీ ఓటర్లను తొలగించడానికి ఎన్నికల కమిషన్‌ను బిజెపి పావులా వాడుకుంటోందన్నారు. రాష్ట్రంలో బిజెపి ఉనికి లేకుండా చేయడం, ఆ పార్టీ నుంచి దేశాన్ని రక్షించడమే తృణమూల్ కాంగ్రెస్ ప్రధాన లక్ష్యమన్నారు. రాణిగంజ్‌లోని పర్వత ప్రాంతాల్లో తరచూ కొండచరియలు విరిగిపడుతుండడం వల్ల అక్కడి ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని మమత ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి ప్రమాదకర ప్రాంతాలను విడిచిపెట్టి సురక్షిత ప్రాంతాలకు వెళ్లే వారికి తమ ప్రభుత్వం గృహవసతితో పాటు రూ.10 లక్షల ఆర్థికసాయం అందిస్తుందని హామీ ఇచ్చారు.

# నోయిడా వెళ్లొద్దన్నారు.. ప్రధాని పదవి పోతుందన్నారు!

### విమానాశ్రయ ప్రారంభోత్సవ సభలో ప్రధాని మోడీ

**లక్నో, మార్చి 28:** ఉత్తరప్రదేశ్‌లో పర్యటించిన సందర్భంగా ప్రధాని నరేంద్రమోడీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. జెవర్‌లో నోయిడా అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ విపక్ష సమాజ్‌వాది పార్టీపై విమర్శలు చేశారు. ఆ పార్టీ నేతలు తమ మూఢనమ్మకాలు, పిరికితనంతో నోయిడాను గాలికొదిలేశారని ధ్వజమెత్తారు. అధికారంలో ఉన్నవారు నోయిడాలో పర్యటిస్తే అది వారికి అపశకునంగా మారుతుందనే నమ్మకం ఎంతోకాలంగా ప్రచారంలో ఉంది. దానిని ఉద్దేశించే మోడీ మాట్లాడారు. గతంలో ఉత్తరప్రదేశ్‌లో అధికారంలో ఉన్నవారు తమ పదవులను కోల్పోతామనే భయంతో ఈ నగరానికి రావడమే మానేశారు. సమాజ్‌వాది ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఓసారి నోయిడాకు వచ్చేందుకు ప్లాన్ చేసుకున్నాను. అప్పుడు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో ఆందోళనకు గురయ్యారు. ఆయన రాకపోగా నన్నుకూడా రావొద్దని చెప్పారు. మోడీజీ నోయిడా వెళ్లవద్దు. మీరు ఇటీవలే ప్రధాని అయ్యారు అని చెప్పుకొచ్చారు. నేను వెంటనే ఆ ప్రాంత ప్రజల ఆశీర్వాదం కోసం వెళ్తాను. అది సుదీర్ఘకాలం దేశానికి సేవ చేసే అవకాశాన్ని ఇస్తుంది అని నాడు బదులిచ్చాను. ఒకప్పుడు రాజకీయ నేతలు వదిలేసిన ఈ ప్రాంతమే ఇప్పుడు ప్రపంచస్థాయి నేతలను ఆహ్వానించేందుకు సిద్ధంగా ఉంది. నేడు దేశానికి గర్వకారణంగా నిలిచింది అని మోడీ పేర్కొన్నారు. అసలు ఈ నమ్మకానికి 1988 జూన్‌లో పునాది పడింది. అప్పుడు వీర్ బహదూర్‌సింగ్ సిఎంగా ఉన్నారు. ఆయన నోయిడా వెళ్లి వచ్చిన కొన్ని రోజులకే సిఎం పదవి కోల్పోవాల్సి వచ్చింది. ఆ తర్వాత మరికొందరు సిఎంలకు అలాంటి పరిస్థితే ఎదురైంది.

## నేపాల్ మాజీ ప్రధాని, హోంమంత్రుల అరెస్టు!



**ఖాట్మండు, మార్చి 28:** నేపాల్ దేశ మాజీ ప్రధాని కేపీ శర్మ ఓలిని బాలేన్‌షా ప్రభుత్వం అరెస్టు చేసింది. తన అరెస్టును శర్మ ఓలి తీవ్రంగా ఖండించారు. రాజకీయ ప్రతీకార చర్యలో భాగంగానే తనను అరెస్టు చేశారని శర్మ విమర్శించారు. కేపీ శర్మ ఓలిని భక్తపూర్‌లోని తన నివాసం నుంచి నేపాల్ పోలీసులు అరెస్ట్ చేశారు. నేపాల్ నూతన ప్రధానిగా బాలేంద్ర షా ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన మరుసటి రోజే శర్మ అరెస్టు జరగడం గమనార్హం. గత ఏడాది నేపాల్‌లో ప్రభుత్వంపై తిరుగుబాటు జరిగిన సంగతి తెలిసిందే. దేశంలో అవినీతి పెరిగిపోయిందని, ప్రభుత్వం దిగిపోవాలని కోరుతూ గత సెప్టెంబర్‌లో జెన్‌జీ యువత భారీ ఉద్యమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా హింస చెలరేగింది. ఈ హింసను ఆపేక్రమంలో అప్పటి ప్రధాని శర్మ ఓలి తీవ్ర మారణహోమానికి పాల్పడ్డారని ఆరోపిస్తూ నేపాల్ ప్రభుత్వం ఇప్పుడు ఆయనను అరెస్టు చేసింది. ఇదే కేసులో మాజీ హోంమంత్రి రమేష్ లేఖక్‌ను కూడా ప్రభుత్వం అరెస్టు చేసింది. గత ఏడాది జరిగిన హింసపై దర్యాప్తు జరిపిన నేపాల్ హోం శాఖ తాజాగా వీరికి అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. స్పెషల్ కోర్ట్ జడ్జ్ గౌరి బహదూర్ కార్కి ఆధ్వర్యంలోని కమిషన్ ఆదేశాల మేరకు ఓలి, రమేష్‌ను అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. ముగ్గురిపై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేయగా, వీటికి గరిష్టంగా పదేళ్ల శిక్షపడే అవకాశం ఉంది. తన అరెస్టుపై శర్మ ఓలి స్పందించారు. తన అరెస్టు రాజకీయ ప్రతీకార చర్య అని, దీనిపై చట్టబద్ధంగా పోరాడుతానని తెలిపారు. నిరసనల సందర్భంగా జరిగిన హింసలో తన పాత్ర ఏమాత్రం లేదని ఖండించినట్లు శర్మ ఓలి తరఫు లాయర్లు తెలిపారు.

## మోడీ ట్రంప్ చర్చల మధ్యలో మస్క్ ఎంట్రీ

### అదంతా ఫేక్ అన్న కేంద్ర విదేశాంగశాఖ



**న్యూఢిల్లీ, మార్చి 28:** పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో, ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత ప్రధాని నరేంద్రమోదీకి ఫోన్ చేసిన విషయం తెలిసిందే. ట్రంప్, మోదీ మాట్లాడుకుంటుండగా, మధ్యలో ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ కూడా జాయిన్ అయినట్లు మీడియా, సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం సాగుతోంది. మోదీ, ట్రంప్ ఫోన్ కాల్ మాట్లాడు తుండగా, మస్క్ కూడా జాయిన్ అయ్యారని జరుగుతోన్న ప్రచారంపై కేంద్ర ప్రభుత్వం స్పందించింది. అయితే ఈ వార్తలను కేంద్ర ప్రభుత్వం తోసిపుచ్చింది. ఈ విషయం తమ దృష్టికివచ్చిందని తెలిపింది. మార్చి 24న మోదీ, ట్రంప్ మాత్రమే ఫోన్‌లో మాట్లాడుకున్నట్లు స్పష్టం చేసింది. పశ్చిమాసియా ఉద్రిక్తతలపై ఇద్దరు నేతలు తమ అభిప్రాయాలను పంచుకున్నట్లు విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇరాన్, ఇజ్రాయెల్‌అమెరికా మధ్య యుద్ధం ప్రారంభమైన అనంతరం మోదీ, ట్రంప్ మధ్య ఈ సంభాషణే మొదటిది. అయితే ఈ చర్చలోకి మూడో వ్యక్తి రాలేదని విదేశాంగ మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. పశ్చిమాసియా ఉద్రిక్తతలపై మోదీ, ట్రంప్ చర్చించాలని భారత్‌లోని అమెరికా రాయబారి సెర్గియో గోర్ తెలిపారు. హర్మూజ్ జలసంధిని తెరిచి ఉంచాల్సిన అవశ్యకతపై వారు మాట్లాడుకున్నారని వెల్లడించారు. సున్నితమైన జాతీయ భద్రతా సమస్యలపై ఇద్దరు దేశాధినేతలు చర్చించుకుంటుండగా, మస్క్ ఆ కాల్‌లో జాయిన్ అయినట్లు అమెరికా మీడియా సంస్థ ఒకటిపేర్కొంది. ఇద్దరు దేశాధినేతల మధ్య జరిగిన ఫోన్ సంభాషణలో ఒక పౌరుడు పాల్గొనడం అసాధారణమని ఆ కథనంలో పేర్కొంది. దీనితో భారత ప్రభుత్వం స్పందించింది.

## భార్యతో అసహజ శృంగారం నేరమేమీకాదు!

### భార్య పిటిషన్ కొట్టివేసిన మధ్యప్రదేశ్ హైకోర్టు



**భోపాల్, మార్చి 28:** భార్యతో అసహజ శృంగారం జరిపారన్న ఆరోపణలపై భర్త మీద ఐపీసీ సెక్షన్ 377 కింద కేసు నమోదు చేయడం చెల్లదని మధ్యప్రదేశ్ హైకోర్టు స్పష్టం చేసింది. ఈ మేరకు గ్వాలియర్ ధర్మాసనం ఒక కీలక తీర్పును వెలువరించింది. మధ్యప్రదేశ్‌లోని భింద్ జిల్లాకు చెందిన ఓ మహిళ తన భర్తపై తీవ్ర ఆరోపణలు చేసింది. తన భర్త అసహజ శృంగారానికి పాల్పడ్డాడని, వరకట్నం కోసం వేధించాడని, దాడి చేసి బెదిరించాడని పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు ఆమె భర్తపై సెక్షన్ 377 (అసహజ నేరాలు), 498 (వరకట్న వేధింపులు), 323 (దాడి), 506 (బెదిరింపులు) కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ కేసును రద్దు చేయాలని కోరుతూ భర్త హైకోర్టును ఆశ్రయించాడు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన జస్టిస్ మిలింద్ రమేశ్ ఫడ్కే, సెక్షన్ 377 కింద నమోదైన కేసును కొట్టివేశారు. వివాహిత దంపతుల మధ్య జరిగే లైంగిక చర్యలను ఈ సెక్షన్ కింద నేరంగా పరిగణించలేమని ధర్మాసనం అభిప్రాయపడింది. వైవాహిక బంధంలో భర్త తన భార్యతో చేసే లైంగిక చర్య రేప్ కాదని సెక్షన్ 375లో ఉన్న మినహాయింపును కోర్టు ప్రస్తావించింది. అందువల్ల, భార్యాభర్తల మధ్య జరిగే అసహజ సంభోగాన్ని కూడా సెక్షన్ 377 కింద నేరంగా చూడలేమని స్పష్టం చేసింది. అయితే, వరకట్న వేధింపులు, దాడి, బెదిరింపులకు సంబంధించిన ఇతర సెక్షన్ల కింద కేసులను కొట్టివేయడానికి కోర్టు నిరాకరించింది. ఆ ఆరోపణలపై విచారణ కొనసాగించాలని ఆదేశించింది. ఇటీవల గ్వాలియర్‌చంబల్ ప్రాంతంలో వైవాహిక వివాదాల్లో సెక్షన్ 377ను ఆయుధంగా వాడుతున్నారని కోర్టు ఈ సందర్భంగా వ్యాఖ్యానించింది.

# పశ్చిమాసియాలో మంటలు

## అమెరికావద్ద తరిగిపోతున్న తోమహాక్‌లు

**వాషింగ్టన్, మార్చి 28:** ఇరాన్‌పై యుద్ధాన్ని మొదలుపెట్టిన దగ్గరి నుంచి అమెరికా 850 తోమహాక్ క్రూజ్ క్షిపణులను ప్రయోగించింది. ఈ నంబర్ అమెరికా రక్షణ వర్గాలను కలవరానికి గురిచేస్తోందట. సగటున ఒక యేడాదికి పెంటగాన్ కొనుగోలు చేసే వాటికంటే ఆ సంఖ్య తొమ్మిది రెట్లు ఎక్కువట. సెంటర్ ఫర్ స్ట్రాటజిక్ అండ్ ఇంటర్నేషనల్ స్టడీస్ గణాంకాల ప్రకారం.. అమెరికా యేడాదికి 90 వరకు తోమహాక్‌లను కొనుగోలు చేస్తుంటుంది. 2026 యేడాదికి యుఎస్ నేవీ నుంచి 57 మిస్సైళ్లకే రిక్వెస్ట్ వచ్చిందని యుఎస్ డిఫెన్స్ డిపార్ట్‌మెంట్ బడ్జెట్ పత్రాల ద్వారా వెల్లడవుతోంది. ప్రస్తుతం భారీ స్థాయిలో వీటిని వినియోగించడంతో అవి తరిగిపోతున్నాయనే ఆందోళన వ్యక్తమవుతోంది. అయితే ట్రంప్ యంత్రాంగం మాత్రం అలాంటిది ఏమీ లేదని చెబుతోంది. అయితే ట్రంప్ యంత్రాంగం మాత్రం అలాంటిది ఏమీ లేదని చెబుతోంది. 'యుద్ధ లక్ష్యాలను పూర్తి చేసేందుకు కావాల్సిన ఆయుధ సంపత్తి అమెరికా వద్ద ఉంది. అమెరికా అభివృద్ధి చేసిన ఆయుధాల ఉత్పత్తి వేగవంతం చేసేలా చర్యలు తీసుకుంటున్నారు' అని కొరత వార్తలను వైట్‌హౌస్ కరోలిన్ లీవిట్ కొట్టిపడేశారు. అసలేమిటీ తోమహాక్.. సుదూర లేక అత్యంత పటిష్టమైన లక్ష్యాలను ఛేదించేటప్పుడు అమెరికా తోమహాక్‌లను రంగంలోకి దింపుతుంది. ప్రస్తుతం ఇరాన్ లక్ష్యాలపై యుఎస్ వీటిని పదేపదే వాడుతోంది. వీటిని ఎక్కువగా విధ్వంసక నౌకలు, జలాంతర్గాముల నుంచి ప్రయోగిస్తుంటారు. అత్యంత కచ్చితత్వంతో 1000 మైళ్లకు (1609 కి.మీ.)పైగా దూరంలో ఉన్న లక్ష్యాలను ఢీకొడుతుంది. అధునాతన గగనతల రక్షణ వ్యవస్థలను కూడా దాటుకొని దాడి చేస్తుంది.

### గల్ఫ్‌దేశాలపై క్షిపణులతో

## విరుచుకుపడుతున్న ఇరాన్

**టెహ్రాన్; మార్చి 28:** గల్ఫ్ దేశాలపై ఇరాన్ క్షిపణి దాడులతో విరుచుకుపడుతున్నది. క్షిపణి శకలాలు మీద పడి యూఏఈ లోని అబుదాబిలో ఐదుగురు భారతీయులు గాయపడ్డారు. అబుదాబిలోని అధికారులు ఈ విషయాన్ని ధ్రువీకరించారు. ఇదిలావుంటే తమవైపు దూసుకొచ్చిన ఓ బాలిస్టిక్ క్షిపణిని గగనతల రక్షణ వ్యవస్థలు సమర్థవంతంగా అడ్డుకున్నాయని, యూఏఈ రక్షణ మంత్రిత్వశాఖ పేర్కొన్నది. క్షిపణి శకలాలు కెజాద్‌లోని రెండు ప్రాంతాల్లో పడటంతో పెద్దఎత్తున మంటలు చెలరేగినట్లు యూఏఈ డిఫెన్స్ మినిస్ట్రీ తెలిపింది. మంటలను అదుపులోకి తీసుకొచ్చేందుకు అధికారులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నది. ఈ క్రమంలో అక్కడ ఉన్న ఐదుగురు భారతీయులు గాయపడ్డారని, ప్రస్తుతం వారు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని తెలిపింది.

### మొజ్తబా ఖమేనీ చనిపోయి ఉండొచ్చు...

## ఇరాన్‌కు సుప్రీం కమాండర్లు ఎవరూ లేరు!

**మయామి, మార్చి 28:** ఇరాన్‌తో కొనసాగుతున్న యుద్ధం నేపథ్యంలో ఆ దేశ నాయకత్వంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ అయతొల్లా మొజ్తబా ఖమేనీ మరణించి ఉండొచ్చని, ప్రస్తుతం ఆ దేశంలో పనిచేసే నాయకత్వమే లేకుండా పోయిందని ఆయన పేర్కొన్నారు. అమెరికా సైనిక దాడుల ప్రభావంతో ఇరాన్ ఉన్నత స్థాయి కమాండ్ మొత్తం తుడిచిపెట్టుకుపోయిందని, ఇది ఆ దేశ నాయకత్వంపై తీవ్ర అనిశ్చితిని సృష్టించిందని ట్రంప్ అన్నారు. మయామిలో జరిగిన ఫ్యూచర్ ఇన్వెస్ట్‌మెంట్ ఇనిషియేటివ్ ప్రయారిటీ సమ్మిట్‌లో ప్రసంగించిన ట్రంప్, ఇరాన్‌పై యుద్ధం, అమెరికా సైనిక చర్యల ప్రభావం గురించి విశ్లేషించారు. ఈ సందర్భంగా ఇరాన్ నాయకత్వం, సైనిక శక్తిని పూర్తిగా నాశనం చేశామని ఆయన వ్యాఖ్యానించారు. వారి నాయకులంతా చనిపోయారు వారి సుప్రీం లీడర్ ఇక సుప్రీం కాదు. ఆయన చనిపోయారని ట్రంప్ తెలిపారు. అమెరికా ఆపరేషన్లతో ఇరాన్ సైనిక సామర్థ్యాలను ఊహించిన దానికంటే ఎక్కువగా నిర్వీర్యం చేశామని ట్రంప్ అన్నారు.

### గూగుల్‌పై జెఫ్రీ ఎప్‌స్టీన్

## బాధితులు పరువునష్టం దావా!

**వాషింగ్టన్,మార్చి 28:** ప్రముఖ టెక్ దిగ్గజం గూగుల్‌పై జెఫ్రీ ఎప్‌స్టీన్ లైంగిక వేధింపుల బాధితులు దావా వేశారు. తమ వ్యక్తిగత సమాచారాన్ని గూగుల్ ఏఐ టూల్స్, సెర్చ్ ఇంజిన్ బహిర్గతం చేయడం వల్ల తీవ్ర వేధింపులు, బెదిరింపులు ఎదుర్కొంటున్నామని, మానసికంగా తీవ్ర క్షోభకు గురవుతున్నామని వారు ఆరోపించారు. తమ గుర్తింపు బయటపడటంతో కొత్తగా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నామని వారు కోర్టుకు విన్నవించారు. అమెరికాలోని ఓ ఫెడరల్ కోర్టులో జేన్ డో అనే బాధితురాలు తనలాంటి ఇతర బాధితుల తరఫున ఈ వ్యాజ్యం దాఖలు చేశారు. బాధితుల పేర్లు, ఈమెయిల్ అడ్రస్‌లు, ఫోన్ నంబర్ల వంటి అత్యంత సున్నితమైన వివరాలను తొలగించాలని పలుమార్లు కోరినప్పటికీ, గూగుల్ ప్లాట్‌ఫామ్‌లలో అవి కనిపిస్తూనే ఉన్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. 2025 చివర్లో, 2026 ప్రారంభంలో అమెరికా న్యాయ శాఖ విడుదల చేసిన కొన్ని పత్రాల ద్వారా ఈ సమస్య మొదలైంది. ఈ పత్రాల్లో పొరపాటున దాదాపు 100 మంది ఎప్‌స్టీన్ బాధితుల వివరాలు బయటకు వచ్చాయి. ప్రభుత్వం తమ తప్పును గుర్తించి, ఆ సమాచారాన్ని వెనక్కి తీసుకునే ప్రయత్నం చేసినప్పటికీ, అప్పటికే ఆ డేటా ఆన్‌లైన్‌లో విస్తృతంగా వ్యాపించింది. ఈ సమాచారాన్ని గూగుల్ తన సెర్చ్ ఫలితాల్లో, ఏఐ ద్వారా రూపొందించిన సమాధానాల్లో చూపిస్తూనే ఉందని బాధితులు ఆరోపిస్తున్నారు. తెలియని వ్యక్తులు ఫోన్లు చేస్తున్నారు. ఈమెయిల్స్ పంపుతున్నారు. మా భద్రతకే ముప్పు వాటిల్లేలా బెదిరిస్తున్నారు. మేం బాధితులమైనప్పటికీ, ఎప్‌స్టీన్‌కు సహకరించిన వారిగా నిందిస్తున్నారని దావాలో ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దావా ఏఐ టెక్నాలజీల వినియోగం, వ్యక్తిగత గోప్యత, సున్నితమైన సమాచారాన్ని ప్రదర్శించే ప్లాట్‌ఫామ్‌ల జవాబుదారీతనంపై కొత్త చర్చకు దారితీసింది. గూగుల్ లాంటి దిగ్గజ సంస్థపై ఈ వ్యాజ్యం దాఖలు కావడంతో ఫిల్టర్ చేయని ఏఐ సమాధానాలు, సెర్చ్ ఫలితాలు ఎంతటి తీవ్ర పరిణామాలకు దారితీస్తాయో స్పష్టమవుతోంది.

## గ్యాసోలిన్‌పై రష్యా నిషేధం.. భారత్‌పై ప్రభావం ఎంత?

**న్యూఢిల్లీ, మార్చి 28:** పశ్చిమాసియా ఉద్రిక్తతల వేళ అంతర్జాతీయంగా ఇంధన సంక్షోభం నెలకొంది. ఇలాంటి సమయంలో రష్యా కీలక ప్రకటన చేసింది. ఏప్రిల్ ఒకటి నుంచి గ్యాసోలిన్ (పెట్రోల్) ఎగుమతులపై నిషేధం విధిస్తున్నట్లు వెల్లడించింది. దేశీయ సరఫరాకు ప్రాధాన్యం ఇచ్చేందుకు ధరలను స్థిరీకరించే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో భారత్‌పై ప్రభావం గురించి విశ్లేషణలు వస్తున్నాయి. భారత్ తన ఇంధన అవసరాలు తీర్చుకునేందుకు 80 శాతం మేర ముడిచమురు దిగుమతులపైనే ఆధారపడుతోంది. అందులో 20 శాతం రష్యా నుంచే వస్తున్నాయి. మన వద్దే భారీ స్థాయిలో రిఫైనింగ్ సామర్థ్యం ఉండటంతో.. మన దిగుమతుల్లో గ్యాసోలిన్ లేక ఇతర శుద్ధి చేసిన ఉత్పత్తుల వాటా స్వల్పమే. దేశంలో రిఫైనరీలు రోజుకు 5.6 మిలియన్ల బ్యారెళ్ల మేర చమురును శుద్ధి చేస్తున్నాయి. ఈ రిఫైనింగ్ వల్ల దేశీయ అవసరాలు తీరడమే గాకుండా పలు ఉప ఉత్పత్తులు విదేశాలకు ఎగుమతి అవుతున్నాయి. ఈ నిషేధం సహా ప్రపంచ ఇంధన మార్కెట్లలో అంతరాయాలతో ముడిచమురు ధరలు పెరగొచ్చనే ఆందోళన వ్యక్తమవుతోంది. ఇప్పటికే ఇరాన్ యుద్ధం కారణంగా హర్మూజ్‌లో నౌకల రవాణాకు ఆటంకం ఏర్పడటంతో ధరలు భగ్గుమం టున్నాయి. ముందు 70 డాలర్లుగా ఉన్న ఒక బ్యారెల్ క్రూడ్ ఆయిల్ ధర 100 డాలర్లు దాటింది.

## క్లాస్‌రూమ్‌లో ముస్లిం విద్యార్థినిపై టీచర్ ఉగ్రవాది వ్యాఖ్యలు

### భారీ ఎత్తున వెల్లువెత్తిన నిరసన



**బెంగళూరు, మార్చి 28:** బెంగళూరులోని ఓ ప్రఖ్యాత ప్రైవేట్ యూనివర్సిటీలో దారుణ ఘటన చోటుచేసుకుంది. క్లాస్‌రూమ్‌లో ఓ ముస్లిం విద్యార్థిని ఉగ్రవాది అంటూ ఓ ప్రొఫెసర్ పలు మార్లు సంబోధించడం కలకలం రేపింది. ఆ ప్రొఫెసర్‌ను యాజమాన్యం సస్పెండ్ చేసింది. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో విద్యార్థులు, విద్యార్థి సంఘాలతో పాటు పలువురి నుంచి తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది. బనశంకరి రింగ్ రోడ్ క్యాంపస్‌లో ఈనెల 24న ఈ సంఘటన జరిగింది. ప్రొఫెసర్ డాక్టర్ మురళీధర్ దేశ్‌పాండే, అఫాన్ అనే ముస్లిం విద్యార్థిని లక్ష్యంగా చేసుకుని దాదాపు 60 మంది విద్యార్థుల ముందు 13 సార్లు ఉగ్రవాది అని పిలిచినట్లు ఆరోపణలు వచ్చాయి. నీలాంటి వాళ్ల వల్లే ఇరాన్ యుద్ధం వచ్చింది ట్రంప్ నిన్ను తీసుకెళతాడు, మీరంతా మూర్ఖులు, నరకానికి పోతారనేటుంటి అవమానకరమైన వ్యాఖ్యలు చేసి క్లాస్‌లో భయానక వాతావరణం సృష్టించారని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనను ఓ విద్యార్థి వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో అది క్షణాల్లో వైరల్‌గా మారింది. విద్యాసంస్థలో మత వివక్ష, విద్వేష ప్రసంగంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. దీనికి తోడు, కీలక ఆధారంగా ఉండే క్లాస్‌రూమ్‌లోని సీసీటీవీ ఫుటేజ్‌ను డిలీట్ చేశారనే ఆరోపణలు రావడం కలకలం రేపుతోంది. బాధితుడికి మద్దతుగా మాట్లాడిన కొంత మంది విద్యార్థులను క్లాస్‌లో మాట్లాడుతున్నారనే కారణంతో సస్పెండ్ చేశారని కూడా సమాచారం. ప్రొఫెసర్ తన తప్పును అంగీకరిస్తూ కాలేజీ యాజమాన్యానికి రాతపూర్వకంగా క్షమాపణలు చెప్పినప్పటికీ, బాధిత విద్యార్థికి నేరుగా క్షమాపణ చెప్పలేదని తెలుస్తోంది. ఆయన తరఫున డిపార్ట్‌మెంట్ హెడ్ క్షమాపణ చెప్పారని, విద్యార్థిపై పరోక్షంగా ఒత్తిడి తెచ్చారని కూడా ఆరోపణలు వస్తున్నాయి. ఈ ఘటనను మత విద్వేష ప్రసంగంగా పేర్కొంటూ నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా (ఎన్ఎస్‌యూఐ) ఫిర్యాదు చేసింది. తీవ్ర వ్యతిరేకత రావడంతో, యూనివర్సిటీ యాజమాన్యం ప్రొఫెసర్ దేశ్‌పాండేను సస్పెండ్ చేసి, ఘటనపై అంతర్గత విచారణ జరుపుతున్నట్లు ప్రకటించింది. విద్యాసంస్థల్లో ఇలాంటి వివక్ష పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి.

28-3Pg6exHMNWJQE 10_28-3Pg6exHMNWJQE.qxd 28/Mar/26 11:33 PM Page 1



# ఆగివున్న బస్సును ఢీకొన్న కారు

## - భార్య, భర్తతో పాటు మూడేళ్ల చిన్నారి మృతి - చిత్తూరు జిల్లాలో రోడ్డు ప్రమాదం



పాలమాకులపల్లి వద్ద బస్సును డీకొన్న కారు

**చిత్తూరు, మార్చి 28 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం పాలమాకులపల్లి గ్రామ సమీపంలో జాతీయ రహదారిపై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో భార్యభర్తతో పాటు మూడేళ్ళ చిన్నారి మృత్యుఒడికి చేరుకున్నారు. కారు డ్రైవర్ తీవ్ర గాయాలతో చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ రోడ్డు ప్రమాదంలో తెలంగాణ రాష్ట్రం వరంగల్ నగరంకు చెందిన దాపు శ్రీధర్‌కుమార్(46), అతని భార్య ఎన్.లక్ష్మీ(42)లతో పాటు వీరి మూడేళ్ళ కుమార్తె ఆద్విక అక్కడికక్కడే మృతి చెందారు. ఆగి వున్న అర్టీసీ బస్సును వెనుకవైపు నుండి అతివేగంగా వచ్చిన కారు ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. వివరాలిలా వున్నాయి. కర్నాటక రాష్ట్రం బెంగళూరులో దాపు శ్రీధర్‌కుమార్, ఎన్.లక్ష్మీలు వివాహం చేసుకుని సాఫ్ట్‌వేర్ ఉద్యోగులుగా స్థిరపడ్డారు. వీరికి మూడేళ్ళ చిన్నారి ఆద్విక వుంది. వీరు తిరుమల శ్రీవారి దర్శనం చేసుకోవడానికి బెంగళూరు నుండి అద్దెకు కారు మాట్లాడుకుని శనివారం తెల్లవారుజాము 2 గంటలకు బెంగళూరులో బయలుదేరారు. దాపు శ్రీధర్‌కుమార్ తన మూడేళ్ళ చిన్నారి ఆద్వికను గుండెలకు హద్దుకుని డ్రైవర్ ప్రక్క సీట్లో ఆసీనుడు కాగా, భార్య లక్ష్మీ కారు వెనుక సీటులో కూర్చొంది. ఈ క్రమంలో కారు పలమనేరు నుండి చిత్తూరు వైపుకు వస్తున్న అర్టీసీ బస్సు పాలమాకులపల్లి గ్రామం బస్‌స్టాప్ వద్ద ప్రయాణీకులను ఎక్కించుకోవడానికి నిలిచింది. ఈ సమయంలో వెనుకవైపు అతివేగంగా వచ్చిన కారు బస్సును డీకొంది. బస్సు వెనుకవైపు కారు వైగంగా ఢీకొనడంతో కారు ముందు భాగం బస్సు వెనుకవైపు చొచ్చుకుపోయింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న దాపు శ్రీధర్‌కుమార్, అతని భార్య ఎన్.లక్ష్మీ, కుమార్తె మూడేళ్ళ చిన్నారి ఆద్వికలు అక్కడిక్కడే మృతి చెందారు. కారు డ్రైవర్ వెంకటేష్ ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన వెంకటేష్‌ను మొదట పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రి ఆపై మెరుగైన వైద్యం కోసం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నిలిచి వున్న బస్సును వేగంగా కారు ఢీకొనడంతో బస్సు వెనుక భాగంలో కారు ముందుభాగం చొచ్చుకొని వెళ్ళింది. కారులో ఎంత మంది ప్రయాణీకులు ప్రయాణిస్తున్న విషయం సైతం తెలియని పరిస్థితి ఏర్పడటంతో పోలీసులు రంగంలోకి దిగి బస్సు నుండి కారును క్రేన్, జెసిబిలతో పాటు కట్టర్లను ఉపయోగించి విడదీశారు. కారు ముందు సీటులో దాపు శ్రీధర్‌కుమార్ గుండెలపై హత్తుకుని వున్న ఆద్విక మృతి చెందిన దృశ్యం చూసి స్థానికులు కన్నీటి పర్యంతం అయ్యారు. పోలీసులు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం బంగారుపాళ్యం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పలమనేరు డిఎస్పీ దేగల ప్రభాకర్, బంగారుపాళ్యం ఇన్స్‌పెక్టర్ కత్తి శ్రీనివాసులు సంఘటనా స్థలం పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యార్థుల భాగస్వామ్యంతోనే

# స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర

## - తిరుపతి కమిషనర్ మౌర్య



**తిరుపతి,మార్చి 28ప్రభాతవార్తప్రతినిధి:** స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో విద్యార్థుల భాగస్వామ్యంతో ఉత్తమ ఫలితాలు సాధించవచ్చునని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమం లో భాగంగా శనివారం ఎస్వీయు ఆడిటోరియం వద్ద "జీరో వేస్ట్ ఇన్నిట్యూట్యాటీన్స్" తీమ్ తో చెత్త నిర్వహణపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పచ్చదనం సుందరీకరణ కార్పొరేషన్ ఛైర్పర్సన్ సుగుణమ్మ, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, నగరపాలక అదనపు కమిషనర్ శారదా దేవి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య,ఆరోగ్యఅధికారి డాక్టర్ యువ అన్వేష్, ఎస్వీయు రెక్టార్ ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు, పాల్గొని చెత్త నిర్వహణపై అవగాహన కల్పించారు. ఎస్వీయు లైబ్రరీ వద్ద పరిసరాలు శుభ్రం చేసి, మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జనవరి 2025 నుంచి ప్రతినెల మూడవ శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి పిలుపుమేరకు ప్రత్యేక తీమ్ తో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. జీరో వేస్ట్ ఇన్నిట్యూషన్ థీమ్ తో యూనివర్సిటీ లో చెత్త నిర్వహణపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. గత ఏడు సంవత్సరాల ముందు నుండి నగరంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం అమలు చేస్తున్నామని తెలుప్పారు. అయినా పలు చోట్ల వినియోగం జరుగుతోందని తెలిపారు. ఇన్నిట్యూషన్ లోని విద్యార్థుల్లో మార్పు వస్తే ప్లాస్టిక్ వినియోగం పూర్తిగా నిర్మూలించవచ్చునని తెలిపారు. మన దగ్గర ఉత్పత్తి అయ్యే చెత్తను మనమే నిర్వహణ చేస్తే మనం మొక్కలకు వినియోగించ వచ్చునని తెలిపారు. పొడి చెత్త రిసైకిల్ చేయించాలని తెలిపారు. జీరో వేస్ట్ కొరకు అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఫోర్ బిన్ సిస్టం ద్వారా తడి, పొడి, ప్రమాదకర వ్యర్థాలు, ఈ వేస్ట్ అనే నాలుగు రకాలుగా చెత్త ను వేరు చేసి ఇవ్వాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ ఇండ్ల నుండి ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను హోమ్ కంపోస్ట్ చేసి మొక్కలకు ఎరువుగా వినియోగించుకునేలా విద్యార్థులు అవగాహన కల్పించాలని తెలిపారు. ఎనర్జీ ఎఫిషియేన్సీ లో భాగంగా ఎల్.ఈ.డి. లైట్స్ వినియోగించడం, సోలార్ విద్యుత్ ఉత్పత్తి వంటివి చేయాలని తెలిపారు. తద్వారా ఎనర్జీ వినియోగం తగ్గి పర్యావరణ పరిరక్షణకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు.

స్ట్రీట్ ప్లే చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ శారదా దేవి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, మునిసిపల్ ఇంజనీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవిన్యూ అధికారులు సేతుమాదవ్, రవి, నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# 24 జంటలకు పెళ్లి జరిపించిన మాజీ మంత్రి రఘువీరారెడ్డి



నూతన వధూవరులకు కొత్త వస్త్రాలు, మంగళసూత్రాలను అందజేస్తున్న రఘువీరారెడ్డి దంపతులు, నంజవధూత స్వామీజీ

**అనంతపురం, మార్చి 28, (ప్రభాతవార్త బ్యూరో)** శ్రీసత్యసాయి జిల్లా మడకశిర మండలం నీలకంఠాపురం గ్రామంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని సామూహిక వివాహ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. సీడబ్ల్యూసీ సభ్యులు, మాజీ మంత్రి డాక్టర్ ఎన్. రఘువీరారెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలో లోకకళ్యాణం కోసం జరిగిన సీతారాముల కళ్యాణంతో పాటు, నిరుపేద కుటుంబాలకు చెందిన 24 జంటలు ఒక్కటయ్యాయి. రఘువీరారెడ్డి దంపతులు ఎన్నో జంటలకు స్వయంగా ఉచితంగా వివాహాలు జరిపించి ఆదర్శంగా నిలిచారు.వివాహ వేడుకల్లో భాగంగా కొందరు వధూవరులు తమ సాంప్రదాయం ప్రకారం గుర్రాలపై ఊరేగింపుగా కళ్యాణ వేదికకు చేరుకోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ముఖ్యంగా హెచ్.ఆర్. పాళ్యంకు చెందిన మంజునాథ్ సంకమ్మ జంట గుర్రంపై రావడం భక్తులను, గ్రామస్తులను విశేషంగా ఆకట్టుకుంది. శ్రీ నంజవధూత స్వామీజీతో కలిసి రఘువీరారెడ్డి దంపతులు ప్రతి జంటకు స్వయంగా నూతన వస్త్రాలు, మంగళసూత్రాలను అందజేశారు. అనంతరం వధూవరుల బంధుమిత్రులకు, భక్తులకు ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక విందు భోజన ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రఘువీరారెడ్డి మాట్లాడుతూ.. "మా పెదనాన్న, స్వాతంత్ర్య సమరయోధుడు శ్రీరామిరెడ్డి 1982లో ప్రారంభించిన ఈ ఉచిత సామూహిక వివాహాల కార్యక్రమాన్ని మా కుటుంబం గత 44 ఏళ్లుగా నిరంతరాయంగా కొనసాగిస్తోంది. ఇప్పటివరకు 4,500 కంటే ఎక్కువ జంటలకు ఈ వేదిక ద్వారా వివాహాలు జరిపించడం మాకు ఎంతో సంతృప్తిని ఇస్తోంది" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి రఘువీరారెడ్డి , ఆయన సతీమణి సునీత రఘువీర్, ఇతర కుటుంబ సభ్యులు,ఆలయ కమిటీ ప్రతినిధులు, ఎస్కేయూ సీనియర్ ప్రొఫెసర్ సదాశివరెడ్డి, కాంగ్రెస్ నాయకులు కేటీ శ్రీధర్, ప్రభాకర్ రెడ్డి,వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

# వేడుకగా శ్రీరామపట్టాభిషేక ఆస్థానం



**తిరుమల,మార్చి 28ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ వైకుంఠం తిరుమల శ్రీవారి ఆలయంలో శ్రీరామనవమి మరుసటిరోజు శనివారం రాత్రి 8 గంటల నుండి 9 గంటల వరకు పట్టాభిషేక ఆస్థానం నిర్వహించారు. సందర్భంగా వేద పండితులు శ్రీమద్రామాయణంలోని శ్రీరామ చంద్రుని పట్టాభిషేక ఘట్టాన్ని స్వామివారి సన్నిధిలో పఠించారు. ఆలయాన్ని సర్వాంగ సుందరంగా ఫల,పుష్పాలతో,వివిధ రకాల కూరగాయలతో అలంకరించారు.కార్యక్రమంలో టిటిడి ఆలయ డిప్యూటీ ఇఒ లోక నాథం, పేష్కార్ రామకృష్ణ, అర్చకులు పాల్గొన్నారు.

# టిటిడి ఉద్యోగులకు పిఆర్‌సి, డిఎలు ఇవ్వాలి

## మాజీ మంత్రి చింతామోహన్




**తిరుపతి,మార్చి 28ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ ధార్మికసంస్థ టిటిడిలో పనిచేసే ఉద్యోగస్తులకు పిఆర్‌సి, పెండింగ్ లో ఉన్న నాలుగు డిఎలు, ప్రమోషన్లు ఇవ్వాలని కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు డాక్టర్ చింతామోహన్ డిమాండ్ చేశారు. శనివారం టిటిడి పరిపాలనా భవనం వద్ద కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిటిడి లో పనిచేసే ఉద్యోగస్తుల పరిస్థితి చాలా దీనాతి దీనంగా ఉందన్నారు. పిఆర్సి అమలు కావడం లేదన్నారు. గత నాదగేలుగా డిఏలు పెండింగ్లో ఉందన్నారు. పది సంవత్సరాలుగా ప్రమోషన్లు ఆగిపోయిందన్నారు. గత పది సంవత్సరాల కాలంలో టిటిడికి ఎంతోమంది ఇఒలు బాధ్యతలు చేపట్టి వెళ్ళిపోయారాన్నరు. అయితే ఉద్యోగుల సమస్యలు అలాగే ఉన్నా యన్నారు. ప్రస్తుతం టిటిడికి మంచి అధికారులు రావడం సంతోష మన్నారు. టిటిడి ఉన్నతాధికారులు స్పందించి ఉద్యోగస్తులు దీర్ఘకాలిక పెండింగ్ సమస్యల్ని పరిష్కరించాలని కోరారు. తిరుపతి మహిళా సంఘాలకు, స్థానిక నిరుద్యోగులకు జనతా హోటళ్లు ఇవ్వాలన్నారు. విదేశాలలో టిటిడి డబ్బు కోట్ల రూపాయలు ఖర్చు చేయడాన్ని చింతా మోహన్ తీవ్రంగా వ్యతిరేకించారు. రాష్ట్ర విభజన తర్వాత సౌభాగ్యం అంతా తెలంగాణకు వెళ్లిందన్నారు. ఏపీకి మిగిలింది రాళ్లు, సముద్రం, తిరుమల గుడి మిగిలిందని తెలిపారు. ఈ పరిస్థితుల్లో టీటీడీ డబ్బును ఇక్కడే ఖర్చు చేయాలన్నారు. తిరుపతిలో ఉన్న నిరుపేద రోగుల పరిస్థితి చాలా అధ్వానంగా ఉందన్నారు. మంచి వైద్యం అందక, ఎంతోమంది చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలిపిరి దగ్గర ఉన్న టిటిడి బిల్డింగులు రుయా ఆసుపత్రికి ఇవ్వాలని కోరారు. స్విమ్స్ లో ఉచిత వైద్యం అందించాలన్నారు. ప్రతి ఇంటిలో గ్యాస్ సమస్య, రైతులకు ఎరువుల సమస్య, పెట్రోల్, డీజిల్ సమస్య వచ్చిందన్నారు. దీనికి కారణం ప్రధాని మోదీ విదేశాంగ విధానంలో పొరపాట్లే కారణమన్నారు. యుద్ధం అనవసరమని, యుద్ధం చేయాల్సిన పరిస్థితులు లేవన్నారు. అమెరికా ముందు మనం బలహీనులుగా కనిపిస్తున్నామని తెలిపారు. వ్యక్తిగత సమస్యలు వల్లే యుద్ధం వచ్చిందన్నారు. ప్రధాని తన బలహీనతలు వల్ల ట్రంప్ దగ్గర లొంగిపోయాడని విమర్శించారు. 1991 ఫిబ్రవరి 24న ఇరాక్, కువైట్ మధ్య యుద్ధం జరిగిందని, రాజీవ్ గాంధీ మాస్కో కు వెళ్లి, గాబ్బచేవ్ ను కలిసి, అక్కడి నుంచి టెహ్రాన్ వెళ్లి నాలుగు రోజులు (28 ఫిబ్రవరి 1991) యుద్ధం జరుగుతున్న ప్రదేశంలో వుండి, ప్రపంచ అధినేతలతో మాట్లాడి యుద్ధాన్ని ఆపారన్నారు. ఇదీ రాజీవ్ గాంధీ ధీరత్వం. సమర్థత. ప్రపంచంలో శాంతిని తీసుకొచ్చాడని గుర్తు చేశారు. మోడీలా ఢీల్లీలో కూర్చోలేదన్నారు.యుద్ధం ఆపిన ఘనత కాంగ్రెస్ పార్టీ, రాజీవ్ గాంధీకే దక్కిందన్నారు. ప్రపంచ చరిత్రలో ఇదొక గొప్ప మలుపు అని చింతామోహన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రవి, గోపాల్ యాదవ్, రావణ్, శాంతి, తేజోవతి, ముని శోభ, దాసరి చిరంజీవి, మస్తాన్, అన్బలగన్, ముని రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాజధాని విషయంలో మాజీ సిఎం జగన్ ప్రజలను భయాందోళనలకు గురిచేసారు : మంత్రి నారాయణ

**విజయవాడ,మార్చి 28,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని విషయంలో వైసిపి అధినేత జగన్ ప్రజలను తీవ్ర భయాందోళనలకు గురిచేసారని ఏపీ పట్టణ,పురపాలకశాఖా మంత్రి పొంగూరు నారాయణ ఆరోపించారు.అసెంబ్లీ సాక్షిగా అమరావతినే రాజధానిగా అంగీకరించిన జగన్..,అధికారంలోకి వచ్చాక మాట మార్చి మూడు రాజధానుల పేరుతో ప్రజల్లో అలజడి సృష్టించారని మంత్రి నారాయణ మండిపడ్డారు. చంద్రబాబు నాయకత్వంపై నమ్మకంతో అమరావతి కోసం రైతులు 34 వేల ఎకరాలను స్వచ్ఛందంగా ఇచ్చారని, కానీ గత ప్రభుత్వం వారి ఆశయాలను కాలరాసిందని విమర్శించారు. శివరామకృష్ణ కమిటీ రాజధాని ఎంపికను రాష్ట్రానికే వదిలేసిందని, దాని ఆధారంగానే అమరావతిని ఎంపిక చేశామని గుర్తుచేశారు. గతంలోనే రూ. 41,170 కోట్లతో టెండర్లు పిలిచి పనులు ప్రారంభించినా, వైసీపీ ప్రభుత్వం వాటిని నిలిపివేసి రాష్ట్రానికి నష్టం చేకూర్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అమరావతిని 9 ప్రత్యేక నగరాలు (జస్టిస్, మీడియా, హెల్త్ సిటీ వంటివి), 23 టౌన్‌షిప్‌లతో ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. నిలిచిపోయిన భవనాల నాణ్యతను పరిశీలించి, పనులను అత్యంత వేగంగా పూర్తి చేస్తామని నారాయణ స్పష్టం చేశారు.

# గంజాయి విక్రేత అరెస్ట్



**తిరుపతి,మార్చి 28ప్రభాతవార్తప్రతినిధి:** గంజాయి విక్రయాలపై తిరుపతి పోలీసులు దాడులు చేస్తున్నా అక్రమార్కులు లాభాపేక్షగా మార్చుకుని అడ్డదారుల్లో విక్రయాలు చేస్తున్నారు. అందిన సమాచారంతో తిరుపతి రూరల్ ఎం కె నాయుడు కాలనీ అవిలాల క్రాసు వద్ద పోలీసులకు సాయి ప్రసాద్ పట్టుబడ్డాడు.

సాయి ప్రసాద్ స్నేహితుడైన గౌరీ శంకర్ తో కలిసి ఒరిస్సా రాష్ట్రం, బరంపూర్ నుండి తీసుకువచ్చి తిరుపతిలోని విద్యార్థులకు విక్రయిస్తున్నట్టు నిందితుడు పోలీసులకు తెలిపాడు. 10 గ్రాముల చిన్న ప్యాకెట్లుగా తయారుచేసి 500 రూపాయలకు విక్రయిస్తున్నాడు. నిందితున్ని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు తిరుపతి రూరల్ సీఐ మద్దయ్య ఆచారి తెలిపారు.

# అమరావతి అగ్ని ప్రమాదం ఘటనలో నిందితుడు రాము అరెస్ట్

**విజయవాడ,మార్చి28,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతిలో జరిగిన ఈ నెల 23వ తేదీన అగ్ని ప్రమాదం ఘటనలో తిప్పుగుడిసె రాము అనే వ్యక్తిని అరెస్ట్ చేయడం జరిగిందని గుంటూరు జిల్లా ఎస్ పి వకుల్ జిందాల్ చెప్పారు. అగ్నిప్రమాదం ఉదంతాన్ని ప్రభుత్వం సీరియస్ గా తీసుకుందని, ప్రమాదం ఘటనకు కారణాలను నిర్ధారించేందుకు అధికారుల దర్యాప్తు బృందాన్ని నియమించిందని చెప్పారు. బృందం సమగ్ర విచారణ జరిపిందని చెప్పారు. అగ్ని ప్రమాదం ఉదంతంలో మరింత కుట్రకోణం దాగి ఉందా.. అనే విషయాన్ని నిర్ధారించేందుకు సమగ్ర దర్యాప్తు కొనసాగుతుందని స్పష్టం చేశారు. రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరు పోలీసు స్టేషన్ లో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో నిందితుడు రామును హాజరుపరిచారు. ఈ సందర్భంగా కేసు వివరాలను ఎస్ పి వెల్లడించారు. రాజధాని అమరావతిలోని తుళ్లూరు మండలం రాయపూడిలోని ముఖ్య కార్యదర్శుల బంగ్లాల సమీపంలో మెగా ఇంజినీరింగ్ సంస్థకు చెందిన పైపులు అగ్నిప్రమాదంలో కాలిపోయాయని అన్నారు. మెగా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ స్టాక్ యార్డ్‌లో జరిగిన ఈ ఘటనలో దొండపాడుకు చెందిన సెక్యూరిటీ గార్డు రాము కావాలనే నిప్పంటించినట్లు దర్యాప్తులో తేలిందని చెప్పారు. తానే పైపులకు నిప్పంటించినట్లు రాజు అంగీకరించినట్లు ఎస్ పి వివరించారు. మొదట ఈ ఘటనను సాధారణ అగ్ని ప్రమాదంగా పోలీసులు నమోదు చేసినప్పటికీ, రాజధాని ప్రాంతంలో వరుసగా మూడోసారి ఇలాంటి ఘటన జరగడంతో అనుమానాస్పదంగా భావించి ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి దర్యాప్తు చేయడం జరిగిందన్నారు. డాగ్ స్క్వాడ్, ఫోరెన్సిక్ బృందంతో పరిశీలించి, సాక్షులను విచారించగా కీలక విషయాలు బయటపడ్డాయన్నారు. సైట్‌లో విధుల్లో ఉన్న సెక్యూరిటీ గార్డ్ తిప్పగుడిసె రాము పై అనుమానం కలిగిందని తెలిపారు. పోలీసుల విచారణలో నిందితుడు రాము సంచలన విషయాలు వెల్లడించాడని, సెలవు ఇవ్వకపోవడం, 24 గంటల డ్యూటీ చేయాలని ఒత్తిడి చేయడం వల్ల మానసిక ఆవేదనకు గురై, పై అధికారులను బెదిరించాలనే ఉద్దేశంతో డీజిల్‌ను సేకరించి పైపుల దగ్గర ఎండిన గడ్డిపై పోసి లైటర్‌తో నిప్పంటించినట్లు ఒప్పుకున్నాడని చెప్పారు. భయపెట్టాలని చేసిన ప్రయత్నం భారీ అగ్నిప్రమాదంగా మారిందని తెలిపారు. మంటలు వేగంగా వ్యాపించడంతో అదుపు చేయలేకపోయిన నిందితుడు,

మొదట మంటలు లేని వైపు ఫోటో తీసి నిర్మాణ సంస్థకు చెందిన వాట్సాప్ గ్రూప్‌లో పంపించి అందరిని తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నించినట్లు ఎస్ పి చెప్పారు. మెగా ఇంజినీరింగ్ కంపెనీ ప్రాజెక్ట్ మేనేజర్ సనపాల సురేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు విచారణ జరిపి రామును శనివారం అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి డీజిల్ తీసేందుకు ఉపయోగించిన పైప్, లైటర్, మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. కేసును సాంకేతిక ఆధారాలతో వేగంగా ఛేదించిన దర్యాప్తు బృందాన్ని ఎస్ పి అభినందించి ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్ పి రవికుమార్, తుళ్లూరు డి ఎస్ పి టి మురళీకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రాజధాని రైతులకు జగన్ క్షమాపణ చెప్పాలి :ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు

**విజయవాడ,మార్చి28,ప్రభాతవార్తప్రతినిధి:** జగన్ రాజకీయాల్లోకి రాకముందు హైదరాబాద్‌కు బిల్‌గేట్స్‌ని తెచ్చిన వ్యక్తి సీఎం చంద్రబాబు అని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. రాజధాని కోసం పోరాటం చేసిన మహిళా రైతులపై వైఎస్సార్సీపీ హయాంలో కేసులు బనాయించారని, అయినా రైతులు భూములే కాదు ప్రాణాలు ఇస్తామంటూ నిలబడ్డారన్నారు. ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రజలు అమరావతికి మద్దతు ఇచ్చారన్నారు. ఈ పార్లమెంటు సమావేశాల్లోనే అమరావతి శాశ్వత రాజధాని అవుతుందన్నారు. రాజధాని రైతులకు జగన్ క్షమాపణ చెప్పాలని ఎంపీ కలిశెట్టి డిమాండ్ చేశారు. అమరావతి శాశ్వత రాజధానిగా తీర్మానం చేసిన ప్రభుత్వానికి మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ శైలజ ధన్యవాదాలు తెలిపారు. ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే దిశగా చేసిన తీర్మానం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. రైతుల త్యాగాలు, ఉద్యమాలు సార్థకమవుతున్నాయని అన్నారు.

# ఇండిగో విమానానికి తృటిలో తప్పిన ప్రమాదం

**న్యూఢిల్లీ, మార్చి 28:** దేశ రాజధాని ఢిల్లీలోని ఇందిరాగాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో ఇండిగో విమానానికి త్రుటిలో ప్రమాదం తప్పింది. విశాఖపట్నం నుంచి ఢిల్లీ వస్తున్న ఇండిగో విమానంలో సాంకేతిక లోపం తలెత్తింది. ఇంజిన్ ఫెయిల్ అయినట్లు అనుమానం రావడంతో అధికారులు వెంటనే అప్రమత్తమయ్యారు. రన్ వే 28 వద్ద ఫుల్ ఎమర్జెన్సీ ప్రకటించారు. సాంకేతిక సమస్య తలెత్తినప్పటికీ పైలట్ చాకచక్యంగా వ్యహరించి విమానాన్ని సురక్షితంగా ల్యాండ్ చేశారు. ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలోని రన్ వే 28పై హైవే అలర్ట్ విధించారు. ఎలాంటి పరిస్థితిని అయినా ఎదుర్కొనేందుకు అన్ని అత్యవసర సేవల సిబ్బందిని సిద్ధంగా ఉంచారు. ఉదయం 10.53 గంటల సమయంలో ఎమర్జెన్సీ సమాచారం అందడంతో అగ్నిమాపక సిబ్బంది సహా అన్ని విభాగాలు స్పందించారు. అత్యవసర ల్యాండింగ్ సమయంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా రన్‌వే పొడవునా ఫైర్ ఇంజిన్లు, అంబులెన్స్‌లను సిద్ధంగా ఉంచారు. ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని అన్ని స్టాండర్డ్ సేఫ్టీ ప్రొటోకాల్స్‌ను అమలు చేశారు. ఇక విమానాన్ని పైలట్లు జాగ్రత్తగా నియంత్రిస్తూ ఎమర్జెన్సీ ల్యాండింగ్ సిద్ధం చేశారు. పైలట్లు చాకచక్యంగా వ్యవహరించి ల్యాండ్ చేయడంతో ఇండిగో విమానానికి పెను ప్రమాదం తప్పింది. దీంతో అందులో ప్రయాణించిన 161 మంది ప్రయాణికులు ఊపిరిపీల్చుకున్నారు. కాగా ఇంజిన్‌తో తలెత్తిన సాంకేతిక లోపానికి గల కారణాలపై ఇండిగో యాజమాన్యం సమగ్ర విచారణకు ఆదేశించింది.

# ప్రభుత్వ,పార్టీ పదవులకు రాజీనామాచేసిన రూపాలి చకన్కర్

**ముంబై, మార్చి 28:** పలువురు మహిళలపై అత్యాచారం ఆరోపణలు ఎదుర్కొంటున్న జ్యోతిష్కుడు అశోక్ ఖరత్‌తో సంబంధంపై విమర్శల నేపథ్యంలో ప్రభుత్వ, పార్టీ పదవులకు రూపాలీ చకాన్కర్ రాజీనామా చేశారు. నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ) మహారాష్ట్ర మహిళా విభాగం అధ్యక్ష పదవికి శుక్రవారం రాజీనామా సమర్పించారు. మహారాష్ట్ర డిప్యూటీ సీఎం, ఎన్సీపీ అధ్యక్షురాలు సునేత్ర పవర్‌తో చర్చించిన తర్వాత ఎన్సీపీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలి పదవికి రాజీనామా సమర్పించా అని ఎక్స్ పోస్ట్‌లో పేర్కొన్నారు. అశోక్ ఖరత్, ఆయన ఆలయ ట్రస్ట్‌తో ఉన్న సంబంధాలు వెలుగులోకి వచ్చిన తర్వాత మార్చి 20న మహారాష్ట్ర రాష్ట్ర మహిళా కమిషన్ అధ్యక్ష పదవి నుంచి రూపాలీ తప్పుకున్నారు. సీఎం ఫడ్నవీస్ సూచన మేరకు ఆ పదవికి చేసిన రాజీనామా లేఖను కూడా డిప్యూటీ సీఎం సునేత్ర పవర్‌కు ఆమె అందజేశారు. అశోక్ ఖరత్ ఆర్థిక వ్యవహారాలతో గానీ, ఆయనపై వచ్చిన ఆరోపణలతో గానీ తనకు ఎలాంటి సంబంధం లేదని ఆమె అన్నారు.

మరోవైపు నాసిక్ జిల్లా మిర్గావ్‌లో ఒక ఆలయ ట్రస్ట్‌కు అధిపతిగా, ప్రముఖ జ్యోతిష్కుడిగా పేరుగాంచిన అశోక్ ఖరత్ గత మూడేళ్లుగా తనపై అత్యాచారం చేసినట్లు ఒక మహిళ ఆరోపించింది. దర్యాప్తు చేసిన పోలీసులు డిజిటల్ పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. సుమారు 58 మంది మహిళలతో లైంగిక చర్యల వీడియోలను ఒక పెన్ డ్రైవ్‌లో గుర్తించారు.

# మెకంజీ సమాధి వద్ద నివాళులర్పించిన మండలి బుద్ధ ప్రసాద్

**విజయవాడ మార్చి 28 ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగు జాతిచరిత్ర, పురావస్తు పరిశోధనలకు నాంది పలికిన భారతదేశపు మొదటి సర్వేయర్ జనరల్ కల్నల్ కాలిన్ మెకంజీ సమాది వద్ద ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ నివాళులర్పించారు. 1797 లో అమరావతి బౌద్ధ స్తూపాన్ని సందర్శించి, దాని విశిష్ఠతను లోకానికి చాటిచెప్పిన మెకంజీకి ఏపీ శాసనసభ అమరావతిని శాశ్వత రాజధాని తీర్మానం చేస్తున్న సమయంలో నివాళులర్పించడం తృప్తి కలిగించిందని ఈ సందర్భంగా బుద్ధ ప్రసాద్ అన్నారు. ఆనాడు మెకంజీ కంకణం కట్టుకోకపోతే అమరావతి చరిత్ర మనకు దక్కేది కాదన్నారు. అలాగే హంపీ శిథిలాలను గుర్తించి, విజయనగర వైభవాన్ని వెలికితీసిన మెకంజీ తెలుగుజాతికి ప్రాతఃస్మరణీయుడని కొనియాడారు. తెలుగు భాషోద్ధారకుడు సీపీ బ్రౌన్ సమాధిని లండన్‌లో,

గోదావరి, కృష్ణా డెల్టాలకు బ్యారేజీలను నిర్మించి సస్యశ్యామలం చేసిన సర్ అర్థర్ కాటన్ సమాధిని డార్కింగ్ నగరంలో సందర్శించానని గుర్తు చేసుకున్నారు. కోల్‌కతా ఆంధ్ర సంఘం అధ్యక్షుడు వేదుల శ్రీనివాస్, ఆంధ్ర సంఘం హైస్కూల్ అధ్యక్షుడు కూచిమంచి మెహర్‌బాబా తదితరులు ఆయన వెంట ఉన్నారు.

# ఇంద్రకీలాద్రిలో కోదండ రామయ్య పట్టాభిషేక మహోత్సవం

**ఇంద్రకీలాద్రి, మార్చి 28, ప్రభాతవార్త :** శ్రీరామ పట్టాభిషేకం అంగరంగవైభవంగా భక్తుల జయజయ నినాదాల నడుమ నిర్వహించారు. శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా ఈరోజు ఉదయం 11:00 గంటలకు శ్రీరాములవారి పట్టాభిషేక మహోత్సవం నేత్రపర్వంగా జరిగింది. స్థానాచార్య శివ ప్రసాద్ శర్మ, వేద పండితులు మరియు అర్చక స్వాములు పాల్గొని స్వామివారికి ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు నిర్వహించిన అనంతరం కిరీటధారణతో పట్టాభిషేక ఘట్టాన్ని పూర్తి చేశారు. కార్యక్రమంలో ఇఓ. వికె శీనా నాయక్, చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, పాలకమండలి సభ్యులు, ఆలయాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. నవరాత్రుల చివరి రోజైన నేడు నూతన పూజా మందిరంలో ఉదయం 9:00 గంటల నుండి అమ్మవారికి కనకాంబరములు మరియు గులాబీలతో విశేష పుష్పార్చన సేవ నిర్వహించారు దుర్గమ్మ ఆలయంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి రు.1,11,116ల విరాళాన్ని విజయవాడకు చెందిన దేవినేని రామకృష్ణ, వారి ధర్మపత్ని కనకదుర్గాంబలు శనివారం అందించారు. ఇంద్రకీలాద్రిపై వేంచేసియున్న శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో గత తొమ్మిది రోజులుగా అత్యంత వైభవంగా జరుగుతున్న వసంత నవరాత్రి మహోత్సవములు శనివారం శాస్త్రోక్తంగా పూర్ణాహుతులతో స్వస్తి వాచకాలు పలి కారు. దుర్గమ్మ ఆలయంలో ఇఓ వికె శీనా నాయక్ నేతృత్వంలో స్వచ్ఛ భారత్ ఉత్సాహంగా నిర్వహించారు. స్వచ్ఛ భారత్ అభియాన్‌లో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ధర్మకర్త మండలి సభ్యులు, ఆలయ సిబ్బంది అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు. "పరిసరాల పరిశుభ్రతే పరమాత్మకు మనం అర్పించే నిజమైన సేవ" అనే నినాదంతో ఇంద్రకీలాద్రి ప్రాంగణమంతా శుభ్రం చేశారు. భక్తులకు స్వచ్ఛమైన మరియు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించడమే లక్ష్యంగా పారిశుధ్యానికి పెద్దపీట వేయాలని, ప్లాస్టిక్ రహిత క్షేత్రంగా తీర్చిదిద్దాలని ఇఓ, చైర్మన్‌లు పిలుపునిచ్చారు. దుర్గమ్మవారి ఆలయంలో ఆదివారం నుండి చైత్రమాస కళ్యాణ బ్రహ్మోత్సవాలు ప్రారంభంకానున్నాయి. ఆదివాకం ఉదయం 8 గంటలకు శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్లకు మంగళస్నానములు, వధూవరులుగా అలంకరించుటతో బ్రహ్మోత్సవ వేడుకలు నిర్వహిస్తామని ఇఓ తెలిపారు. చైత్రమాస కళ్యాణ బ్రహ్మోత్సవములు (మార్చి 29 ఏప్రిల్ 5, 2026) శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దివ్య కళ్యాణ మహోత్సవాలు చైత్ర శుద్ధ ఏకాదశి నుండి తదియ వరకు అత్యంత వైభవంగా జరుగుతాయన్నారు. మార్చి 29న అంకురార్పణ, మంగళస్నానాలు, విఘ్నేశ్వర పూజ, ధ్వజారోహణం జరుగుతాయన్నారు. మార్చి 31 మంగళవారం రాత్రి 10:30 గంటలకు శ్రీ దుర్గామల్లేశ్వర దివ్య కళ్యాణ మహోత్సవం జరుగుతుందని భక్తులు విశేషంగా పాల్గొనాలన్నారు. 31వ తేదీ రాత్రి 7:00 గంటలకు ఖిరాయబారముఖి (ఎదుర్కోలు ఉత్సవం), మార్చి 29న సాయంత్రం 5 గంటలకు వెండి పల్లకీ సేవ, మార్చి 30న రావణ వాహన సేవ, మార్చి 31న నంది వాహన సేవ, ఏప్రిల్ 1న సింహ వాహన సేవ, ఏప్రిల్ 2న వెండి రథోత్సవం రుగుతాయన్నారు. ఏప్రిల్ 3 సాయంత్రం 5 గంటలకు కృష్ణా నదిలో శ్రీస్వామి వార్ల నదీ విహారం (తెప్పోత్సవం) నిర్వహిస్తామన్నారు.



స్వచ్ఛభారత్ నిర్వహిస్తున్న దృశ్యం

28-3Pg7exHMNWJQE 11_28-3Pg7exHMNWJQE.qxd 29/Mar/26 12:07 AM Page 1



# శంకరుని పరివారంగా ఉంటే రాష్ట్ర అభివృద్ధి

### అసెంబ్లీలో శివపార్వతుల చిత్రం ప్రదర్శించిన మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్, మార్చి 28, ప్రభాతవార్త:** శంకరుని పరివారం వలే ఉంటే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమౌతుందని గత ప్రభుత్వంపై విమర్శలు చేయకుండా హోం, రవాణా, బిసి సంక్షేమం గ్రాంట్ల పై ప్రత్యుత్తరం ఇస్తానంటూ అసెంబ్లీ శనివారం ప్రారంభం కానే బిసి సంక్షేమ శాఖ మంత్రి శంకరుని పరివారం చిత్రపటాన్ని ప్రదర్శించారు. ఫోటోలు, ప్లకార్డులు ప్రదర్శించడం సభా నిబంధనలకు విరుద్ధమని బిఆర్ఎస్ డిప్యూటీ లీడర్ హరీష్‌రావు అభ్యంతరం చెప్పగా, స్పీకర్ అనుమతి ముందుగా తీసుకున్నాను హరీషన్నా అంటూ ప్రభాకర్ సమాధానం ఇస్తూ ఆయన శంకరుడి పరివారం గురించి సభలో వివరించారు. శృంగేరి పీఠాధిపతి ఇటీవల వేములవాడకు వచ్చినప్పుడు అక్కడ శంకరుడి కుటుంబానికి సంబంధించిన చిత్రపటాన్ని చూపిస్తూ అందులోని గొప్పతనం వివరించారని మనం కూడా రాజకీయంగా సిద్ధాంత పరంగా ఎన్నివైరుధ్యాలు ఉన్నప్పటికి రాష్ట్ర అభివృద్ధికి సంక్షేమనికి కలిసి పనిచేయాలని వివరించారు. శంకరునికి నంది వాహనం ఉంటే పార్వతికి సింహం, కుమారస్వామికి నెమలి, వినాయకుడికి ఎలుక వాహనాలు ఉంటాయని వీటికి ఒకంటే ఒకదానికి ససెమిరా పడదని కానీ దైవభక్తి విషయంలో అన్ని కలిసే ఉంటాయని అలాగే మనం ప్రతిపక్షం కలిసి ఉండాలని చెప్పారు.

# ఎస్ఎస్‌సి గణితం పరీక్షకు 99 శాతం విద్యార్థుల హాజరు

### ముగ్గురు పరీక్షల సిబ్బంది విధుల నుంచి తొలగింపు

**హైదరాబాద్, మార్చి 28, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా 10వ తరగతి వార్షిక పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. ఈ నెల 14న ప్రారంభమైన పరీక్షలు.. 4వ రోజైన శనివారం గణితం పరీక్ష జరిగింది. పరీక్షకు రెగ్యులర్ విద్యార్థులు 99.73 శాతం మంది హాజరయ్యారు. రెగ్యులర్ విద్యార్థులు 5,17,872 మందికిగానూ 5,16,467 మంది హాజరయ్యారు. ప్రైవేట్ విద్యార్థుల్లో 4328 మందికిగానూ 3722 మంది హాజరయ్యారు. రాష్ట్రంలో ఎక్కడా ఒక్క మాల్ ప్రాక్టీస్ కేసు కూడా నమోదు కాలేదని ప్రభుత్వ పరీక్షల సంచాలకులు పివి శ్రీహరి ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షల విధుల్లో నిర్లక్ష్యం వహించడంతో ఖమ్మం జిల్లాల్లో చీఫ్ సూపరింటెండెట్(సీఎస్)ను, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్(డీవో)ను, ఇన్విజిలేటర్‌ను పరీక్షల విధులను తప్పించినట్టు ప్రకటించారు. ఈ నెల 14న ప్రారంభమైన ఎస్ఎస్‌సి పరీక్షలు ఏప్రిల్ 16తో ముగియనున్నాయి. పరీక్షల కోసం రాష్ట్రవ్యాప్తంగా 2,676 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 11,674 స్కూల్స్ నుంచి టెన్త్ పరీక్షలకు విద్యార్థులు హాజరవుతున్నారు.

# జవహర్‌నగర్ కార్పొరేషన్ పరిధిలో అదనంగా ప్రభుత్వ స్కూళ్లు, కాలేజీలను ఏర్పాటు చేయాలి

### సిఎం రేవంత్‌రెడ్డికి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ విజ్ఞప్తి

**హైదరాబాద్, మార్చి 28, ప్రభాతవార్త:** మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల్లోని జవహర్ నగర్ కార్పొరేషన్ పరిధిలో అదనంగా ప్రభుత్వ పాఠశాలలను, కళాశాలలను ఏర్పాటు చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) డిమాండ్ చేసింది. ఈ మేరకు ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డికి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రజనీకాంత్, రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు శనివారం లేఖ రాశారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాప్రా మండలంలోని జవహర్‌నగర్ కార్పొరేషన్ పరిధిలో విద్యార్థులకు అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు లేకపోవటంతో విద్యార్థులు విద్యకు దూరమైతున్నారని లేఖలో పేర్కొన్నారు. ఈ కార్పొరేషన్ పరిధిలో 2025 లెక్కల ప్రకారం మొత్తం 18 ప్రభుత్వ పాఠశాలల్లో ఉండగా వాటిలో విద్యార్థులు 12,000 మంది మాత్రమేనని, హైస్కూల్స్ 2 మాత్రమే ఉన్నాయని, ఒక్కో హైస్కూల్స్‌లో కేవలం 778 మంది విద్యార్థులు మాత్రమే ఉన్నారు.

# రాష్ట్రవాప్తంగా సర్కారీ ఇంటర్నెట్

### సచివాలయంలో ప్రైవేటు నెట్‌కు గుడ్‌బై

**హైదరాబాద్, మార్చి 28, ప్రభాతవార్త :** రాష్ట్ర సచివాలయంలోని ప్రభుత్వ శాఖల్లో వినియోగిస్తున్న ప్రైవేటు ఇంటర్నెట్‌కు గుడ్‌బై చెప్పాలని నిర్ణయించింది. దీనికి ప్రత్యమ్నాయంగా ప్రభుత్వానికి చెందిన ఇంటర్నెట్ సేవలను అన్ని ప్రభుత్వ విభాగాలకు విస్తరింప చేస్తోంది. దీంతో హైదరాబాద్‌లోని రాష్ట్ర పరిపాలనకు గుండెకాయ లాంటి సచివాలయంలోని ప్రభుత్వ శాఖలకు సర్కారీ ఇంటర్‌నెట్ సేవలు అందుబాటులోకి వస్తున్నాయి. త్వరలో అన్ని జిల్లాల్లోని ప్రభుత్వ ఆఫీసులు, ఇతర ప్రభుత్వ రంగ కార్యాలయాల్లోనూ టీఫైబర్ పరిధిలోని ఇంటర్‌నెట్‌నే వాడాలని సూచిస్తూ ఐటీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జిల్లాల కలెక్టర్లకు లేఖలు పంపారు. ఐటీ శాఖకు అనుబంధంగా ఉన్న తెలంగాణ ఫైబర్ గ్రిడ్ కార్పొరేషన్ ఇంటర్నెట్‌నే కొన్ని రోజులుగా సచివాలయంలో వినియోగిస్తున్నారు. ఆరు నెలల క్రితం టీ ఫైబర్ నెట్‌ను పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించిన అధికారులు వాటి ఫలితాల ఆధారంగా పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకొచ్చారు.

# వాకౌట్ చేస్తే రోజంతా చేయాలి

### బయటకెళ్లి మళ్లీ రావడమేంటి?

### బిఆర్ఎస్ పార్టీయే బిసిలకు అన్యాయం చేసింది : మంత్రి శ్రీధర్‌బాబు



**హైదరాబాద్, మార్చి 28, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీ సభ్యులు చర్చలో నిల బడలేక వాకౌట్ చేస్తున్నారనీ, వాకౌట్‌చేస్తే రోజంతా చేయాలికానీ బయటకు వెళ్ళి మళ్లీ లోపలికి రావడం ఏంటనీ మంత్రి శ్రీధర్‌బాబు విమర్శించారు. శనివారం హోం పాలన, రవాణా నిర్వహణ వెనుకబడిన తరగతుల సంక్షేమం సంబంధించి 2026-27 ఆర్థిక సంవత్సరానికి గ్రాంట్ల కొరకు అభ్యర్థనలపై మూడవరోజు ఓటింగ్ కోసం జరిగిన చర్చలో రవాణాశాఖ, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సమాధానం ఇవ్వగానే బిఆర్ఎస్ నేతలు వాకౌట్ చేశారు. బిఆర్ఎస్ పార్టీ పార్టీకి అభివృద్ధి సంక్షేమంపై చిత్తశుద్ధిలేమికి నిదర్శనమని మండి పడ్డారు. గత పదేళ్ల పాలనలో అన్యాయం చేసిన పార్టీ ఏదైనా ఉందంటే అది బిఆర్ఎస్ పార్టీయే అని ఆరోపించారు. అలాంటిది ఇప్పుడు బిసి గురించి మాట్లాడే నైతిక హక్కు వారికి ఎక్కడిదని ప్రశ్నించారు. బిసి రిజర్వేషన్లపై తమ ప్రభుత్వం రాహుల్‌గాంధీ ఆలోచన మేరకు సామాజిక, ఆర్థిక రాజకీయంగా వెనుకబడిన పరిస్థితి బాగు పరిచేందుకు అడుగు ముందుకేస్తుంటే ఒక అడుగు మందుకు పడగానే పది అడుగులు వెనక్కి లాగేస్తోందని మండిపడ్డారు. ప్రతి విషయం ప్రజలు గమనిస్తున్నారని ఆయన హెచ్చరించారు. బిసిలపై ప్రేమuంటే బాధ్యతాయుతమైన విపక్షం నిర్మాణాత్మక సలహాలు సూచనలు ఇవ్వాలనివాటి స్వీకరించేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందని అన్నారు. పోలీసులకు ఇన్నోవాలు సమకూర్చడమే పోలీసు సంక్షేమం కాదని వారి నిజమైన సంక్షేమంకు మేం కట్టుబడి ఉన్నామని శ్రీధర్‌బాబు అన్నారు. ఆర్టీసిని నిర్వీర్యం చేశారని కార్మికులు సమ్మెచేసేనత చర్చలకు కూడా చేయలేదని 56 మంది కార్మికులు చనిపోయారని ఆయన ఆవేదన చెందారు. నష్టాల్లో ఉన్న ఆర్టీసిని లాభాల బాటలో పట్టించింది మా కాంగ్రెస్ ప్రభుత్వమే అని అన్నారు. పారదర్శకతకోసం సాంకేతిక ఆధారిత విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం చుట్టామని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకొంటామని తమకు ఇంకా మూడేళ్ళ సమయం ఉందని తర్వాత కూడా తెలంగాణలో అధికారంలోకి వచ్చేది తామనేని స్పష్టం చేశారు. కేంద్రంలోను అధికారంలోకి వస్తోందని రాజ్యాంగ సవరణ చేసి బిసిలకు ఇచ్చిన హామిని నెరవేరుస్తామని శ్రీధర్‌బాబు అన్నారు.

# నేర పరిశోధనలో శాస్త్రీయ పద్ధతులకు మౌలికవసతుల కల్పన

### మానవ హక్కుల పరిరక్షణలో తెలంగాణ పోలీసులు భేష్

### హోం శాఖ గ్రాంట్ల చర్చపై మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, మార్చి 28, ప్రభాతవార్త:** 2026-27 ఆర్థిక సంవత్సరానికి పోలీస్ పథకం-2055 కింద మొత్తం గ్రాంటు రూ. 11906.83 కోట్లు కేటాయించడం జరిగిందనీ తెలంగాణలో పోలీసులను నేరపరిశోధనలో సాంకేతికంగా శాస్త్రీయ పద్ధతులు ఆచరణకు మౌలిక వసతులు కల్పన చేయడంతోపాటు వారిలో ఉన్నత మానవ విలువు ప్రోది చేయడానికి చర్యలు చేపడు తున్నామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. జాతీయ మానవ హక్కుల కమిషన్ ఛైర్మన్, సభ్యులు, బృందం 2025 జూలై 28, 29 తేదీలలో తెలంగాణ రాష్ట్రంలో పర్యటించి, 100కు పైగా కేసులపై విచారణ జరిపి, మానవ హక్కుల పరిరక్షణలో తెలంగాణ పోలీసుల పనితీరును ప్రశంసించారనీ ఆ స్ఫూర్తితోనే పోలీసు శాఖను మరింత ఆదర్శంగా తీర్చి దిద్దుతామని వివరించారు. 2026-27 ఆర్థికసంవత్సరానికి హోంపాలన గ్రాంటకొరకు జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ 2026 మావోయిస్టు పొలిట్ బ్యూరో సభ్యులు దేవ్‌జి, మల్లా రాజిరెడ్డి, బడే చొక్కరావు లాంటి వాళ్ల లొంగిపోయారనీ అంతకు ముందు 2025 నుంచి వందల సంఖ్యల్లో మావోలు లొంగిపోయి జనజీవన స్రవంతిలోకి కలిశారని దీనికి మన పోలీసు యంత్రాంగం చేసినకృషి కారణమని అన్నారు. మహిళల భద్రత కోసం తెలంగాణ ప్రభుత్వం అనేక కొత్త కార్యక్రమాలను చేపట్టింది. మహిళల భద్రత కోసం టీసేఫ్ అప్లికేషన్‌ను ప్రవేశపెట్టిందనీ మహిళలు, పిల్లలకు సహాయం చేయడానికి షీ టీమ్‌లు, భరోసా కేంద్రాలు పనిచేస్తున్నాయనీ వివరించారు. తెలంగాణలో కొత్త టూరిస్ట్ పోలీస్ దళం ఏర్పాటు చేశారు. గత సెప్టెంబరు 27న ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో టూరిస్ట్ పోలీస్‌ను ప్రారంభించారు.

ఇందులో మహిళలు, పురుషులు మొత్తం 80 మంది సివిల్ పోలీస్ సిబ్బందికి టూరిస్ట్ పోలీస్‌గా శిక్షణ ఇచ్చి నియమించారనీ వివరించారు. అరైవ్ అలైవ్ అంటూ రోడ్డు వినియోగదారులలో రోడ్డు భద్రతపై బలమైన అవగాహన కల్పించడం, ప్రజలు రోడ్లను ఉపయోగించే విధానంలో ప్రవర్తనా మార్పు తీసుకురావడానికి కొత్త కార్యక్రమం తీసుకొచ్చామని తెలిపారు. దేశంలో రోడ్డు భద్రతలో తెలంగాణను ఒక ఆదర్శ రాష్ట్రంగా నిలపాలనే దీర్ఘకాలిక లక్ష్యంతో, రక్షణాత్మక డ్రైవింగ్ పద్ధతులను మెరుగుపరిచే చర్యలు చేపట్టామని తెలిపారు. సి మిత్ర సైబర్ క్రైమ్ బాధితులు ఏ పోలీస్ స్టేషన్‌కు వెళ్లకుండానే ఎఫ్ఐఆర్ నమోదు చేసుకోవడంలో సహాయపడే లక్ష్యంతో హైదరాబాద్ నగర పోలీసులు సిమిత్ర అనే వర్చువల్ హెల్ప్ డెస్క్‌ను ప్రారంభించారు. ఇటీవలి సంవత్సరాలలో విపరీతంగా పెరిగిన ఒటిపి స్కామ్‌లు, డిజిటల్ అరెస్ట్ మోసాలు, పెట్టుబడి మోసాలు, ట్రేడింగ్ స్కామ్‌లు వంటి సైబర్ మోసాల బాధితులకు త్వరితగతిన ఉపశమనం అందించేందుకు ఈ కార్యక్రమాన్ని రూపొందించామని తెలిపారు. అగ్ని మాపక భద్రతా వ్యవస్థల నాణ్యత, ప్రమాణాలు పెంచడానికి వ్యవస్థల ఇంటిగ్రేటర్లను ఎంప్యానెల్ చేయడానికి ప్రభుత్వం మార్గదర్శకాలను జారీ చేశామని తెలిపారు ప్రస్తుత అవసరాలు తలెత్తుతున్న ప్రమాదాలకు అనుగుణంగా అగ్ని ప్రమాదాల నివారణ, ప్రాణ భద్రతా చర్యలు నియంత్రణ చట్రాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో, తెలంగాణ అగ్నిమాపక సేవల చట్టం, 1999కి సవరణ ముసాయిదాను ఈ శాఖ సిద్ధం చేసినట్లు వివరించారు.

# ఆదిలాబాద్, కరీంనగర్, ఖమ్మం జిల్లాల మంత్రులు, ఎమ్మెల్యేలతో మంత్రి పొన్నం సమావేశం

### మూడో రోజు కొనసాగిన రవాణా మంత్రి ముఖాముఖి

**హైదరాబాద్, మార్చి 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఉమ్మడి జిల్లాల వారిగా ఆర్టీసీ సమస్యలపై రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఉమ్మడి జిల్లాల వారిగా తమ నియోజకవర్గాల్లో కొత్త బస్సులు, కొత్త రూట్లు, బస్ స్టేషన్‌ల అభివృద్ధి, బస్‌ల హాల్టింగ్, బస్ డిపోల అవసరాలు, టాయిలెట్స్ నిర్మాణాల తదితర వాటిపై ముఖాముఖి సమావేశంలో వినతి పత్రాలు సమర్పించిన ఎమ్మెల్యేలు సమస్యల పరిష్కారానికి మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖాముఖి సమావేశాలపై మంత్రులు, ఎమ్మెల్యేల ప్రశంసలు, ప్రజా ప్రతినిధులతో ఆర్టీసీపై అధికారులు సమన్వయం చేసుకుంటూ సంస్థకు మంచిపేరు తేవాలని..అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. మూడవ రోజు అదిలాబాద్, కరీంనగర్, ఖమ్మం జిల్లా ప్రజా ప్రతినిధులతో అసెంబ్లీ కమిటీ హాల్-1 లో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. చెన్నూరు నియోజకవర్గంలో బస్ స్టేషన్ అభివృద్ధితోపాటు కొత్త రూట్‌లలో బస్సులు నడిపించాలని మంత్రి వివేక్ వెంకట్ స్వామి సూచించారు. సింగరేణి ఏరియాలో కార్మికులకు ఇబ్బందులు లేకుండా గతంలో నడిచిన రూట్లతోపాటు అదనపు రూట్‌లలో నడిపించాలని కోరారు. కోరుట్ల నియోజకవర్గంలో మెట్‌పల్లి, కోరుట్ల బస్ స్టేషన్‌లను అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మంత్రి పొన్నం ప్రభాకర్‌కి విజ్ఞప్తి చేశారు. మొగిలిపేట ప్రధాన రహదారిపై బస్సులు ఆగేలా చూడాలని కోరారు. మండలాల వారిగా హైదరాబాద్‌కి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని కోరారు. గతంలో ఆత్మకూరుకి 8 ట్రిప్పులు నడిచేవని ఇప్పుడు 4 మాత్రమే నడుస్తున్నాయని వాటి సంఖ్య పెంచాలని కోరారు. కోరుట్ల పట్టణంలో ముత్యాలమ్మ ఆలయం వద్ద బస్సులు ఆగాలని కోరారు. దక్షిణ కాశీగా పిలువబడే వేములవాడకి అన్ని జిల్లాల నుండి కనెక్టివిటీ పెంచేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కోరారు. వేములవాడకి సిరిసిల్ల, కోరుట్ల, జగిత్యాల, మెట్‌పల్లి డిపోలో నుండి బస్సులు పెంచాలని సూచించారు. వేములవాడ, చందుర్తి బస్ స్టేషన్‌లను మోడర్న్ స్టేషన్లుగా అభివృద్ధి చేయాలని కోరారు. 2027 జూన్ లో పుష్కరాలు సమీపిస్తుండటంతో బాసరలో బస్ స్టేషన్ ఆధునీకరించాలని ఎమ్మెల్యే రామారావు పటేల్ విజ్ఞప్తి చేశారు. ఫ్లాట్ ఫామ్ పెంచాలని టాయిలెట్స్ నిర్మించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా కొత్త రూటులో బస్సులు పంపించడానికి యాక్షన్ ప్లాన్స్ సిద్ధం చేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రజా ప్రతినిధులతో ఆర్టీసీ అధికారులు ప్రజాసంబంధాలు కలిగి ఉండాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యం వహిస్తే ఆ చర్యలు తప్పవని హెచ్చరించారు. సమీక్షా సమావేశంలో కరీంనగర్ ఆదిలాబాద్, ఖమ్మం ఎమ్మెల్యేలు ఆది శ్రీనివాస్, డాక్టర్ సంజయ్ కుమార్, కౌశిక్ రెడ్డి, మేడిపల్లి సత్యం, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, విజయ రమణ రావు, వెడ్మా బొజ్జు, కోవా లక్ష్మీ, అనిల్ జాదవ్, రామారావు పటేల్, పాల్వాయి హరీష్ బాబు, పాయం వెంకటేశ్వర్లు, రాందాస్ నాయక్, జారే ఆది నారాయణ, కోరం కనకయ్య, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి పాల్గొన్నారు.

# పోలీసులను నిర్లక్ష్యం చేస్తున్నారని బిఆర్ఎస్ వాకౌట్

**హైదరాబాద్, మార్చి 28, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి వద్దనే పోలీసు శాఖ ఉన్నప్పటికీ ఇంత నిర్లక్ష్యం చేస్తున్నారని బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావు ఆరో పించారు. శనివారం పోలీసులు, ఆర్టీసీ, బీసీ సంక్షేమంపై ప్రభుత్వ వైఖరికి నిరసనగా అసెంబ్లీ నుంచి బిఆర్ఎస్ సభ్యులు వాకౌట్ చేశారు. హరీష్‌రావు వాకౌట్ చేసే సందర్భంగా మాట్లాడుతూ పోలీసుల టిఎలు, డిఎలు, సరెండర్ లీవులు విడుదల చేయనందుకు నిరసనగా సభనుంచి బయటకు పోతున్నామని తెలిపారు, పోలీసుల ఆరోగ్య భద్రతా పథకంపై భరోసా ఇవ్వనందుకు నిరసనగా, పోలీసు శాఖలో ఉన్న 17వేల ఖాళీల భర్తీపై సమాధానం చెప్పనందుకు నిరసనగా, పోలీసులకు కొత్త వాహనాల విష యంలో సమాధానం చెప్పనందుకు నిరసనగా, బిసిల ఆత్మగౌరవ విషయంలో స్పష్టత ఇవ్వనందుకు నిరసనగా, బిసి సబ్ ప్లాన్ నిధుల కేటాయింపుపై వైఖరి చెప్పనందుకు నిరసనగా, ప్రభుత్వ ఉద్యోగులుగా ఆర్టీసీ ఉద్యోగుల అపాయింటెడ్ డేట్ చెప్పనందుకు నిరసనగా వాకౌట్ చేస్తున్నామని ప్రక టించారు. పోలీసు శాఖలో ప్రమోషన్లను పక్కనబెట్టారని హరీశ్‌రావు తెలిపారు. పోలీసులకు ఈహెచ్ఎస్‌ను ఇంప్లిమెంట్ చేస్తలేరని పేర్కొన్నారు. 2024 తర్వాత ఇప్పటివరకు పోలీస్ రిక్రూట్‌మెంట్ చేపట్టలేదని అన్నారు. అభ్యర్థులు నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. గత సంవత్సరం కంటే రూ.400 కోట్ల బడ్జెట్‌ను ఎందుకు తగ్గించారని హరీశ్‌రావు ప్రశ్నించారు. మరోవైపు హుజురాబాద్ ఎమ్మెల్యే మాట్లాడుతూ బోనాపల్లి వద్ద కరీంనగర్ సిపి ఆయన భార్య, ఆయన బంధువులు అత్యంత అధునాత మారుణాయుధాలతో విచక్షణా రహితంగా కాల్పులు జరిపితే అమృతమ్మ అనే మహిళకాలికి గాయాలైనాయని ఆయన ఆరోపించారు. 337 మంది హోంగార్డులను బదిలీచేసి కోట్ల రూపాయలు అక్రమంగా ఆ సిపి వెనుకేసుకొన్నాడని ఆరోపించారు. ఆత్మగౌరవభవనాలునిర్మాణం ఎప్పుడు చేస్తారనని గంగుల కమలాకర్ నిలదీశారు.

# ఆశాలకు ఇచ్చిన హామీలను బడ్జెట్ సమావేశాల్లోనే అమలు చేయాలి

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ

**హైదరాబాద్, మార్చి 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఆశా వర్కర్లకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఆశాలు నిర్వహించిన చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని అడ్డుకోవడాన్ని, అరెస్టులకు, నిర్బంధానికి పాల్పడిన ప్రభుత్వ వైఖరిని రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ శనివారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలల్లోనే వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే ముందు ఆశా వర్కర్లకు వేతనాలు పెంచుతామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని, వారి డిమాండ్స్ అన్నింటిని పరిష్కారం చేస్తామని అనేక హామీలు ఇచ్చిందని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు సంవత్సరాల కాలంలో ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో వివిధ రూపాల్లో అనేక ఆందోళనా కార్యక్రమాలు నిర్వహించారని, అయినా ప్రభుత్వం నుండి స్పందన లేకపోవడంతో శనివారం ఇందిరాపార్క్ వద్ద ధర్నా చేయాలని అనుమతి కోరగా, అనుమతిస్తామని ఆ తరువాత నిరాకరించారని జాన్‌వెస్లీ మండిపడ్డారు.

నిర్బంధాలను ఆటంకాలను అధిగమించి వేలాది మంది చలో హైదరాబాదుకు చేరుకొని ఇందిరాపార్క్ వద్ద శాంతియుతంగా ధర్నా నిర్వహిస్తుంటే.. పోలీసులు దౌర్జన్యంగా మహిళలను లాఠీలతో కొట్టి, గాయపర్చటం అమానవీయమన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం తన నిరక్ష్య వైఖరిని విడనాడి, అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశాలకు వేతనం రూ. 18 వేలు నిర్ణయించాలని, కేంద్ర ప్రభుత్వం పెంచిన రు.1500ల పారితోషికాలను అమలు చేయాలన్నారు. ఆశాల ఇతర సమస్యల పరిష్కారం కోసం సరిపడా నిధులు కేటాయించాలని జాన్‌వెస్లీ డిమాండ్ చేశారు. రేపు(సోమవారం) రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో హైవే రహదారులపై ఆశాలు నిర్వహించే రాస్తారోకో కార్యక్రమానికి సిపిఐ(ఎం) సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని జాన్‌వెస్లీ స్పష్టం చేశారు.

# ప్రభుత్వ ఆస్పత్రుల్లో గ్రూప్-1 అధికారుల నియామకం ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలి

### ప్రభుత్వ వైద్యుల సంఘం తీవ్రఆందోళన

**హైదరాబాద్, మార్చి 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో గ్రూప్-1 అధికారుల నియామకం ప్రతిపాదనపై తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ ప్రతిపాదన ఇప్పటికే అమలులో ఉన్న పరిపాలనా వ్యవస్థను, ప్రజా ఆరోగ్య సేవల క్షేత్ర స్థాయి వాస్తవాలను సరైన విధంగా అర్థం చేసుకోకుండా, పరిపాలనా మార్గదర్శక లోపాల వల్ల ముందుకు వచ్చినదిగా భావిస్తున్నామని సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బి నరహరి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ లాలు ప్రసాద్ రాథోడ్ పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఇప్పటికే బాధ్యతలు, హోదాలు స్పష్టంగా నిర్వచించబడి, సమర్థవంతంగా అమలులో ఉన్నాయన్నారు. సూపరింటెండెంట్లు- రోగి సేవలు, క్లినికల్ పర్యవేక్షణతోపాటు మొత్తం ఆసుపత్రి నిర్వహణకు బాధ్యత వహిస్తారని తెలిపారు. అలాగే సివిల్ సర్జన్ ఆర్ఎంవో, డిప్యూటీ సివిల్ సర్జన్ ఆర్ఎంవో, సీఏఎస్-ఆర్ఎంవో కేడర్- శుభ్రత, భద్రత, ఆహార సేవలు, అవుట్‌సోర్సింగ్ సిబ్బంది నిర్వహణ వంటి పరిపాలనా పనులను నిర్వహిస్తారని తెలిపారు. క్లినికల్ బ్యాక్ గ్రౌండ్‌తో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (ఏవో) పోస్టులు (గ్రూప్-1 సమాన స్థాయి) ఇప్పటికే ఆసుపత్రుల్లో ఉన్నాయన్నారు. ఇటువంటి పరిస్థితిలో అదనంగా గ్రూప్-1 అధికారులను ప్రవేశపెట్టడం అవసరం లేదన్నారు. ప్రస్తుత వ్యవస్థను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. సూపరింటెండెంట్లు, ఆర్ఎంవోలను అధికారపరంగా బలోపేతం చేయాలన్నారు. గుర్తింపు పొందిన సంఘాన్ని అన్ని కమిటీలతోపాటు విధాన నిర్ణయాల్లో భాగస్వామ్యం చేయాల న్నారు. ప్రజారోగ్య సేవలను మరింత బలోపేతం చేయాలనుకునే ముఖ్యమంత్రి, ఆరోగ్య మంత్రి ఈ ప్రతిపాదనను పునఃసమీక్షించాలని టిజిజిడిఏ ప్రభుత్వాన్ని కోరుతుందన్నారు.

# బిసి రిజర్వేషన్ల కోసం పార్లమెంటులో ప్రైవేటు బిల్లు పెట్టాలి

### రాహుల్‌గాంధీకి మాజీ ఎంపి విహెచ్ విజ్ఞప్తి

**హైదరాబాద్, మార్చి 28, ప్రభాతవార్త:** బిసి రిజర్వే షన్ల కోసం పార్లమెం టులో ప్రైవేట్ మెంబర్ బిల్లు పెట్టాలని లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీకి కాంగ్రెస్ పార్టీ సీనియర్‌నేత, మాజీ రాజ్యసభ సభ్యుడు వి.హను మంతరావు లేఖ రాశారు. ఈ మేరకు ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం రాహుల్ గాంధీ పార్లమెంట్‌లో ప్రైవేట్ మెంబర్ బిల్లు పెట్టాలని కోరారు. రాహుల్‌గాంధీ బిల్లు పెట్టకపోతే ప్రతి పక్షాలు ప్రయోజనం పొందే అవకాశాలు ఉన్నాయన్నారు. బీసీల పట్ల కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి లేదనే విమ ర్శలు చేసే అవకాశాలు లేకపోలే దన్నారు. రాహుల్‌గాంధీ పార్లమెంట్‌లో ప్రైవేట్ మెంబర్ బిల్లు పెట్టేలా చూడాలని ఎఐసిసి అధ్యక్షుడు ఖర్గే, సిఎం రేవంత్‌రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్‌కి లేఖ రాశారు. రాహుల్ గాంధీ బిసి ప్రైవేట్ మెంబర్ బిల్లు ఆమోదం పొందినా పొందకపోయినా బీసీల పట్ల చిత్తశుద్ధిని నిరూపించుకోవడానికి బిల్లు ప్రవేశ పెట్టాలన్నారు. పవిత్రమైన భద్రా చలం తెలంగాణలో ఉన్నప్పటికీ ఢిల్లీలోని తెలంగాణభవన్‌లో శ్రీ సీతారాముల కళ్యాణం నిర్వహించలేకపోయారని పేర్కొన్నారు.



ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతున్న మాజీ ఎంపి వి.హనుమంతరావు

# హరీశ్‌రావు ఒక కంపెనీపై అక్కసుతో మాట్లాడారు




### ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్

**హైదరాబాద్, మార్చి 28 ప్రభాతవార్త:** 'శాసనసభ సమావేశాల సమయంలో సభ్యుల ఆరోగ్యం కోసం ఈ క్రీడా పోటీలు. క్రీడల పట్ల యువతను మళ్లించడానికి ఈ కార్యక్రమం. కేటీఆర్ క్రీడల పోటీలను వారి పార్టీ బహిష్కరిస్తున్నట్లు పేర్కొన్నారు. అయితే మరి ఫామ్ హౌస్ పోటీలకు వస్తారా? క్లబ్ హౌస్ పోటీలకు వస్తారా? ముఖ్యమంత్రి ఆలోచన తీరు వేరు యువతను క్రీడల వైపు మళ్ళించడానికి ప్రయత్నం చేస్తున్నారు. క్రీడల అంశాన్ని కూడా తప్పుపడుతూ బిఆర్ఎస్ నేతలు మాటాడుతున్నారు. గంజాయిరహిత రాష్ట్రంగా మార్చడానికి ముఖ్యమంత్రి ప్రయత్నం చేస్తున్నారు. హరీష్ రావు ఒక కంపెనీపై అక్కసుతో మాట్లాడారు. వారు పదేళ్లలో దోచుకుని, దాచుకున్నది ప్రజలు గమనించారు. మా బడ్జెట్ పద్దులతో ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయనే అక్కసుతో వ్యవహరిస్తు న్నారు. ఈ ప్రభుత్వం నీలాంటి వారికి బయటపడదు' అని అన్నారు.

### మైనింగ్ మాఫియాను ప్రశ్నించిన వారిని జైళ్లలో వేసి వేధించారు: ఎమ్మెల్యే విజయరామరావు

'రాష్ట్రం మొత్తం దోచుకున్న చరిత్ర మీది. రాఘవ కన్‌స్ట్రక్షన్‌పై మాత్రమే కాదు. పదేళ్లలో జరిగిన మైనింగ్ మాఫియాపై ముఖ్యమంత్రి ఎంక్వయిరీ వేశారు. వారి బినామీల పేర జరిగిన మైనింగ్ వ్యాపారంపై ఎంక్వైరీ వేసి నిగ్గు తేలుద్దాం. మైనింగ్ మాఫియాను ప్రశ్నించిన వారిని జైళ్లలో వేసి వేధించారు. గోదావరి, మానేరులో ఇసుక మాఫియా జరిగింది. రేపు నిగ్గు తేల్చిన తరువాత తలకాయ ఎక్కడ పెట్టుకుంటారో కేటీఆర్' అని అన్నారు.

### ప్రజాసంపద దిగమింగారు : కాంగ్రెస్ ఎమ్మెల్యే శంకరయ్య

'ప్రజలకు ఉపయోగపడేది ఒకటి కూడా చర్చించలేదు. ల్యాండ్, మైన్, డ్రగ్ మాఫియా చేపట్టి సత్యవంతులుగా వ్యవహరిస్తున్నారు. ప్రజలకు నష్టం జరగకుండా ప్రభుత్వం నడుస్తున్న క్రమంలో జీర్ణించుకోలేక రౌడీలుగా వ్యవహరిస్తున్నారు. రాష్ట్ర సంపద దోచుకొని, వ్యక్తిగత ఆస్తులు పెంచుకొని ప్రజా సంపద దిగమింగారు. ముఖ్యమంత్రి క్షణం కూడా ఆలోచించకుండా అందరిపై ఎంక్వైరీ వేయడం హర్షిస్తున్నామని' ఎమ్మెల్యే శంకరయ్య అన్నారు. 'మంచి అంశాలపై చర్చ జరుగుతున్న క్రమంలో పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిపై నిందలు వేశారు. నాకు రాజకీయ మార్గదర్శకులు పొంగులేటి. రాఘవ కన్‌స్ట్రక్షన్‌పై ప్రభుత్వం చర్యలు తీసుకుంటామని చెప్పినప్పటికీ చిల్లరగా అసెంబ్లీలో వ్యవహరించారు' అని ఎమ్మెల్యే ఆదినారాయణ అన్నారు.

### పొంగులేటికి సంబంధం లేకున్నా నింద: ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే రాంచందర్‌నాయక్

'రాఘవ కన్‌స్ట్రక్షన్‌కు, పొంగులేటి కుటుంబానికి సంబంధం లేకున్నా నింద వేస్తున్నారు. ప్రజల్లో వారిని అభాసుపాలు చేసే కుట్ర చేస్తున్నారు. గడిచిన పదేళ్లలో జరిగిన మైనింగ్ అవినీతిపై సీబీ, సిఐడి ఎంక్వైరీ వేస్తామన్నా సభలో వ్యవహరించిన తీరు ప్రజలు గమనించారు. తెలంగాణ ప్రజలను మభ్య పెట్టే అసత్య ప్రచారాలు మానుకోవాలి' అని ప్రభుత్వ విప్ రాంచందర్ నాయక్ అన్నారు.

### మీ కుంభకోణాలు మరిన్ని బయటపెడతాం : బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్‌రెడ్డి

'ప్రభుత్వం బహిరంగంగా దొరికిపోయింది. ప్రభుత్వంలో ఉన్న ఒక మంత్రి ఏ రకంగా ప్రభుత్వ దనానికి గండి కొడుతున్నారో తేలిపోయింది. రాఘవ కన్‌స్ట్రక్షన్ కంపెనీపై



ఆధారాలతో హరీష్‌రావు ఆరోపణలు చేశారు. ఎవరో వ్యాపారస్తులు చేస్తే వొదిలి పెట్టరు. అలాంటిది మంత్రికి సంబంధించి కాబట్టి ఎలా వదిలేస్తారు? మంత్రి సభలో ఉండి స్పందించలేదు! కానీ ఎనిమిది మంది మంత్రులు మాట్లాడారు! నాలుగు లక్షల రూపాయలకే సిట్టింగ్ జడ్జి విచారణ అడుగుతారా అని అడుగుతున్నారు? రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు వెయ్యి రూపాయలు అవినీతి చేస్తే చర్యలు ఉండవా? సంస్థకు అసలు అనుమతులు లేవు. ఇదే పెద్ద నేరం. విద్యుత్ లేకుండా డీజిల్ జెనరేటర్లతో అక్కడ పనులు నడుపుతున్నారు. ఎంత ఆదాయం ఉంటే డీజిల్ జెనరేటర్లతో నడపాలి? దొంగ మీద కాకుండా, పట్టుకున్న పోలీసు మీద కూడా విచారణ జరిపిస్తారా.. కంపెనీ పేరు పొంగులేటి నాన్న పేరు. డైరెక్టర్లు కుటుంబ సభ్యులు. అయినా బుకాయింపు. ఇప్పటికీ ఎన్నో ఎంక్వైరీలు ఎన్నింటిపైనో వేసి రిపోర్టులు ఎక్కడ దాస్తున్నారో ప్రజలు గమనిస్తున్నారు. గత పదేళ్ల విచారణ కాదు. గత 30 ఏళ్ల దానిపై విచారణ చేసిన మాకు నష్టం లేదు. మీరు ఈనాడు దోషులుగా ప్రజలకు దొరికిపోయారు. ముఖ్యమంత్రి బ్లాక్ మెయిలర్ అని ప్రజలకు తెలుసు! గంగుల, హరీష్‌రావు, కేటీఆర్, రవిచంద్రపై ఏ నోటీసులతో అసెంబ్లీలో మాట్లాడారు? సభను ఇష్టం వచ్చినట్లు బ్లాక్ మెయిల్ చేస్తూ, బుల్డోజ్ చేస్తూ నడుపుతున్నారు. 2014కు ముందు 39 కోట్ల ఆదాయం నుండి కేసీఆర్ నాయకత్వంలో పదేళ్లలో ఐదు వేల కోట్లకు చేరింది. మీ పాలనలో ఇప్పటివరకు రెండు వేల కోట్ల రూపాయలు ఆదాయం రావాలి. ఎంత వచ్చింది? 876 రూపాయలు కెసిఆర్ టన్ను ఇసుక ధర పెడితే 730 కోట్ల ఆదాయం వచ్చింది. ఈ ప్రభుత్వం రూ.1600లు పెట్టింది, దీని ప్రకారం రెండింతలు ఆదాయం పెరగాలి. కానీ పెరగలేదు. జేబులు నింపుకుంటున్నారు. కాళేశ్వరం పంపులు ఆన్ చేయ కుండా, బ్యారేజ్ సేఫ్టీ పక్కన పెట్టి మరి ఇసుక మాఫియా చేస్తున్నారో కనబడుతుంది. దొంగలు దొరికిపోయి ఫ్రస్టేషన్‌లో మాట్లాడారు. ఎవరిపై ఆరోపణలు చేశామో వారు లేచి స్పందించలేదు! మిగతా మంత్రులు మాట్లాడారు.

మీ కుంభకోణాలు మరిన్ని బయటపెడుతాం. మేము మీ బ్లాక్‌మెయిల్‌కి భయపడం. భయపడి సభ వాయిదా వేస్తున్నారు. ఇవి అసలు సభలు జరుగుతున్నట్లు కనపడడం లేదు' అని అన్నారు.

## అసెంబ్లీ మీడియా పాయింట్

29-03pg12 ONG_29-03pg10.qxd 28/Mar/26 11:48 PM Page 1



# కోహ్లి ఛేజింగ్ - ఆర్సిబి అదుర్స్



## ఇషాన్ కెప్టెన్ నాక్

సన్‌రైజర్స్ హైదరాబాద్ యంగెస్ట్ కెప్టెన్ ఇషాన్ కిషన్... ఐపీఎల్ 2026 ఆరంభ మ్యాచ్‌లో అదరగొట్టాడు. 29 పరుగులకే ముగ్గురు టాప్ ఆర్డర్ బ్యాట్స్‌మెన్ అభిషేక్ శర్మ(7), ట్రావిస్ హెడ్(11), నితీష్ కుమార్ రెడ్డి(1) పెవిలియన్ చేరారు. 5 ఓవర్లు ముగిశాయి. స్కోరు బోర్డుపై పట్టుమని 33 పరుగులు కూడా లేదు. దిక్కుతోచని స్థితిలో పడ్డ సన్‌రైజర్స్‌ను కెప్టెన్ నాక్ తో ఇషాన్(80) ముందుండి నడిపాడు. అభినందన్ సింగ్ వేసిన ఇన్నింగ్స్ ఆరో ఓవర్లో రెండు సిక్స్‌లు,ఓ ఫోర్‌తో పరుగుల ట్రాక్ లో పడ్డ ఇషాన్ కిషన్ ఇక వెనుదిరిగి చూడలేదు.

రొమారియో షెఫర్డ్ ఓవర్లో మూడు బౌండరీలతో 16 రన్స్, సుయాంష్ శర్మ ఓవర్లో మూడు బౌండరీలు, కృణాల్ పాండే ఓవర్లో రెండు సిక్స్‌లతో ఇషాన్ హోరెత్తించాడు. హెన్రిక్ క్లాసెన్(22 బంతుల్లో 31 రన్స్) అండగా నాలుగో వికెట్‌కు వేగంగా 97 రన్స్ సాధించి సన్ రైజర్స్‌ను ఇషాన్ ఆదుకున్నాడు. క్లాసెన్ అవుటైనా ఇషాన్ అదే దూకుడుతో బ్యాటింగ్ కొనసాగించాడు. 150 మార్కు దాటించాడు. ఇషాన్ అవుటయ్యే టప్పటికి 29/3 నుంచి సన్ రైజర్స్ స్కోరు 155/6కు చేరింది. ఈ క్రమంలో 8 బౌండరీలు, 4 సిక్స్‌లతో 38 బంతుల్లోనే 80 పరుగుల ఇషాన్ కిషన్ మెరుపు ఇన్నింగ్స్‌తో సన్‌రైజర్స్ 200 మార్కు అందుకుంది. కెప్టెన్‌గా సన్‌రైజర్స్‌కు తొలి మ్యాచ్‌లోనే అత్యధిక స్కోరు అందించాడు.

### మెరుపులు మెరిపించిన అనికేత్ : సన్ రైజర్స్ హైదరాబాద్ 201/9

మధ్యప్రదేశ్‌కు చెందిన యంగ్ టాలెంట్ అనికేత్ ఆర్సీబీ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. ముఖ్యంగా షెఫర్డ్‌ను టార్గెట్‌గా చేసుకున్నాడు. 17వ ఓవర్లో షెఫర్డ్ బంతిని మిడ్ వికెట్ మీదుగా భారీ సిక్స్ బాదిన అనికేత్ అదే ఊపులో 19వ ఓవర్లోనూ షెఫర్డ్ బంతులపై సిక్స్, ఫోర్, సిక్స్ సాధించాడు. ఒకటి లాంగ్‌ఆన్ మీదుగా సిక్స్, ఆ తర్వాత బ్యాక్‌వర్డ్ పాయింట్ బౌండరీ, మూడో బంతికి సైట్ స్క్రీన్ పైనుంచి భారీ సిక్స్ బాదాడు. ఆ ఓవర్లో అనికేత్ 19 పరుగులు సాధించాడు. మొత్తంగా 18 బంతుల్లోనే 43రన్స్‌తో ఆర్సీబీ స్కోరు 201 కు చేర్చాడు. డేవిడ్ పేన్ 6, ఉనద్కత్ 4 పరుగులతో అజేయంగా నిలిచారు. ఆర్సీబీ బౌలర్లలో డఫీ, రొమారియో షెఫర్డ్ చెరో 3 వికెట్లు తీయగా.. భువనేశ్వర్ కుమార్, అభినందన్ సింగ్, సుయాశ్ శర్మ తలో వికెట్ తీశారు.

***ఐపీఎల్ 2026లో డిపెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూర్ బోణీ కొట్టింది. చిన్నస్వామి స్టేడియం వేదికగా జరిగిన ప్రారంభ మ్యాచ్‌లోనే 6 వికెట్ల తేడాతో గ్రాండ్ విక్టరీ కొట్టింది. సన్‌రైజర్స్ హైదరాబాద్ విధించిన 202 పరుగుల లక్ష్యాన్ని 15.4 ఓవర్లలోనే ఛేధించింది. విరాట్ కోహ్లి చివరి వరకు నిలబడి జట్టును విజయతీరాలకు చేర్చాడు.***





### డఫీ సూపర్ బౌలింగ్ : గ్రాండ్‌గా ఐపీఎల్ ఎంట్రీ

న్యూజిలాండ్ స్పీడ్ స్టార్ జాకబ్ డఫీ... ఐపీఎల్ కెరీర్‌ను ఘనంగా ఆరంభించాడు. ఆర్సీబీ తరపున అరంగేట్ర మ్యాచ్‌లోనే మూడు వికెట్లతో అదరగొట్టాడు. పదునైన బంతులతో సన్‌రైజర్స్ హైదరాబాద్ బ్యాటర్లను డఫీ బెంబేలెత్తించాడు. అభిషేక్ శర్మ , ట్రావిస్ హెడ్, నితీశ్ కుమార్ రెడ్డి వంటి కీలక ఆటగాళ్లను అవుట్ చేసి ప్రత్యర్థి టాప్ ఆర్డర్‌ను దెబ్బతీశాడు. ఒకే ఓవర్లో అభిషేక్, హెడ్‌లను పెవిలియన్ పంపాడు. మొత్తంగా డఫీ 4 ఓవర్ల కోటాలో కేవలం 22 పరుగులిచ్చి 3 వికెట్లు పడగొట్టాడు. గతేడాది డిసెంబర్‌లో జరిగిన మినీ వేలంలో 2 కోట్ల బేస్‌ప్రైస్‌కు ఆర్సీబీ సొంతం చేసుకుంది. ఆర్సీబీ యాజమాన్యం నమ్మకాన్ని డఫీ నిలబెట్టుకున్నాడు. జోష్ హాజిల్‌వుడ్, నువాన్ తుషారా లేని లోటును డఫీ భర్తీ చేశాడు.

## విజేతగా నిలిచిన ఎపి బధిర మహిళా క్రికెట్ జట్టు

**ఢిల్లీ:** ఆంధ్రప్రదేశ్ బధిర మహిళా క్రికెట్ జట్టు అద్భుతం చేసింది. ఏడో ఐడీసీఏ మహిళల టీ10 జాతీయ క్రికెట్ ఛాంపియన్‌షిప్‌ను సొంతం చేసుకుంది. ఫైనల్‌లో ఢిల్లీని ఐదు పరుగుల తేడాతో ఆంధ్రప్రదేశ్ టీమ్ ఓడించింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఏపీ 10 ఓవర్లకు 4 వికెట్లకు 73 పరుగులు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనలో ఢిల్లీ 68 పరుగులకే పరిమితమైంది. ఏపీ విజయంలో కీలక పాత్ర పోషించిన కాంతమ్మకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్, ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డులు వరించాయి. అంతర్జాతీయ డెఫ్ క్రికెట్ కౌన్సిల్, ఆసియా డెఫ్ క్రికెట్ సంఘం నుంచి ఐడీసీఏకి గుర్తింపు ఉంది.

## ఇంపాక్ట్ చూపించిన పడిక్కల్.. పవర్ ప్లేలో ఊచకోత

ఆర్సీబీ యువకెరటం దేవ్‌దత్ పడిక్కల్(61) ఐపీఎల్ ఆరంభ పోరులో కుమ్మేశాడు. జాకబ్ డఫీ స్థానంలో ఇంపాక్ట్ ప్లేయర్‌గా వచ్చిన పడిక్కల్... సన్‌రైజర్స్ హైదరాబాద్ బౌలర్లను ఊచకోత కోశాడు. ఫిలిప్ సాల్ట్(8)ను ఔట్ చేసి సంబురాల్లో మునిగిన హైదరాబాద్ జట్టును హడలెత్తిస్తూ సిక్సర్లు, ఫోర్లతో విరుచుకుపడ్డాడు. పడిక్కల్ మెరుపులతో ఆర్సీబీ పవర్ ప్లేలో వికెట్ నష్టానికి 76 పరుగులు చేసింది. ఆ తర్వాత కూడా బౌలర్ ఎవరైనా సరే బంతి గమ్యం బౌండరీయే అన్నట్టుగా విధ్వంసం కొనసాగించాడు.హర్షల్ ఓవర్లో ఫోర్‌తో 21బంతుల్లోనే అర్ధ శతకం పూర్తి చేసుకున్న పడిక్కల్‌ను ఎట్టకేలకు హర్ష్ దూబే ఔట్ చేశాడు. అప్పటికే చేయాల్సిన నష్టం చేసి చేసేసి ఆర్సీబీ విజయానికి బాటలు వేశాడు.

ఛేజింగ్ కింగ్ విరాట్ కోహ్లి.. లక్ష్య ఛేదనలో మరోసారి మెరిశాడు. 202 పరుగుల లక్ష్యాన్ని అలవోకగా నమిలిమింగేశాడు. ఫిల్ సాల్ట్(8) వికెట్ తొందరగానే క్రీజ్‌లో నిలబడ్డ విరాట్... తన ఫవరేంటో చిన్నస్వామి స్టేడియంలో చూయించాడు. దేవదత్ పడిక్కల్‌తో రెండో వికెట్‌కు 101 రన్స్, కెప్టెన్ రజత్ పాటిదార్‌తో కలిసి మూడో వికెట్‌కు 53 రన్స్ జోడించాడు. ఇక హర్షల్ వేసిన 16వ ఓవర్ తొలి బంతిని లాంగ్ ఆన్ మీదుగా సిక్స్‌గా మలిచిన కోహ్లి... ఆ తరువాతి మూడు బంతుల్లో మూడు బౌండరీలు సాధించి విన్నింగ్ షాట్ ఆడాడు. 202 పరుగుల లక్ష్యాన్ని మరో 26 బంతులుండగానే 15.4 ఓవర్లోనే ముగించి ఆర్సీబీకి గెలుపందించాడు. ఈ క్రమంలో కేవలం 38 బంతుల్లోనే అయిదు బౌండరీలు, మరో 5 సిక్స్‌లతో అజేయంగా 69 రన్స్ సాధించాడు.




# ముంబై తొలి గండం దాటేనా?

**ముంబై:** ఇండియన్ ప్రిమియర్ లీగ్-ఐపీఎల్‌లో మరో ఆసక్తికర పోరు నేడు జరగనుంది. 5సార్లు ఛాంపియన్ ముంబై ఇండియన్... సొంత మైదానం, సొంత ప్రేక్షకుల మధ్య కోల్‌కతానైట్‌రైడర్స్‌తో తలపడనుంది. వాంఖడే స్టేడియంలో రెండు మేటిజట్ల మధ్య జరిగే ఈ మ్యాచ్‌పై ఉత్కంఠ నెలకొంది. భారీ హిట్లర్లు, విధ్వంసకర ప్లేయర్లు ఇరు జట్లలో ఉండడంతో భారీ స్కోర్లు ఖాయం.

ఐపీఎల్ 2025లో నిరాశాజనకంగా 8వ స్థానంతో సరిపెట్టుకున్న కోల్‌కతా నైట్ రైడర్స్..తమ జట్టులో పలు మార్పులు చేసింది. ఇప్పుడు స్టార్ ఆటగాళ్లతో నిండిన ముంబై జట్టుపై నెగ్గి ఈ కొత్త సీజన్‌ను ఘనంగా ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టు కుంది. అయితే కీలక ఆటగాళ్ల గాయాలు ఆ జట్టును ఆందోళన పరుస్తోంది. టీట్వంటీ ప్రపంచకప్‌లోపరుగులు పారించిన ఫిన్, టిమ్‌సీఫర్ట్ ఓపెనింగ్ జోడీ నుంచి ఫ్లయింగ్ స్టార్ట్స్ ఆశిస్తోంది. అత్యంత ఖరీదైన ప్లేయరైన ఆస్ట్రేలియన్ ఆల్‌రౌండర్ కామెరూన్ గ్రీన్‌ను వ్యూహాత్మకంగా జట్టులోకి తీసుకుని బ్యాటింగ్, బౌలింగ్ లైనప్‌ను బలంగా మార్చుకుంది. అలాగే కెప్టెన్ అజంక్యా రహానే, రింకూ సింగ్, రమన్ దీప్ సింగ్‌లతో మిడిల్ ఆర్డర్ పటిష్టంగా ఉంది. పేసర్ ఉమ్రాన్ మాలిక్‌తో పాటు ఏస్ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి బౌలింగ్ బాధ్యతలు చూస్తున్నారు.

మరోవైపు, ముంబై ఇండియన్స్ స్టార్ ప్లేయర్లతో హాట్ ఫేవరేట్‌గా కనబడుతోంది. రోహిత్ శర్మ, తిలక్ వర్మ, సూర్యకుమార్, నమన్‌ధిర్‌తో పాటు క్వింటన్ డికాక్‌తో ఏ జట్టుకు లేనంత పటిష్ట బ్యాటింగ్ ముంబై ఇండియన్స్‌కు సొంతం. ఇక సూపర్ ఆల్‌రౌండర్లు హార్దిక్ పాండ్యా, రూథర్‌ఫోర్డ్ అదనపు బలం. ట్రెంట్ బోల్ట్, జస్‌ప్రీత్ బుమ్రా రూపంలో ప్రత్యర్థిని కట్టడిచేసే స్థాయిలో ముంబై ఇండియన్స్ బౌలింగ్ ఉంది. ఇక టీ20 ప్రపంచకప్‌లో జోరు చూసిన ఆల్‌రౌండర్లు విల్ జాక్స్, మిచెల్ శాంట్నర్... ఇంకా జట్టులో చేరకపోవడం లోటుగా మారింది. ముంబై ఇండియన్స్ చివరిసారిగా 2012లో ఐపీఎల్ సీజన్‌లోని మొదటి మ్యాచ్‌లో విజయం సాధించింది. అప్పటి నుండి ఇప్పటివరకు ఆ జట్టు సీజన్ లో ఆడిన తొలి మ్యాచ్‌లో విజయం సాధించలేదు. ఈసారి ఎలాగైనా గెలిచి తొలి మ్యాచ్ గండం సెంటిమెంట్‌ను బ్రేక్ చేయాలని ముంబై భావిస్తోంది.

ఇరు జట్లు ముఖాముఖీగా ఐపీఎల్‌లో 35 సార్లు తలపడగా ముంబై ఇండియన్స్ 24 మ్యాచ్‌ల్లో నెగ్గి పైచేయిగా ఉంది. కేకేఆర్ జట్టు 11 మ్యాచ్‌లు గెలుపొందింది.చివరిసారి తలపడినపుడు సొంతగడ్డపై ముంబై ఇండియన్స్ 8 వికెట్ల తేడాతో ఘన విజయం అందుకుంది. ఇరు జట్ల కోల్‌కతా నైట్ రైడర్స్ 2019లో ఈడెన్ గార్డెన్స్‌లో చేసిన 232 పరుగులే అత్యధిక స్కోరు. రోహిత్ శర్మ... కోల్‌కతాపై ఈడెన్‌లో 109 రన్స్ నాటౌట్ అత్యధిక స్కోరు కాగా, అతను 29 మ్యాచ్‌ల్లో 967 రన్స్ సాధించాడు. 35 సిక్స్‌లు బాదాడు. అలాగే ఏడు హాఫ్ సెంచరీలు నమోదుచేశాడు.

**ముంబై ఇండియన్స్ జట్టు(అంచనా):** రోహిత్ శర్మ, క్వింటన్ డికాక్ (వికెట్ కీపర్), తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా(కెప్టెన్), నమన్‌ధిర్, రూథర్‌ఫోర్డ్, దీపక్ చాహర్, గాంజన్‌ఫర్, ట్రెంట్ బోల్ట్, జస్‌ప్రీత్ బుమ్రా; **ఇంపాక్ట్ ప్లేయర్:** శార్దుల్ ఠాకూర్/ అశ్వనీ కుమార్/ మయాంక్ మర్కండే

**కోల్‌కతా నైట్‌రైడర్స్ జట్టు(అంచనా):** ఫిన్ అల్లెన్, టిమ్ సీఫర్ట్(వికెట్ కీపర్), అజింక్యా రహానే(కెప్టెన్), రఘువంశీ, కామరూన్ గ్రీన్, రింకూ సింగ్, రమన్‌దీప్ సింగ్, వైభవ్ అరోరా, బ్లెస్సింగ్ ముజర్బానీ, వరుణ్ చక్రవర్తి, ఉమ్రాన్ మాలిక్.

**ఇంఫాక్ట్ ప్లేయర్:** అంకుల్ రాయ్/ కార్తిక్ త్యాగీ/ రాహుల్ త్రిపాఠి

# రిటర్నుల్లో దుమ్మురేపిన ఎనిమిది ఫండ్స్




**ముంబై, మార్చి 28:** స్టాక్ మార్కెట్లు కుదలేలయి లక్షలకోట్లు ఇన్వెస్టర్లకు నష్టం కలిగిస్తున్న తరుణంలో మూచువల్‌ఫండ్స్ మంచి రిటర్నులు అందిస్తున్నాయి. ఏడాది వ్యవధిలో మొత్తం 553 ఈక్విటీ ఫండ్స్ ఉండగా 253 మ్యూచువల్ ఫండ్స్ లాభాల్ని అందించాయి. వీటిలో 8 ఫండ్స్ 50 శాతానికి మించి రాబడి అందించాయి. మొత్తం 553 ఫండ్స్‌లో చూస్తే 64 సెక్టోరియల్ అండ్ థిమాటిక్ ఫండ్స్ కాగా 52 ఇంటర్నేషనల్ ఫండ్స్ ఉన్నాయి. టాప్8 ఫండ్స్ ఇంటర్నేషనల్ ఫండ్స్‌గానే ఉన్నాయి. అసెట్ మేనేజ్మెంట్ కంపెనీలు ఎస్బీఐ, హెచ్‌డీఎఫ్‌సీ, టాటా వంటి మ్యూచువల్ ఫండ్స్ నుంచే ఒక్కటి కూడా టాప్‌లో లేదు.

నిప్పాన్ ఇండియా తైవాన్ ఈక్విటీ ఫండ్ అన్నింటికంటే ఎక్కువగా 158.46 శాతం రిటర్న్స్ ఏడాదిలోనే అందించింది. లక్ష పెట్టుబడి పెట్టిన వారికి ఏడాదిలోనే రూ. 2.58 లక్షలు వచ్చాయని చెప్పొచ్చు. తర్వాతస్థానంలో డీఎస్పీ వరల్డ్ మైనింగ్ ఓవర్సీస్ ఈక్విటీ ఓమ్ని ఎఫ్ఓఎఫ్ స్కీమ్ ఉంది. ఇది ఏడాదిలో 83.26 శాతం రాబడి ఇచ్చింది. ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ స్ట్రాటజిక్ మెటల్ అండ్ ఎనర్జీ ఈక్విటీ ఎఫ్ఓఎఫ్ స్కీమ్ 69.93 శాతం రాబడి అందించింది. డీఎస్పీ గ్లోబల్ క్లీన్ ఎనర్జీ ఓవర్సీస్ ఈక్విటీ ఓమ్ని ఎఫ్ఓఎఫ్ 69.53 శాతం మేర రిటర్న్స్ అందించింది. మిరాయ్ అసెట్ గ్లోబల్ ఎలక్ట్రిక్ అండ్ అటానమస్ వెహికిల్స్ ఈక్విటీ పాసివ్ ఎఫ్ఓఎఫ్ స్కీమ్ 58.25 శాతం మేర రిటర్న్స్ అందించింది. హెచ్ఎస్‌బీసీ బ్రెజిల్ ఫండ్ ఈ కాల వ్యవధిలో అంటే సంవత్సర కాలంలో 56.23 శాతం రిటర్న్స్ అందించింది.

ఎడెల్‌వీస్ ఎమర్జింగ్ మార్కెట్స్ ఆపర్చునిటీస్ ఈక్విటీ ఆఫ్‌షోర్ ఫండ్ 55.28 శాతం మేర పుంజుకుంది. డీఎస్పీ యూఎస్ స్పెసిఫిక్ ఈక్విటీ ఓమ్ని ఎఫ్ఓఎఫ్ చూస్తే ఇది కూడా ఏడాది వ్యవధిలో 50.59 శాతం మేర రాబడి అందించింది. మిగిలిన 245 ఫండ్స్ కనీసం 0.01 శాతం నుంచి 45.63 శాతం పాజిటివ్ రిటర్న్స్ అందించాయి.



## రక్షణరంగానికి అదానీ

# తొలి బ్యాచ్ ఎల్ఎంజిల సరఫరా

**గ్వాలియర్, మార్చి 28:** భారత సైన్యాయనికి ఆయుధ సంపత్తిని మరింతగా సమకూర్చేవిధంగా ఆదాని డిఫెన్స్ ఏరోస్పేస్ సంస్థ తొలిబ్యాచ్ ప్రహార్ లైట్ మెషిన్ గన్‌లను సరఫరాచేసింది. ప్రహార్‌పేరిట ఉత్పత్తిచేసిన ఈ తేలికపాటి మెషిన్‌గన్‌లు పూర్తిగా మేకిన్‌ఇండియా కార్యాచరణలోనే తయారయ్యాయి. 7.62 ఎంఎం క్యాలిబర్ ఆయుధం ఆదాని డిఫెన్స్ ఉత్పత్తిచేసింది. గ్వాలియర్ శివార్లలో ఏర్పాటుచేసిన చిన్న ఆయుధాల కాంప్లెక్స్‌లో వీటిని తయారుచేసింది. రక్షణ శాఖ డిజి ఎ అంబరసు, ఆదాని డిఫెన్స్ సిఇఒ అశిష్ రాజ్‌వంశి ఇతర సీనియర్ అధికారులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. తర్వాత రక్షణరంగ డిజి ట్రక్కులకు జెండా ఊపి తొలి బ్యాచ్ తేలికపాటి మెషిన్‌గన్‌ల సరఫరాను రపారంభించారు. ఆరేళ్ల వ్యవదిలోనే తాము తొలివిడత బ్యాచ్‌ను సిద్ధంచేసామని సిఇఒ రాజ్‌వంశి చెప్పారు. బిల్లు వేసినపటినుంచి నేటివరకూ ఆరేళ్ల సమయం పట్టిందని, షెడ్యూలుకు 11 నెలలముందుగానే తాము డెలివరీ ఇచ్చామని గుర్తుచేసారు. వాస్తవానికి ఏడేళ్ల వ్యవధి ఉందని, అయినా తాము ముందే డెలివరీ ఇచ్చామన్నారు. వచ్చే మూడేళ్లలో ఆర్డర్ మొత్తం భర్తీచేస్తామని చెప్పారు. ఆదాని డిఫెన్స్‌కు మొత్తం 40 వేల తేలికపాటి మెషిన్‌గన్‌ల సరఫరాకు రక్షణశాఖ ఆర్డర్ ఇచ్చింది. షెడ్యూలుకు ముందే తమకు ఎల్ఎంజిలను సరఫరాచేయడంవల్ల తమకు సమయం ఎంతో ఆదాఅయిందని డిఫెన్స్ కొనుగోళ్ల విభాగం డిజి అంబరసు అన్నారు. రక్షణరంగ భాగస్వాములతో ప్రభుత్వం ఎప్పుడూ సమిష్టిగా కలిసి పనిచేస్తుందని భరోసా ఇచ్చారు.

## డిజిటల్ చెల్లింపులకు రెండంచెల ధ్రువీకరణ

**ముంబయి, మార్చి 28:** దేశంలో డిజిటల్ చెల్లింపులకు సంబంధించి వచ్చేనెల ఒకటో తేదీ నుంచి కొత్త నిబంధనలు అమల్లోకి వస్తున్నాయి. ఈ మార్పులతో ఆన్‌లైన్ లావాదేవీలు మరింత సురక్షితంగా మారనున్నాయి. ముఖ్యంగా సైబర్ మోసాలను అరికట్టే లక్ష్యంతో ఈ కొత్త విధానాలను అమలు చేస్తున్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆదేశాల ప్రకారం, ఇకపై ప్రతి డిజిటల్ లావాదేవీకి రెండుదశల ప్రమాణీకరణ తప్పనిసరి కానుంది. ఇప్పటివరకు కేవలం ఓటిపి ఆధారంగా జరిగే లావాదేవీలు ఇకపై సరిపోవు. వినియోగదారులు కనీసం రెండు వేర్వేరు ధృవీకరణ వ్యవస్థలను ఉపయోగించాలి. నిబంధన గత ఏడాది సెప్టెంబర్ లోనే ప్రకటించినా, బ్యాంకులకు ఈ ఏడాది ఏప్రిల్ వరకూ గడువు ఇచ్చారు. ప్రస్తుతం క్రెడిట్ కార్డులపై ఇప్పటికే ఓటిపి అమల్లో ఉండగా, ఇకపై అన్ని రకాల డిజిటల్ లావాదేవీలకు ఇది వర్తించనుంది. ఆన్‌లైన్ చెల్లింపుల సమయంలో కూడా రెండుస్థాయిల ధృవీకరణ తప్పనిసరి అవుతుంది. ఫిషింగ్, సిమ్ స్వాపింగ్, ఓటిపి మోసాలు విపరీతంగా పెరిగాయి. మోసగాళ్లు వినియోగదారుల ఓటిపిలను సేకరించి బ్యాంక్ ఖాతాలను ఖాళీ చేస్తున్న ఘటనలు పెరిగాయి. ఈ నేపథ్యంలో టూఫ్యాక్టర్ ఆథెంటికేషన్ అమలు చేయడం ద్వారా అనధికార లావాదేవీలను గణనీయంగా తగ్గించవచ్చని నిపుణులు భావిస్తున్నారు. అంతర్జాతీయ ఆన్‌లైన్ చెల్లింపులకు కూడా వర్తించనున్నాయి.ఆర్‌బీఐ మార్గదర్శకాల ప్రకారం, అక్టోబర్ 1, 2026 నాటికి అంతర్జాతీయ కార్డ్‌నాట్ ప్రెజెంట్ లావాదేవీలకూ ఇవే భద్రతా ప్రమాణాలు అమలు చేయాలని ఆర్బీఐ ఆదేశించింది.

## రిటైల్, ఇకామర్స్ రంగాలకు జీబ్రా విస్తరణ

**బెంగళూరు, మార్చి 28:** ఐటిరంగంలో వృద్ధిలోకి వస్తున్న జీబ్రా టెక్నాలజీస్ రెండు,మూడు శ్రేణి నగరాలకు విస్తరిస్తోంది.ఉత్పత్తిరంగం, క్విక్ కామర్స్, లాజిస్టిక్స్ రంగాలకు డిమాండ్ ఫెరగడంతో ఈ నగరాలకు కూడా విస్తరించాలని నిర్ణయించినట్లు కంట్రీహెడ్ సుబ్రహ్మణ్యం తిరుపతి వెల్లడించారు. కొత్తగా వస్తున్న పారిశ్రామిక, వినియోగరంగ హబ్స్‌లో కూడా ఆటోమేషన్, ఎఐ డేటా ఎనలిటిక్స్‌కు ప్రాధాన్యం పెరుగుతుండటంతో తమ సేవలను మరింత విస్తరించదలిచినట్లు ఆయన చెప్పారు. కర్ణాటకలోని హోసూరు, కృష్ణగిరి, తమిళనాడులోని సేలం, కోయంబత్తూరు, మహారాష్ట్రలోని పూణె, గుజరాత్‌లోని అహ్మదాబాద్ నగరాల్లో తమ సేవలు అందుబాటులోకి వస్తున్నట్లు తెలిపారు. ఈనగరాలన్నింటిలోనూ పారిశ్రామిక కార్యకలాపాలు బారీ ఎత్తున పెరిగాయని, ఐటి వినియోగం కూడా పెరుగుతున్నదన్నారు. భవిష్యత్తులో ఉత్పత్తి వృద్ధితో పాటు ఆర్థికవృద్ధికూడా పెరుగుతుందని, మధ్య తరగతి బేస్ కూడా పెరుగుతుందని సుబ్రహ్మణ్యం తెలిపారు.వృద్ధికారమైన ఫ్యాక్టరీలు రిటైల్, ఈకామర్స్, రవాణ రంగాలకు కూడా ఇతోధిక మద్దతిస్తున్నందున ఈప్రాంతాల్లో ఉత్పత్తులపై వ్యయం కూడా పెరుగుతుందని అందువల్లనే రిటైల్, ఆన్‌లైన్ సరఫరా చెయిన్‌కూడా పెరుగుతున్నట్లు తెలిపారు. డార్క్ స్టోర్స్ ఏర్పాటువల్ల క్విక్ కామర్స్‌ను మరింత వేగంగా డెలివరీ అవుతుందని అన్నారు. ఈ రంగాలే జీబ్రా బిజినెస్‌కు కీలకంగా మారుతున్నట్లు తెలిపారు. అందువల్లనే రిటైలర్లు, లాజిస్టిక్‌సంస్థలతోకలిసి తమ సంస్థ మరింతగా పనిచేస్తున్నదని చెప్పారు.

# సిబిల్ తరహాలో ఇకపై గ్రామీణ క్రెడిట్‌స్కోర్



## బ్యాంకులకు కేంద్రం ఆదేశాలు

**న్యూఢిల్లీ, మార్చి 28:** గ్రామీణ ప్రాంతాల ప్రజలకు గ్రామీణ క్రెడిట్‌స్కోర్ అనే కొత్త వ్యవస్థను అమలులోకి తీసుకురావాలని కేంద్రప్రభుత్వం బ్యాంకులకు ఆదేశాలు జారీచేసింది. పట్టణప్రాంతాల్లో వ్యక్తుల ఆర్థిక స్థితిగతులు అంచనా కోసం సిబిల్ ప్రామాణికంగా ఎలా ఉంటుందో, అదే తరహాలో గ్రామీణ ప్రజలు, రైతులు,స్వయంసహాయక సంఘాల రుణ అర్హతను గుర్తించేందుకు ఈప్రత్యేక గ్రామీణ క్రెడిట్ స్కోర్‌ను రూపొందించనున్నారు. గ్రామీణప్రాంతాల్లో ఎక్కువమందికి బ్యాంకింగ్ లావాదేవీ చరిత్ర ఉండదు. దీనితో వారికి రుణాలు పొందడం కూడా కష్టంగానే ఉంటుంది. ఈ సమస్య అధిగమించేందుకు వారి ఆర్థిక సామర్థ్యాన్ని అంచనావేసేందుకు ప్రభుత్వం బ్యాంక్ లావాదేవీలనే కాకుండా ఇతర అంశాలు కూడా పరిగణనలోనికి తీసుకోనున్నది.వినియోగ బిల్లులు, విద్యుత్ బిల్లుల చెల్లింపుల తీరు, వివిధ సంక్షేమ పథకాల లబ్ధి, వాటి వినియోగం,కిసాన్‌క్రెడిట్‌కార్డు, ట్రాక్టర్‌రుణాలు, ప్రాధాన్యత రంగ రుణాల చెల్లింపులచరిత్ర వంటివి పరిగణనలోనికి తీసుకుంటారు.

2025-26 బడ్జెట్‌లో ప్రతిపాదించిన ఈ విధానంతో గ్రామీణ రుణ మంజూరులో విప్లవాత్మకమార్పులు వస్తున్నాయి. తొలిసారి రుణం తీసుకుంటే వారికి లాంటిక్రెడిట్ హిస్టరీ లేనివారికి ఈస్కోరు ఆధారంగా బ్యాంకులు వేగంగా రుణాలిస్తాయి. ఈ క్రెడిట్‌స్కోరుమెరుగ్గా ఉన్న కస్టమర్లకు తక్కువ వడ్డీకే సూక్ష్మచిన్నతరహా పరిశ్రమల ఏర్పాటుకు రుణాలు అందుతాయి.రుణాలు తీసుకునే కస్టమర్ల ఆర్థిక స్థితిగతులను కచ్చితంగా అంచనావేయడంవల్ల బ్యాంకులు రుణమోసాలను అరికట్టగలుగుతాయి. ట్రాన్స్ యూనియ్ సిబిల్ వంటి క్రెడిట్ సమాచార కంపెనీలు ఇప్పటికే ఈ డేటాను విశ్లేషిస్తున్నాయి. ఈ విధానం వల్లగ్రామీణప్రాంతాల్లో ఆర్థిక సౌలభ్యం పెరుగుతుంది. అట్టడుగు వర్గాలకు బ్యాంకింగ్ సేవలు మరింత చేరువగా ఉంటాయి.

# సెక్యూరిటీల వేలంతో 8.2 లక్షల కోట్ల సమీకరణ



**న్యూఢిల్లీ, మార్చి 28:** కొత్త ఆర్థికసంవత్సరం తొలి ఆరునెలల్లో కేంద్ర ప్రభుత్వం మార్కెట్లనుంచి రూ.8.2 లక్షలకోట్లు సమీకరించాలని నిర్ణయించింది. కొత్త ఆర్థిక సంవత్సరం 2026-27లో మొత్తం స్థూలంగా మార్కెట్లనుంచి రూ.17.20 లక్షలకోట్లు సమీకరించాలనినిర్ణయించింది. ఆ తర్వాత ఈ మొత్తాన్ని రూ.16.09 లక్షలకోట్లకు సవరించింది. మొత్తం 16.09 లక్షలకోట్లల రూ.8.20 లక్షలకోట్లు అంటే 51శాతం తొలి ఆరు నెలల్లోనే సమీకరిస్తుంది. ఇందుకోసం నిర్దిష్టమైన తేదీల విలువలతో సెక్యూరిటీలు జారీచేస్తుంది. వీటిలోనే సావరిన్‌గ్రీన్‌బాండ్స్‌కూడా రూ.15 వేలకు జారీచేస్తుందని ఆర్థికమంత్రిత్వశాఖ ప్రకటించింది. ఈ సమీకరణాలు 26 వారాల్లో వేలం నిర్వహించడంద్వారా నిర్వహిస్తుంది. మూడు నుంచి 50 ఏళ్లవరకూ ఉన్న సెక్యూరిటీలుకూడా ఉన్నాయి.

అతిపెద్ద విడతగా పదేళ్ల బాండ్లు వస్తున్నాయి. మొత్తం నిధుల్లో పదేళ్ల బాండ్లు 29శాతంగా ఉన్నాయి. ఆ తర్వాత ఐదేళ్ల బాండ్లు 15.4శాతం, 15 ఏళ్ల బాండ్లు 14.5శాతంగా ఉన్నట్లు ఆర్థిక శాఖ వివరించింది. ఆర్థిక సమతుల్యతకోసం ప్రభుత్వం అనేక విధానాలను అవలంభిస్తుంది. బాండ్ల కాలపరిమితి సజావుగా కొనసాగించేందుకు వీలుగా సెక్యూరిటీలు బైబాక్ కూడా చేస్తుంది. గ్రీన్‌షూ ఆప్షన్‌కింద వేలం సమయాల్లో అదనంగా 2వేల కోట్లు సెక్యూరిటీలను ప్రభుత్వం వద్దనే ఉంచుకునే సదుపాయం కూడా ఉంది. తొలిత్రైమాసికంలో రూ.24 వేల కోట్లు సమీకరిస్తుంది. 91రోజులు, 182 రోజులు, 364 రోజుల వ్యవదిలో ఈ సెక్యూరిటీలు ఇష్యూచేస్తుంది. నగదు సౌలభ్యతను పెంచడంకోసం ఆర్‌బిఐ వేస్ అండ్‌మీన్స్ అడ్వాన్సులు పరిమితి మొదటి ఆరునెలలకుగాను రూ.2.5 లక్షలకోట్లుగా నిర్ణయించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps